జగనన్న సురక్ష

రాష్ట్రవ్యాప్తంగా 15,004 గ్రామ/వార్డు సచివాలయాల పరిధిలో నెల రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం, తాడేపల్లి నుండి నేడు లాంఛనంగా ప్రారంభించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

జగనన్న సురక్ష

దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రతి ఇంటికి వెళ్లి మరీ సమస్యలు ఏమైనా ఉంటే తెలుసుకుని పరిష్కారం చూపించే దిశగా చేస్తున్న వినూత్న కార్యక్రమం..
"జగనన్న సురక్ష"..

శ్రీకాకుళం fb.com/vaartha

PUBLISHED FROM SRIKAKULAM, VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, , RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,

23-6-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 143, పేజీలు : 10+6 వెల : 6.50

అర్హులై ఉండి ఏ ఒక్కరూ లబ్ధి అందకుండా మిగిలి పోకూడదన్న తపన, తాపత్రయంతో ప్రతి ఇంట్లో ఏ చిన్న సమస్య ఉన్నా పరిష్కరించాలన్న చిత్తశుద్ధితో "జగనన్నకు చెబుదాం" కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తూ జగనన్న ప్రభుత్వం చేపట్టిన మరో ప్రతిష్టాత్మక కార్యక్రమం..



# జగనన్న సురక్ష

రాష్ట్రవ్యాప్తంగా 15,004 గ్రామ/వార్డు సచివాలయాల పరిధిలో నెల రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం, తాడేపల్లి నుండి నేడు లాంఛనంగా ప్రారంభించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
**శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి**

ఇప్పటికే రాష్ట్రంలో శాచురేషన్ పద్ధతిలో అర్హులైన ప్రతి ఒక్కరికి మంచి చేసిన జగనన్న ప్రభుత్వం.. అర్హులై ఉండి ఏ కారణంచేతనైనా పొరపాటున ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే వారికి కూడా సంక్షేమ పథకాలు అందాలని "జగనన్న సురక్ష" ద్వారా ఇంటింటినీ జల్లెడ పట్టి మరీ వారికి లబ్ధి అందించేలా, ఇంకా ఎవరికైనా సర్టిఫికెట్లు అవసరమైతే (జనన, మరణ, కుల, ఆదాయ, సిసిఆర్‌సి కార్డులు, రేషన్ కార్డు డివిజన్, హౌస్ హెూల్డ్ డివిజన్ మొదలైన 11 రకాలు) సర్వీస్ ఫీజు కూడా లేకుండా ఉచితంగా వారికి అందేలా చేయి పట్టుకుని నడిపిస్తూ..

"అర్హులైన ఏ ఒక్కరూ లబ్ధి పొందకుండా మిగిలిపోకూడదు.. కుల, మత, వర్గ, పార్టీలకు అతీతంగా.. లంచాలకు, వివక్షకు తావులేకుండా.. నూటికి నూరు శాతం సంతృప్త స్థాయిలో పారదర్శకంగా సంక్షేమ ఫలాలు అందించాలి"
- మీ ముఖ్యమంత్రి..

దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రతి ఇంటికి వెళ్లి మరీ సమస్యలు ఏమైనా ఉంటే తెలుసుకుని పరిష్కారం చూపించే దిశగా చేస్తున్న వినూత్న కార్యక్రమం..
"జగనన్న సురక్ష"..



## జూన్ 24 నుండి గృహ సందర్శన

1. వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, జగనన్న మీద, జగనన్న ప్రభుత్వం మీద ప్రేమ, అభిమానం ఉన్న ఔత్సాహికులతో కూడిన టీమ్ వారం, పది రోజుల పాటు రాష్ట్రంలో ఉన్న 1.6 కోట్ల ఇళ్లలో ప్రతి ఇంటినీ సందర్శిస్తారు.. అర్హులై ఉండి ఎక్కడైనా లబ్ధి అందనివారుంటే గుర్తించి సమస్య పరిష్కారానికి కావలసిన పత్రాలను సేకరిస్తారు.. ఎవరికైనా కుల, ఆదాయ, జనన మొదలైన సర్టిఫికెట్లు అవసరమైతే వాటికి సంబంధించిన డాక్యుమెంట్లను తీసుకుని అవసరమైన దరఖాస్తులను దగ్గరుండి వారికి తోడుగా ఉంటూ పూర్తి చేస్తారు..

## టోకెన్ల జారీ

2. సచివాలయానికి వెళ్లి ఆ పత్రాలను సమర్పించి, టోకెన్ నెంబర్, సర్వీస్ రిక్వెస్ట్ నంబరు తీసుకొని, ఆ టోకెన్ కూడా ఆ వాలంటీర్లతో కూడిన టీమ్ తీసుకెళ్లి వారి ఇంటి వద్దే ఇస్తుంది.. ఏ తేదీన ఆ గ్రామంలో మండల స్థాయి అధికారులు క్యాంపు నిర్వహిస్తారో తెలియజేస్తారు.. క్యాంపు జరిగే రోజు దగ్గరుండి క్యాంపు వద్దకు తీసుకెళ్తారు.. సమస్య పరిష్కారమయ్యేలా వారికి తోడుగా ఉంటారు..

## జులై 1 నుండి క్యాంపుల నిర్వహణ

3. మండల స్థాయి అధికారులైన తహశీల్దార్, ఈవో పీఆర్డీ ఒక టీమ్‌గా, ఎంపీడీవో, డిప్యూటీ తహశీల్దార్ రెండో టీమ్‌గా ఏర్పడి సచివాలయంలో ఒక రోజు పూర్తిగా గడిపేలా, జులై 1 నుండి ప్రతి సచివాలయంలో క్యాంపు నిర్వహించి అక్కడికక్కడే పథకాల సమస్యలను పరిష్కరించడంతో పాటు సర్వీసు ఫీజు లేకుండానే అవసరమైన సర్టిఫికెట్లను అందిస్తారు..

## సర్వీస్ ఫీజు లేకుండా సర్టిఫికెట్ల జారీ

4. జనన, మరణ, కుల, ఆదాయ, కుటుంబ, వివాహ ధృవీకరణ పత్రాలు, లావాదేవీ మ్యుటేషన్లు, ఆధార్ కు ఫోన్ నెంబర్ అనుసంధానం, సిసిఆర్‌సి కార్డులు, కొత్త రేషన్ కార్డు లేదా రేషన్ కార్డు విభజన, ప్రభుత్వ డేటాకు సంబంధించి కుటుంబ వివరాల్లో మార్పులు చేర్పులు వంటి 11 రకాల సర్టిఫికెట్లు ఉచితంగా జారీతో పాటు మరే ఇతర అవసరమైన సర్టిఫికెట్లను కూడా అందించనున్న జగనన్న ప్రభుత్వం..

## కార్యక్రమ వివరాలు

5. రాష్ట్రంలోని 5.3 కోట్ల మంది పౌరులకు చేరువయ్యేలా 1.6 కోట్ల కుటుంబాలను సందర్శిస్తూ, జులై 1 నుండి నెల రోజుల కార్యక్రమం.. రాష్ట్రవ్యాప్తంగా 15,004 సురక్ష క్యాంపులు.. పాల్గొననున్న 1.5 లక్షల మంది గ్రామ/వార్డు సచివాలయ, ప్రభుత్వ ఉద్యోగులు, 2.6 లక్షల వాలంటీర్లు, లక్షలాది మంది జగనన్న మీద, జగనన్న ప్రభుత్వం మీద ప్రేమ, అభిమానం ఉన్న ఔత్సాహికులు..

## పర్యవేక్షణ

6. 26 జిల్లాలకు 26 మంది ప్రత్యేక ఐఏఎస్ అధికారులు, జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు మరియు ఇతర అధికారుల ద్వారా అన్ని క్యాంపుల తనిఖీ.. ప్రోగ్రాం పురోగతిపై రోజువారీ సమీక్ష నిర్వహించనున్న జిల్లా కలెక్టర్లు.. ప్రోగ్రాం పురోగతిపై వారం వారం సమీక్ష నిర్వహించనున్న ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు..

**1902 హెల్ప్ డెస్క్**

వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, జగనన్న మీద, జగనన్న ప్రభుత్వం మీద ప్రేమ, అభిమానం ఉన్న ఔత్సాహికులు మీ సమస్యల పరిష్కారం కొరకు మీ ఇంటిని సందర్శించినప్పుడు మీరు ఇంటివద్ద లేకపోతే, మీ గ్రామంలో క్యాంపు జరిగే రోజు నేరుగా క్యాంపు వద్దకు వెళ్లినట్లయితే వాలంటీర్లతో కూడిన ఈ టీమ్ మీకు 1902 హెల్ప్ డెస్క్ ద్వారా అవసరమైన సహాయం అందిస్తారు..

శ్రీ. ఆదిమూలపు సురేష్,
పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి

మీ గ్రామంలో మీ సచివాలయ పరిధిలో ఈ కార్యక్రమం ఏ రోజు జరుగుతుందో తెలుసుకోవాలంటే **టోల్‌ఫ్రీ నంబర్ 1902** కి కాల్ చేయండి లేదా https://vswsonline.ap.gov.in/#/home వెబ్‌సైట్ ను సందర్శించండి..

శ్రీ. బూడి ముత్యాల నాయుడు,
ఉప ముఖ్య మంత్రి, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి

నోట్: గౌరవ ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి " జగనన్న సురక్ష" కార్యక్రమాన్ని 23 జూన్, 2023న ఉదయం 11 గంటలకు సీఎం క్యాంపు కార్యాలయంలో లాంఛనంగా ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్ల లైవ్ లో వీక్షించవచ్చు..

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



జోబైడెన్ దంపతులకు కానుకలు అందజేస్తున్న ప్రధాని మోడీ

# జోబైడెన్ దంపతులకు వజ్రాల కానుకలు

## వైట్‌హౌస్ విందులో బహూకరించిన ప్రధాని మోడీ

**వాషింగ్టన్, జూన్22:** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ దంపతుల ఆహ్వానం మేరకు ప్రధాని మోడీ అగ్రరాజ్యంలో పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా మోడీకి అమెరికా అధ్యక్ష భవనంలో ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా బైడెన్ దంపతులకు ప్రధాని మోడీ ప్రత్యేక బహుమతులు అందచేశారు. అధ్యక్షుడు జోబైడెన్‌కు గంధపుచెక్కతో తయారుచేసిన ఓ ప్రత్యేక బాక్సును అందించగా, ప్రథమ మహిళ జిల్‌కు మాత్రం ప్రత్యేకమైన గ్రీన్ డైమండ్‌ను గిఫ్ట్‌గా ఇచ్చారు. 7.5 క్యారెట్ల గ్రీన్ డైమండ్‌ను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ల్యాబ్‌లో రూపొందించారు. ఒక క్యారెట్ వజ్రం తయారీకి కేవలం 0.028 గ్రాముల కార్బన్ మాత్రమే విడుదలవుతుంది. దీన్ని జెమోలాజికల్ ల్యాబ్ కూడా ధృవీకరించింది. వజ్రానికి ఉండే నాలుగు ప్రధాన లక్షణాలైన కట్, కలర్, క్యారెట్, క్లారిటీలను కలిగి ఉంది. భూమిలో లభించే సహజమైన వజ్రం మాదిరిగానే దీనికి రసాయన, ఆప్టికల్ లక్షణాలు ఉంటాయి.

దీని తయారీలో సౌర,పవనశక్తి వనరులను ఉపయోగించినందున ఇది పర్యావరణ అనుకూలమైనదిగా పేర్కొన్నారు. ఈ వజ్రాన్ని ఉంచిన చిన్న బాక్సును కూడా ప్రత్యేకంగా రూపొందించారు. పేపర్ గుజ్జుతో తయారు చేసిన ఈ పెట్టెపై కశ్మీరీ కళాకారులు విభిన్న డిజైన్‌లను వేశారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌కు ప్రధాని మోడీ ఓ ప్రత్యేకమైన చెక్కపెట్టెను అంద చేశారు. ప్రాచీన భారతీయ గ్రంథమైన కృష్ణ యజుర్వేదంలో పేర్కొన్న దృష్ట సహస్రచంద్రో అని రాసిన పత్రాన్ని అందులో ఉంచారు. అంటే వెయ్యి నిండు చంద్రులను చూసిన వ్యక్తి అని అర్థం. రెండు పూర్ణిమల మధ్య 29.53 రోజులుగా పరిగణిస్తారు. ఇలా వెయ్యి చంద్రులను చూడడానికి సుమారు 29,530 రోజులు లేదా 80 సంవత్సరాల 8 నెలలు పడుతుంది. అయితే అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కూడా 80 ఏళ్ల 8 నెలలు పూర్తి చేసుకున్న సందర్భంగా దీన్ని ప్రధాని మోడీ ఆయనకు బహూకరించారు. సహస్ర పూర్ణ చంద్రోదయం సందర్భంగా దశ దానాలను చేయడం ఆనవాయితీ. అందుకే అందులో వెండితో తయారు చేసిన గణేషుడి ప్రతిమ ఓ దీపంతోపాటు చిన్న పాత్రల్లో బెల్లం, ధాన్యాలు వస్త్రం, వెన్న వంటి ఇతర వస్తువులను అందచేశారు. దీంతోపాటు ది టెన్ ప్రిన్సిపల్ ఉపనిషద్స్ అనువాద పుస్తకాన్ని కూడా జో బైడెన్‌కు అందించారు.

# భారీ పెట్టుబడుల రాష్ట్రం ఎపి

≫ తయారీ జరుగుతుందన్నారు.దీంతో పాటు రోజుకు 200 టన్నుల సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్షన్ యూనిట్‌ను సిఎం జగన్ వర్చువల్‌గా ప్రారంభించారు. ఏలూరు జిల్లాలో గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ సంస్థ ఏర్పాటు చేస్తుందని సిఎం జగన్ తెలిపారు.రూ.100కోట్లు పెట్టుబడితో 400టన్నుల ఎడిబుల్ ఆయిల్ రిఫైనరీ ప్రాజెక్టు విస్తరణకు వాళ్లు వెళ్లనున్నారన్నారు. ఈ ప్లాంటు ఏర్పాటుకు మనం అనుమతినిచ్చిన కేవలం 9నెలల కాలంలో యూనిట్‌ను ప్రారంభించడం అభినందనీయమన్నారు.ఇందుకు సహకారించిన రాష్ట్ర ప్రభుత్వ అధికారులం దరికి సిఎం జగన్ అభినందనలు తెలిపారు.ఈ యూనిట్ వల్ల కుడా 500 మందికి ఉద్యోగ ఉపాధిఅవకాశాలు లభిస్తాయన్నారు. కంపెనీ యాజమాన్యానికి నా అభినందనలు, ప్రభుత్వం కేవలం ఒక్క ఫోన్ కాల్ దూరంలో మీకు అందుబాటులో ఉంటుందన్నారు. దాదాపుగా 2500 మందికి ఉద్యోగ అవకాశాలు రూ.1425 కోట్ల పెట్టుబడితో ఈ యూనిట్లు ఏర్పాటు ద్వారా గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో మనం చేసకున్న ఎంఓయూలు కార్యరూపం దాల్చుతున్న మంచి ఘడియలు ఇవి చాలా సంతోషకరమైన సందర్భమిదన్నారు. జీడీఎస్‌డీపీలో రాష్ట్ర పారిశ్రామిక రంగం దాదాపు రూ.13లక్షల కోట్లు వాటా కలిగి వుందన్నారు.పారి శ్రామికరంగం వాటా 21శాతం నుంచి 23శాతానికి పెరిగింది.2022 జనవరి- డిసెంబరు మధ్యకాలంలో రూ.45,217 కోట్లు పెట్టుబడులు వచ్చాయని అధికారులు ఈ సమావేశంలో సిఎం జగన్ దృష్టికి తీసుకుని వచ్చారు.2022-23లో రూ.1.6క్షల కోట్లు విలువైన ఉత్పత్తులు రాష్ట్రం నుంచి ఎగుమతి అయ్యాయని అయ్యాయని అధికారులు వివరించారు. 2021-22లో ఎగుమతుల విలువ 1.43లక్షలు కోట్లుగాను,ముగిసిన ఆర్థిక సంవత్సరంలో అది రూ.1.6లక్షలు కోట్లు పెరిగిందన్నారు. ఇది మంచి ప్రగతిని సూచిస్తోందన్నారు.ఏ.ఎంవోయులు అమలు దిశగా ఇప్పటికే మనం చర్యలు ప్రారంభించామన్నారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేసామన్నారు.ఈ కమిటీ పూర్తి లక్ష్య నిర్దేశనంతో పనిచేయాలన్నారు. ఒప్పందాలన్ని అమలులోకి వచ్చే విధంగా చర్యలు ముమ్మరం చేయాలన్నారు.ఈ కమిటీ ప్రతి వారం సమావేశమై సదస్సులో కుదిరిన ఎంవోయులు అమలు దిశగా చర్యలు తీసుకోవాలన్నారు.మరింతగా రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించాలన్నారు. రాష్ట్రం నుంచి బహుళ ఉత్పత్తులు, బహుళ దేశాలకు ఎగుమతులు లక్ష్యంగా ముందుకుసాగాలన్నారు. పెట్టుబడులకు సంబంధించి అధికారులు సిఎం జగన్‌కు ఒక నివేదికలోని అంశాలను వివరిస్తూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో 10సార్లు ఎస్ఐపీబీ సమావేశం నిర్వహించి, 59 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపామన్నారు. వీటి ద్వారా 3.39,959 కోట్లు పెట్టుబడులు,2,34,378 మంది ఉద్యోగాలు లభిస్తున్నాయని వెల్లడించారు. గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్‌ద్వారా 387 ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఇందులో వాణిజ్యశాఖ తరుపున 100 ఒప్పందాలు కుదిరాయి.ఇందులో 13 ఒప్పందాలు ఇప్పటికే వాస్తవ రూపం దాల్చాయి.రూ.2.739 కోట్లు పెట్టుబడులు వచ్చాయన్నారు. తద్వారా 6,858 మందికి ఉద్యోగాలు లభించాయి.రానున్న నెలల్లో మరిన్ని కంపెనీలు పనులు మొదలు పెట్టనున్నాయి.

జనవరి 2024లోపు 38 కంపెనీలకు పనులు ప్రారంభమవుతాయి. మార్చి 2024లోపు మరో 30 కంపెనీలు పనులు పూర్తయి ఉత్పత్తిని ప్రారంభిస్తాయి. ఈ వివరాలను అనుసరించి సిఎం జగన్ మాట్లాడుతూ గ్లోబల్ ఇన్వెస్టర్స్ ద్వారా ఒప్పందాలు కుదుర్చుకున్న కంపెనీలన్ని కుడా ఫిబ్రవరి 2024 నాటికి పనులు ప్రారంభించేలా చూడాలని సిఎం జగన్ ఆదేశించారు.విశాఖ జీవిసీ ద్వారా 25విద్యుత్తు ప్రాజెక్టులకు ఒప్పందాలు కుదుర్చుకున్నారు.ఇందులో 8 ప్రాజెక్టులు ఎస్ఐపీబీ ఆమోదం కోసం పంపించారు. మరో నాలుగు ప్రాజెక్టుల్లో పనులు ప్రారంభం కానున్నాయి. మరో 8 ప్రాజెక్టులు డీపీఆర్‌లు సిద్ధం అయ్యాయి. జీఐసీకి ముందే ప్రభుత్వం 20 విద్యుత్తు ప్రాజెక్ట్‌ల కోసం ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చకోగా అందులో 6 ప్రాజెక్టుల పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. 11 డీపీఆర్ పూర్తి చేసుకున్నాయి. మొత్తం వీటి ద్వారా విద్యుత్తు రంగంలో 8.85లక్షల కోట్లు పెట్టుబడులు వస్తుండగా, 1,29,650 మందికి ఉద్యోగాలు వస్తాయని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.ఈ సమీక్షా సమావేశంలో ఐటీ,ఐటీ ఆధారిత సర్వీసులు- ఎలక్ట్రానిక్స్ రంగంలో 88 ఒప్పందాలు చేసుకోగా, వీటి విలువ రూ.44,963 కోట్లని అధికారులు తెలిపారు. ఇందులో 85శాతంకంపెనీలు నిర్మాణ పనులు ప్రారంభించడమో,ఉత్పత్తికి సిద్ధం కావడమో జరిగిందని అధికారులు సమావేశంలో సీఎం జగన్‌కు వివరించారు. దాదాపుగా రూ.38.53 కోట్లు పెట్టుబడులు వాస్తవ రూపం దాల్చాయని అధికారులు సిఎం జగన్ దృష్టికి తీసుకుని వెళ్లారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయా జిల్లాల కలెక్టర్లు, అధికార్లు, ప్రజాప్రతినిధులు, కంపెనీల ప్రతినిధులం దరికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ఆల్ ది వెరీ బెస్ట్ టూ ఆల్ ఆఫ్ యూ అని సీఎం జగన్ ప్రసంగం ముగించారు. రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్నాధ్, సీఎస్ కెఎస్ జవహర్‌రెడ్డి,పరిశ్రమలశాఖా స్పెషల్ సీఎస్ కరికాల వలెవన్ తదితరలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# క్రికెట్ అకాడెమీలు

≫ మంచి భోజనం సహా ఇతర సదుపాయాలు అందేలా చూడాలన్నారు.పోటీలను సమర్దవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. రాష్ట్రానికి చెందిన ప్రముఖ క్రీడాకారులు అంతా ఈ పోటీల్లో భాగస్వామ్యం అయ్యేలా చూడాలన్నారు.

ఆయా క్రీడల్లో మన రాష్ట్రం నుంచి అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న ఆటగాళ్లను ఆడుదాం,ఆంధ్రా కార్యక్రమంలో క్రియాశీలకంగా వినియోగించుకోవాలన్నారు. తద్వారా రాష్ట్రీయ ఆటగాళ్లకు మంచి ప్రోత్సాహం లభిస్తుందన్నారు.ఈ సమీక్షా సమావేశంలో సీఎస్ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, ముఖ్యమంత్రి కార్యా లయం ప్రత్యేక సీఎస్ పూనం మాలకొండయ్య, క్రీడలు,యువజన సర్వీసులశాఖ ముఖ్య కార్యదర్శి జి.వాణిమోహన్, ఆర్థిక శాఖ కార్యదర్శి ఎన్, గుల్జార్ , స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్(శాప్) చైర్మన్ బైరెడ్డి సిద్దార్ధరెడ్డి,శాప్ వీసీ అండ్ ఎండీ కె.హర్షవర్ధన్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



గురువారం న్యూఢిల్లీలో నేషనల్ ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డు ప్రదానం చేస్తున్న రాష్ట్రపతి ముర్ము

# విరిగిన రైలుపట్టాలు

≫ ప్రెస్ ట్రైన్‌కు ఎదురుగా వెళ్లి ట్రైన్ నడుపుతున్న లోకో పైలెట్లకు అర్ధమయ్యే రీతిలో రైలు పట్టా విరిగిందని సైగలు చేస్తూ వారికి సమాచారం అందించినాడు. అది గమనించిన సంఘమిత్ర ఎక్స్‌ప్రెస్ ట్రైన్ నడుపుతున్న లోకో పైలెట్లు వెంటనే ట్రైన్‌ను ఆపివేశారు. అప్పటికే ట్రైన్ ఇంజన్ విరిగిన రైలు పట్టా మీదకు వెళ్లడం జరిగింది. అయితే ఎటువంటి ప్రమాదం చోటు చేసుకోకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ శాలువాతో ఘనంగా సన్మానించి మెమోంటోను ప్రశంసాపత్రాన్ని అందజేసి జరిగిన సంఘటన గురించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గద్దె హేమ సుందర్ బాబు సమయస్ఫూర్తిగా వ్యవహరించి తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పరిగెత్తుకుంటూ వెళ్తూ లోకో పైలెట్లకు సైగలు ద్వారా రైలు పట్టా విరిగిందని సమాచారం అందించి ఎంతో మంది ప్రాణాలను కాపాడాడని తెలిపారు. ఇలాంటి సామాజిక బాధ్యతతో వ్యవహరించే వారికి పోలీసు శాఖ ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఇలాంటి వారిని ప్రోత్సహించుటలో పోలీసు శాఖ ముందుంటుందన్నారు. కనుక పెను ప్రమాదం నుంచి ఎంతో మంది ప్రాణాలను కాపాడిన గద్దె హేమసుందర్ బాబును సన్మానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రావత్‌పై మండిపడిన హైకోర్టు

**విజయవాడ,జూన్22, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి ఎస్ఎస్ రావత్‌పై రాష్ట్ర హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది.ఆయన బెయిలబుల్ వారెంట్‌ను జారీచేసింది. కోర్టు దిక్కారణ కేసులో ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి ఎస్ఎస్ రావత్ హైకోర్టుకు హజరు కావాల్సి ఉంది, హైకోర్టు ఉత్తర్వులు ఆ మేరకు ఉన్నా ఆయన విచారణకు హజరు కాలేదు.దాంతో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవినాధ్ తిల్హరీ రావత్ వైఖరి పట్ల తీవ్రంగా మండి పడ్డారు. వినుకొండ మున్సిపాలిటీ పరిధిలో సిసి రోడ్డు నిర్మాణానికి సంబంధించి ఎర్నెస్ట్ మనీ డిపాజిట్(ఈఎండీ) ఫ్యూచర్ సెక్యూరిటీ డిపాజిట్ (ఎఫ్ఎస్‌డీ) సొమ్మును తిరిగి తమకు విడుదల చేయాలని హైకోర్టు ఆదేశించినా అధికారులు ఆ మేరకు వ్యవహరించలేదని కాంట్రాక్టర్ జె.వెంకటేశ్వరరెడ్డి హైకోర్టులో కోర్టు దిక్కరణ పిల్ వేసారు. దీనిపై విచారణ జరిపినహైకోర్టు విచారణకు రావాలని ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి ఎస్ఎస్ రావత్‌కు ఆదేశాలు జారీ చేసింది. ఈ దశలో ప్రభుత్వ న్యాయవాది రావత్ అనివార్య కారణాల వలనే కోర్టుకు హజరు కాలేక పోయారని, మరో రోజుకు విచారణను వేయాలని న్యాయమూర్తి అభ్యర్ధించారు. ఇందుకు న్యాయమూర్తి అంగీకరించారు.ఈ క్రమంలోనే రావత్‌కు హజరు నుంచి మినహాయింపును కోరుతూ అనుబంధ పిటిషన్ వేసుకోవాలని కోరుతూ న్యాయమూర్తి విచారణను వాయిదా వేసారు.మధ్యాహ్నం కోర్టు మళ్లీ విచారణ చేపట్టగా ప్రభుత్వ న్యాయవాది హజరు కాలేదు.దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన న్యాయమూర్తి ఏపీ ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి ఎస్ఎస్ రావత్‌పై బెయిల్‌బుల్ వారెంట్ జారీ చేసారు,.కేసు విచారణను జూలై12కి వాయిదా వేసారు.

# గుజరాత్ సంస్థలు

≫ జిల్లా రైతుల సాగునీటి సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కోట్లాది రూపాయలతో పలు ప్రాజెక్టులను మంజూరు చేసిందన్నారు. అయితే ఆపై రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు ఈ ప్రాజెక్టులను మూలన పడవేశాయన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజల సంక్షేమం కోసం మంజూరు చేసిన ప్రాజెక్టులను చేపట్టి పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కర్నాటక రాష్ట్రంలో నందిని, ఆమూల్ డెయిరీల మధ్య వివాదం నడుస్తోందని, చిత్తూరు జిల్లాలో సైతం విజయ డెయిరీ స్థానంలో గుజరాత్ రాష్ట్రంకు చెందిన ఆమూల్ డెయిరీని తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. చిత్తూరు విజయ డెయిరీని పూర్తి సామర్థ్యంతో ప్రభుత్వమే పునఃప్రారంభించడానికి చర్యలు తీసుకొని రైతుకు గిట్టుబాటు ధర కల్పించడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎఐసిసి కార్యదర్శి మెయప్పన్, వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాకేష్‌రెడ్డి, ఎపిపిసిసి ఎస్సీ సెల్ చైర్మన్ సాకే శంకర్, చిత్తూరు నగర కాంగ్రెస్ అధ్యక్షుడు టిక్కీరాయల్ తదితరులు పాల్గొన్నారు.

# భారత్, అమెరికా

≫ ద్వారాలు తెరుచుకున్నాయని అమెరికాలో నివసిస్తున్న ఎన్నారైలు దేశగౌరవాన్ని ఇనుమడింపచేస్తున్నారని ప్రధాని అన్నారు. భారతీయులు తమ నిబద్ధత నైపుణ్యంతో దేశ గౌరవాన్ని పెంపొందించారని, కొవిడ్ విపత్తువేళ ప్రపంచం కొత్తరూపు సంతరించుకుందని, ఇరుదేశాల స్నేహం విశ్వసామర్థ్యం పెంచేందుకు మరింత సహకరిస్తుందని అన్నారు. ఇపుడు ప్రపంచ వ్యాప్తంగా కొత్తరూపానికి వస్తోందని, ప్రపంచ మంచికోసం ప్రపంచ శాంతికోసం, సుస్థిరత వంటివాటికోసం ఇరుదేశాలు సమిష్టిగా కృషిచేస్తాయని అన్నారు. భారత్ అమెరికాలు రెండూ కూడా పేదరిక నిర్మూలనకు విశేష కృషిచేస్తున్నాయని, వాతావరణ మార్పులు, హెల్త్‌కేర్ విస్తరణ, ఆహారభద్రత వంటి అన్ని అంశాల్లోను రెండుదేశాలకు సారూప్యత ఉందన్నారు. ఈరోజు మేం తీసుకున్న నిర్ణయాలు భవిష్యత్తుకు ప్రభావంచూపిస్తాయని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ అన్నారు.ఈమధ్యాహ్నామే ఉభయసభలనుద్దేశించి ప్రసంగించేందుకు రెండోసారి అవకాశం తనకు కల్పించారని, అందుకు సదా ధన్యుడనని మోడీ అన్నారు. భారత త్రివర్ణం, అమెరికా స్టార్, మరియు చారలు (పతాకాలు) సరికొత్తశిఖరాలకు చేరతాయని ప్రధానిమోడీ అన్నారు. అంతకుముందు ద్వైపాక్షిక భేటీలో ప్రధాని పలుఅంశాలను చర్చించారు. రక్షణరంగంలో పరస్పర సహకారం నుంచి అంతరిక్షంలో సాహసయాత్రలవరకూ రెండుదేశాలమధ్య ఒప్పందాలుజరిగాయి. హెచ్‌వన్‌బి వీసాల జారీ ప్రక్రియ, జిఇకంపెనీతో భారత్ భారీ ఒప్పందాలు వంటివి ఉన్నాయి.

# వైఎస్సార్సీ అల్లర్ల కుట్ర

≫ లపై అక్రమ కేసులు బనాయించినట్లు కూడా తమ దృష్టికి వచ్చిందన్నారు. నిరుద్యోగులను మోసం చేశారని ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ఎలా అంటూ వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఫైర్ అయ్యారు. వివిధ సమస్యలపై ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పవన్ స్వీకరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో సరైన మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యాలు లేక విద్యార్థినీలు నానా ఇబ్బందులు పడుతున్నట్లు జనవాణి ద్వారా తన దృష్టికి వచ్చిందని పవన్ అన్నారు. తొలుత వేదిక క్రింద కూర్చున్న వికలాంగుల వద్దకు పవన్ వెళ్లి వారి సమస్యలను అడిగి తెల్సుకున్నారు.

## వారం - వర్జ్యం

**23-6-2023 శుక్రవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
ఆషాఢ మాసం, శుక్ల పక్షం, కార్తె ఆరుద్ర
పంచమి సా.04-36; మఖ తె.04-47
వర్జ్యం మ.03-27 ల 05-13
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** రుణాలు చేయాల్సి వస్తుంది. ప్రశాంతత కరువవుతుంది.

**వృషభం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**మిథునం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి లాభం.

**కర్కాటకం:** ఉద్యోగంలో ఒడుదుడుకులు ఉంటాయి. ప్రశాంతత కరువవుతుంది.

**సింహం:** వ్యాపారులకు సామాన్యం. ప్రత్యర్థుల వల్ల సమస్యలు ఎదురవుతాయి.

**కన్య:** క్రయ-విక్రయాలు సామాన్యం. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**తుల:** గృహ లాభం. శుభ కార్యాలకు అధిక ధనం ఖర్చు చేస్తారు.

**వృశ్చికం:** ఖర్చులు అధికం. అనుకున్నది సాధించలేకపోవచ్చు.

**ధనుస్సు:** దూర ప్రాంత ప్రయాణ సూచనలు న్నాయి. సంతానాభివృద్ధి సంతృప్తికరం.

**మకరం:** ఉన్నతాధికారులను సందర్శిస్తారు. వృత్తి వ్యాపారులకు లాభదాయకం.

**కుంభం:** వృథా ఖర్చులుంటాయి. రుణాలు తీర్చడంలో ఇబ్బందులుంటాయి.

**మీనం:** దేశాంతర ప్రయాణ సూచనలు న్నాయి. బంధువులను కలుసుకుంటారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:22/06/23

DAY - SINGAM SERIES Dr No:192
1st Prize Rs.100000/- 769195
2nd Prize Rs.7000/- 08514
3rd Prize Rs.3500/-
00528 11470 32311 47510 49306
64261 69863 75043 86948 93861
4th Prize Rs.200/-
1917 2405 3061 3172 3528 3724 5311
6395 9665 9767
5th Prize Rs.100/-
0835 1229 1461 2883 3938 5088 8113
9035 9462 9873
6th Prize Rs.50/-
0164 1835 3520 4829 6013 7571 8909
0275 2003 3621 4847 6018 7687 8930
0346 2054 3668 4936 6037 7802 9053
0460 2113 3883 4999 6102 7864 9078
0501 2490 3922 5074 6369 7930 9461
0645 2572 4083 5114 6373 7939 9509
0712 2623 4103 5313 6417 8022 9541
0779 2720 4152 5333 6642 8043 9583
0980 2934 4205 5346 6941 8367 9662
1016 2989 4336 5549 7044 8397 9783
1064 3142 4379 5567 7120 8611
1187 3152 4490 5645 7147 8720
1280 3193 4591 5798 7157 8759
1373 3250 4633 5980 7183 8823
1606 3261 4766 5994 7485 8894

DAY - KUIL SERIES Dr No:192
1st Prize Rs.100000/- 127934
2nd Prize Rs.7000/- 00291
3rd Prize Rs.3500/-
03698 18517 25491 43966 65612
70195 73708 82384 82805 84600
4th Prize Rs.200/-
0426 0443 2147 2907 4120 5006 5182
7585 8208 9427
5th Prize Rs.100/-
0607 1047 1267 1277 1429 4122 5815
7084 7175 9055
6th Prize Rs.50/-
0220 2249 3524 4727 6379 7681 9488
0598 2303 3681 4752 6658 7737 9530
1237 2476 3756 4948 6709 8144 9549
1399 2660 3799 5067 6777 8210 9698
1400 2967 3916 5075 7016 8312 9750
1403 3083 4250 5212 7058 8465 9834
1462 3090 4315 5213 7122 8513 9859
1471 3100 4351 5214 7232 8536 9866
1586 3130 4491 5347 7249 8612 9937
1615 3185 4560 5614 7336 8823 9972
1741 3270 4574 5620 7402 9067
1753 3282 4581 5717 7509 9111
1795 3415 4582 6259 7514 9167
1929 3437 4647 6264 7543 9191
2129 3491 4652 6377 7637 9193

### ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:22/06/23

DAY - ROSA SERIES Dr No:192
1st Prize Rs.100000/- 862419
2nd Prize Rs.7000/- 19423
3rd Prize Rs.3500/-
07003 07462 20415 23979 24663
36259 57908 58764 63784 67138
4th Prize Rs.200/-
0594 0632 1578 2344 2622 3780 5702
7971 8717 9102
5th Prize Rs.100/-
1058 1782 2023 2179 3630 5600 7386
7836 8099 9605
6th Prize Rs.50/-
0052 1915 3470 5503 6208 7905 8825
0210 2026 3566 5510 6422 8041 8868
0341 2096 3638 5512 6637 8102 8951
0350 2269 3781 5615 6641 8123 9067
0772 2273 3820 5779 6781 8198 9399
0799 2312 3822 5819 6969 8316 9551
0829 2350 4079 5820 7087 8345 9719
0955 2503 4226 5879 7139 8411 9753
1015 2591 4579 5884 7164 8451 9762
1052 2652 4716 5919 7168 8547 9903
1203 2705 4803 5924 7299 8592
1385 2774 4958 5934 7466 8653
1438 2899 4971 6064 7555 8679
1769 3179 5381 6151 7731 8749
1883 3419 5486 6182 7874 8757

DAY - DEAR SERIES Dr No:192
1st Prize Rs.100000/- 593973
2nd Prize Rs.7000/- 74550
3rd Prize Rs.3500/-
05775 13118 33997 49234 50328
62674 65887 82013 92950 97637
4th Prize Rs.200/-
0000 0230 1462 1847 2671 4283 5477
5582 7420 9647
5th Prize Rs.100/-
2224 4556 5053 5157 5550 6282 7511
7777 8238 9827
6th Prize Rs.50/-
0054 1371 2194 4083 5629 6448 8964
0061 1428 2322 4136 5702 6593 9116
0063 1484 2341 4173 5712 6710 9218
0072 1517 2714 4388 5959 6864 9351
0140 1565 2817 4414 5969 7160 9427
0197 1579 2862 4555 6031 7275 9446
0199 1664 2963 4619 6082 7367 9587
0388 1697 2976 4635 6163 7442 9701
0630 1702 3301 5001 6179 7624 9727
0665 1724 3624 5009 6233 7976 9808
0806 1726 3649 5018 6283 8073
0824 1828 3685 5118 6307 8090
1133 1882 3803 5278 6316 8481
1185 1952 3916 5308 6395 8635
1197 2014 4039 5589 6437 8751

### THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:22/06/23

DAY - THANGAM SERIES Dr No:192
1st Prize Rs.100000/- 388468
2nd Prize Rs.7000/- 45108
3rd Prize Rs.3500/-
00805 03481 05429 07078 13450
31761 57396 61291 80621 86037
4th Prize Rs.200/-
0829 1800 2038 4996 5434 6469 6963
7200 7409 9245
5th Prize Rs.100/-
1517 2028 2153 3312 5213 6203 7220
7795 9043 9254
6th Prize Rs.50/-
0226 1620 3372 4836 6211 7789 8929
0406 1685 3497 4842 6345 7839 9028
0432 1828 3507 4855 6378 7841 9038
0502 1926 3599 5035 6520 7880 9148
0565 1967 3838 5041 6588 7964 9395
0628 2182 3847 5364 6625 8144 9424
0703 2286 3868 5377 6665 8257 9496
0705 2353 3944 5495 6766 8482 9596
0747 2386 4080 5524 7060 8537 9733
0768 2399 4328 5566 7133 8583 9990
0876 2558 4391 5705 7328 8650
1059 2635 4504 5746 7366 8730
1134 2978 4551 5843 7591 8788
1241 2985 4612 5882 7602 8803
1614 3320 4796 6019 7625 8843

DAY - VAIRAM SERIES Dr No:51
1st Prize Rs.50000/- 612187
2nd Prize Rs.7000/- 87532
3rd Prize Rs.3500/-
24633 27200 30487 61834 67589
74710 78892 81462 81752 92645
4th Prize Rs.200/-
0227 0738 1026 2008 6082 6124 7222
7424 8758 9687
5th Prize Rs.100/-
0156 0565 2163 2328 3109 3286 4760
5994 6933 9468
6th Prize Rs.50/-
0002 2052 3875 4905 6307 7645 9146
0085 2127 3896 4956 6466 7668 9258
0130 2155 3937 4964 6543 7953 9354
0519 2208 3967 4966 6564 7966 9581
0594 2232 4017 4970 6805 8010 9648
0597 2286 4038 5111 7026 8167 9662
0682 2333 4093 5230 7053 8194 9736
0698 2581 4096 5262 7085 8412 9794
0846 3137 4428 5265 7144 8437 9838
0896 3156 4448 5395 7257 8624 9921
1006 3247 4486 5661 7482 8697
1226 3507 4507 5815 7507 8857
1392 3596 4579 5900 7602 8907
1442 3772 4595 5941 7618 9083
2010 3856 4819 6112 7623 9102

### NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:22/06/23

DAY - NALLANERAM SERIES Dr No:192
1st Prize Rs.50000/- 926445
2nd Prize Rs.7000/- 28060
3rd Prize Rs.3500/-
09295 16526 25817 35750 38960
40235 53872 70214 80161 88331
4th Prize Rs.200/-
1173 2685 3414 4010 5759 7040 7053
7735 7862 8296
5th Prize Rs.100/-
0546 1622 1666 5328 5867 6450 6635
6986 8022 9485
6th Prize Rs.50/-
0037 2283 3331 4335 5655 7876 9317
0065 2352 3474 4390 5819 7917 9319
0087 2426 3537 4415 5962 8214 9342
0325 2450 3562 4460 5993 8281 9417
0362 2455 3604 4524 6066 8385 9512
0500 2572 3640 4604 6091 8602 9583
0568 2601 3677 4644 6138 8606 9684
0854 2751 3690 4777 6164 8644 9697
0904 2776 3781 4829 6500 8788 9796
0920 2806 3795 4861 6805 8861 9816
0955 2938 3920 4947 7271 8923
1592 3018 4004 5176 7409 9099
1807 3157 4225 5252 7644 9125
1817 3165 4252 5332 7647 9275
2061 3286 4313 5553 7803 9307

DAY - MANI SERIES Dr No:51
1st Prize Rs.50000/- 452805
2nd Prize Rs.7000/- 23079
3rd Prize Rs.3500/-
04785 04975 43940 67074 72525
73104 80547 84844 96604 99692
4th Prize Rs.200/-
0879 0905 3123 3373 3451 3901 3957
4567 5168 8965
5th Prize Rs.100/-
0642 1041 2257 4173 5220 5305 5908
6633 6834 9414
6th Prize Rs.50/-
0021 1637 3055 4724 6241 7548 8634
0242 1678 3077 4756 6256 7585 8775
0287 2045 3171 4781 6295 7589 8847
0337 2110 3632 5001 6521 7716 8939
0344 2221 3699 5003 6522 7801 9060
0609 2265 3808 5104 6674 7830 9181
0719 2280 3846 5174 6675 7850 9515
0774 2322 3910 5352 6863 7867 9693
0976 2370 3933 5557 6992 7964 9790
0990 2491 4044 5608 7106 8049 9947
1085 2505 4242 5634 7144 8051
1226 2508 4380 5697 7173 8267
1267 2514 4394 5709 7298 8278
1472 2562 4634 5968 7345 8386
1499 3049 4680 6232 7352 8584

### KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:22/06/23

DAY - KUMARAN SERIES Dr No:192
1st Prize Rs.50000/- 344199
2nd Prize Rs.7000/- 67937
3rd Prize Rs.3500/-
20177 26199 29206 34771 37281
45103 54625 60897 73000 78539
4th Prize Rs.200/-
0368 0715 1664 3813 4042 4331 4523
4969 7859 9651
5th Prize Rs.100/-
0025 1559 2326 2375 2607 3063 7638
7793 7841 9832
6th Prize Rs.50/-
0315 1089 2165 4564 6139 7823 9006
0344 1103 2410 4696 6162 7940 9077
0403 1229 2453 4698 6282 7990 9284
0421 1252 2643 4905 6501 8064 9376
0472 1270 2719 5211 6639 8429 9456
0521 1410 2739 5361 6648 8456 9669
0556 1415 2744 5399 6797 8497 9708
0569 1417 2885 5413 6846 8570 9808
0639 1587 2937 5428 6884 8604 9862
0646 1663 3205 5511 6992 8622 9943
0664 1684 3537 5520 7018 8673
0777 1799 3909 5536 7134 8730
0851 1944 4110 5963 7416 8741
0954 2130 4118 6069 7532 8746
1027 2144 4318 6127 7576 8894

DAY - VISHNU SERIES Dr No:192
1st Prize Rs.50000/- 936344
2nd Prize Rs.7000/- 54905
3rd Prize Rs.3500/-
10874 21198 23166 41562 52096
62898 79862 82027 83286 90830
4th Prize Rs.200/-
1351 1411 2862 3171 3763 4249 5486
8592 8823 8836
5th Prize Rs.100/-
0529 0700 4792 5302 5601 6635 7441
8849 9053 9260
6th Prize Rs.50/-
0003 1318 2589 4001 5944 7293 8892
0009 1539 2678 4512 5991 7418 9318
0071 1594 2750 4523 6063 7656 9346
0169 1675 2957 4547 6093 7936 9617
0226 1676 2970 4553 6157 8001 9632
0427 1866 3059 4809 6252 8140 9643
0496 1878 3084 5024 6389 8195 9679
0592 2005 3138 5033 6461 8200 9711
0662 2070 3177 5343 6667 8491 9723
0757 2149 3214 5375 6870 8584 9873
0806 2150 3271 5456 6887 8640
0851 2258 3585 5705 6900 8661
0889 2529 3607 5711 6995 8732
0910 2546 3640 5828 7155 8784
0986 2547 3985 5859 7191 8785

### SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:22/06/23

SWARNALAXMI SERIES Dr No:192
1st Prize Rs.50000/- 281891
2nd Prize Rs.7000/- 46332
3rd Prize Rs.3500/-
13541 24781 35550 35745 46804
57929 68116 79647 81206 92328
4th Prize Rs.200/-
1149 1774 2544 2702 3663 4209 4491
4833 5229 6978
5th Prize Rs.100/-
0097 1403 1424 1761 5378 6496 7888
7899 8346 9463
6th Prize Rs.50/-
0054 1037 2993 3843 6139 7568 8945
0160 1069 3015 3916 6246 7573 8956
0356 1183 3051 4079 6277 7756 9127
0385 1220 3077 4223 6283 7796 9135
0517 1503 3087 4329 6374 7846 9234
0563 1543 3093 4535 6461 7847 9301
0569 1645 3121 4661 6464 7878 9310
0618 1861 3141 4821 6527 7966 9334
0623 1998 3158 5231 6539 8000 9416
0714 2079 3266 5448 6649 8094 9586
0737 2359 3390 5606 6658 8348
0787 2394 3412 5894 6936 8389
0792 2550 3423 5907 7010 8630
0794 2617 3471 5936 7199 8739
1031 2663 3660 6022 7472 8902

DAY - LION SERIES Dr No:51
1st Prize Rs.50000/- 256906
2nd Prize Rs.7000/- 89127
3rd Prize Rs.3500/-
12746 23428 34321 45503 56404
67338 67832 78677 89912 91633
4th Prize Rs.200/-
0301 0712 1329 1533 3589 5192 6773
8101 8285 8749
5th Prize Rs.100/-
0568 1259 1663 2615 3249 3527 4218
7617 9684 9913
6th Prize Rs.50/-
0144 1524 2526 4425 5917 7195 8865
0310 1554 2617 4534 5996 7246 9027
0500 1638 2681 4547 6012 7281 9309
0572 1747 2685 4643 6117 7336 9506
0584 1829 2704 4728 6201 7413 9539
0590 2006 2822 4741 6300 7429 9630
0606 2007 2828 4752 6397 7607 9793
0844 2053 3082 4760 6481 7640 9988
0859 2069 3442 4791 6508 7770 9994
0909 2125 3539 5070 6580 7792 9996
0934 2214 3637 5259 6677 7819
1018 2255 3666 5650 6678 7912
1105 2310 4205 5746 6912 8163
1116 2488 4236 5776 6924 8316
1359 2503 4388 5869 7126 8388

సాహిత్య
సరి కొత్త వెలుగు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ




తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
23-6-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 143, పేజీలు : 10+6 వెల : 6.50


**అసోంను కుదిపేస్తున్న భారీ వర్షాలు** 5లో

**జిఇ ఏరోస్పేస్‌తో హెచ్ఎఎల్ కీలక ఒప్పందం**

# భారీ పెట్టుబడుల రాష్ట్రం ఎపి



గురువారం వర్చువల్‌గా ఒక పరిశ్రమను ప్రారంభించి, మూడు పరిశ్రమలకుశంకుస్థాపన చేస్తున్న సిఎం జగన్

### పారిశ్రామిక రంగంలో అత్యధిక పెట్టుబడులు సాధిస్తున్నాం
### గోద్రెజ్ లిమిటెడ్ సంస్థను వర్చువల్‌గా ప్రారంభించిన సిఎం
### క్రిబ్‌కో గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్‌లిమిటెడ్, విశ్వసముద్ర బయో ఎనర్జీ, సిసిఎల్ ఫుడ్ అండ్ బెవరేజెస్ పరిశ్రమలకు శంకుస్థాపన
### సాకారమవుతున్న మరో రూ.1425 కోట్ల పెట్టుబడులు

**విజయవాడ,జూన్22,ప్రభాతవార్త ప్రతినిధి:** పారిశ్రామిక రంగంలో అత్యధిక పెట్టుబడులు సాధిస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ జాతీయ స్థాయిలో గుర్తింపును సాధిస్తుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. రాష్ట్రంలో మరో రూ.1425 కోట్ల పెట్టుబడులు సాకారమవుతున్నాయన్నారు. గురువారం సిఎం జగన్ తన వ్యక్తిగత కార్యాలయం నుంచి వర్చువల్ పద్ధతిలో గ్రోదెజ్ ఆ గ్రోవెట్ లిమిటెడ్ సంస్థను ప్రారంభించారు. క్రిబ్‌కో గ్రీనస్ ఎనర్జీ ప్రైవేటు లిమిటెడ్, విశ్వసముద్ర బయో ఎనర్జీ. సిసిఎల్ ఫుడ్ అండ్ బెవరేజెస్ పరిశ్రమలను సైతం వర్చువల్‌గా శిలాఫలకం ఆవిష్కరించి శంకు స్థాపన చేసారు. ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ నెల్లూరు జిల్లా సర్వేపల్లిలో బయో ఇథనాల్ తయారీని క్రిబ్‌కో గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ నిర్మాణ పనులు నేటి నుంచి ప్రారంభమవుతున్నాయన్నారు. దీనికి రూ.610కోట్లు పెట్టుబడిని క్రిబ్‌కో పెడుతుందన్నారు. దీని వలన రోజుకు 500 కీలో లీటర్లు బయోఇథనాల్ తయారీ అవుతుందన్నారు. ఉప ఉత్పత్తిగా ఏడాదికి 64వేలటన్నుల కార్బన్ దయాక్సైడ్, 4వేల టన్నుల డ్రైడ్ డిస్టిలరీ గ్రెయిన్స్ వస్తాయన్నారు.

ఈ ఫ్యాక్టరీ ప్రారంభమమైతే 1000మంది ప్రత్యక్ష ఉద్యోగాలు లభిస్తాయన్నారు. విశ్వ సముద్ర బయో ఎనర్జీ లిమిటెడ్ పెడుతున్న ఇథనాల్ తయారీ కర్మాగారానికి శంకుస్థాపన చేసామన్నారు. దీనికి రూ.315 కోట్లు పెట్టుబడులు పెడుతున్నారన్నారు. 500మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు లభిస్తాయన్నారు, రోజుకు 200కిలో లీటర్లు బయో ఇథనాల్ తయారీఅవుతుందన్నారు. విరిగిన బియ్యం, రంగు మారిన బియ్యం,పాడైపోయిన బియ్యం నుంచి బయో ఇథనాల్‌ను తయారీ చేస్తారన్నారు. దీనివలన వరిసాగుదారులకు మంచి ప్రయోజనమన్నారు. అదే విధంగా మొక్క జొన్నను వినియోగించి రోజుకు మరో 160 డిస్టలరీ తయారీ బైప్రొడక్ట్‌గా డ్రైడ్ డిస్టిలరీస్ గ్రెయిన్స్‌ను ఉత్పత్తి చేస్తారన్నారు. తిరుపతి జిల్లా వరదాయిపాలెం కువ్వకొల్లి వద్ద కాంటినెంటల్ కాఫీ లిమిటెడ్ ఫుడ్, బెవరేజెస్ కంపెనీ వర్చువల్‌గా శంకుస్థాపన చేసినట్లు సిఎం జగన్ తెలిపారు. దీనికి రూ400కోట్లు పెట్టుబడి అవుతుందన్నారు. 400మందికి ≫2



గురువారం వాషింగ్టన్‌లోని వైట్‌హౌస్‌లో అమెరికా అధ్యక్షుడు బైడెన్‌తో ప్రధాని మోడీ

# శాంతి బాటలో భారత్, అమెరికా

### ప్రజాస్వామ్య పునాదులపైనే రెండు దేశాల నిర్మాణం
### అమెరికాలో నాకు దక్కిన గౌరవం అందరు భారతీయులదీ..
### మేం తీసుకున్న నిర్ణయాలు భవిష్యత్తుకు దారిదీపాలు: ప్రధాని మోడీ
### పేదరిక నిర్మూలన, ఆహార భద్రత, వాతావరణ మార్పులపై భారత్‌తో కలిసి పనిచేస్తా: బైడెన్
### ఉమ్మడి మీడియా గోష్ఠిలో ఉభయదేశాధి నేతలు

**వైట్‌హౌస్(అమెరికా), జూన్ 22:** ప్రజాప్రయోజనాలు కాపాడటమే లక్ష్యంగా భారత్, అమెరికా రెండుదేశాలు నిరంతర కృషిచేస్తున్నాయని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఇరుదేశాల వ్యవస్థలు, సంస్థలు ప్రజాస్వామ్య పునాదులపై నిర్మించి ఉన్నాయని చెప్పారు. అమెరికాలో తనకు దక్కినగౌరవం 140 కోట్లమంది భారతీయులకు, నాలుగు మిలియన్ల భారతీయ అమెరికన్లకు లభించిన గౌరవమని మోడీ అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న మోడీ వివిధ రాష్ట్రాల్లోపర్యటించి తిరిగి శ్వేతసౌధానికి చేరుకున్నారు. అమెరికా అధ్యక్ష దంపతులు ఘనస్వాగతం పలికారు. ఆయనకు గౌరవ సూచకంగా సైనికులు 19 రౌండ్లు గాలిలోకి కాల్పులుజరిపారు. అనంతరం ఇరువురు నేతలు సంయుక్తంగా మీడియా సమావేశంలో పాల్గొన్నారు ఈ సందర్భంగామోడీ మాట్లాడుతూ మూడు దశాబ్దాలక్రితం సామాన్యుడిగా అమెరికా పర్యటనకు వచ్చానని గుర్తుచేసారు. ఆనాడు వైట్‌హౌస్‌ను బయటినుంచి చూసానని, ప్రధాని అయ్యాక పలుమార్లు అమెరికా పర్యటనకు వచ్చానని, తాజాగా పెద్ద ఎత్తున జననీరాజనాలతో తొలిసారి శ్వేతసౌధం ≫2



పవన్‌కల్యాణ్‌కు తమ సమస్యలపై దరఖాస్తులు సమర్పిస్తున్న విద్యార్థినులు

## అధికార దాహంతో వైఎస్సార్సీ అల్లర్ల కుట్ర

### జనసేన అధినేత పవన్ కల్యాణ్

**అమలాపురం, జూన్ 22, (ప్రభాతవార్త) :** జిల్లా పేరు మార్పు సందర్భంగా అమలాపురంలో తలెత్తిన అల్లర్లలో వైఎస్సార్సీదే కుట్ర అని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. వారాహి యాత్రలో భాగంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా అమలాపురంలో గురువారం పవన్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అధికార దాహంతో కులాల మధ్య చిచ్చు పెట్టారని వైఎస్సార్సీ పాలకులపై ధ్వజమెత్తారు. ముందుగా స్థానిక సత్యనారాయణ గార్డెన్లో గురువారం జరిగిన జనవాణి కార్యక్రమంలో ఆ అల్లర్లపై పెట్టిన పోలీసు కేసులపై కొందరు ఫిర్యాదు చేశారు. దీనిపై పవన్ కల్యాణ్ మాట్లాడారు. కోనసీమకు అంబేద్కర్ పేరు నామకరణం చేసే విషయంలో తలెత్తిన గోడవల్లో ఎంతో మంది అమాయకు ≫2

# రాష్ట్రాన్ని దోచుకుంటున్న గుజరాత్ సంస్థలు

### విజయ డెయిరీని పునరుద్ధరించకుండా అమూల్‌కు లీజ్ ఏమిటి?
### ఓడరేవులూ గుజరాత్ సంస్థలకే: గిడుగు ధ్వజం

**చిత్తూరు, జూన్ 22 ప్రభాతవార్త:** గుజరాత్ రాష్ట్రంలోని సంస్థలు రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకొంటున్నాయని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ధ్వజమెత్తారు. చిత్తూరులో గురువారం పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు విలేకరులతో మాట్లాడుతూ చిత్తూరు విజయ డెయిరీని సొంతంగా పునరుద్ధరించకుండా గుజరాత్ రాష్ట్రానికి చెందిన అమూల్ సంస్థకు లీజుకు ఇవ్వడంలో ఉద్దేశమేమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలోని ఓడరేవులను గుజరాత్ సంస్థలకు ఇప్పటికే ప్రభుత్వం ధారదాత్తం చేసిందని ఆయన ఆరోపించారు.

సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గుజరాత్‌కు చెందిన పారిశ్రామిక వేత్త సూచన మేరకు ఒక రాజ్యసభ సభ్యత్వం కేటాయించడంతో సిఎం, బిజెకి మధ్య వున్న సంబంధం తెలుస్తోందన్నారు. దేశంలో బిజెపి ప్రభావం తగ్గుముఖం పట్టిందని ఈ విషయం కర్ణాటక రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు తేల్చి చెప్పాయన్నారు. కొద్ది రోజుల్లో జరుగనున్న తెలంగాణ ఎన్నికల్లో సైతం అక్కడి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టనున్నారన్నారు. గత నాలుగేళ్లుగా సిఎం వైఎస్ జగన్ మద్దతుతో రాజ్యసభలో పలు బిల్లులను ఆమోదించుకొన్న ప్రధాని మోడీ ఇప్పుడు ఎన్నికల సమయంలో దూరంపెట్టడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గత నాలుగుసంవత్సరాలుగా దళితులు, మైనార్టీ వర్గాలమీద దాడులు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. మొన్నటికి మొన్న రేపల్లెలో 14 సంవత్సరాల బాలుడిపై గ్రామంలోని పెట్టుబడిదారులు సజీవ దహనం చేశారని ఆరోపించారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మృతి చెందిన బాలుడి కుటుంబ సభ్యులకు 50 వేల రూపాయల ఎక్స్‌గ్రేషియాతోపాటు కుటుంబసభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి పలు ప్రాజెక్టులు తీసుకురావడం జరిగిందని ఈ ప్రాజెక్టులను ప్రజల ఉపయో గర్థం పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. చిత్తూరు ≫2




విలేకరులతో మాట్లాడుతున్న పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు

### కడప, తిరుపతి, మంగళగిరి, విశాఖపట్టణంలో
# క్రికెట్ అకాడెమీలు: సిఎం జగన్

**విజయవాడ,జూన్22, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో క్రికెట్ సహా ఇతర క్రీడల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు. "ఆడుదాం,ఆంధ్ర" పేరిట నిర్వహించనున్న క్రీడా సంబరాలపై క్యాంపు కార్యాలయంలో సిఎం జగన్ గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖపట్టణంలో మరో అత్యాధునిక క్రికెట్ స్టేడియం దిశగా అడుగులు వేయాలన్నారు. ఇది సాకారం అయ్యాక ప్రస్తుతం విశాఖ పట్టణంలో ఉన్న వైఎస్సార్ స్టేడియంను, క్రీడలకు సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌గా తీర్చిదిద్దే దిశగా ముందడుగులు వేయాలన్నారు. ఈ ఆలోచనను ముందుకు తీసుకు వెళ్లాలని సిఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు. రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధికి చెన్నై సూపర్ కింగ్స్ ముందుకు వచ్చిందన్నారు. కడప, తిరుపతి, మంగళగిరి, విశాఖపట్టణంలో క్రికెట్ అకాడెమీల ఏర్పాటు దిశగా ముందుకు సాగాలన్నారు. కచ్చితంగా మన రాష్ట్రం నుంచి ఐపిఎల్ వంటి టోర్నమెంట్లుకు పంపేదిశలో ఒక క్రికెట్ టీమ్ సిద్ధం కావాలన్నారు. ఆడుదాం ఆంధ్ర గ్రామీణ క్రీడా పోటీలు మట్టిలో మాణిక్యాలు వంటి ఆటగాళ్లకు మంచి గుర్తింపు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో ఆయా సంప్రదాయ ఆటలతో పాటు జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న హాకీ, క్రికెట్, షెటిల్, కబడ్డీ ఆటల్లో సమర్థత ఉన్న ఆటగాళ్లు ఉన్నారన్నారు. కుస్తీపోటీలు, ఇతర వ్యక్తిగత ప్రతిభను కనబర్చే సాహస క్రీడాకారులున్నారన్నారు. వారందరిని గుర్తించి ప్రోత్సహించాలన్నారు. పోటీలకు వచ్చే క్రీడాకారులకు ≫2

### పోలవరం కాలువ తవ్వకాలపై
## హైకోర్టు విచారణ

**విజయవాడ,జూన్22,ప్రభాతవార్త ప్రతినిధి:** పోలవరం కాలువ అక్రమ తవ్వకాలు జరిగాయనే ఆరోపణలపై హైకోర్టులో గురువారం విచారణ నిర్వహించారు. ఈ విచారణకు ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్, చీఫ ఇంజనీర్ నారాయణరెడ్డి కోర్టుకు హాజరయ్యారు. రూ.800కోట్లు అక్రమ మైనింగ్ జరిగిందంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ, చీఫ్ ఇంజనీర్లును వ్యక్తిగతంగా హాజరు కావాలని గతంలో న్యాయస్థానం ఆదేశాలు జారీచేసింది. హైకోర్టు ఆదేశాల మేరకు ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్, చీఫ్ ఇంజినీర్ నారాయణరెడ్డి నేడు న్యాయస్థానానికి వచ్చారు. పెద్ద ఎత్తున అక్రమ మైనింగ్ జరుగుతున్నప్పటికి సంబంధిఇత అధికారులు పట్టించుకోవడం లేదని పిటిషనర్ తరుపు న్యాయవాది పాలేటి మహేష్ హైకోర్టు దృష్టికి తీసుకుని వచ్చారు. దీనిపై కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ తదుపరి విచారణను హైకోర్టు మూడు వారాలకు వాయిదా వేసింది.



రైలు పట్టాలు విరిగిన దృశ్యం

# విరిగిన రైలుపట్టాలు

- బాపట్ల జిల్లా ఈపురుపాలెం రైల్వేస్టేషన్ వద్ద ఘటన
- సంఘమిత్ర సూపర్‌ఫాస్ట్ రైలుకు తప్పిన ప్రమాదం
- ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఎక్స్‌ప్రెస్‌కు ఎదురువెళ్లి ఆపిన స్థానికుడు హేమసుందర్

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** సంఘమిత్ర సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు పెను ప్రమాదం తప్పింది. గురువారం ఉదయం 7గంటల సమయంలో బాపట్ల జిల్లా చీరాల మండలం ఈపురుపలెం గ్రామంలో నివాసముండే 48 సంవత్సరాల వయస్సు గల గద్దె హేమ సుందర్ రైలు పట్టాల వైపు వెళ్లిన సమయంలో రైలు పట్టా విరిగినట్లు గమనించి వెంటనే అప్రమత్తమై ఆ ట్రాక్‌పై విజయవాడ వైపు నుండి రైళ్లు వస్తాయని గమనించిన అతను అటువైపు సుమారు అర కిలోమీటరు మేర పరిగెత్తుకుంటూ వెళ్లి విజయవాడ వైపు నుండి బెంగుళూరు వెళ్తున్న సంఘమిత్ర ఎక్స్ ≫2



ప్రమాదంనుంచి కాపాడిన గద్దె హేమసుందర్ బాబు

## జో బైడెన్ దంపతులకు వజ్రాల కానుకలు అందించిన ప్రధాని

### వైట్‌హౌస్ విందులో బహూకరణ

2లో

# మరో 9 చోట్ల జాబ్‌మేళా



వేదికపై మాట్లాడుతున్న ఎంపి విజయసాయి రెడ్డి

### ఎఎన్‌యుకు రూ.50లక్షలు ఎంపి నిధులు
### ఎంపి విజయసాయిరెడ్డి వెల్లడి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూన్22, ప్రభాతవార్త:** నేటియువత కమ్యూనికేషన్ స్కిల్స్‌ను అందిపుచ్చుకుంటే ఏరంగంలోనైనా రాణిస్తారని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో రెండు రోజుల మెగా జాబ్‌మేళాను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాబ్‌మేళాకు వచ్చిన అభ్యర్థులు ఇంటర్వ్యూల్లో అడిగే ప్రశ్నలకు ఎటువంటి బెరుకు లేకుండా ధైర్యంగా సమాధానాలు ఇవ్వాలని సూచించారు. ఇంటర్వ్యూలు చేసే వారిని మెప్పించేందుకు మీలో ఉన్న కమ్యూనికేషన్ స్కిల్స్ ప్రదర్శించాలన్నారు. ఎక్కువ భాషలపై పట్టు సాధించాలని అప్పుడే ఎక్కడైనా రాణించవచ్చునన్నారు. ఉద్యోగాలు రాలేదని బాధపడకుండా మరొక సారి మీప్రయత్నాలను చేపట్టాల న్నారు. గతేడాది వైఎస్ఆర్‌సిపి ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించి దాదాపు 40వేల మందికి ఉద్యోగాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరో 9చోట్ల జాబ్‌మేళాలను నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వివరించారు.

దానిని స్ఫూర్తిగా తీసుకుని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఆ ఒరవడిని కొనసాగిస్తూ జాబ్‌మేళాను నిర్వహించడం అభినందనీయం అన్నారు. వీసి రాజశేఖర్ పట్టుదలగల వ్యక్తి అని అనుకున్నది సాధించేందుకు నిరంతరం శ్రమిస్తాడని కొనియాడారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా వచ్చాక వాలంటీర్, సచివాలయ వ్యవస్థలను ఏర్పాటుచేసి లక్షల్లో ఉద్యోగాలు ఇచ్చారన్నారు. నాగార్జున యూనివర్సిటీలో ఏర్పాటుచేయనున్న ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, మిషెన్ లెర్నింగ్, రోబోటిక్స్, సైబర్ సెక్యూరిటీ వంటి రంగాల్లో అధిక సంఖ్యలో ఉద్యోగాలు వస్తాయన్నారు. యూనివర్సిటీలో ఏర్పాటుచేయనున్న ఇంకుబేషన్ సెంటర్ అభివృద్ధికి ఎంపి నిధుల నుండి రూ.50లక్షలు మంజూరు చేస్తున్నట్లు విజయసాయిరెడ్డి ప్రకటించారు. వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ మాట్లా డుతూ ఏఎన్‌యులో నిర్వహిస్తున్న జాబ్‌మేళాకు వర్సిటీ విద్యార్థులతో పాటు అనుబంధకళాశాలలు, రాష్ట్రంలోఎక్కడినుండైనా పాల్గొన వచ్చునన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి నాయ కత్వం సహకారంతో వర్సిటీలో ప్రపంచస్థాయి వసతులు, సౌకర్యాలు కల్పిస్తున్నామని వాటిని మరింత అభివృద్ధి చేసి గ్లోబల్ యూనివర్సిటీగా తీర్చిదిద్దుతా మన్నారు.

## రావత్‌పై మండిపడిన హైకోర్టు

### బెయిలబుల్ వారంటు జారీ

2లో

వార్త

రాజకీయంగా రూపొందించే పథకాలు చాలావరకు హాస్యాస్పదమైనవే.

–శామ్యూల్ జాన్సన్

# 'విద్యా' పాపంలో ఎవరిపాలెంత?

'చెట్టుకు మడికట్టి ఉందికదా! చెట్టు ఎలా ఎక్కుతారు? కాయలు ఎటుపోతాయి? అన్నట్లుగా ఉంది విద్యారంగం విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు. చట్టాలు చేశాం, నిబంధనలు విధించాం, అధికారులను నియమించాం ఇక అక్రమాలకు అవకతవకలకు ఆస్కారమే లేదను కొంటే ఎలా? ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి, గుర్తింపు లేకుండా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలల విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు ఈ ప్రైవేట్ వ్యాపారానికి మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందని చెప్పక తప్పదు. తెలుగు రాష్ట్రాల్లో వేలాది ప్రైవేట్ పాఠశాలలు గుర్తింపు లేకుండా నడుస్తున్నాయని, పిల్లల భవిష్యత్‌తో ఆటలాడుకుంటున్నాయని ఎన్నోసార్లు ఫిర్యాదులు అందినా పట్టించుకున్న దాఖలాలు లేవు. ఎలాంటి అనుమతి, గుర్తింపు లేకుండా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలను చేర్చవద్దని పత్రికాప్రకటనలు ఇచ్చాం కదా, ఇంకెవరూ మోసపోరనుకుంటూ చేతులు ముడుచుకొని కూర్చోడం అత్యంత దురదృష్టకరం. ప్రైవేట్ విద్యావ్యాపారం విషయంలో అధికారులు ఎంత ఉదాసీనంగా బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారో జరిగిన, జరుగుతున్న సంఘటనలు స్పష్టం చేస్తున్నాయి. ఎంతోకాలంగా ప్రభుత్వ గుర్తింపు లేకుండా కనీస వసతులు కల్పించకుండా ఎన్నో పాఠశాలలు తెలుగు రాష్ట్రాల్లో నిరాటంకంగా నడుస్తుండడం దక్షిణలతోనో, పైరవీలు, ఒత్తిళ్లతోనో అధికారగణం కళ్లుమూసుకుంటుందనే ఆరోపణలను కొట్టివేయలేం. కొత్త విద్యాసంవత్సరం ఆరంభమైంది. కనీసం ఈ యేడాది అయినా అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఇటు తెలంగాణలోనూ ప్రభుత్వాలు ఈ విషయంలో శ్రద్ధతీసుకొని గుర్తింపు, అనుమతి లేని పాఠశాలల్లో చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కొన్ని పాఠశాలలకు ఐదోతరగతి వరకు అనుమతి ఉన్నా ఎనిమిది, పది తరగతుల వరకు బోధన చేస్తున్నారు. సమగ్రంగా రెండు రాష్ట్రాల్లో తనిఖీ చేయించి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా విద్యా బోధన ప్రామాణికాలకు ఆధారంగా, వాటికి గుర్తింపు ఇవ్వడమో, లేక వాటిని మూసివేయించడమో చేయాలి. అసలు ఈ గుర్తింపులేని పాఠశాలలు ఎవరికీ తెలియకుండా రహస్యంగా ఏమీ నడవడంలేదు. వాటి యాజమాన్యాలు పెద్ద పెద్ద బోర్డులు, కరపత్రాలు, ప్రకటనలతో పెద్దఎత్తున ప్రచారం చేసుకుంటున్నాయి. ఇదంతా విద్యాశాఖ అధికారులకు తెలియకుండా జరుగుతుందని అనుకోలేం. ఇలా అక్రమంగా నడిచే పాఠశాలలు తనిఖీలకు వివిధ స్థాయిల్లో ఎందరో అధికారులు ఉన్నారు. ఈ పాఠశాలలు అధికార యంత్రాంగం వెళ్లలేనంత దూరంలో మారుమూల గ్రామాల్లో లేవు. నగరాలు, పట్టణాల్లో, చివరకు గ్రామాలకు సైతం విస్తరించి పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. అంతెందుకు మంత్రులు, ముఖ్యమంత్రితోపాటు ఉన్నతాధికారులు అందరూ ఉండే హైదరాబాద్, దాని పరిసర ప్రాంతాల్లో వెయ్యికిపైగా గుర్తింపు లేని పాఠశాలలు ఉన్నట్లు చెప్తున్నారు. ఈ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు లక్షలాది మంది విద్యార్థులు చదువుతున్నారు. విద్యాసంవత్సరం ఆరంభమైన రెండు, మూడు నెలల తర్వాత గుర్తింపు లేని పాఠశాలల్లో పిల్లలను చదివించవద్దని ప్రకటనలు ఇస్తున్నారు. కానీ ఈ ప్రకటనలు విద్యార్థుల తల్లిదండ్రులను గందరగోళంలో పడేస్తున్నాయి. ఆ పిల్లల భవిష్యత్ ఏంకావాలి? ఆ పాఠశాలలు ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్ ఇచ్చినా అవి చెల్లవు. ఆ పరిస్థితుల్లో తల్లిదండ్రులు ఏం చేయాలి? విద్యాసంవత్సరం ఆరంభమైన రెండు, మూడు నెలల తర్వాత అలాంటి ప్రకటనలు ఇవ్వడంలోని ఆంత్యరమేమిటి? పోనీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించుదామనుకుంటే వాటి పరిస్థితి ఎలా ఉందో వేరే చెప్పక్కర్లేదు. మధ్యాహ్న భోజనం పెడతాం, ఉచితంగా పుస్తకాలు ఇస్తాం, ఫీజులు అక్కర్లేదంటూ ఎన్నో ఆశలు చూపినా పేదలు సైతం ఆ వైపు కన్నెత్తి చూడడం లేదు. రోజూ కూలి చేసేవారు సైతం అప్పోసప్పో చేసి తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లోనే చేరుస్తున్నారే తప్ప సర్కారు బడులవైపు పోవడం లేదు. ఏ అవకాశం లేనివారు మరో దారిలేని వారు మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేరుస్తున్నారు. దీనికితగ్గట్టు ప్రభుత్వ పాఠశాలల్లో మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్లు లాంటివి లేవు. ఎన్నో పాఠశాలలకు ప్రహరీగోడలు లేవు. క్రీడామైదానాల సంగతి చెప్పక్కర్లేదు. కనీస వసతులు లేని ప్రైవేట్ పాఠశాలల గుర్తింపులు రద్దు చేస్తామని ప్రకటనలు ఇచ్చే ప్రభుత్వ పెద్దలు, ప్రభుత్వరంగంలో నడుస్తున్న పాఠశాలల్లో నిబంధనలు పాటించకుండా ఇతరులు పాటించాల్సిందేనని ఆదేశించే నైతిక హక్కు ఎలా ఉంటుంది? అలాని ప్రభుత్వరంగంలో విద్యావిభాగానికి నిధులు వెచ్చించడం లేదని చెప్పడం లేదు. యేటా వేలాది కోట్ల రూపాయలు కేటాయిస్తున్నారు. వీటికితోడు కేంద్రప్రభుత్వం మరెన్నో నిధులు సమకూరుస్తున్నది. అందరికి విద్య అన్నది జాతీయ లక్ష్యం. ఇందుకోసం సర్వశిక్ష అభియాన్ లాంటి అనేక పథకాలను ప్రవేశపెట్టారు. పెద్దఎత్తున నిధులు వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు రావడం లేదు. మొత్తం మీద ప్రభుత్వరంగంలో నాణ్యమైన విద్య రోజురోజుకు పేదలకు దూరమైపోతున్నది. లక్ష్మీప్రసన్నులకు మాత్రమే సరస్వతీ కటాక్షం లభిస్తున్నది. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా పరిస్థితుల్లో మార్పురాకపోవడం దురదృష్టకరం. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. మంచి అయినా, చెడు అయినా దాన్ని చేసినవారు, చేయించినవారు, ప్రోత్సహించినవారు చేస్తుంటే చూస్తూ మౌనంగా ఉన్నవారు అందరూ భాగస్వాములే. మంచిపని అయితే పుణ్యాన్ని, చెడ్డపని అయితే పాపాన్ని అంతాకలిసి పంచుకోవాల్సిందే.

ఒక జాతిని అది ఉన్న స్థితి నుంచి, అది ఉండవలసిన స్థితికి మార్చేందుకు పోరాడేవారే నిజమైన రాజనీతిజ్ఞులు.



డబ్ల్యు.ఆర్. ఆల్జర్

అసహ్యకర విషయాలను అద్భుతరీతిలో వివరించగలగడమే రాజనీతి శాస్త్రం.



ఐజక్ గోల్డ్‌బర్గ్

## ప్రజావాక్కు

### ముద్రగడ రాజకీయాల్లో ఉన్నారా?

ముద్రగడ పద్మనాభం గారు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలను తప్పుపడుతూ బహిరంగ లేఖ రాయడం సబబు కాదు. రాజకీయాల్లో దూషణలపర్వం ఎప్పటినుంచో కొనసాగుతున్న వైనం ముద్రగడగారికి తెలియదా? వైకాపా నేతలు పవన్ కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు నిత్యం చేస్తున్నారు. వాటిపై ముద్రగడఏనాడైనా స్పందించారా? కాపులకోసం పోరాడుతున్నానని చెప్పిన ముద్రగడ గత నాలుగు సంవత్సరాలుగా కాపుల సమస్యలపై ఏనాడైనా స్పందించారా? కాపుల రిజర్వేషన్స్‌పై ఎందుకు మౌనంగా ఉంటున్నారు? మీ రహస్య ఎజెండా ఏమిటి? మీ రాజకీయాలకు కాపు కులాన్ని వాడుకోవడం దుర్మార్గం కాదా? ముద్రగడ అతితెలివిమాని తనవైఖరిని సమీక్షించుకోవాలి. అంత నిఖార్సయిన పెద్ద మనిషి అయితే సొంతంగా పార్టీ పెట్టి విమర్శలకు దిగాలి. సంకుచిత చౌకబారు ఆలోచనలతో ఉన్న గౌరవం పోగొట్టుకుంటున్న వైనం ముద్రగడ గుర్తెరగాలి. కుల రాజకీయాలకు కాలం చెల్లింది. ప్రజలు నేతల ముసుగు రాజకీయాలను గమనిస్తున్నారు.

–గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### యువతకు ఉపాధి కల్పించండి!

ఏ రాజకీయ పార్టీ అయినా హామీలు ఇచ్చేముందు దేశ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని, అన్ని కోణాల్లో ఆలోచించి ఒక నిర్ణయం తీసుకోవాలి. ఇచ్చే హామీలు ఆచరణ యోగ్యమా? కాదా? అందుకు తగిన వనరులున్నాయా? ప్రత్యామ్నాయమార్గాలుఏమిటి? తదితర అంశాలను నిపుణులతో చర్చించి హామీలివ్వాలి. అంతేకాని తమ స్వార్థం కోసం ఉచితపథకాలు ప్రకటించి దేశాన్నిఅప్పుల ఊబిలోకి నెట్టేయ్యడం భావ్యంకాదు. ఉచితాలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వస్తే, ఆతరువాత దేశ ఆర్థిక పరిస్థితి, దేశ భవిష్యత్తును కాపాడేదెవరు? నేతలందరూ బాగా ఆలోచించి యువతకు ఉపాధి కల్పించడంలో శ్రద్ధ చూపాలి.

–కాయల నాగేంద్ర, హైదరాబాద్

### భవిష్యత్తు అంధకారమే!

రాష్ట్రాభివృద్ధి, తలసరి ఆదాయం గణనీయంగా పెరిగాయని పాలకులు చేస్తున్న వాదనలో నిజం లేదు. వివిధ కారణాలతో పరిశ్రమలు మూతబడుతున్నాయి. కొత్తగా పరిశ్రమలు రావడం లేదు. ఉపాధికోసంప్రజలు గతంలో ఎన్నడూలేనివిధంగా ఇతర రాష్ట్రాలకుతరలి వెళుతున్నారు. కనీసం పెట్టిన పెట్టుబడులు రాక రైతులు రుణాల ఊబిలో కూరుకుపోతున్నారు. పెరిగిన ధరలతో మధ్యతరగతి ప్రజలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.

–ఎన్.రఘురామ్, హైదరాబాద్

### మీకు చిత్తశుద్ధి లేదు!

అమరావతే రాజధాని అని రాష్ట్ర, కేంద్ర బిజెపి నేతలు చిలక పలుకులు పలుకుతున్నారు. గత నాలుగు సంవత్సరాలుగా ఒక క్రమ పద్ధతిలో అమరావతిని విధ్వంసం చేస్తుంటే వినోదం చూస్తున్నారు? రాష్ట్ర పాలకులు కేంద్రానికి చెప్పే నిర్ణయం చేశాం అంటున్నారు. గత ప్రభుత్వంలో బిజెపి కూడా భాగస్వామ్య పార్టీగా అధికారం పంచుకున్నారు. అమరావతి బృహత్తర ప్రణాళికకు అప్పటి కేబినెట్ ఆమోదంతెలిపింది. ఆ బృహత్తర ప్రణాళిక అమలు చేయించవలసిన బాధ్యత కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపిదికాదా? కేంద్రప్రభుత్వ కార్యాలయాలకు సంస్థలకు అమరావతిలో భూములు కేటాయించినా నిర్మాణాలు ఎందుకు చేపట్టలేదు. ఈ దుస్థితికి అమరావతి రాజధానిగా భూమిపూజ చేసిన ప్రధాని సిగ్గుపడాలి. మీ దొంగ నాటకాలు రాష్ట్ర ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. మీకు ఇక్కడ ఒక్క శాతం ఓట్లు కూడా రాని పరిస్థితి ఉంది. ఇదే నిజం.

–జి.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### మంటల్లో మణిపూర్

మణిపూర్‌లో నిత్యావసరాలధరలు ఆకాశాన్ని అంటడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. దేశమంతటా ఉన్న ఎండలకు తోడు, అక్కడ అల్లర్ల వల్ల ప్రజలు వీధుల్లోకి రాలేక, ఇళ్లల్లో ఉండలేక మాడిపోతున్నారు. నిత్యావసరాల ధరలు ఎన్నడూ లేనంతగా పెరిగిపోయాయి. గ్యాస్ సిలిండర్, పెట్రోల్, కూరగాయలు, మాంసం, చేపల ధరలు ఆకాశానంటుతున్నాయి. జరుగుతున్న ఘటనలు చూస్తుంటే అసలు మణిపూర్‌లో ప్రజాప్రభుత్వం ఉందా అన్న ప్రశ్న ఇప్పుడు తలెత్తుతోంది. ఆందోళనకారులను చర్చలకు పిలిచి సముదాయించే ప్రయత్నం జరగడం లేదు. కుకీలకు సాయంగా నాగా తీవ్రవాదులు కూడా ఆందోళనల్లో పాల్గొంటున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తేనే ఈ పరిస్థితులు అదుపులోకి వస్తాయి.

–సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### సంక్షేమ హాస్టల్లో సీట్లు

తెలంగాణరాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీబిసి వికలాంగులసంక్షేమ హాస్టల్లో కొన్ని హాస్టల్లో సీట్లు చాలా మిగిలి ఉంటున్నాయి. విద్యార్థులు హాస్టల్లో చేరడంలేదు. వాటిని మినీ గురుకులాలుగా తీర్చిదిద్దాలి. హాస్టల్లో విద్యార్థులు ఉండడానికి తగిన సౌకర్యాలు మెరుగుపరచాలి. మేను ప్రకారం ప్రతిరోజు వంటలు వడ్డించాలి. ఉదయం, సాయంత్రం విద్యార్థులకు ట్యూటర్‌ల చేత ట్యూషన్ చెప్పించాలి. పాఠశాలలకు దూర ప్రాంతాల నుండి వచ్చిపోయే విద్యార్థులకు హాస్టల్లో తప్పనిసరిగా వసతి కల్పించాలి.

–ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అడవి బిడ్డలకు దక్కని న్యాయం!

**పోడుపట్టాల ఎంపికలో రాజకీయ జోక్యాన్ని నివారించాలి. పోడు సేద్యం చేసుకొంటున్న రైతులను ఇబ్బందులు పెట్టకుండా ఫారెస్టు వారికి ఖచ్చితమైన ఆదేశాలివ్వాలి. పట్టాలతో నిమిత్తం లేకుండా సేద్యంలో ఉన్న పోడు రైతులందరికీ రైతుబంధు, బ్యాంకురుణాలు, పంట నష్టపరిహారం లాంటి సదుపాయాలను వర్తింపచేయాలి. ఇష్టానుసారంగా కొద్ది మందికి పట్టాలిచ్చి మెజారిటీ పోడు రైతులకు అన్యాయం చేయడాన్ని అన్నివర్గాల ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించాలి.**



గౌని ఐలయ్య

అటవీ హక్కుల చట్టం ప్రకారం 2005 నాటికి పోడు సేద్యం చేస్తున్న రైతులందరికీ పట్టా హక్కులు కల్పించాల్సిఉండగా కొద్ది మందికి మాత్రమే తూతూ మంత్రంగా పట్టాలిచ్చి గత పాలకులు చేతులు దులుపుకొన్నారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత ముఖ్యమంత్రి పోడు రైతులకు జరిగిన అన్యాయాన్ని సరిచేస్తామని 2014 జూన్ 2 తెలంగాణ ఆవిర్భావం నాటికి పోడు సేద్యం చేసుకొంటున్న వారందరికీ పట్టాలిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఎన్నికల సందర్భంగా పోడు రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, త్వరలోనే పోడు సమస్యను పరిష్కరిస్తామని ప్రకటనలు చేశారు. పోడు రైతులకిచ్చిన మాటను నిలబెట్టుకోకపోగా గత పాలకులను తలదన్నే విధంగా పోడు రైతులను ఇబ్బందులకు గురిచేశారు. ఫారెస్టువారిని ఉసిగొలిపి ఆదివాసీల పోడు భూములలో కందకాలు తవ్వటం, పంటబోర్లను, కరెంటు లైన్లను పీకేయడం, వారి పంటలను యంత్రాలతో ధ్వంసం చేయడం, వారిని బలవంతంగా భూముల నుండి వెళ్లగొట్టి ఆ భూములలో హరితహారం మొక్కలు పెట్టించడం లాంటి విధ్వంసకర చర్యలకు పాల్పడ్డారు. ఒకవైపు పట్టాలిస్తామంటూనే వేలాది ఎకరాల సాగు భూములను ఫారెస్టు వారు గుంజుకొన్నారు. జీవనాధారాన్ని కోల్పోయిన అనేకమంది ఆదివాసీ పోడు రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. తెలంగాణలో ప్రధానంగా ఉమ్మడి ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల పరిధిలో పోడు రైతుల పరిస్థితి జీవన్మరణ సమస్యగా మారింది. దీనిపై పోడు రైతులు, విప్లవ సంస్థలు, రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన చేసిన ఫలితంగా ఇరకాటంలో పడిన రాష్ట్ర ప్రభుత్వం 2021 నవంబర్ 8 నుండి పోడు రైతుల నుండి అప్లికేషన్లు ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించింది. ప్రభుత్వం పెట్టిన నెల రోజుల వ్యవధిలో రాష్ట్రవ్యాప్తంగా 2845గ్రామాల నుండి 4లక్షల 14వేల 353 మందిపోడు రైతులు 12లక్షల 46వేల 846 ఎకరాల పోడు భూమిపై పట్టా హక్కుల కోసం అప్లికేషన్లు పెట్టుకొన్నారు. దరఖాస్తుల స్వీకరణ తర్వాత వాటిని మూలనపడేసి పోడురైతులపై దమనకాండను యధావిధిగా కొనసాగించారు. దీనిపై ఇప్పటిదాకా తేల్చకుండా పరిస్థితి తీవ్రరూపం దాల్చినప్పుడు చల్లబరచడానికి ఇదిగో ఇస్తాం, అదిగో ఇస్తాం అంటూ ముహూర్తాలు పెడుతూ సాగదీశారు. ఈ సంవత్సరం ఫిబ్రవరిలో బడ్జెట్ సమావేశాల సందర్భంగా 11.50 లక్షల ఎకరాలకు పోడు పట్టాలిస్తామని అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటించారు. ఆ సందర్భంగా ఇకనుండి అడవి నరకబోమని లబ్దిదారులు, ప్రజాప్రతినిధులు రాతపూర్వకంగా హామీ ఇవ్వాలని కూడా మాట్లాడారు. అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ఎప్పుడెప్పుడు అమలులోకి వస్తుందా పోడు రైతులు కళ్లల్లో ఒత్తులు వేసుకొని ఎదురు చూస్తుండగా తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఇప్పుడు ఎన్నికల కోసం ప్రకటిస్తున్న తాయిలాలలో భాగంగా జూన్ 24 నుండి 30 వరకు పోడుపట్టాలు పంపిణీ చేస్తామని ప్రకటించారు. ఇప్పటిదాకా ఊరించి ఉసూరు మనిపించినట్లుగా అదికూడా ఒక లక్షా 55వేల393 మందికి నాలుగు లక్షల 93 ఎకరాల భూమికి మాత్రమే పట్టాలిస్తామని చెపుతున్నారు. దీనివలన అప్లికేషన్లు పెట్టుకొన్నవారిలో ఒకవంతు మందికి



పట్టాలు లభిస్తే రెండొంతుల మందికి పట్టాలు రాని పరిస్థితి ఏర్పడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం పోడు రైతుల నుండి పట్టాల కోసం దరఖాస్తులు తీసుకొన్న తర్వాత కూడా పోడు రైతులపై ఫారెస్టు వారి దాడులు ఆగలేదు. దరఖాస్తులు పెట్టుకొన్న వారి భూములలో కూడా కందకాలు తవ్వి, ప్లైర్ల విధ్వంసానికి పాల్పడ్డారు. ఇప్పుడు కొద్దిమందికి పట్టాలిచ్చిన తర్వాత మిగిలిన 8,46,000 ఎకరాల్లో సేద్యం చేసుకొంటున్న పోడు రైతుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారనున్నది. పట్టాల ప్రక్రియ నడుస్తున్నందున కొంత కాలం తర్వాత ఫారెస్టు అధికారులు ఇక నుండి వారిని భూముల దరిదాపులకు రానివ్వకుండా తరుముతారనటంలో సందేహం లేదు. పోడు జీవనాధారంగా బతుకుతున్న వీరికి భరోసా ఇవ్వాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికుంది. కానీ వీరిని ఏనాడు పట్టించుకొన్న పాపానపోలేదు. అప్పుడప్పుడు ఊరడింపు మాటలు తప్ప ఇప్పటిదాకా చేసిందేమీ లేదు. చెపుతున్న మాటలకు చేస్తున్న పనులకు పొంతన ఉండటం లేదు. అటవీ హక్కుల చట్టాన్ని పక్కన పెట్టిపోడు భూములపై పూటకో మాట మాట్లాడుతున్నారు. పట్టాలిచ్చినా అటవీభూములపై ఫలసాయం అనుభవించడం తప్ప వారికి ఎలాంటి హక్కులు ఉండబోవని, ఆ భూములపై ప్రభుత్వానికే అన్ని హక్కులుంటాయని మాట్లాడుతున్నారు. పట్టాలు పొందడానికి అటవీ హక్కుల చట్టం నిర్దేశించిన మార్గదర్శకాలను నిబంధనలను పక్కన పెట్టి ఫారెస్టు శాఖవారికి అధికారాలు కట్టబెట్టారు. అటవీహక్కుల గుర్తింపు చట్టంలో ఎక్కడా అవకాశం లేకపోయినా తమ పార్టీ ప్రజాప్రతినిధుల పట్టాల పంపిణీలో స్థానం కల్పించారు. దీని వలన పోడు పట్టాల ఎంపికలో రాజకీయ జోక్యానికి అవకాశం కలిగింది. గ్రామాలలో అధికార పార్టీ కార్యకర్తలు పోడు రైతులను భయపెట్టి లొంగదీసుకోవడం, ప్రలోభాలకు గురిచేయడంతోపాటు పట్టాలిప్పిస్తామని వారివద్ద చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారు. అటవీ హక్కుల చట్టం నిర్దేశించిన నిబంధనలను ప్రభుత్వం పాటించడం లేదు. చట్టంప్రకారం పట్టాలిస్తున్న వారి లిస్టును గ్రామసభ ముందు పెట్టడం, తిరస్కరించిన వారి క్లెయిమ్‌లను దరఖాస్తుదారులకు తెలియచేయడం లాంటివేమీ అధికారులు చేయడం లేదు. ప్రభుత్వ ఆదేశాల వల్లనే వారు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఎన్నికలు సమీపిస్తున్నందున పట్టాలు రాని వారిని ఊరడించడానికి ఇది మొదటి దఫా మాత్రమేనని మిగతా వాటికి కూడా తర్వాత పట్టాలిస్తామని నమ్మబలుకుతున్నారు. ఈ మాటల్లో ఎంతమాత్రం నిజాయితీ లేదు. అసలు గిరిజనులకు, ఆదివాసీలకున్న రాజ్యాంగ రక్షణలను, హక్కులను కూడా ఆయన గుర్తించ నిరాకరిస్తున్నారు. మొదటి నుండి పోడు రైతులు, కౌలు రైతుల ఎడల ప్రభుత్వపెద్దలు వ్యతిరేక వైఖరిని అవలంబిస్తున్నారు. వారిని రైతులుగా గుర్తించడానికే ఆయన సిద్ధంగా లేరు. రాష్ట్రంలో పోడు వ్యవసాయం గణనీయమైన సంఖ్యలో సాగుతుందనేది వాస్తవం. పోడు పట్టాల కోసం దరఖాస్తులే దానికి నిదర్శనం. అది నిన్నమొన్న ప్రారంభమైనదికాదు. ఆదివాసీల జీవన విధానంలో అదొకభాగం. దానిని ప్రభుత్వం గుర్తించాలి. పోడు రైతులపై జాలి చూపి కొందరికి పట్టాలివ్వడం సమస్యకు పరిష్కారం చూపదు. పోడువ్యవసాయాన్ని గుర్తించి దానికి రక్షణ, చట్టబద్ధత కల్పించాల్సిన అవసరం ఉంది. జీవనాధారంగా పోడు వ్యవసాయం చేస్తున్న వారందరికీ పట్టా హక్కులు కల్పించాలి. కెసిఆర్ ప్రభుత్వం పోడు రైతుల పట్టాల విషయంలో పారదర్శకత పాటించాలి. పోడుపట్టాల ఎంపికలో రాజకీయ జోక్యాన్ని నివారించాలి. పోడు సేద్యం చేసుకొంటున్న రైతులను ఇబ్బందులు పెట్టకుండా ఫారెస్టు వారికి ఖచ్చితమైన ఆదేశాలివ్వాలి. పట్టాలతో నిమిత్తం లేకుండా సేద్యంలో ఉన్న పోడు రైతులందరికీ రైతుబంధు, బ్యాంకురుణాలు, పంట నష్టపరిహారం లాంటి సదుపాయాలను వర్తింపచేయాలి. ఇష్టానుసారంగా కొద్ది మందికి పట్టాలిచ్చి మెజారిటీ పోడు రైతులకు అన్యాయం చేయడాన్ని అన్నివర్గాల ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించాలి. ●

# పతకాల పంట తగ్గిన మన 'ఆటలు'

బుర్ర మధుసూదన్ రెడ్డి

జూన్ 23, 1894న కెనడా, ఆస్ట్రియా, యుకె, బెల్జియం, గ్రీస్, పోర్చుగల్, స్విట్జర్లాండ్, ఉరుగ్వే, వెనిజులా అనబడే తొమ్మిది దేశాల నేషనల్ ఒలింపిక్ కమిటీ సారథ్యంలో అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవం నిర్వహించడం ప్రారంభించారు. వయసు, కులమతాలు, ప్రాంతాలు, లింగ భేదాలు లేకుండా క్రీడల పట్ల ఆసక్తిని, అభిరుచిని పెంపొందించే సదుద్దేశ్యంతో ప్రతియేటా 23 జూన్ రోజున ప్రపంచ దేశాలన్నీ ఒలింపిక్ దినోత్సవాన్ని పాటించడం జరుగుతున్నది. ప్రతి ఒక్కరు క్రీడల ప్రాముఖ్యతను గ్రహించి శారీరక, మానసిక వికాసం కోసం దైనందిన జీవితంలో అవుట్‌డోర్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ పట్ల ఆసక్తి చూపాలి. శారీరక చురుకుదనం, మానసిక దృఢత్వం వేటలో క్రీడలకు కొంత చోటు ఇవ్వడం ద్వారా వ్యాధి నిరోధకశక్తిని పోగు చేసుకోవాలి. అంతర్జాతీయ ఒలింపిక్‌కమిటీ, ప్రపంచ ఆరోగ్య సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ ఒలింపిక్ దినం–2023 నినాదంగా 'లెటజ్ మువ్' అంశాన్ని తీసుకొని కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. క్రీడల ద్వారా అంతర్జాతీయ సమైక్యత, మానవాళి ఏకీకరణ, శారీరక క్రియాశీలత, మానసిక పటుత్వం సాధించేవేదికల్లో క్రీడలు అతి ముఖ్యమైనవని గమనించాలి. అంతర్జాతీయ ఆధునిక ఒలింపిక్ కమిటీ తొలి అధ్యక్షుడు 'చార్లెస్ పెరీ డి ఫ్రైడీ'ని నియమించడంతో ఆయనను 'ఆధునిక ఒలింపిక్ క్రీడల పితామహుడి'గా పిలుస్తున్నాం. అంతర్జాతీయ క్రీడా సంబరంగా స్ఫూర్తిని కలిగించే ప్రయత్నంలో భాగంగా 23 జూన్ 1987 నుంచి 150 దేశాల జాతీయ ఒలింపిక్ కమిటీలకు చెందిన పురుష, మహిళ, పిల్లల్ని ఒక చోటికి చేర్చే వేదికగా ప్రతి యేటా అంతర్జాతీయ ఒలింపిక్ దినం సందర్భంగా 'ఒలింపిక్ డే రన్' నిర్వహించుట ఆనవాయితీగా వస్తున్నది. అంతర్జాతీయ ఒలింపిక్ దినం వేదికగా క్రీడా, సాంస్కృతిక వేడుకలతోపాటుగా సెమినార్లు నిర్వహించడం జరుగుతుంది. ఒలింపిక్ డే నినాదాలుగా క్రియాశీలత, నేర్చుకోవడం, కనుగొనుట, అనుబడే మూడు ముఖ్య అంశాలు చేర్చబడ్డాయి. క్రియాశీలతలో శారీరక పటుత్వం కలుగుతుంది. నేర్చుకోవడంలో అనే అంశంలో మానవీయత, అంటువ్యాధుల కట్టడి, విద్య, మానవ అక్రమ రవాణా, మహిళా సాధికారత, ఆరోగ్య పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణ, శాంతిస్థాపన, సమాజాభివృద్ధి,





స్నేహవిస్తరణ, మానవాళిని గౌరవించడం అనే భావనలు ఇమిడి ఉంటాయి. కనుగొనడం అనే అంశంలో భాగంగా క్రీడా వ్యాప్తికి కంకణబద్ధులు కావడం, లింగ వివక్షకు తావులేకుండా చూసుకోవడం, అన్ని వయసులు వర్గాల వారిని ప్రోత్సహించడం లాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అమెరికాలో 60–5శాతం(దాదాపు 160 మిలియన్లు) ప్రజలు స్థూలకాయ సమస్యలతో బాధపడుతున్నారు. సబ్‌సహారా ఆఫ్రికన్ ప్రాంతంలో 237 మిలియన్ల ప్రజలు పోషకాహార లోపంతో నరకం అనుభవిస్తున్నారు. ఒలింపిక్ డే వేదికలో క్రీడలు మాత్రమే కాకుండా సామాజికాభివృద్ధి అంశాలు కూడా చర్చించడం జరుగుతుంది. రెండవ ప్రపంచ యుద్ధం కారణంగా 1940, 1944లో ఒలింపిక్ క్రీడలు నిర్వహించలేదు. 1900 పారిస్ ఒలింపిక్స్ నుంచి ఇండియా ఒలింపిక్ క్రీడల్లో పాలుపంచుకుంటూ అథ్లెటిక్స్‌లో ఏకైక క్రీడాకారుడు నార్మన్ ప్రిచ్చర్డ్ ఆసియాలోనే తొలిసారి రెండు వెండి పథకాలు గెలవడం జరిగింది. ఇప్పటి వరకు భారత క్రీడాకారులు 9 బంగారు, 7 వెండి, 12 రజత పతకాలు గెలవడం జరిగింది. 1920 నుంచి సమ్మర్ ఒలింపిక్స్, 1964 నుంచి వింటర్ ఒలింపిక్ క్రీడల్లో భారత జట్టు పాల్గొంటున్నాయి. సర్ దొరాబ్జీ టాటా చొరవతో 1923–24లో ఏర్పడిన ఇండియన్ ఒలింపిక్ కమిటీ నేతృత్వంలో 140 కోట్లకుపైగా దేశ జనాభా కలిగి ఉన్నప్పటికీ గత శతాబ్దకాలంలో 35 ఒలింపిక్ పతకాలు మాత్రమే గెలవడం అత్యంత విచారకరం. అదే క్రమంలో 33.3 కోట్ల జనాభా మాత్రమే కలిగిన అమెరికా 2,633 ఒలింపిక్ పతకాలు గెలుపొందడం గమనించాలి. 2048లో భారతదేశం ఒలింపిక్, పారా ఒలింపిక్ క్రీడలు నిర్వహించేందుకు సంసిద్ధతను వ్యక్తం చేస్తూ తన గట్టి ప్రయత్నాలను ప్రారంభించింది. మనదేశంలో 34 రాష్ట్ర ఒలింపిక్ సంఘాలు, రైల్వే, సర్వీసెస్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డులు ఉన్నాయి. ప్రస్తుతం 38 జాతీయ క్రీడా ఫెడరేషన్లు సభ్యులుగా ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ పనిచేస్తున్నది. రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ పరిధిలో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్లు చురుకైన బాధ్యతలు నిర్వహిస్తున్నాయి. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన ఇండియాలో క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం, వసతుల లేమి, మౌలిక వనరుల కొరత, ప్రోత్సాహం కొరవడడం, మితిమీరిన రాజకీయ జోక్యంలాంటి కారణాలతో ఒలింపిక్స్‌లో పూర్తిజట్లు పాల్గొంటున్నప్పటికీ పతకాల పంట పండకపోవడం అత్యంత బాధాకరం. ప్రపంచంలోనే అతిపెద్ద యువశక్తి కలిగిన యంగ్‌ఇండియాలో యువత క్రీడలపట్ల ఆసక్తి కనబర్చి అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని కోరుకుందాం. ఈలక్ష్యంతో ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ భారతదేశ కీర్తిని, క్రీడా వేదికల మీద ఇనుమడింప చేయాలి. ●

# మణిపూర్‌లో క్షీణిస్తున్న శాంతిభద్రతలు!

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్

మైయితీ, కుకీ తెగల మధ్య ప్రభుత్వం రగిల్చిన కారుచిచ్చు నేడు మణిపూర్‌ను నిలువునా అగ్ని గుండంగా మార్చివేసింది. ఇప్పటికే 50 రోజులు గడుస్తున్నా విద్వేషపు మంటలు చల్లారడం లేదు. ఆర్మీ ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్, అసోం రైఫుల్స్ దళాలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నా సాధారణ శాంతియుత పరిస్థితి నెలకొనలేదు. కాగా రోజురోజుకీ అక్కడ హింసాకాండతో పరిస్థితులు మరింతగా దిగజారిపోతున్నాయి. ఇప్పటికే కేంద్ర విదేశాంగ శాఖ సహాయమంత్రి రాజ్‌కుమార్ రంజన్ సింగ్ ఇంటికి నిప్పు పెట్టారు. ఇద్దరు ఎమ్మెల్యేల ఇళ్లను కూడా దుండగులు తగలబెట్టారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు వీరేంద్ర సింగ్ కేబినెట్లో రెండవ ర్యాంక్‌గా ఉన్న వ్యక్తి. ఆయన ఇంటికి కూడా విధ్వంసకారులు నిప్పుపెట్టే ప్రయత్నం చేశారు. మణిపూర్‌లో శాంతిభద్రతలు ఎంతగా క్షీణించాయో ఈ సంఘటనలు రుజువు చేస్తున్నాయి. ప్రభుత్వ అంచనాల ప్రకారం ఈ మతం మారణహోమంలో ఇంతవరకు 120 మంది దివంగతులయ్యారు. నాలుగువేలకుపైగా నివాస ప్రాంతాలు అగ్నికి ఆహుతయ్యాయి. 60వేల మందికి గూడు చెదిరింది. ఏ క్షణాల్లో ఏమూల నుండి ఎలా దాడి జరుగుతుందోనని ప్రాణభయంతో ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు. బతుకుజీవుడా అంటూ వేలాది మంది గిరిజనులు పొరుగు రాష్ట్రాలకు తలదాచుకునేందుకు శరణార్థులుగా, ప్రాణభయంతో వలసపోతున్నారు. తిండిగింజలు, కనీస నిత్యవసర వస్తువులు బజారులో దొరకడం లేదు. ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారు. వైద్యసేవలు అందక అనేక మంది ప్రాణాలు కోల్పోవడం నిత్యకృత్యం అయింది. ప్రధాని చెప్పే డబుల్ ఇంజన్ ప్రభుత్వాలు వస్తే జరిగేది వికాస్ కాదు విధ్వంసమే అనడానికి మణిపూర్‌లో జరుగుతున్న మారణకాండే ఒక ఉదంతంగా చెప్పుకోవచ్చు. మణిపూర్ సంక్షోభానికి ఒక పరిష్కార మార్గం చూపండని కేంద్రాన్ని కోరేందుకు ఆ రాష్ట్రం నుంచి వెళ్లిన ప్రతిపక్షాల నేతల బృందం ఢిల్లీలో పది రోజులుగా పడిగాపులు కాస్తున్నా ప్రధాన మంత్రి అపాయింట్మెంట్ వారికి దొరకలేదు. మణిపూర్‌మంటల్లో భగభగా మండుతూ ఉంటే దానికిపరిష్కారం చూపకుండా ప్రధాని ఎన్నికల ప్రచారంలో తలమునకలై వారిని పట్టించుకోలేదు. ఇప్పటికే ఈ మారణకాండ గృహదహనాలతో 50 రోజులుగా మండిపోతున్నా ఈ సీరియస్ విషయాన్ని పట్టించుకోకుండా ప్రధాని అమెరికా యాత్రకు వెళ్లడం పలువుని విమర్శలకుదారి తీసింది. పక్షపాతరహితంగా పాలనసాగిస్తామంటూ ప్రమాణం చేసిన బిజెపి పాలక పార్టీలు రాజకీయ ప్రయోజనాలే ఆధారంగా మతతత్వ విద్వేషాలను రెచ్చకొడుతూ జాతుల మధ్య కలహాలను పెంచి



పోషించడం శోచనీయం. ఈ వివక్షతాపాలన ఫలితంగానే మణిపూర్‌లో చోటు చేసుకున్న అంతులేని హింసాకాండకు తార్కాణం. మణిపూర్‌లో మైయితే ఓటు బ్యాంకును కాపాడుకోవడం కోసం హిందూమతత్వాన్ని పెంచి పోషించడానికి అక్కడ బీరేన్‌సింగ్ ప్రభుత్వం పనిచేస్తుంది. ప్రజల మధ్య మత విభజనను ప్రోత్సహించడమే లక్ష్యంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కూడా పోటీపడి వ్యవహరిస్తున్నాయి. అందుకే రాష్ట్రంలోని మెజార్టీ వర్గమైన మైయితేలకు ఎస్టీ రిజర్వేషన్లు కల్పించేందుకు శతవిధాల బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేసింది. మైయితీలను ఎస్టీ జాబితాలో చేర్చే ప్రక్రియపై నివేదిక ఇవ్వాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. వారికి రిజర్వేషన్ ఇస్తే కొండ ప్రాంతాల్లో తమ భూములు కోల్పోతే, తమ ఉద్యోగాలు ఎగరేసుకుపోతే తమ గతే మిటని గళమెత్తిన కుకీలపై బీరన్ సింగ్ సర్కారు మద్దతు ఇస్తున్నట్లు భావిస్తున్న తరుణంలో గుర్తు తెలియని దుండగులు కాల్పులు జరపడంతో మొదలైన హింసాకాండ రావణకాష్టంగా నేటికీ మండుతూనే ఉంది. మైయితీలు అధికంగా ఉండే ఇంపాల్ లోయ నుంచి కుకీలు, నాగాలు తదితర ఆదివాసీలు ఇతర ప్రాంతాలకు వలసపోతున్నారు. కొండ ప్రాంతాల నుంచి మైయితేలు కూడా కొందరు ఇదే వలస బాటపడుతున్నారు. అయితే మైయితీలలో అత్యధికులు హిందువులు. కుకీ తదితర గిరిజన తెగల్లో అత్యధికులు క్రైస్తవులు. అయితే ప్రభుత్వ స్థలాల ఆక్రమణ పేరుతో ఇంపాల్‌లో అనేక క్రైస్తవ చర్చిలను అక్కడి ప్రభుత్వం కూల్చివేసింది. పరస్పర దాడుల్లో వందల కోట్ల విలువ చేసే ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులు తగలబడిపోతున్నాయి. ఈ విద్వేష విషంఎంతగా పాకిందంటే తమ ప్రత్యర్థులకు తినడానికి కనీసం తిండి, తాగడానికి నీరు సైతం అందకుండా చేసేంత దశకు వెళ్లింది. మణిపూర్ రైఫిల్స్ దళం నుంచి పోలీసుల నుంచి ఎత్తికెళ్లిన ఆయుధాల్లో ఎక్కువ భాగం మెజార్టీ తెగ అయిన మైయితీల వద్దే ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆ ఆయుధాలను దయవుంచి తిరిగి ఇచ్చేయండి అంటూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి దీనంగా చేస్తున్న విజ్ఞప్తులు చూస్తే ప్రభుత్వ అసమర్థ పరిపాలనకు ఒక మచ్చుతునకగా చెప్పుకోవచ్చు. అయినా అల్లరిమూకలు విధ్వంసకాండను ఆపడం లేదు. మంటలు చెలరేగిన 25 రోజుల తర్వాత తీరిగ్గా అక్కడికి వెళ్లిన కేంద్రహోంశాఖ మంత్రి అమిత్‌షా గారు వచ్చే 15 రోజులలో పరిస్థితులన్నీ చక్కపడతాయని కేవలం హామీ ఇచ్చి వచ్చారు. కానీ ఆయన పర్యటన తర్వాత మణిపూర్‌లో హింస మరింత చెలరే గిందే తప్ప ఇప్పటికీ చల్లారలేదు. మైయితీలకు బీరేన్‌సింగ్ ప్రభు త్వం కొమ్ము కాస్తూ ఉండడంతో గవర్నర్‌నేతృత్వంలోని శాంతి కమిటీకి సహకరించేందుకు కుకీలు ముందుకు రావడం లేదు. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ప్రభుత్వాలు అనుసరిస్తున్న సంకుచిత మతతత్వ ధోరణే ఈ సమస్యకు మూలకారణంగా కనపడుతుంది. ఎంతో కీలకమైన ఈశాన్య ప్రాంతంలో అశాంతి చెలరేగడం, శాంతి భద్రతలు లోపించడం దేశ సమైక్యత, సమగ్రతలకు ముప్పుగా మారకముందే మణిపూర్ సమస్యకు ఒక పరిష్కార మార్గాన్ని

# ఢిల్లీకోర్టులో రెజ్లింగ్ సమాఖ్య చీఫ్‌పై కేసు విచారణ షురూ

**న్యూఢిల్లీ,జూన్ 22:** మహిళా రెజ్లర్లపై లైంగికవేధింపుల అభియోగాలు ఎదుర్కొంటున్న బిజెపి ఎంపి, రెజ్లింగ్ సమాఖ్య చీఫ్‌బ్రిజ్‌భూషణ్‌పై ఢిల్లీ సిటీ కోర్టులో విచారణ జరపనున్నది. ఆరుగురు మహిళా రెజ్లర్లు తమపై లైంగిక వేదింపులకు



పాల్పడినట్లు ఆరోపించిన సంగతి తెలిసిందే. చీఫ్‌మెట్రోపాలిటన్‌మేజిస్ట్రేట్ మహిమారాయ్‌సింగ్ ఈకేసును అదనపు సిఎంఎం హర్జీత్‌సింగ్ జస్పాల్‌కు కేసును బదలాయించారు. ఇప్పటికే ఈకేసు విచారణలో ఉంది. మరింత సత్వర విచారణకోసం ప్రత్యేక న్యాయమూర్తికి ఈ కేసును బదలాయించారు. ఢిల్లీపోలీసులు ఈకేసులో సింగ్‌కు వ్యతిరేకంగా ఈనెల 15వ తేదీనే ఛార్జిషీటును దాఖలుచేసారు. సిఎంఎం మహిమారాయ్ ఈ ఛార్జిషీట్‌ను అదనపు సిఎంఎంకు పంపించారు. ఢిల్లీపోలీసుల విజ్ఞప్తిమేరకు జస్పాల్ ఇదే తరహా కేసును మహిళా రెజ్లర్లు దాఖలుచేసినందున కోర్టు పర్యవేక్షణలో దర్యాప్తుజరిపించాలన్న పిటిషన్‌కూడా విచారిస్తున్నందున ఆయనకే బదలాయించాలని పోలీసులు కోరారు. జస్పాల్ ఈకేసును ఈనెల 27వ తేదీనుంచి విచారణచేస్తారు. పోలీసులు బ్రిజ్‌భూషణ్‌పై ఐపిసి సెక్షన్ 354, 354ఎ, 354డి, 506 సెక్షన్లకింద కేసులునమోదుచేసారు. ఛార్జిషీట్‌లో రెజ్లింగ్ సమాఖ్య కార్యదర్శి వినోద్ తోమర్‌ను కూడా చేర్చారు. ఆతనిపై ఐపిసి సెక్షన్ 109, 354, 354ఎ, 506 కింద కేసులునమోదుచేసారు.

# మహా విపక్ష కూటమి తొలి భేటీకి ఇద్దరు గైర్హాజర్!



## ఆర్ఎల్డీ చౌదరి రాలేకపోతున్నట్లు లేఖ

## ఆహ్వానం లేదంటున్న బిఎస్పీ అధినేత్రి మాయావతి

## ఆర్డినెన్స్‌పోరాటంపై కాంగ్రెస్ మద్దతిస్తేనే వస్తా: కేజ్రీవాల్

**పాట్నా,జూన్ 22:** విపక్ష పార్టీల్లో ఐక్యతతీసుకువచ్చేందుకు జెడియు అధినేత బీహార్‌సిఎం నితీష్‌పట్నాయక్ చేపట్టిన కార్యాచరణకు కొంతమంది దూరంగా ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్రీయ లోక్‌దళ్ చీఫ్ జయంత్‌చౌదరి హాజరుకావడంలేదు. మరోవైపు బిఎస్పీ అధినేత్రి మాయావతిని ఆహ్వానించలేదని తెలుస్తోంది. అలాగే కేంద్రం ప్రవేశపెట్టిన ఆర్డినెన్స్‌పై తాము చేపట్టిన ఆందోళనకు మద్దతు ఇవ్వనిపక్షంలో పాట్నాలో జరిగే విపక్షాల కూటమి సమావేశానికి హాజరుకాబోమని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం స్పష్టంచేయాలని ఆమ్ ఆద్మీపార్టీ స్పష్టంచేసింది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ముందస్తు వ్యూహం కోసం బిజెపిని కట్టడిచేసే లక్ష్యంపైనా బీహార్ సిఎం నితీష్‌కుమార్ ఈసమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ఎస్‌పి నేత అఖిలేష్ యాదవ్ అన్ని విపక్ష పార్టీలు కూడా బిజెపిని ఓడించేందుకు చేతులు కలపాలని ఇప్పటికే విజ్ఞప్తిచేసారు. ఈ సమావేశంపై బిజెపి నేత మాయావతి మాట్లాడుతూ చేతులు కలపడమే ముఖ్యంగా ఈ కూటమి సమావేశం ఉందని అందులోనూ తమ పార్టీకి ఆహ్వానం లేనందున స్పందించలేమని తెలిపారు. జెడియు చీఫ్ ప్రతినిధి కెసిత్యాగి మాట్లాడుతూ బిజెపికి వ్యతిరేకంగా ఉద్యమించే పార్టీలనే తాము ఆహ్వానించామని, రానివారికి పంపించి ఆహ్వానాలు వృధాచేయడం దేనికని ఆయన పేర్కొన్నారు. యుపిలో ఉన్న 80 లోక్‌సభ స్థానాలే ఎన్నికలకు కీలకంగా పరిగణిస్తారు. విపక్ష పార్టీలదోరణిని చూస్తుంటే ఈ సీట్లను కైవసంచేసుకునేదిశగా ప్రయత్నాలు లేవని అంత తీవ్రస్థాయిలో కసరత్తులు లేవన్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికలకుగాను ఈపార్టీలుప్రజల్లో విశ్వాసం నింపే కార్యక్రమం ముందుచేపట్టాలని ఆధోరణి తనకు ఎక్కడా కనిపించడంలేదని యుపి మాజీ సిఎం మాయావతి అన్నారు. ఎదురుగా ముఖస్తుతి చేయడం వెనుక వెన్నుపోటు పొడవడం అనేది మంచిది కాదన్నారు. ఆర్ఎల్డీ నేత చౌదరి మాట్లాడుతూ ముందస్తుగా ఉన్న కార్యక్రమం ఉన్నందున ఈ సమావేశానికి రాలేకపోతున్నట్లు తెలిపారు. దేశంలోని యువత, మహిళలు, రైతులు, అణగారిన వర్గాల ఆకాంక్షలకు అనుగుణంగా దేశంలో ఈ ఐక్యకూటమి విజయం సాధించగలదన్న ధీమా తనకు ఉందని ఆరెల్డీచౌదరి పేర్కొన్నారు. తమిళనాడు సిఎం ఎంకెస్టాలిన్, కాంగ్రెస్ అద్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే, పార్టీ నేత రాహుల్ గాంధీ, బెంగాల్ సిఎం మమతా బెనర్జీ, జార్ఖండ్ సిఎం హేమంత్‌సోరెన్, మహారాష్ట్ర మాజీ సిఎం ఉద్ధవ్‌థాకరే,ఎన్‌సిపి అద్యక్షుడు శరద్‌పవార్, ఎస్‌పి నేత అఖిలేష్ యాదవ్, ఎన్‌సిచీఫ్ ఫరూక్ అబ్దుల్లా, పిడిపి అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ వంటి నాయకులు మొట్టమొదటిసారి ఉన్నతస్థాయి సమావేశానికి హాజరవుతున్నారు. బిఆర్ఎస్, టిడిపి, బిఎస్పీలు ఈ సమావేశానికి దూరంగా ఉంటున్నట్లు తెలిపాయి. సమావేశం శుక్రవారం పాట్నాలోని నితీష్ నివాసం నెక్‌సంవాద్‌కక్ష్‌లో జరుగుతుంది. ఉదయం 11 గంటలనుంచి సాయంత్రం నాలుగు గంటలవరకూ జరుగుతుంది. సమావేశంలో మోడీప్రభుత్వ మాంలో దేశంలో నెలకొన్న సమస్యలు, ప్రతిపక్షాలన్నీ ఐక్యంగా ఉండాల్సిన అవసరం పై నితీష్‌కుమార్ కీలకప్రసంగంచేస్తారు. తర్వాత ఖర్గే, ఢిల్లీసిఎం కేజ్రీవాల్‌లు మాట్లాడతారు. వచ్చే ఎన్నికల్లో బిజెపిని ఓడించే వ్యూహంపైనే ప్రధాన చర్చలుంటాయని అంచనా. కొన్ని రాష్ట్రాల్లో బిజెపి బలం నేని రాష్ట్రాల్లో కాంగ్రెస్‌పార్టీ, ప్రాంతీయ పార్టీలమధ్య పోరు ఉంటున్నది. ఈ సమయాల్లో ఎలా వెళ్లాలన్న అంశంపై భేటీలో చర్చిస్తారు. ప్రాంతీయ పార్టీలకు గట్టిపోటీ ఇస్తున్న కాంగ్రెస్ కొన్ని చోట్ల త్యాగాలుచేయాల్సి వస్తుందని నాయకులు చెపుతున్నారు. ఆదిశగా కాంగ్రెస్ అంగీకరిస్తుందా అన్నది తేలాల్సి ఉంది. సమావేశంలోప్రధాని అభ్యర్థి ఎవరు అన్న అంవంపై చర్చించేందుకు కాదని ఇప్పటికే విపక్షాలు తేల్చిచెప్పాయి. అందువల్లప్రధాని అభ్యర్థి ప్రస్తావన ఈ సమావేశంలో రాకపోవచ్చన్న భావన అందరిలోను వ్యక్తం అవుతోంది.

# కదులుతోన్న రైల్లో దారుణం.. లైంగికంగా వేధించి.. బయటకు తోసేసి!

**భోపాల్, జూన్ 22:** మధ్యప్రదేశ్‌లో దారుణం చోటు చేసుకుంది. కదులుతోన్న రైల్లో ఓ మహిళను ఐదుగురు వ్యక్తులు లైంగికంగా వేధించడమే గాకుండా ఆమెను, ఆమె బంధువును బలవంతంగా బయటకు తోసేశారు. తీవ గాయాలతో పట్టాల పక్కన అపస్మారక స్థితిలో పడిపోయిన వారిద్దరిని స్థానిక గ్రామస్థులు గుర్తించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఓ మహిళ తన బంధువుతో కలిసి ఝార్ఖండ్ నుంచి గుజరాత్ వెళ్లేందుకు సూరత్ ఎక్స్‌ప్రెస్ ఎక్కింది. ఈ రైలు మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్ సమీపంలోకి చేరగానే కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ఆమెను వేధించారు. అనుమతి లేకుండా ఫోటోలు తీశారు. దానికి ఆమె అభ్యంతరం తెలపడంతో వారి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలోనే వారు ఆమె బంధువుపై దాడి చేశారు. అయితే సమస్య మరింత ఎక్కువ అవకుండా ఉండేందుకు బాధితులు రైల్లో వేరే చోటికి వెళ్లి కూర్చున్నారు. అయినా వదలని నిందితులు వారిని వెంబడించారు. మహిళతో అసభ్యంగా ప్రవర్తించారు. ఆమెపై లైంగికంగా వేధించారు. ఈ క్రమంలోనే బాధితురాలిని, ఆమె బంధువునూ కదులుతోన్న రైల్లోంచే కిందకి తోసేశారు. దీంతో తీవ్ర గాయాలపాలైన వారు, రాత్రంతా పట్టాల పక్కనే అపస్మారక స్థితిలో ఉండిపోయారు. సమీపంలోని బరోడి గ్రామస్థులు బాధితులను గుర్తించి ఆసుపత్రికి తరలించారు. మహిళ వాంగ్మూలం ఆధారంగా ఇక్కడి బిలువా పోలీసులు, గుర్తుతెలియని వ్యక్తులపై కేసు నమోదు చేశారు. ఘటనపై దర్యాప్తునకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. నిందితులను గుర్తించేందుకు స్టేషన్ పరిసరాల్లోని సిసిటివి ఫుటేజీలనూ పరిశీలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# హెచ్ 1బి వీసాదారులకు శుభవార్త!

**వాషింగ్టన్, జూన్22:** ప్రధాని మోడీ అమెరికా పర్యటన నేపథ్యంలో ఎన్‌ఆర్‌ఐలకు బైడెన్‌ప్రభుత్వం గుడ్‌న్యూస్ ప్రకటిస్తుందని అక్కడి ఎన్‌ఆర్‌ఐలు ఆశతో ఉన్నారు. అక్కడ పనిచేస్తోన్న భారతీయులకు హెచ్1 బి వీసాల పరంగా ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు



బైడెన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటున్నదని, మోడీతో కలిసి సంయుక్తమీడియా సమావేశంలో వెల్లడిస్తారని శ్వేతసౌధం ప్రతినిధులు వెల్లడించారు. హెచ్1 బి వీసా పునరుద్ధరణ విధానాన్ని మరింత సరళీకరించేలా బైడెన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని వెల్లడవుతోంది. దాంతో స్వదేశాలకు వెళ్లకుండానే ఎన్‌ఆర్‌ఐలు తమ వీసాలను రెన్యువల్ చేసుకునేలా ఒక పైలట్ ప్రోగ్రామ్‌ను ప్రకటస్తారు. ప్రస్తుతం కొద్దిమంది విదేశీయులకు మాత్రమే అవకాశం కల్పించనున్నారని తర్వాత ఈ ప్రోగ్రామ్‌ను మరింత విస్తరించనున్నారని సమాచారం. అమెరికా కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకునేందుకు హెచ్1బి వీసా అవకాశం కల్పిస్తుంది. ఈ రకం వీసా వినియోగదారుల్లో మెజారిటీ వాటా భారతీయులదే. 2022 ఆర్థిక సంవత్సరంలో 4,42,000 మంది హెచ్1బి వీసా వినియోగదారుల్లో 73 శాతం మంది భారతీయులే ఉన్నారని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధనల ప్రకారం వీసా స్టాంపింగ్ కోసం ఆయా దేశాల్లోని అమెరికన్ కాన్సులేట్, ఎంబసీల్లో దరఖాస్తు చేసుకోవాలి. హెచ్1బి వీసా పునరుద్ధరణకు కొత్తగా పొందడానికి ఇంటర్వ్యూ కోసం ప్రస్తుతం సుదీర్ఘకాలం వెయిటింగ్ ఉంటోంది. అత్యవసర పరిస్థితుల్లోనూ స్వదేశానికి వెళ్లాలంటేనే భయపడే పరిస్థితి ఉందని, ఆయా దేశాల్లో వీసా అపాయింట్‌మెంట్‌లో చోటుచేసుకుంటున్న జాప్యంపై ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ క్రమంలో ఎన్‌ఆర్‌ఐలు శుభవార్త వినే అవకాశం ఉంది.

# జిఇ ఏరోస్పేస్‌తో హెచ్‌ఎఎల్ కీలక ఒప్పందం

## ఇక భారత్‌లోనే ఫైటర్ జెట్ ఇంజిన్ల తయారీ

**వాషింగ్టన్, జూన్22:** భారత్, అమెరికా మధ్య కీలక ఒప్పందం కుదిరింది. దేశీయంగా ఫైటర్ జెట్ ఇంజిన్ల తయారీకి జిఇ ఏరోస్పేస్‌తో హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ కీలక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఇంజిన్లను భారత వాయుసేనకు చెందిన తేజస్ మార్క్2 యుద్ధవిమానల్లో అమరుస్తారు. ప్రధాని మోడీ అమెరికా పర్యటన వేళ ఈ నిర్ణయం వెలువడింది. జిఇ ఏరోస్పేస్‌కు చెందిన ఎఫ్ 414 ఇంజిన్లను హెచ్‌ఎఎల్‌తో కలిసి భారత్‌లో తయారుచేసేందుకు ఒప్పందం కుదిరిందని ఆ కంపెనీ ఓ ప్రకటనలో తెలిపింది. ఇందుకు సంబంధించి అమెరికా ప్రభుత్వం నుంచి కావల్సిన ఎగుమతి అనుమతులను తీసుకోనున్నట్లు పేర్కొంది. హెచ్‌ఎఎల్‌తో కుదుర్చుకున్న ఈ ఒప్పందాన్ని భారత్, అమెరికా మధ్య



రక్షణ భాగస్వామ్యంలో కీలక వ ు ం ద ఢ ం గ ం గా అభివర్ణించింది. దీన్నొక చారిత్రక ఒప్పందంగా జిఇ ఏరోస్పేస్ చైర్మన్, సిఇఒ లారెన్స్ కల్ప్ జూనియర్ పేర్కొన్నారు. గగనతల పోరాటంలో ఫైటర్ యుద్ధవిమానాలే రారాజులు. వాటికి గుండెకాయ లాంటిది అందులోని జెట్ ఇంజిన్. జెట్ ఇంజిన్ల తయారీ పరిజ్ఞానం అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్, రష్యాల వద్ద మాత్రమే ఉంది. దాన్ని ఇతర దేశాలకు బదలాయించడానికి అవి అంగీకరించడంలేదు. రక్షణ పరిజానానికి సంబంధించి ఇప్పటివరకు అనేక అంశాల్లో భారత్ స్వయంసమృద్ధి సాధించినప్పటికీ జెట్ ఇంజిన్ విషయంలో మాత్రం పురోగతి లేదు. దేశీయంగా అభివృద్ధి చేసిన తేజస్ యుద్ధ విమానం కోసం కావేరి ఇంజిన్ ప్రాజెక్టును 1986లో ప్రారంభించింది. ఇందుకు రూ.వేల కోట్లు వెచ్చించినా ఆ ఇంజిన్ ఆశించిన స్థాయిలో పనిచేయలేదు. దీంతో తేజస్ యుద్ధవిమానాల కోసం జనరల్ ఎలక్ట్రిక్ నుంచి జిఇ ఎఫ్ 404 ఇంజిన్లను దిగుమతి చేసుకుంది. ఇప్పటికే 75 ఎఫ్ 404 ఇంజిన్లు దేశానికి చేరాయి. మరో 99 ఇంజిన్లు రావాల్సి ఉంది. మరోవైపు 8 ఎఫ్414 ఇంజిన్లు భారత్‌కు చేరాయి. తాజా ఒప్పందం ప్రకారం ఇకపై వీటిని దేశీయంగా తయారు చేయనున్నారు. ఈ ఒప్పందం వల్ల భారత్‌లో భారీగా కొత్త ఉద్యోగాలు వస్తాయి. ఇంజిన్ల తయారీకి సంబంధించిన పరిజ్ఞానం భారత్‌కు బదిలీ అవుతుంది.

# భార్యకు డ్రగ్స్ ఇచ్చి పరాయివ్యక్తులతో అత్యాచారం

## ఫ్రాన్స్‌లో పదేళ్లపాటు సాగిన ఘోరంపై పోలీస్ కేసునమోదు

**ప్యారిస్, జూన్ 22:** భార్యకు భోజనంలో మత్తుమందు కలిపి ఇచ్చి పరాయి వ్యక్తులచేత అత్యాచారం చేయించిన కిరాతక భర్త ఉదంతం వెలుగుచూసింది. ఒకటిరెండురోజులు కాదు ఏకంగా పదేళ్లపాటు ఆమెను బలి పశువుచేసాడు. మొత్తం 51 మంది తనపై అత్యాచారంచేసినా బాధితురాలికి తెలియకపోవడం గమనార్హం. ఫ్రాన్స్‌లో ఈ సంఘటన వెలుగు చూసింది. బాధితురాలిపై అత్యాచారానికి పాల్పడిన వారిలో 26 నుంచి 73 ఏళ్ల మధ్యవయసున్నవారు ఉన్నట్లు తేలింది. నిందితుల్లో ఫైర్‌మన్, లారీ డ్రైవర్, మున్సిపల్‌కౌన్సిలర్, బ్యాంకు ఉద్యోగి, జైలు గార్డు, నర్సు, ఒక జర్నలిస్టు సహా వివిధ రంగాలకు చెందిన వారున్నారు. మజాన్‌కు చెందిన డొమినిక్ అనే వ్యక్తి తన భార్య ఫ్రాంకోయిస్ తీసుకునే ఆహారంలో యాంటియాంగ్జైటీ డ్రగ్ లోరాజెపామ్‌ను కలిపి ఆమె స్పృహకోల్పోయిన తర్వాత దారుణానికి ఒడిగట్టేవాడు. నిద్రపోయిన భార్యపై అత్యాచారానికి అతిథులను ఇంటికి పిలిచేవాడు. పరాయివ్యక్తులు అత్యాచారాన్ని రికార్డుచేసి ఎబ్యూసెస్‌పేరుతో యుఎస్‌బిడ్రైవ్‌లో స్టోర్‌చేసినట్లు తేలింది. ప్రస్తుతం ఈ డిస్క్‌పోలీసుల వద్ద ఉంది. వీరిద్దరికీ వివాహం జరిగి 50 ఏళ్లు దాటింది. ముగ్గురు పిల్లలు కూడా ఉన్నారు. 2011నుంచి 2020 మధ్య ఈ దారునం జరిగింది. నిందితుల్లో అనేకమంది చాలాసార్లు ఆమెపై లైంగికదాడికి పాల్పడినట్లు తెలిపారు. ఘటనపై 92 కేసులునమోదయ్యాయి. ఈ దారుణం పదేళ్ల తర్వాత తెలుసుకున్న భార్య షాక్‌కు గురయి ఆ తర్వాత విడాకులకు దరఖాస్తు చేసింది.

# అసోంను కుదిపేస్తున్న భారీ వర్షాలు

**గువాహతి, జూన్ 22:** అస్సాంలో వరదల భీభత్సం కొనసాగుతోంది. గురువారం ఉదయం కూడా భారీ వర్షాలు అనేక ప్రాంతాల్లో కురిసాయి. సుమారు 1.2 లక్షలమంది ప్రజలు ఈ భారీ వర్షాలు, వరదలకు నిరాశ్రయులయ్యారు. రాష్ట్రంలోని పదిజిల్లాల్లో ఈ ప్రకృతి వైపరీత్యం విపరీత నష్టం కలుగచేసిందని చెపుతున్నారు. ఐఎండి ఇప్పటికే ఆరెంజ్



అలర్ట్ జారీచేసింది. ఒకమోస్తరునుంచి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. వచ్చే ఐదురోజులపాటు ఈ పదిజిల్లాల్లో అత్యవసర చర్యలు చేపట్టాలని సూచించింది. గురు,శుక్రవారాల్లో ఎల్లో అలర్ట్ కూడా జారీచేసింది. మొత్తం 1.20 లక్షలమందిప్రజలు ఈ వర్షాలకు దెబ్బతిన్నారని రాష్ట్ర ఉపద్రవ నివారణ విభాగం ప్రకటించింది. బక్సా, బార్‌పేట, దార్రంగ్, ధేమాజి, ధుబ్రి, కోక్రఝార్, లఃంపూర్, నల్బారి, సోనిత్‌పూర్, ఉదల్గురి జిల్లాలు భారీగా దెబ్బతిన్నాయి. నల్‌బారిలో 45వేలమంది ఇబ్బందులుపడుతున్నారు. బక్సాజిల్లాలో 26,500 లఃంపూర్‌లో 25వేలమందికిపైగా ప్రజలు నిత్యావసరాలకోసం ఇబ్బందులుపడుతున్నారు. ఐదుజిల్లాల్లో 14 పునరావాస కేంద్రాలను ఏర్పాటుచేసింది. ఐదు జిల్లాల్లో 17 పునరావాస శిబిరాలను ఏర్పాటుచేసింది. ప్రస్తుతం 780 గ్రామాలు వర్షపునీటిలో కొట్టుమిట్టాడుతున్నాయి. 10,591.85 హెక్టార్ల పంటలు దెబ్బతిన్నాయి. బక్సా, బార్‌పేట, సోంఠిపూర్, ధుబ్రి, దిఉబ్రూఘర్, కమ్‌రూప్, కోక్రజార్, లఃంపూర్, మజూలి, మోరిగాంవ్, నాగావ్, దక్షిణ సల్మారా, ఉదల్గురి ప్రాంతాల్లో భూమి కోతలకు గురవుతోంది. భారీ వర్షాలకు అనేకప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడుతునానయి. దిమా హసావో, కామరూప్ మెట్రోపాలిటన్ ప్రాంతాల్లోనే ఈకేసులు ఎక్కువ ఉన్నాయి. రోడ్లు, వంతెనలు ఇతర మౌలికవనరులన్నీ దెబ్బతిన్నాయి. బక్సా, నల్బరీ, బార్‌పేట, సోనిట్‌పూర్, బొంగైగావ్, దార్రంగ్; చిరాంగ్, ధుబ్రి, గోల్‌పారా, కామ్‌రూప్, కోఖ్రజార్, లఃంపూర్, నాగావ్, ఉదల్‌గురి, ధెమాజి, మాజులి ప్రాంతాలు వర్షాలు వరదలకు పూర్తిగా దెబ్బతిన్నట్లు రాష్ట్రం ప్రకటించింది. పట్టణప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాలన్నీ కూడా నీటమునిగాయి. బార్‌పేట, దార్రంగ్; కామరూప్‌మెట్రోపాలిటన్, కోక్రజార్ నల్బరి జిల్లాల్లో ఈ వరదనీరు పటట్టణాల్లోని లోతట్టు ప్రాంతాల్లోకి చేరింది.

# ఆ జలాంతర్గామిలో అడుగంటిన ఆక్సిజన్

## ఇంకా లభ్యంకాని ఆచూకీ ప్రయాణికులకు కష్టమే!

**బోస్టన్, జూన్22:** అట్లాంటిక్ మహా సముద్రంలో 12 వేల అడుగుల లోతులోని టైటానిక్ నౌక శకలాలను చూసేందుకు ఐదుగురు పర్యాటకులతో న్యూఫౌండ్‌ల్యాండ్ నుంచి బయల్దేరిన మినీ జలాంతర్గామి టైటాన్ ఆచూకీ ఇంకా లభ్యం కాలేదు. ప్రమాదప్రాంత పరిసరాలను కెనడా, అమెరికా తీర రక్షక దళాలు



జల్లెడ పడుతున్నాయి. భారీ ఎత్తున గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. గురువారం ఉదయానికల్లా ఈ జలాంతర్గామిలోని ఆక్సిజన్ నిల్వలు అంతరించిపోతాయన్న వార్తల నేపథ్యంలో ఏదో అద్భుతం జరిగితే తప్ప ఇందులోని ప్రయాణికులు బతికి బయటపడడం కష్టమేనంటున్నారు నిపుణులు. పాకిస్థాన్ బిలియనీర్ షెహజాదా దావూద్ (48), ఆయన కుమారుడు సులేమాన్ (19), యుఎఇలో ఉంటున్న బ్రిటిస్ వ్యాపారవేత్త హమీష్ హార్డింగ్, ఈ యాత్ర నిర్వాహకుడు ఓషన్‌గేట్ వ్యవస్థాపకుడు స్టాక్టన్ రష్, ఫ్రెంచ్ మాజీ నావికా అధికారి పాల్ హెన్రీ ఈ జలాంతర్గామిలో ఉన్న విషయం తెలిసిందే. ప్రమాద ప్రాంతంలో గాలింపు చర్యలు చేపడుతున్న కెనడాకు చెందిన పి 8 నిఘా విమాన నీటి అడుగు నుంచి వస్తున్న శబ్దాలను గుర్తించింది. 30 నిమిషాలకోసారి ఇవి వెలువడుతున్నాయని, ఇవి జలాంతర్గామి నుంచేనని భావించింది. ఈ సమాచారాన్ని అమెరికా నావికాదళంతోనూ పంచుకుంది. ఈ డేటా ఆధారంగా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. మరిన్ని నౌకలను, నీటి అడుగున గాలింపు చర్యలు చేపట్టే సాధనాలను రంగంలో దించుతున్నారు.

# కొవిన్ డేటా లీక్ వ్యవహారం.. బీహార్ వ్యక్తి అరెస్ట్

**న్యూఢిల్లీ, జూన్ 22:** కొవిడ్ వ్యాక్సినేషన్‌కు ఉద్దేశించిన కొవిన్ పోర్టల్‌లోని సున్నితమైన సమాచారం లీకైందని ఇటీవల వచ్చిన వార్తలు దేశవ్యాప్తంగా కలకలం సృష్టించిన విషయం విదితమే. వీటిని తిప్పికొట్టిన కేంద్ర ప్రభుత్వం, ఇందుకు సంబంధించి పూర్తిస్థాయి దర్యాప్తు చేపట్టింది. ఇందులో భాగంగా తాజాగా బీహార్‌కు చెందిన ఓ వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్‌కు చెందిన ఇంటెలిజెన్స్ విభాగం ఇతడిని అదుపులోకి తీసుకుంది. ప్రముఖులు, ఉన్నతాధికారులకు సంబంధించిన సమాచారాన్ని ఈ వ్యక్తే సోషల్ మీడియాలో లీక్ చేసినట్లు అనుమానిస్తున్నారు. ఆరోగ్యకార్యకర్తగా ఉన్న అతడి తల్లి నుంచి ఈ వివారలు సంపాదించినట్లు భావిస్తున్నారు. దీంతో ఆమెను కూడా పోలీసులు విచారిస్తున్నారు. కొవిడ్ వ్యాక్సినేషన్ కోసం కొవిన్ పేరిట పోర్టల్‌ను కేంద్ర ప్రభుత్వం వినియోగిస్తోంది. ఫోన్ నంబర్, ఆధార్ నంబర్ వివరాలు నమోదు చేసి పౌరులు టీకా తీసుకొంటున్నారు. ఇందులో వ్యక్తుల పేర్లు, ఆధార్ వివరాలు, ఫోన్ నంబర్‌తో పాటు ఏయే తేదీల్లో ఎక్కడ వ్యాక్సిన్ తీసుకొన్నారు? వంటి సమాచారం ఉంటుంది. అయితే ఇలాంటి కీలక సమాచారం మెసెంజర్ యాప్ టెలిగ్రామ్‌లో ఇటీవల వెలుగు చూడడం కలకలం రేపింది. ఇలా ప్రముఖుల పేర్లు, ఫోన్ నంబర్లు, ఆధార్, పాన్ తదితర వివరాలు ప్రత్యక్షం కావడంపై స్పందించిన కేంద్రం, డేటా లీక్ వార్తలను తిప్పికొట్టింది. ఓటిపితో మాత్రమే పోర్టల్‌లోని డేటాను చూడగలమని, దాన్నుంచి డేటా లీకయ్యే అవకాశమే లేదని కేంద్ర ఆరోగ్య శాఖ ప్రకటించింది. ఓటిపి లేకుండా పోర్టల్‌లోని సమాచారాన్ని ఏ బాట్‌లోనూ షేర్ చేయలేమని తెలిపింది. ఈ డేటా లీక్ వ్యవహారంపై ఢిల్లీ పోలీసులు దర్యాప్తు మొదలుపెట్టారు.

# అన్నభాగ్య స్కీంకోసం అమిత్‌షాను కలిసిన కర్ణాటక సిఎం

**న్యూఢిల్లీ,జూన్ 22:** కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇస్తామన్న పదికిలోల బియ్యంకు ఎదుర్కొంటున్న కొరతపై ఎట్టకేలకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఢిల్లీలో హోంమంత్రి అమిత్‌షాను కలిసి చర్చలుజరిపారు. సమావేశంలో అన్నభాగ్య స్కీంకు తాను పౌరసరఫరాల మంత్రిత్వశాఖతో సంప్రదించి న్యాయంచేస్తామని హామీ ఇచ్చినట్లు సిఎం సిద్ధరామయ్య తెలిపారు. ప్రతి నిరుపేద కుటుంబానికి ఐదుకిలోల బియ్యం అదనంగా ఉచితంగా ఇస్తామన్న పథకానికి ప్రభుత్వానికి బియ్యంకొరత ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఒడిసా వంటి రాష్ట్రాలను సంప్రదించినా రవాణా ఖర్చు తడిసిమోపెడవుతోంది. ఎఫ్‌సిఐ తమ రాష్ట్రానికి బియ్యం పంపిణీచేస్తామని అంగీకరించి లేఖను కూడా ఇచ్చి మరుసటిరోజే తిరిగి ఎఫ్‌సిఐ పంపిణీకి నిరాకరించిందని తెలిపారు. దీన్నిబట్టిచూస్తే ఈ అంశం రాజకీయకోణం సంతరించుకుందని తెలుస్తోందని అమిత్‌షాకు తెలిపారు.



మేం రాజకీయ శతృత్వానికి ప్రాధాన్యతనివ్వడంలేదని అమిత్‌షాకు స్పష్టంచేసామని కర్ణాటక సిఎం మీడియాప్రశ్నలకు స్పష్టంచేసారు. బియ్యం పంపిణీ సమస్యతోపాటు కేంద్ర హోంశాఖను మరో రెండు రిజర్వుపోలీసు దళాలను కేటాయించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ విధానం వల్ల నిరుపేదలకు ఆహారపంపిణీలో సమస్యలు తలెత్తుతున్నాయని, అడ్డంకులు ఎదురవుతున్నాయని సిద్ధరామయ్య వెల్లడించారు. కేంద్రం కొత్తవిధానం ఆహారభద్రత చట్టానికి వ్యతిరేకంగా ఉందని, నిరుపేదలు రెండుపూటలా భోజనానికి అడ్డంకి అవుతోందన్నారు. ఈ విదానాన్ని మార్చాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. కేంద్ర ఆహార మంత్రి పియూష్‌గోయల్‌తో చర్చించి వెంటనే వివరాలు తెలియజేస్తానని హామీ ఇచ్చారని సిద్ధరామయ్య తెలిపారు. ఓపెన్ మార్కెట్ సరఫరా వ్యవస్థకింద రాష్ట్రానికి 2,28,425 టన్నుల బియ్యం సరఫరా నిలిపివేసింది. కర్ణాటకకు 750 మెట్రిక్‌టన్నులు కెజి 34 వంతున సరఫరాచేయాల్సి ఉంది. అయితే రాష్ట్రానికి అవసరకమైన 2.28 లక్షల మెట్రిక్‌టన్నులను సరఫరాచేయలేదని అందువల్లనే ప్రభుత్వం తెలంగాణ, బెంగాల్, పంజాబ్, ఛత్తీస్‌ఘర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను సంప్రదించిందని, ఆరాష్ట్రాలుకూడా సరఫరాచేయలేమని పైగా రవాణా ఖర్చుకూడా పెరుగుతున్నందున అడ్డంకిగా మారిందని, కేవలం ఎఫ్‌సిఐ వైఖరివల్లనే ఇలాజరుగుతోందని తెలిపారు. ఎపినుంచి తీసుకుంటే కిలోకు 42రూపాయలు అవుతుంది. మేం ధాన్యం ఇస్తామని, బియ్యం ఇవ్వలేమని తెలంగాణ చెప్పింది. ఛత్తీస్‌ఘర్‌సిఎం లక్ష మెట్రిక్‌టన్నులు సరఫరాచేయలేమని చెప్పారు. పంజాబ్‌సిఎం కూడా నిస్సహాయత వ్యక్తంచేసరని సిద్ధరామయ్యతెలిపారు. కేంద్ర సంస్థలు ఎన్‌సిసిఎఫ్; నాఫెడ్, కేంద్రీయ భాండార్‌లనుంచి కొటేషన్లుకోరామని, కేంద్రం రాజకీయాలవల్ల పేదలకు బియ్యంపంపిణీలో జాప్యం జరుగుతోందని సిద్ధరామయ్య ఆరోపించారు.

# చైనా రెస్టారెంట్‌లో గ్యాస్ లీక్‌తో పేలుడు

**బీజింగ్, జూన్22:** రెస్టారెంట్‌లో గ్యాస్ లీక్ కారణంగా పేలుడు సంభవించి కనీసం 31 మంది సజీవదహనమయ్యారు. ఈ దుర్ఘటన చైనాలోని యించువాన్ నగరంలో చోటు చేసుకున్నట్లు అధికారిక మీడియా వెల్లడించింది. యించువాన్ నగరంలోని బార్బిక్యూ రెస్టారెంట్‌లో లిక్విడ్ పెట్రోలియం గ్యాస్ లీక్ కారణంగా పేలుడు సంభవించింది అని చైనా అధికారిక మీడియా జున్హూ తెలిపింది. ఈ ఘటనలో కనీసం 31 మంది చనిపోయారని, మరో ఏడుగురు గాయపడ్డారని పేర్కొంది. క్షతగాత్రుల్లో ఒకరి పరిస్థితి విషమంగా ఉందని, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయని చెప్పింది. పేలుడు కారణంగా రెస్టారెంట్ అద్దాలు పగిలిపోయాయి. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న అగ్నిమాపక బృందం అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టింది. దజనుకుపైగా అగ్నిమాపక యంత్రాలతో మంటలను ఆర్పుతున్న ఫుటేజ్‌ను సిసిటివి విడుదల చేసింది. అనేక రెస్టారెంట్లు, వినోద వేదికలు ఉండే ఆ వీధి గాజుముక్కలు, ఇతర శిథిలాలతో నిండిపోయింది. నిగ్జియా అటామస్ ప్రాంతం రాజధాని యించువాన్‌లోని ఫుయింగ్ బార్బిక్యూ రెస్టారెంట్‌లో స్థానిక కాలమానం ప్రకారం బుధవారం రాత్రి అగ్నిప్రమాదం సంభవించింది. మూడు రోజుల డ్రాగన్ బోట్ ఫెస్టివల్ సెలవుల సందర్భంగా చైనాలో చాలా మంది తమ బంధువులు, స్నేహితులతో కలిసి రెస్టారెంట్‌కు వెళ్లిన సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనపై చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు సూచించారు. గాయపడిన వారికి చికిత్స చేయడంలో అన్ని విధాలుగా కృషి చేయాలని, ప్రజల ప్రాణాలు, ఆస్తులను సమర్థవంతంగా

**కనీసం 31 మంది సజీవ దహనం**



రక్షించడానికి కీలకమైన రంగాలలో భద్రతా పర్యవేక్షణ, నిర్వహణను బలోపేతం చేయాలని ఆదేశించారు అని సిసిటివి నివేదించింది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానిక అగ్నిమాపక, ఎమర్జెన్సీ సర్వీసులు 100 మందికి పైగా సిబ్బంది, 20 అగ్నిమాపక యంత్రాలతో అక్కడకు చేరుకున్నట్లు చైనా ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ మంత్రిత్వశాఖ తెలిపింది. స్థానిక అధికారులు తక్షణమే అన్ని విధాలుగా సహాయక, రెస్క్యూ ప్రయత్నాలు చేపట్టారు. క్షతగాత్రులకు సరైన చికిత్స అందించి, వీలైనంత వరకు ప్రాణనష్టం తగ్గించేందుకు ప్రయత్నించారని పేర్కొంది. బుధవారం రాత్రి నుంచి గురువారం తెల్లవారుఝామున 5 గంటల వరకు రెస్క్యూ కొనసాగినట్లు వెల్లడించింది.

# పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌కు షాక్

**ఇస్లామాబాద్, జూన్ 22:** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు ఊహించని షాక్ తగిలింది. ఇమ్రాన్‌పై నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్లు జారీ అయ్యాయి. ఈ మేరకు లాహోర్ యాంటీ టెర్రరిజం కోర్టు అరెస్ట్ వారెంట్ జారీచేశారు. దీంతో ఇమ్రాన్‌ఖాన్



సహా ఆయన పార్టీ పిటిఐ నేతలకు ఎదురుదెబ్బ తగిలినట్లు అయింది. వివరాల ప్రకారం అవినీతి కేసులో ఇమ్రాన్ ఖాన్ ఇటీవలే పోలీసులు అరెస్టు చేసిన విషయం విదితమే. అయితే ఇమ్రాన్ అరెస్ట్ నేపథ్యంలో పిటిఐ పార్టీ నేతలు పాకిస్థాన్ వ్యాప్తంగా అల్లర్లు సృష్టించారు. ప్రభుత్వ ఆస్తులను కూడా ధ్వంసం చేశారు. ఈ నేపథ్యంలో మే 9న జరిగిన అల్లర్లకు సంబంధించి పోలీసులు ఇమ్రాన్ సహా పిటిఐ నేతలపై రెండు కేసులు నమోదు చేశారు. అధికార పాకిస్థాన్ ముస్లిం లీగ్-నవాజ్ పార్టీ కార్యాలయం, ఓ కంటైనర్‌పై దాడి చేసి, తగలబెట్టారన్న ఆరోపణలపై లాహోర్ పోలీసులు మే 10వ తేదీన ఇమ్రాన్ సహా పిటిఐ నాయకులపై రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదుచేశారు. ఈ క్రమంలో రెండు కేసులపై లాహోర్ యాంటీ టెర్రరిజం కోర్టు విచారణ చేపట్టింది.

ఈ సందర్భంగా న్యాయమూర్తి అబెర్ గుల్ ఖాన్ ఇమ్రాన్ ఖాన్‌తో పాటు మరో ఆరుగురు పార్టీ నేతలపై నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్లు జారీచేశారు. వారెంట్లు జారీ అయిన ఇమ్రాన్ సహా..పిటిఐ నేతలు హసన్ నియాజీ, అహ్మద్ అజార్, మురాద్ సయూద్, జంషెడ్ ఇక్బాల్ చీమా, ముసరత్ చీమా, మియాన్ అస్లాం ఇక్బాల్ ఉన్నారు. వారిని వెంటనే అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టాలని న్యాయమూర్తి ఆదేశించారు. దీంతో ఇమ్రాన్‌ను మరోసారి పోలీసులు అరెస్ట్ చేయనున్నారు.

# జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతం కోసం పాటుపడదాం

## ఎస్‌సి, ఎస్‌టి మానిటరింగ్ నేత చిక్కాల బాలు



వి.ఆర్.పురం, జూన్ 22, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టంగా తీసుకొని ప్రారంభించబోతున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్‌సి, ఎస్‌టి ఎటపాక డివిజన్ నాయకులు చిక్కాల బాలు పిలుపు నిచ్చారు. గురువారం రేఖపల్లి గ్రామ సచివాలయంలో మండల ఎంఎల్‌ఓ దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో సచివాలయ కన్వీనర్ బొడ్డు సత్యనారాయణ అధ్యక్షతన జగనన్న సురక్ష సన్నాహక కార్యక్రమం జరిగింది. కార్యమాన్ని ఉద్దేశించి సచివాలయ కన్వీనర్ చిక్కాల బాలు మాట్లాడుతూ జగన్న సురక్ష కార్యక్రమం 24వ తేది శనివారం నుండి ప్రారంభం అవుతుందన్నారు. వాలంటీర్‌లు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా పనిచేస్తూ అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందజేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కులధృవీకరణ పత్రాలు, ఆదాయ ధృవీకరణ పత్రాలు, జనన, మరణ ధృవీకరణ పత్రాలు, మ్యుటేషన్, వివాహ ధృవీ కరణ పత్రాలు, ఇతరాత్ర 11 రకాల పనులకు సంబంధించిన పత్రాలను జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా గ్రామ సచివలయాలలో క్యాంపులు పెట్టి ఉచిత సర్వీసు చార్జీలతో లబ్ధిదారులకు అందించటం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో వలాంటీర్‌లు ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలను గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర నాయకులు, రంపచోడవరం మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ మాచర్ల గంగయ్య, రేఖపల్లి ఎంపిటిసి బంధం విజయలక్ష్మి, వైసిపి సీనియర్ నాయకులు మాదిరెడ్డి సత్తిబాబు, సచివాలయ కన్వీనర్ చీమల కాంతారావు, కన్నారవు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న లకే రాంబాబుమజ్జిని పరామర్శించి

# ఆర్థిక సహాయం చేసిన వివిధ ఆదివాసి ఉద్యోగ సంఘాల ప్రతినిధులు

పాడేరు, జూన్22, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో నివాసముంటున్న లకే రాంబాబు మజ్జి ఎల్ఎఫ్ఎల్ హెడ్ మాస్టారు గత కొన్ని రోజులుగా స్ట్రోక్‌కు గురికాబడి వైజాగ్‌లో చికిత్స పొందిన అనంతరం పాడేరులో తన స్వగృహంలో బెడ్ రెస్ట్‌లో ఉండి ట్రీట్‌మెంట్ తీసుకుంటున్నట్లు తెలిసి వివిధ ఆదివాసి సంఘాల ప్రతినిధులు తెలుసుకొని వారిని పరామర్శించడం జరిగింది. మెడికల్ ట్రీట్‌మెంట్ కోసం కుటుంబ సభ్యులు సహాయం చేసిన నిధి రూ.36వేలను రాంబాబు మజ్జి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. లకే రాంబాబు మజ్జిని పరామర్శించిన వారిలో కోడా సింహాద్రి, కిల్లు రామ్మూర్తి నాయుడు కోడా చిట్టిబాబు, లకే వెంకటరమణ దొర, రొబ్బ శివప్రసాద్, అడపా సురేష్ కుమార్, మఠం వెంకటరమణ నాయుడు, బిమ్మల పూజారి ఈశ్వరరావు, బొడచెట్టు రాంబాబు నాయుడు, కిముడు రవి కాంత్ నాయుడు, తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు. పేషెంట్‌కి మనో ధైర్యం నింపినందుకు అలాగే హార్ధికంగా సహాయం చేసిన కుటుంబ సభ్యులకు పేషెంట్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఐఐటి జేఈఈ మెయిన్స్-2023 పరీక్ష ఫలితాల్లో సత్తాచాటిన గిరిజన విద్యార్థులు..

## అభినందించిన అల్లూరి జిల్లా కలెక్టర్



పాడేరు, జూన్ 22, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్, పాడేరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఆధ్వర్యంలో సంయుక్త పర్యవేక్షణలో నడుపబడుచున్న ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల శిక్షణా సంస్థ, మారికవలస, విశాఖపట్నం నందు ఐఐటీ జెఇఇ, నీట్, లాసెట్ కొరకు శిక్షణ పొందిన విద్యార్థుల ఫలితాలు ఈవిధంగా ఉన్నాయి. నీట్-2023 ప్రవేశ పరీక్షకు 28 మంది విద్యార్థులు హాజరవగా, ఈదులబయలు గ్రామానికి చెందిన కె.సత్తిబాబు అనే ఒక బీద వ్యవసాయ కూలీ, కె.మహేశ్వరీల కుమారుడైన కె.ఇస్సాకు అనే విద్యార్థి 420 మార్కులు, 3073వ ఆలిండియా (ఎస్టీ కేటగిరీ) ర్యాంకును కైవసం చేసుకుని గవర్నమెంట్ మెడికల్ కళాశాలలో ఎం.బి.బి.ఎస్ సీటు వచ్చే అవకాశాన్ని సొంతం చేసుకున్నాడు. ఐదవ తరగతి వరకు ఎంపీపీ స్కూల్ చిన్నకొత్తూరు గ్రామంలోనూ, 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు జిటిడబ్ల్యుఎ స్కూల్, డౌనూరు లోను, ఇంటర్, నీట్ శిక్షణను ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల శిక్షణా సంస్థ మారికవలస నందు విద్యను అభ్యసించాడు. చింతపల్లి మండలంలోని పాతకిన్నెర్ల అనే మారుమూల గ్రామంలో ఒక ఆదిమ గిరిజన తెగకు చెందిన పి.బంగార్రాజు అనే వ్యవసాయ కూలీ, పి.నీలమ్మల కుమారుడైన పి.మత్స్యరాజు 319 మార్కులను, 10,371వ ఆలిండియా ర్యాంకును (ఎస్టీ కేటగిరీ) కైవసం చేసుకుని గవర్నమెంట్ కళాశాలలో బిడిఎస్ కోర్సులో సీటు పొందే అవకాశం సంపాదించాడు. ఐదవ తరగతి వరకు ఎంపీపీ స్కూల్, పాత కిన్నెర్ల లోను, 10వ తరగతి వరకు జెడ్పీ హైస్కూల్ బోయిపాలెంలోను, ఇంటర్, నీట్ శిక్షణన ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల శిక్షణా సంస్థ మారికవలస నందు పొందాడు. అలాగే హుకుంపేట మండలం ఈదుల గరువు గ్రామానికి చెందిన జి.ప్రసాద రావు అనే వ్యవసాయ కూలీ, జి.లక్ష్మిల కుమారుడైన జి.గోపాలరావు 283 మార్కులను, 14,651వ ఆలిండియా ర్యాంకు (ఎస్టీ కేటగిరీలో) కైవసం చేసుకుని గవర్నమెంట్ కళాశాలలో బి.డి.ఎస్/వెటర్నరీ కోర్సు లో సీటు పొందే అవకాశం సంపాదించాడు. పదవ తరగతి వరకు ఎపిటిడబ్ల్యుఆర్ స్కూల్ అరకు వ్యాలీ లోనూ, ఇంటర్, నీట్ శిక్షణను ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల శిక్షణా సంస్థ మారికవలస నందు పొందాడు. ఇదిలావుండగా ఐఐటి జేఈఈ మెయిన్స్-2023 పరీక్ష ఫలితాలు విడుదలవ్వగా పరీక్షకు హాజరైన 38 మంది విద్యార్థులలో అరకు వ్యాలీ మండలానికి చెందిన పి.రాహుల్ అనే విద్యార్థి కంప్యూటర్ ఇంజనీరింగ్ కావాలన్న లక్ష్యంతో కష్టపడి 86.1546 పెర్సెంటైల్‌ను సాధించి రాష్ట్ర స్థాయిలో గురుకులాల్లో అగ్రస్థానంలో నిలిచాడు. కె.రవి శంకర్ అనే విద్యార్థి పీడబ్ల్యూడి కేటగిరీలో ఆర్ ఇండియా పిడబ్ల్యుడి 87వ ర్యాంకును సాధించాడు. జెఈఈ అడ్వాన్స్-2023 ప్రవేశ పరీక్షకు 27 మంది విద్యార్థులు హాజరవగా డుంబ్రిగూడ మండలంలోని పింపలగూడ గ్రామానికి చెందిన జి.అర్జున్ అనే సాధారణ వ్యవసాయ కూలి కుమారుడైన జి.సంతోష్ అనే విద్యార్థి ఎస్.టి కేటగిరీలో 483వ ర్యాంకును కైవసం చేసుకున్నాడు. అలాగే హుకుంపేట మండలంలోని ముళ్ళు మెట్ట గ్రామానికి చెందిన కె.సన్యాసిరావు అనే రైతు కుమారుడైన కె.సందీప్ అనే విద్యార్థి ఎస్.టి కేటగిరీలో 583వ ర్యాంకును, గూడెం కొత్తవీధి మండలంలోని సిహెచ్ గంగవరం గ్రామానికి చెందిన పి.సోమరా అనే కూలీ కుమారుడైన పి.మోహన్ అనే విద్యార్థి ఎస్.టి కేటగిరీలో 1625 వ ర్యాంకును కైవసం చేసుకున్నారు. ఈవిధంగా వెనుకబడిన కుటుంబ ఆర్థిక పరిస్థితులలో నుండి వచ్చిన గిరిజన విద్యార్థులు జాతీయ స్థాయి విద్యా సంస్థలలో ఎంబిబిఎస్, బిడిఎస్/ ఎన్ఐటిలలో మెడికల్, ఇంజనీరింగ్ వంటి ఉన్నత స్థాయి విద్యను అభ్యసించే అవకాశాన్ని అందుకునేలా ప్రోత్సాహిస్తున్న ఏఎస్ఆర్ జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పాడేరు ప్రాజెక్ట్ అధికారికి విద్యార్థులు, తల్లిదండ్రులు ధన్యవాదాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఏబీవీపీ పాడేరు నూతన కార్యవర్గం ఎన్నిక

## పాడేరు నగర అధ్యక్ష కార్యదర్శులుగా కిరసాని కామరాజు, గిల్లియ నాగార్జున

పాడేరు, జూన్ 22,ప్రభాతవార్త



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) అత్యవసర సమావేశం పాడేరు స్థానిక శ్రీ మోదమాంబ స్కూల్లో గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో పాడేరు నగర కార్యవర్గం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అంగనైని ఆనంద్ నూతన బాధ్యతలు ప్రకటించారు పాడేరు నగర అధ్యక్షులుగా కిరసాని కామరాజు, నగర కార్యదర్శిగా గిల్లియ నాగార్జున, మహిళా కన్వీనర్‌గా బి.చంద్రకళ, హాస్టల్ కన్వీనర్‌గా పరమేష్, స్టూడెంట్ ఫర్ సేవ కన్వీనర్‌గా మహేష్, స్పోర్ట్స్ కన్వీనర్‌గా కొర్రా సుబ్బారావు,సోషల్ మీడియా కన్వీనర్‌గా కొర్రా రవీంద్ర, స్టూడెంట్ ఫర్ డెవలప్మెంట్ కన్వీనర్‌గా చింత చిన్ని కృష్ణ, కార్యవర్గ సభ్యులుగా బాకూరు తిరుపతి రాజుని నగర కమిటీని ఎన్నుకున్నట్టు ఏబీవీపీ జిల్లా కన్వీనర్ గెమ్మెలి కళ్యాణ్ తెలిపారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ విద్య రంగ సమస్యలపైన నిరంతరం పోరాటం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లంగి మహేష్ బాబు, పూజారి ఉపేంద్ర, పాడేరు భాగ్ కన్వీనర్ సీదరి వంశీకృష్ణ, చింతపల్లి భాగ్ కన్వీనర్ పాంగి మోహన్, అరకు భాగ్ కన్వీనర్ కొర్రా రామ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు పాటిబోయి సూర్యారావు ఏబీవీపీ నాయకులు పాల్గొన్నారు.

# పారామెడికల్ కాలేజీలో మిగులు సీట్లకు అడ్మిషన్స్

పీఎం పాలెం, జూన్ 22, ప్రభాతవార్త

ప్రభుత్వం గుర్తించిన శంకర్ ఫౌండేషన్ పారామెడికల్ కాలేజీలో మిగులు సీట్లకు అడ్మిషన్స్ జరుగుచున్నవి. ఉత్తరాంధ్ర జిల్లాల్లో నాణ్యమైన కంటి వైద్య సేవలు అందించడంలో పేరుగాంచిన శంకర్ ఫౌండేషన్ ఐ హాస్పిటల్ అండ్ ఇనిస్టిట్యూట్, నాయుడుతోట, విశాఖపట్నం, నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే గుర్తించబడిన పారామెడికల్ కోర్సుల్లో మిగులు సీట్లకు దరఖాస్తు చేసుకోవాలని కే.బంగా ర్రాజు, డీజీఎం (పి.ర్.) తెలిపారు. శంకర్ ఫౌండేషన్ పారామెడికల్ కాలేజీలో ఫీజు చాలా తక్కువ, పేద విద్యార్థులకు కాలేజీ ఫీజు వాయిదాలుగా కట్టుకొని విద్య పూర్తిచేసే అవకాశము కలదు. పారా మెడికల్ కోర్సు చదువు పూర్తి చేసినవారికి అనేక హాస్పిటల్స్‌లో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్ - ఫిమేల్ 20 సీట్స్ కలవనిఆఫ్తాల్మిక్ టెక్నీషియన్ (ఇంటర్మీడియట్ ఒకేషనల్ కోర్స్) 20 సీట్స్ కలవు. ఇంటర్మీడియట్ ఏ గ్రూప్ లోనైనా ఉత్తీర్ణులైన విద్యార్థులకు డిప్లొమా ఇన్ మెడికల్ స్టెరిలైజేషన్ అండ్ ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్ (డిఎంఎస్‌టి) 15 సీట్స్ కలవు. డిప్లొమా ఇన్ ఆఫ్తాల్మిక్ అసిస్టెంట్ కోర్స్ (డిఓఎ) 25 సీట్స్ కలవు, డిప్లొమా ఇన్ ఆప్టోమెట్రీ టెక్నీషియన్ కోర్స్ (డిఓఎం) 30 సీట్స్ కలవు. ఇంటర్మీడియట్ బైపీసీ ఉత్తీర్ణులైన విద్యార్థులకు బి.ఎస్సీ ఆప్టోమెట్రీలో 8 సీట్స్ కలవు అని ఆయన పేర్కొన్నారు.




19 జూన్ 2023 పాలకొండలో జరిగిన గిరిజన సంఘం సభలో మాట్లాడుతున్న ఓపిడిఆర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఏఎస్ నాయుడు (మాధవధార, ప్రభాతవార్త)

# దుమ్మపుట్టులో దాడులు.. 4000 లీటర్ల సారా పులుపు ధ్వంసం



పాడేరు, జూన్22, ప్రభాతవార్త

గురువారం పాడేరు పోలీస్, పాడేరు ఎస్ఈబి స్టాఫ్ సంయుక్తంగా పాడేరు మండలం దోకులూరు పంచాయితీ పరిధిలో వున్న దుమ్మపుట్టు గ్రామంలో దాడులు నిర్వహించామని పాడేరు ఎస్ఇబి లక్ష్మణరావు తెలిపారు. ఈ దాడుల్లో 4000 లీటర్ల సారా తయారు చేసే పులుపు ధ్వంసం చేయటం జరిగిందన్నారు. అదేవిధంగా 300 లీటర్ల నాటు సారా పట్టుకొని 3 వ్యక్తులను అదుపులోనికి తీసుకోవటం జరిగిందని ఎస్ఐ పేర్కొన్నారు.

# సత్వర పౌర సేవలందించడమే జగనన్న సురక్ష లక్ష్యం : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, జూన్ 22, ప్రభాతవార్త



అర్హత కలిగిన లబ్ధిదారులకు సత్వరమే పౌర సేవలు అందించడమే జగనన్న సురక్ష పథకం లక్ష్యమని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేశారు. కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లాలోని మండల ప్రత్యేకాధికారులు, తహశీల్దార్లు, ఎంపిడిఓలతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జగనన్న సురక్ష పథకాన్ని జిల్లాలో సమర్ధవంతంగా అమలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయిలో ఎంపిడిఓలు, తహశీల్దార్లు, షెడ్యూలు ప్రకారం సచివాలయ పరిధిలో పర్యటించాలన్నారు. ముందుగా పర్యటన షెడ్యూలు తయారు చేసి వాలంటీర్లకు సచివాలయ ద్వారా అందించే సేవలపై అవగాహన కల్పించాలని సూచించారు. సెక్రటేరియట్ సిబ్బంది, వాలంటీర్లు ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకోవాలని అవసరమైన ధృవీకరణ పత్రాల జారీకి సచివాలయంలో ఆన్‌లైన్ చేయాలని ఆదేశించారు. ఆన్‌లైన్‌లో అందిన దరఖాస్తులను సంబంధిత వీఆర్ఓ, ఆర్ఐ పరిశీలించి తహశీల్దార్ లాగిన్‌కు పంపించాలని, తహశీల్దార్లు వెంటనే ఆమోదించి అవసరమైన ధృవ పత్రాలు సకాలంలో జారీ చేయాలని స్పష్టం చేశారు. నెల రోజుల పాటు జరిగే జగనన్న సురక్షా కార్యక్రమంలో లబ్ధిదారులకు అవసరమైన పత్రాలు జారీపై ప్రత్యేక దృష్టి, పెట్టాలన్నారు. జూలై 1వ తేదీ నుండి సచివాలయం స్థాయిలో ప్రత్యేక శిబిరాలు. నిర్వహించి ప్రజల సమస్యలను పరిష్క రించాలని ఆదేశించారు. ఎటువంటి జాప్యం చేయకుండా కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, జనన ధృవీకరణ పత్రం, మరణ ధృవీకరణ పత్రం, వివాహ ధృవీకరణ పత్రం, కుటుంబ సభ్యుల ధృవీకరణ పతం, రైస్ కార్డుల విభజన తదితర సర్టిఫికేట్లను త్వరితగతిన జారీ చేయాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలర్ జె.శివ శ్రీనివాసు డిఆర్ఓ పి.అంబేద్కర్, జి.మాడుగుల మండల ప్రత్యేకాధికారి, డిపిఆర్ఓ, పి.గోవిందరాజులు, జి.కె.వీధి ప్రత్యేకాధికారి, గృహనిర్మాణ శాఖ ఇఇబి, బాబు హుకుంపేట ప్రత్యేకాధికారి, జిల్లా పంచాయితీ అధికారి కొండల రావు, ముంచంగిపుట్టు ప్రత్యేకాధికారి, డిఆర్‌డిఏ, పి.డి. వి.మురళి, తదితరులు పాల్గొన్నారు.

# మాది పేదల ప్రభుత్వం

## అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందకపోతే జగనన్న సురక్షలో తెలియజేయండి

## -గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

గూడెంకొత్తవీధి, జూన్ 22, ప్రభాతవార్త



వైఎస్సార్సీపీ ప్రభుత్వం పేదల పక్షపాతి అని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. జీకేవీది మండలంలోని రింతాడ గ్రామ సచివాలయం-2 పరిధిలో గుడిచింత, అరటిచెట్ల వీధి, కోరాపల్లి, మర్రిపాలెంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సుమారుగా 192 గడపలను ఎమ్మెల్యే సందర్శించారు. గడపగడపకు తిరుగుతూ స్థానికులు ఎదుర్కొంటున్న సమ స్యలు అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉండి కూడా సంక్షేమ పథకాలు అందకపోతే జగనన్న సురక్ష కార్య క్రమంలో తెలియజేయాలని సూచించారు. ఈనెల 23 నుంచి జులై 23వ తేదీ వరకు నెల రోజులు పాటు జగనన్న సురక్ష కార్యక్రమం ప్రతి గ్రామంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 23 నుంచి జూలై 1 వరకు వాలంటీర్లు, గృహ సారథులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ ఉద్యోగులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ నిర్దేశించిన 11 అంశాల్లో ప్రజల అవసరాలను గుర్తించి వాటికి పరిష్కారం కృషి చేస్తారన్నారు. ఇప్పటికి కూడా అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు అందలేని వారు ఈ కార్యక్రమంలో తెలియజేస్తే వాటికి పరిష్కా రానికి లభిస్తుందని చెప్పారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన పక్షాన్న పని చేస్తుందని నిరంతరం వారి సంక్షేమమే ధ్యేయంగా పాలన ఉంటుందని తెలిపారు. ఇదివరకు ఎప్పుడూ చూడని విధంగా ప్రజా ప్రతినిధులు, వాలంటీర్లు, గృహసారధులు, అధికారులు అందరూ ప్రజల ముంగిటకు వచ్చి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కరించే వాతావరణాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి కె.శివరత్నం, వైస్ ఎంపీపీ దేముడు, ఆనంద్, స్థానిక సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, దామనాపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ, ఎంపీటీసీలు ఈశ్వరమ్మ, ఓం ప్రకాష్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా నేతలు సరస్వతి, విజయలక్ష్మి, రాజులమ్మ, ఎంపీటీసీ పసుపులేటి నాగమణి, వైఎస్ఆర్సిపి మండల్ నాయకులు అరుణ్ ప్రసాద్, అంజి, అడపా విష్ణుమూర్తి, పాతున లక్ష్మణరావు, రాంబాబు, కంకిపాడు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వాలిమెరక గ్రామాన్ని సందర్శించిన జిల్లా వైద్యాధికారి



పీఎం పాలెం, జూన్ 22, ప్రభాతవార్త

జిల్లా వైద్యాధికారి డా.పి.జగదీశ్వరరావు పెందుర్తి పీహెచ్‌సీ పరిధిలో గల వాలి మెరక గ్రామాన్ని కుటుంబ డాక్టర్ విధానంలో భాగంగా సందర్శించారు. డా.పి.జగ దీశ్వరరావు మాట్లాడుతూ ఈ సంజీవిని కాల్స్ ఎంహెచ్ పిల నుంచి, స్కూల్ హెల్త్ ప్రోగ్రాం అంగన్‌వాడీ సెంటర్ గురించి పలు సూచనలు చేశారు. అనంతరం వైద్యుల కు, ఆరోగ్య సిబ్బందికి ఎన్‌సిడి-సిడి సర్వేలు ఈహెచ్‌ఆర్ ఓపి రిజిష్టర్ అప్‌లోడ్, గర్భిణులను గుర్తించి టిటి అందజేయాలని బర్త్ ప్లానింగ్ గురించి, హైరిస్క్ గర్భిణులను గుర్తించి వారిని డాక్టర్ సలహా నిమిత్తం ఐరన్‌పోలిక్ మాత్రలు పోషకాహారం తీసుకునేటట్టు ప్రోత్సహించాలని తెలిపారు. ఆశా కార్యకర్తలకు ఎపిపి అప్‌లోడ్స్ గురించి పలు సూచనలు చేశారు. తదుపరి సొంతాన్యా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్యులకు, ఆరోగ్య సిబ్బందికి పై సూచనలు చేశారు. అనంతరం డిఎం అండ్ హెచ్‌ఓ టెలిహబ్‌ను సందర్శించి, కాల్‌లాగ్, రెస్పాన్స్‌టైమ్, టెక్నికల్ ఇష్యూని సమీక్ష చేశారు. పలుసూచనలు చేశారు. ఈ సందర్భనలో డా.ఎన్.రమారెడ్డి వైద్యులు పాల్గొన్నారు.

# యువగళం పాదయాత్రకు మద్దతుగా అరకులో నిర్వహించిన సంఘీభావ పాదయాత్ర సక్సెస్

## పదివేలకు దాటి హాజరైన టిడిపి శ్రేణులు, గిరిజనులు -తెలుగుదేశం పార్టీతోనే ప్రజలకు భవిష్యత్తుకు గ్యారంటీ, రాబోయేది టీడీపీ ప్రభుత్వమే అరకు పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ పాంగి శాస్త్రిబాబు



ముంచంగిపుట్టు, జూన్ 22, ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలం సుజానకోట పంచాయితీ గొడ్డిపుట్టు, వణుగూపుట్టు, తోటపుట్టు గ్రామంలో తెలుగు దేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ పాంగి శాస్త్రిబాబు మాట్లాడుతూ రాష్టంలో జగన్ ప్రభుత్వం పాదయాత్రలో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రజలకు మోసం చేసారని రాబోయే ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అధికారంలో వచ్చిన మరుక్షణం నుండి మహానాడులో ఆవిష్కరణ చేసిన మినీ మేనిపెస్టో ద్వారా ప్రజలకు ఇచ్చిన హామీలను తుచ్చా తప్పకుండ అమలు చేసి తిరుతామని గిరిజన గ్రామాలలో మంచినీటి సమస్య అధికంగా ఉందని, గ్రామాల్లో సీసీ రోడ్డు డ్రైనేజీ సమస్య తీర్చలేని దుర్మార్గపు పాలనా వైసీపీ ప్రభుత్వం చేస్తుందని అదే విధానం గిరిజనులకు నిరుద్యోగి యువత భవిష్యత్తు తెలుగుదేశంతోనే ముడిపడి ఉందని తెలిపారు. మాట తిప్పను. మడం తప్పని అని తన పాదయాత్రలో పెద్దపెద్ద వాగ్దానాలు చేసిన జగన్మోహన్ రెడ్డి యువతను నిట్ట నిలువునా ముంచేశారని పేర్కొన్నారు. ఏటా డీఎస్సీ అన్న జగన్మోహన్ రెడ్డి కనీసం ఒక్క డీఎస్సీ అయినా ఎందుకు తీయలేకపోయారని ప్రశ్నించారు. గిరిజనులకు ఐటిడిఏ ఆధ్వర్యంలో తీసే స్పెషల్ డిఎస్సి కూడా తీయకుండా గిరిజన నిరుద్యోగ యువతను మోసం చేశారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు నీలకంఠం పాత్రో మండల టిఎన్ఎస్ఎఫ్ అధికార ప్రతినిధి చిరంజీవి టిడిపి నాయకులు భగీరథి అశోక్ కుమార్ గంగాధరం సూర్యనారాయణ జయరాం తదితరులు పాల్గొన్నారు.


# నేడు పద్మనాభం మండలంలో పలు పంచాయితీలకు విద్యుత్ అంతరాయం

పద్మనాభం, జూన్ 22, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభ మండలంలో పలు పంచాయితీలకు నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం జరుగుతుందని, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పోలాకి శ్రీనివాసరావు తెలిపారు ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం, వారి సూచనల మేరకు తేదీ 23న (శుక్రవారం) ఉదయం 8గం.నుండి మధ్యాహ్నం 4గం.ల వరకు 33/11కెవి బోని సబ్ స్టేషన్ మరమ్మత్తుల నిర్వహణను చేపట్టాలని ప్రతిపాదించుటచే 11కేవీ సిర్లపాలెం ఫీడర్, 11కెవి పాండ్రంగి, 11కెవి సామయ్య వలస మీద వున్న బోని, అనంతవరం, గంధవరం, పి.గొల్లపాలెం, పెంట తిమ్మాపురం పెంట కొత్త కొవ్వాడ పాత కొవ్వాడ మునివానిపేట, పాండ్రంగి సామయ్య వలస ప్రాంతాలలో లైన్‌లను తాకుతున్న చెట్ల కొమ్మలను తొలగించుట, ఇతర మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ నిలుపుదల చేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పోలాకి శ్రీనివాసరావు తెలిపారు.

# విలాస్‌ఖాన్‌పాలెం గ్రామ విశాఖ డైరీ పాల సంఘం అధ్యక్షులుగా బి.అప్పలనాయుడు ఏకగ్రీవ ఎన్నిక

పద్మనాభం, జూన్ 22, ప్రభాతవార్త




విశాఖపట్నం జిల్లా పద్మనాభ మండలం విలాస్కాన్‌పాలెం పంచాయితీలో ఉన్న విశాఖ డైరీ పాల సంఘం అధ్యక్షులుగా బి.అప్పలనాయుడు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు విశాఖ డైరీ పద్మ నాభ హెడ్ క్వార్టర్ సూపర్ వైజర్ మహేష్ తెలిపారు. ఈ సంద ర్భంగా పాల సంఘం అధ్యక్షులు బి.అప్పలనాయుడు మాట్లాడు తూ పాల సంఘం తరపున రైతులు అన్ని విధాలుగా ప్రోత్స హించి పాల సేకరణ పెంచి పాడి రైతుల అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు.

# జర్రిపడగ్రామంలో సీసీరోడ్డు నిర్మాణానికి సర్పంచ్ శంకుస్థాపన



ముంచంగిపుట్టు, జూన్ 22, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా ముంచ్చింగిపుట్టు మండలం. పెదగూడ పంచాయతీ గడప గడపకి సంబంధించి జర్రిపడ గ్రామంలో 100 మీటర్లు సుమారు 6లక్షల వ్యాయంతో సిసి రోడ్డు శంకుస్థాపన చేశారు. స్థానిక సర్పంచ్ మాట్లాడుతూ వైసీపీ పార్టీ అధికారం వచ్చి నాలుగు సంవత్సరాలు అవుతున్న అభివృద్ధి విషయంలో పెద్దగూడ పంచాయితీకి సంబంధించి నరుముల గ్రామాలన్నీ అభివృద్ధి విషయంలో దూసుకుపోతుందని అన్నారు. ఇటువంటి అభివృద్ధి కార్య క్రమాలు జరుగుతుంటే ప్రతిపక్షం పార్టీవాళ్లు చూడలేని పరిస్థితిలో ఉన్నారని అలాగే నాలుగు సంవత్స రాలు పాలించిన టీడీపీ ఏ గ్రామాలలో కూడా అభివృద్ధి చేసినట్టు కనిపించటం లేదని ఇటువంటి అభివృద్ధి కార్యక్రమం జరుగుతున్నందుకు చాలా సంతోషకరమైన విషయాన్ని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ ఎంపిటిసి గణపతి అరకు నియోజకవర్గంలో కన్వీనర్ కూడా దాసు వార్డు మెంబర్ కేశ్వరావు వాలింటర్స్ గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా సమస్యల పరిష్కారంపై అవగాహన

ముంచంగిపుట్టు, జూన్ 22, ప్రభాతవార్త



ఏనుగు రాయి గ్రామ పంచాయితీలో స్థానిక సర్పంచ్ సిరగం నర సింగరావు, అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా సచివాలయం కన్వీనర్‌లు, గృహసారధులకు, ఇంటింటికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సుజన కోట సెగ్మెంట్, ఎం.పి.టి.సి. మజ్జి సుబలక్ష్మీ, మండల అధ్యక్షుడు, పాంగి మల్లికార్జున, ఉప సర్పంచ్, తామర రవనమ్మ, వార్డు సభ్యులు, కొద రామారావు, కె.బలరాం, ఏ.జమున, కె.హరిబాబు, ఎం.చిన్నిబాబు, సచివాలయం డి.డి.ఓ, సింహాచలం, సెక్రెటరీ, సింహాద్రి, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ గ్రామస్తులు హాజరయ్యారు.

## మజ్జి రాంబాబు మాస్టర్‌ని పరామర్శించి ధైర్యంగా ఉండాలని

# భరోసా ఇచ్చిన మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



హుకుంపేట, జూన్22, ప్రభాతవార్త

హుకుంపేట మండలం సుకూరు పంచాయితీ తియ్యనిపుట్టు గ్రామనికి చెందిన మజ్జి రాంబాబు మాస్టర్ అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పాడేరులో స్వయానా మజ్జి రాంబాబు మాస్టర్ ఇంటికి వెళ్లి అనారోగ్యనికి గల కారణాలను అడిగి తెలుసుకుని మెరగైన వైద్యం తీసుకోవాలని ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ధైర్యంగా ఉండాలని కోరారు. మాజీ మంత్రి వెంట అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి బాకూరు వెంటరమణ రాజు, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ సాగర సుబ్బారావు, హుకుంపేట మండల ప్రధాన కార్యదర్శి సిర్గం సూర్యకాంతం, టీడీపీ డివిజన్ నాయకులు పాంగి పాండురంగ స్వామి, అరకు పార్లమెంట్ టి.ఎన్.ఎస్.ఎఫ్ అధ్యక్షులు తామర్ల సత్యనారాయణ, తాడ్డిపుట్ సర్పంచ్ సొమెలి లక్ష్మయ్య, అరకు అసెంబ్లీ ఎస్టీ సెల్ అధ్యక్షులు పలసీ శశిభూషణ్ నాయుడు, పెదబయలు మండల మహిళా అధ్యక్షులు కిముడు మహేశ్వరీ, అరకు అసెంబ్లీ ఐటీడీపి కో-కన్వీనర్ ఉబ్బేటి శివ సాగర్, అరకు అసెంబ్లీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ గడుతుల మురళి, యువ నాయకులు త్రినాధ్, స్వామి, కొండ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణంలో మొక్కలు కాపాడడం మన బాధ్యత : డైట్ ఇన్‌చార్జి

భీమునిపట్నం, జూన్ 22, ప్రభాతవార్త



పర్యావరణంలో మొక్కలు కాపాడడం మన బాధ్యత అని, వర్షారణ్యాలు అభివృద్ధి చేయవలసిన అవసరం ఉందని డైట్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎల్.సుధాకర్ అన్నారు. గురువారం డైట్‌లో ప్రపంచ వర్షారణ్యాల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు శాతం వర్షారణ్యాలు, 50% మనుషులు జంతువులు ఈ భూగోళాన్ని ఆక్రమించి ఉన్నారని, భూమి అవసరాలు ప్రస్తుతం మొక్కలు తీర్చజాలని పరిస్థితికి తీసుకు వస్తున్నామని, అందుచేత ఈ సంవత్సరపు వర్షారణ్య దినోత్సవ ముఖ్యాంశమైన సంరక్షించు పునరుత్పత్తి చేయు అని ఇతివృత్తంతో నిర్వహిస్తున్నారని ఉన్న వాటిని సంరక్షిస్తూ పునరుద్దరిస్తూ, పునరుత్పత్తి చేస్తూ ప్రపంచంలో పచ్చదనం పెరిగేటట్టు చేయాలని అన్నారు. సైన్స్ అధ్యాపకుడు షేక్ అల్లావుద్దీన్ మాట్లాడుతూ శరీరంలో ఊపిరితిత్తులు మన శ్వాసను ఏ రకంగా శుభ్రపరుస్తుందో అదే విధంగా ప్రపంచ వాతావరణం పరిశుభ్రపరిచే చెట్లుకు నిరంతరం మనం తోడుగా ఉండేటట్లు చేయాలని అన్నారు. చాత్రోపాధ్యాయులు వర్షారణ్య దినోత్సవ నినాదాలతో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎం మహాలక్ష్మి, గోట్టేటి రవి, సిపి సోమయాజులు, జె.మాధవి, షేక్ అల్లావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# 24న పాతపరదేశీపాలెం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

భీమునిపట్నం, జూన్ 22, ప్రభాతవార్త

పోలాకి శ్రీనివాసురావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం వారి సూచనల మేరకు తేదీ 24న శనివారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 4గం.ల వరకు 11కెవి పాతపరదేసిపాలెం లైన్‌లను తాకుతున్న చెట్ల కొమ్మలను తొలగించుట, ఇతర మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ నిలుపుదల చేయబడునని భీమిలి ఎ.ఈ. యు.సకరయ్య తెలిపారు. పాత పరదేశీపాలెం కాపులుప్పడ, కల్లివానిపలెం, తదితర గ్రామాలకు విద్యుత్ ఉండదని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

# రింగు వలల నిషేధం గురించి అత్యవసర సమావేశం



భీమునిపట్నం, జూన్ 22, ప్రభాతవార్త

రాష్ట్ర మత్స్యశాఖ, పోలీసు శాఖ వారు సంయుక్తంగా భీమిలి మండలంలోని గురువారం మత్స్యకారులకు చేపలవేటలో రింగు వలల నిషేధం గురించి అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా మత్స్య శాఖ సంయుక్త సంచాలకులు జి.విజయ మాట్లాడుతూ విశాఖ తీరంలో రింగు వలల వాడుకపై కోర్టు వారు నిషేధం విధించారని, కనుక మత్స్యకారులంతా కోర్టు వారి ఆదేశాలను అతిక్రమించకూడదని చెప్పారు. అలానే చిన్న కన్ను వలలు, రింగువలలు వాడితే భవిష్యత్తు తరాలకు సముద్రంలోని మత్స సంపద తగ్గిపోతుందని తెలియజేశారు. డిఎస్పి కాళిదాసు మాట్లాడుతూ మత్స్యకారులంతా ప్రభుత్వానికి సహకరించి చేపల వేటలో రింగువలలు వాడకూడదని ఎవరైనా కోర్టు వారి ఆదేశాలను అతిక్రమించి రింగువలలను ఉపయోగిస్తే వారిపై తాము చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న మత్స్యకార నాయకులు, తోటి మత్స్యకారులు సానుకూలంగా స్పందిస్తూ తదుపరి ఆదేశాలు వచ్చేవరకు తాము చేపల వేటలో రింగువలలను వాడబోమని కోర్టువారి ఆదేశాలను గౌరవించి పాటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ సహాయ సంచాలకులు ఎం.విజయకృష్ణ, భీమిలి మత్స్యశాఖ అభివృద్ధి అధికారిని డి.లావణ్య, సిఐ లక్ష్మణమూర్తి, సిఐ చంద్ర శేఖర్, ఎస్ఐ మురలీకృష్ణ, ఎస్ఐ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్

కోటవురట్ల, జూన్ 22, ప్రభాతవార్త

కోటఊరట్ల మండలం కైలాస పట్నం గ్రామ రెవెన్యూ పరిధిలో బుధవారం అర్ధరాత్రి అక్రమంగా జెసిబితో గ్రావెల్ తవ్వి ట్రాక్టర్లపై తరలిస్తుండగా రెవెన్యూ అధికారులు దాడి చేసి గ్రావెల్లోడుతో వస్తున్న ట్రాక్టర్ పట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్కు అప్పగించారు. ఎటువంటి అనుమతులు లేకుండా గ్రావెల్ తరలిస్తున్నారని దీనిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ జానకమ్మ తెలిపారు.

# ఇసుక, మట్టి రవాణాపై ప్రత్యేక దృష్టి : కోటవురట్ల తహశీల్దార్ జానకమ్మ

కోటవురట, జూన్ 22, ప్రభాతవార్త



మండలంలో అక్రమంగా ఇసుక మట్టి రవాణా చేసే వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తహశీల్దార్ జానకమ్మ తెలిపారు. రెవెన్యూ సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల నుండి మట్టి ఇసుకఅక్రమంగా రవాణా అవుతున్న విషయం పలు గ్రామాల నుండి ఫోన్ల ద్వారా ఫిర్యాదు అందుతున్నాయని తెలిపారు. అక్రమంగా రవాణా జరుగుతున్న గ్రామాలలో నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. అవసరమైతే పోలీసుల సహకారం తీసుకోవాలని సిబ్బందిని ఆమె కోరారు. ప్రభుత్వం చేపట్టిన జగనన్న సురక్ష పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి విజయవంతం చేయాలన్నారు. ఇప్పటికే వివిధ ధృవపత్రాలు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి సకాలంలో అందజేయాలన్నారు. సర్వే నిర్వహిస్తున్న గ్రామాల పట్ల రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండి సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఉర్ధవరావు, వీఆర్వోలు పాల్గొన్నారు.

# తులసిపాకల పి.హెచ్‌సిలో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం



మోతుగూడెం/చింతూరు, జూన్22, ప్రభాతవార్త

కుష్టు వ్యాధి నిర్మూలన వ్యాధి గ్రస్తులను గుర్తించే విధంగా ఇంటింటి సర్వే కార్యక్రమం జూన్ 26వ తేది నుండి జూలై 16వ తేది వరకు నిర్వహించటం జరుగుతుందని డాక్టర్స్ ఉదయ్ కుమార్ నికిల్ తెలిపారు. కుష్టు వ్యాధి లక్షణాలు. మైకో బాక్టీరియం లెప్రేలను అన్న బాక్టీరియా వలన వస్తుందని ఈ క్రిము తుమ్మడం, దగ్గడం వలన వ్యాప్తి చెందుతాయి వ్యాధి లక్షణాలు కనిపించుటకు 3 నుండి 5సం.ల పట్టవచ్చాన్నరు. శరీరంపై స్పర్శ లేని మచ్చలు చర్మంపై రాగి రంగు మచ్చలు ఫోడలు లావుగా మారిన నొప్పితో కూడిన నరములు కాళ్ళు లేదా చేతులు కండరాలలో బలహీనత చేతులు పాదాలు నరములలో తిమ్మిర్లుగా అనిపించుట నొప్పిగా అనిపించని పుండ్లు చేతులలో పాదాలలో వుండుట కళ్ళు పూర్తిగా మూసుకో లేకపోవడం చర్మంపై చెవి తమ్మెలు మందంగా మారిపోవాడం చర్మంపై చెవి తమ్మెలుపై బుడిపెలు ఉండడం మొదలగునవి వ్యాధి లక్షణాల్లో ఉండే అవకాశాలను గుర్తించటం తగు జాగ్రత్తలు తీసుకునెలా ఇంటింటి సర్వేలో భాగంగా తెలపబడునని అన్నారు. సూపర్‌వైజర్ సి.హెచ్ ముక్తేశ్వరరావు (హెచ్ ఈఓ) పి.సరోజని (హెచ్.వి) కే.నూకరాజు (ఎం.పి.హెచ్.ఎస్) తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
శుక్రవారం, 23 జూన్, 2023


# తప్పుడు ప్రచారాలు తిప్పికొట్టాలి

పార్టీ న్యాయవిభాగం క్రియాశీలకంగా వ్యవహరించాలి
ఎంపీ విజయసాయిరెడ్డి


11లో



# జగన్ అధికారంలో కొచ్చాక లక్షల్లో ఉద్యోగాలు

ఎంపీ వి.విజయసాయిరెడ్డి

- ఏఎన్‌యూలో మెగా జాబ్‌మేళాను ప్రారంభించిన ఎంపీ విజయసాయిరెడ్డి - ఈ రోజు రేపు జాబ్ మేళాలో 100 కంపెనీలు హాజరు - 10 వేల మందికిపైగా యువతకు ఉద్యోగవకాశాలు - వచ్చే ఏడెనిమిది నెలల్లో మరో 9 చోట్ల జాబ్‌మేళాలు - తద్వారా 50 వేల నుంచి 60 వేల వరకు ఉద్యోగవకాశాలు - రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను పూర్తిగా తుడిచేయాలన్నదే జగన్ తపన ఎంపీ వి.విజయసాయిరెడ్డి వెల్లడి


11లో



# 175కి 175 సీట్లు గెలవడమే మన టార్గెట్

- పనితీరు బాగుంటేనే ఎమ్మెల్యేలకు టికెట్ - జూలై 1 నుంచి జగనన్న సురక్ష కార్యక్రమం
- రాష్ట్రంలోని 87 శాతం ఇళ్లకి మన ప్రభుత్వంలో మంచి చేశాం - గడప గడపకు మన ప్రభుత్వంపై సమీక్షలో సీఎం జగన్

విశాఖపట్నం, జూన్ 22, ప్రభాతవార్త

2024 ఎన్నికల్లో రాష్ట్రంలోని 175కు 175 సీట్లు వైఎస్సార్‌సీపీ ఖచ్చితంగా గెలవాలని సీఎం జగన్ పిలుపునిచ్చారు. గడప గడపకు కార్యక్రమాన్ని సీరియస్‌గా తీసుకోవాలని ఎమ్మెల్యేలకు సూచించారు. సీఎం క్యాంపు ఆఫీసులో జగనన్న సురక్ష, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాల పై సీఎం జగన్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, వైఎస్సార్ సీపీ ప్రాంతీయ సమన్వయకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ కొన్ని కోట్ల మంది మనపై ఆధారిపడి ఉన్నారని వారందరికీ న్యాయం చేయాలంటే మరోసారి మనం అధికారంలోకి రావాలన్నారు. పనితీరు బాగోని ఎమ్మెల్యేనలి కొనసాగిస్తే వారి వల్ల వారికే



నష్టమని పార్టీకి కూడా నష్టమని పేర్కొన్నారు. సర్వే చేసినప్పుడు అందరి గ్రాఫ్‌లు బలంగా ఉండాలని సీఎం సూచించారు. దీనికి గడప గడపకు కార్యక్రమం బాగా ఉపయోగపడుతుందన్నారు. దీనివల్ల ఎమ్మెల్యేల గ్రాఫ్ పెరుగుతుందని పార్టీకి మేలు జరుతుందని చెప్పారు. గడప గడప ద్వారాలో ప్రజల్లో ఉండటమే కీలకం ప్రతి ఒక్కరూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సీరియస్‌గా తీసుకొని ప్రజల వద్దకు వెళ్లాలని సీఎం జగన్ సూచించారు. పనితీరు బాగోలేక టికెట్లు రాకుంటే తనను బాధ్యుడిని చేయొద్దని సూచించారు. ప్రజల్లో మంచి ఆదరణ లేకుంటే వారి సీట్లు మార్చటం ఖయమని హెచ్చరించారు. జూలై 1 నుంచి జగనన్న సురక్ష కార్యక్రమం మొదలవుతుందని. ఈ కార్యక్రమం మొదలవుతుందని ఈ కార్యక్రమం మిగతా 11లో

# గిరి ప్రదక్షణ పరిశీలించిన జిల్లా యంత్రాంగం





సింహాచలం జూన్ 22 ప్రభాతవార్త

శ్రీవరహాలక్ష్మి నృసింహస్వామివారి జూలై 2 గిరి ప్రదక్షణ సందర్భంగా ఇవో భ్రమరాంబ, కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున్, జి.వి.యం.సి కమిషనర్ సాయికాంత్ వర్మ, సి.పి. త్రివిక్రమ్‌వర్మ, ఆర్.డి.ఓ భాస్కర్‌రెడ్డి, ట్రాఫిక్ డి.సి.పి,ఎ.సి.పి సింహచలం దేవస్థానం ఇవో భ్రమరాంబ జోడుగుళపాలెం లుంబిని పార్క్, ఎన్.ఎ.డి కోత్తరోడ్డు, గోపాలపట్నం బంక్, గోశాల, తొలిపావంచా ప్రదేశాలను పరిశీలించారు. జూలై 2వ తేదిన శ్రీవరహాలక్ష్మినృసింహస్వామివారి గిరి ప్రదక్షణ వచ్చే భక్తులకు ఎటువంటి ఆటంకాలు ఎదురవకుండా చర్యలు తీసుకోవడం, గిరి ప్రదక్షిణకు రాష్ట్ర నలుమూలల నుండే కాకుండా పక్క రాష్ట్రాలు నుండి వచ్చే లక్షలాదిమంది భక్తులు కోరకు చేపట్టబోయే ఏర్పాట్లును అధికారలతో కలెక్టరు పరిశీలించారు. ముఖ్యంగా మిగతా 11లో

# కూర్మావతారంలో శ్రీ జగన్నాథుడు



విశాఖపట్నం, జూన్ 22, ప్రభాతవార్త

స్థానిక టర్నర్ సత్రంలో జరుగుతున్న శ్రీ జగన్నాధ స్వామి వారి రధయాత్రలో భాగంగా గురువారం శ్రీజగన్నాధుడు కూర్మావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం శ్రీస్వామివారికి మేలు కోలుపు నాదస్వరం నిత్యపూజ, లలిత సహస్రనామార్చన జరిగింది. ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. స్వామివారిని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు. ఫెస్టివెల్ ఆఫీసర్ దేవదాయ శాఖ ఏసీ కె శిరీష, ఈఓ టి రాజగోపాల్‌రెడ్డి పర్యవేక్షణలో ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి శుక్రవారం శ్రీ జగన్నాధస్వామి వారు వరాహావతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

# షుగర్ ఫ్యాక్టరీ ఆస్తులను లెక్కించడానికి వచ్చిన వారిని అడ్డుకున్న టీడీపీ, రైతు సంఘాల నాయకులు

-షుగర్ ఫ్యాక్టరీ ఆస్తులను మంత్రి గుడివాడ దోచుకుంటున్నారు -తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీ జోలికివస్తే తరిమికోడతాం : మాజీ సర్పంచ్ కర్రి బాబీ, రైతు సంఘాలు


11లో

# రాష్ట్ర ప్రజలను నిలువునా ముంచేశారు

- 18 లక్షల కోట్లు అప్పచేసి ఏం చేశారు
- ప్రభుత్వాన్ని ప్రశ్నించిన టిడిపి అధినాయకులు కళా, అయ్యన్న




11లో

# మరో ఐదుగురు అరెస్ట్

ఎంపీ కుటుంబీకుల కిడ్నాప్ ఘటనలో పోలీసుల లోతైన దర్యాప్తు
నిందితుల బంధువుల, స్నేహితులను విచారిస్తున్న పోలీసులు




11లో

# పేటలో టిడిపి బస్సు యాత్ర సక్సెస్

తరలివచ్చిన టిడిపి అగ్రనాయకత్వం


11లో



# ప్రజాసేవలో మహిళా పోలీసుల పాత్ర కీలకం

- బాలికలు, స్త్రీలకు ఉమెన్ సేఫ్టీపై అవగాహన కల్పించండి
విశాఖ నగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ


11లో



# కీచక స్వామిజీ కేసులో ట్విస్ట్‌లు

పూర్ణానంద అరెస్ట్ వెనుక కుట్ర : హిందూ నేతలు

11లో

# స్వర్ణ చరిత్రను లిఖిస్తున్న లలితా జ్యువెల్లరి

- నెల్లూరులో 50వ షోరూం మైలురాయిని తాకుతున్న 'కిరణ్ సామ్రాజ్యం
- ఒకేరోజు నెల్లూరు, సూళ్లూరుపేట, గూడూరులో మూడు షోరూంలు ప్రారంభం
- తయారీ ధరకే బంగారం, వజ్రాభరణాలు









విశాఖపట్నం, జూన్ 22, ప్రభాతవార్త

ఈ ప్రయాణం ఎంతో మహత్తరమైనది. 15 ఏళ్ళలో పట్టుదలతో మొదలైన నా బంగారుబాట... ఎన్నెన్నో అనుభవాలను, పాఠాలను నేర్పుతూ ఈరోజు 50వ షోరూం అనే గొప్ప మైలురాయికి చేర్చింది. ఈ ప్రయాణంలో అడుగడుగునా నన్ను ప్రోత్సహిస్తూ ఈ స్థాయికి చేర్చిన నా విలువైన కస్టమర్లకు మనసారా కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నానని డాక్టర్ ఎం.కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. 39 సంవత్సరాలకు పైగా సేవలందిస్తూ దక్షిణ భారతదేశంలో అగ్రగామిగా గుర్తింపు తెచ్చుకున్న లలితా జ్యువెల్లరి ఇప్పుడు ఎంతో ప్రతిష్టాత్మకమైన 50వ షోరూంను నెల్లూరులో ప్రారంభిస్తుంది. అంతేకాకుండా ఒకేరోజు నెల్లూరు, సూళ్ళురుపేట, గూడూరులో ఒకేసారి మూడు షోరూంలను ఈనెల 24న ప్రారంభిస్తుండడం విశేషం. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో పలు ప్రాంతాల్లో విశేష ఆదరణను పొందింది. లలితా జ్యువెల్లరి. అన్ని ప్రాంతాల వారికి తక్కువ తరుగు, తక్కువ ధరలో నగలు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో, వినియోగదారుల ఆశీస్సులతో ముందుకెళ్తోంది. వైజాగ్, విజయవాడ, తిరుపతి రాజమహేంద్రవరం భీమవరం, కాకినాడ, చిత్తూరు గుంటూరు, శ్రీకాకుళం, గోపాలపట్నం, గాజువాక, విజయనగరం, అనకాపల్లి, అనంతపురం, ఒంగోలు, నరసారావుపేట, నిజామాబద్, హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి, సోమాజిగూడ, దిల్‌షుఖ్‌నగర్ చందానగర్ షోరూంలకు ప్రజల నుంచి దక్కిన విశేష ఆదరణ మోఘమైనది. అందువల్లే ఇప్పుడు గూడురు, సూళ్ళురుపేటతోపాటు నేను పెరిగిన నెల్లూరులో 50వ షోరూంను ప్రారంభిస్తుండడం ఎంతో ఆనందంగా ఉంది. నెల్లూరుషోరూంన నా కుమార్తెలు భక్తికిరన్, భవ్యకిరణ్‌లచే ప్రారంభించుకుంటున్నాను. మీ ఆశీస్సులు ఎప్పటికీ నాపై ఇలాగే ఉండాలని కోరుకుంటూ ఆహ్వానం పలుకుతున్నా అని చెబుతున్నారు చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎం.కిరణ్‌కుమార్.

### లలితా జ్యువెల్లరి అందిస్తోంది సరికొత్త..'ధన వందనం'

వినియోగదారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, వారు కష్టపడి సంపాదించిన డబ్బు మరింత ఆదా అవ్వాలనే ఉద్దేశ్యంతో ఈ సరికొత్త నగల కొనుగోలు పథకాన్ని ప్రారంభించాం. ఇందులో విశేషం ఏంటంటే మీరు నెలనెలా కట్టే బంగారంను ఆదా చేసుకోవచ్చు. డబ్బును ఆదా చేసుకోవచ్చు..ఏ నగ అయినప్పటికి 50 శాతం తరుగే లేదు. అలాగే ఒకనెల ఇన్‌స్టాల్‌మెంట్‌లో 50 శాతం బోనస్ కలదు. కస్టమర్లు వెయ్య నుంచి వివిధ వాయిదాలలో ఈ పథకంలో చేరి లబ్ధిపొందవచ్చు.

### అధ్భుతమైన అవకాశం

లలితా జ్యువెల్లరి కొత్తషోరూంలలో మార్కెట్‌కంటే తక్కువ తరుగులో బంగారు నగలను అందచేస్తాం. ఇలాంటి అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుని డబ్బును ఆదా చేయాలని కోరుతున్నాం.

### కస్టమర్ల కోసం...

న్యాయమైన విక్రయాలు, విస్తృతమైన నగల కలెక్షన్లతోపాటు కస్టమర్లకు అవగాహన కల్పించి వారిలో సాధికారతను నింపాలని భావిస్తున్నామ. నాకు షో బిజినెస్‌పై ఆసక్తిలేదు...కాని మిగతా 11లో

## భవిష్యత్‌కు గ్యారంటీ చైతన్యరథం ప్రారంభించిన టిడిపి అతిరథ మహారథులు



పాయకరావుపేట, జూన్ 22 ప్రభాతవార్త

ఉత్తరాంధ్రాకు ముఖద్వారమైన అనకాపల్లిజిల్లా పాయకరావుపేటనుంచి భవిష్యత్‌గ్యారెంటీ చైతన్యరథంను టిడిపి రాష్ట్రనాయకులు కళావెంకట్రావు, అయ్యన్నపాత్రుడు, ప్రతిభాభారతి, బంగారుసత్యనారాయణమూర్తి, వంగలపూడిఅనిత, తదితర నాయకులు ప్రారంభించారు. ముందుగా శ్రీపాండురంగస్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి చైతన్యరథం ప్రారంభించారు. చైతన్యరథంలో నాయకులు అందరూ ఎక్కి ఈరోజంతా నియోజకవర్గంలో తిరగనున్నారు. కొన్నిప్రాంతాల్లో ఉన్న ప్రధానసమస్యలు దగ్గరకు చైతన్యరథంతో పాటుగా వెళ్ళి అక్కడ సమస్యలు పరిష్కరించేదిశగా నాయకులు హామీ ఇస్తారు. అంతేకాక చంద్రబాబునాయుడు ఇటీవల రిలీజ్‌చేసిన మ్యానిఫెస్టో వివరాలు ప్రజలకు తెలియచేస్తారు. తద్వారా ప్రజల్లో చైతన్యవంతం చేసేందుకు కృషిచేస్తారు. అదేవిధంగా బస్సులో వెళ్ళి నియోజకవర్గం ఒకగ్రామంలో పల్లెనిద్ర కూడా చేస్తారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

గాజువాక, జూన్22, ప్రభాతవార్త



జీవీఎంసీ 86వ వార్డులో వార్డు కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో సుమారు 2.80లక్షల రుపాయల నిధులతో రోడ్లు, డ్రైన్లుకు గురువారం ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపనలు జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సైమన్‌నగర్, ఉడా ఫేస్-5, ఫకీర్‌తకియా సన్‌రైజ్ సిటీ, బాలాజీ నగర్, లక్ష్మీ గణపతినగర్, సాయిరామ్‌నగర్, సాయి బాలాజీనగర్, సీసీ రోడ్లు, బీటీ రోడ్లు నిర్మాణం కొరకు 1.90లక్షల రుపాయలు, పాత శివాలయం, సాయిరామ్‌నగర్‌లలో కాలువలు నిర్మాణం కొరకు 40లక్షలు, పెద యాతపాలెం శ్మశానవాటిక ప్రహరీ గోడ నిర్మాణం కొరకు సుమారు 50లక్షల రుపాయలు మంజూరు చేసి ఆయా నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం చేయడం జరిగిందన్నారు. అతి త్వరలోనే పనులన్నీ పూర్తి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో జెడ్సీ సింహాచలం, ఏఈ తులసీ, జీవీఎంసీ సిబ్బంది, నాయకులు ముద్దపు మురళీ, బొడ్డ రమణ, రాజాన నాయుడు, కాసాపు వెంకటేష్, రామకృష్ణ, రాము, వంగలి నాగరాజు, లక్కరాజు గోవిందరాజు, ముద్దపు కిరణ్, కాలనీల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బహుళ ప్రయోజన సామాజిక భవనం ప్రారంభం



గాజువాక, జూన్ 22, ప్రభాతవార్త

జీవీఎంసీ 87వ వార్డు కణితి ఏకల్యవ వీధి-1లో 69లక్షల రుపాయల వ్యయంతో నిర్మించిన బహుళ ప్రయోజన సామాజిక భవనాన్ని గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని వార్డుల్లోని పార్కులు, రోడ్లు, డ్రెయిన్స్, సామాజిక భవనాలు, శ్మశానవాటికల్లో అభివృద్ధి పనులు శరవేగంతో జరుగుతున్నాయని అన్నారు. బహుళ ప్రయోజన సామాజిక భవనాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామని అన్నారు. రానున్న రోజుల్లో అన్ని కాలనీల్లో ఈ సదుపాయాల్ని కల్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్, నాయకులు బొడ్డ గోవింద్, కోమటి శ్రీనివాస్, శీరపు అప్పారావు, దాసరి అప్పుడు, చిత్రాడ వెంకటరమణ, కోమటి రమాదేవి, ఎన్నెటి రమణ, ప్రగడ వేణుబాబు, శీరపు నాగరాజు, దాసరి అప్పారావు, పాలూరి సత్తిబాబు, శీరపు కనకరాజు, దుగ్గపు దానప్పలు తదితరులు పాల్గొన్నారు.

## మండల ఐక్యకాపరుల సమైఖ్య నూతన కమిటీ ఎన్నికలు

రాజవొమ్మంగి, జూన్ 22, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగిలో గల వధువు సంఘ ప్రార్ధనా మందిరంలో గురువారం ఐక్య క్రైస్తవ కాపరుల సమైఖ్య నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. ఈకార్యక్రమానికి గౌరవ అధ్యక్షులుగా బిషప్ డి.డి.యస్.మనోహర్‌రాజు, రెవ కె.సాల్మన్‌రాజు, రెవ.సిహెచ్.కిషోర్‌కుమార్, రెవ.పాల్ అధ్యక్షతన ఎన్నికలు, నూతన కమిటీకి బాధ్యతలను అప్పగించారు. ప్రెసిడెంట్‌గా జోసఫ్ (చిన్నాలుదొర), జనరల్ సెక్రటరీగా డి.సి.హెచ్.రూబెన్, వైస్‌ప్రెసిడెంట్‌గా కె.సూర్యకుమారి, ట్రెజరర్‌గా కె.లాజరస్, వైస్‌ట్రెజరర్‌గా జి.సామ్‌సన్‌లను ఎన్నుకోవడం జరిగింది. సీనియర్ పాస్టర్లుగా పి.ఎజ్రాయేలు, ఎస్.జాన్‌వెస్లీలను ఎంపికయ్యారు. నూతనకమిటీ సభ్యులు చేయవలసిన పనులపై తీర్మానం జరిగిందని మనోహర్‌రాజు తెలిపారు. పేదలకు వైద్యశిబిరాలు ద్వారా వైద్యసేవలు, వరదల సమయంలో సహాయం చేయడం, పాస్టర్ల సంక్షేమానికి పాటుపడటం, మత సామరస్యాన్ని కాపాడుట వంటి అంశాలపై చర్చించి తీర్మానంలో పేర్కొన్నారని మనోహర్‌రాజు వెల్లడించారు. ఈకార్యక్రమంలో 40 మంది పాస్టర్లు పాల్గొన్నారు.

## 27న మండలపరిషత్ సర్వసభ్య సమావేశం

రాజవొమ్మంగి, జూన్ 22, ప్రభాతవార్త


ఈనెల 27 తేదీన రాజవొమ్మంగి మండలపరిషత్ సర్వసభ్య సమావేశం యంపిపి గోము వెంకటలక్ష్మి అధ్యక్షతన జరుగుతుందని రాజవొమ్మంగి యంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలని కోరుతున్నారు. అధికారులు సమగ్ర సమాచారంతో హాజరు కావాలని యంపిడిఓ తెలియజేస్తున్నారు.

## ఒకటో తేదీ నుండి జగనన్న సురక్ష కార్యక్రమం : యంపిడిఓ ఎల్.యాధగిరేశ్వరరావు

రాజవొమ్మంగి, జూన్ 22, ప్రభాతవార్త

వచ్చే నెల ఒకటో తేదీ నుండి 19 తేదీ వరకూ ప్రతీ సచివాలయంలో సూచించిన తేదీల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని రాజవొమ్మంగి యంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ పధకాలు అర్హతలు ఉండి లబ్ధిపొందని వారిని వలంటీర్లు ఇంటింటా వెళ్ళి ఆవివరాలను ప్రత్యేక యాప్‌లో అప్‌లోడ్ చేస్తారని అన్నారు. సచివాలయాల వారీగా టీమ్ సభ్యులు వెళ్ళి ఉదయం తొమ్మిది గంటలు నుండి సాయంత్రం ఐదు గంటలు వరకూ ఆర్జీలను పరిశీలించి వెంటనే అక్కడికక్కడే పరిష్కరిస్తారన్నారు. టీమ్..1లో మండల తహాశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి, ఇఓపిఆర్డీ యు.శ్రీనివాససుబ్రమణ్యం, ఏపిఓ సురేష్‌కుమార్‌లు ఉన్నారు. టీమ్..2లో యంపిడిఓ ఎల్. యాదగిరేశ్వరరావు, వెలుగు ఏపియం ఆదినారాయణ, డిప్యూటీ తహాశీల్దారు అల్లి సత్యనారాయణ ఉన్నారని యంపిడిఓ తెలిపారు. 1తేదీన బడదనాంపల్లి, శరభవరం, 3న దూసరపాము, కింద్ర, 5న తంటికొండ, లబ్బర్తి, 10న లోదొడ్డి, రాజవొమ్మంగి..1 సచివాలయం, 12న వాతంగి, రాజవొమ్మంగి సచివాలయం..2, 14తేదీన చికిలింత, జెడ్డంగి, 17న గడుఓకుర్తి, వంచంగి, 19న చెరుకుంపాలెం, అమీనాబాద్ సచివాలయంతో కార్యక్రమం ముగుస్తుందన్నారు.

## దేశం అభివృద్ధి చెందే విషయంలో మోడీ ఎక్కడా తగ్గలేదు



### ఇకమీదటకూడా తగ్గేదేలేదు--బీజెపిశ్రేణులు రవిరాజు

నక్కపల్లి, జూన్ 22 ప్రభాతవార్త

భారతదేశప్రధానమంత్రిగా నరేంద్రమోడీ దేశపగ్గాలు చేపట్టిన 9ఏళ్ళపాలనలో దేశాన్ని అభివృద్ధిపధంలో పూర్తిస్థాయిలో నడిపించారని బిజెపి ఉత్తరాంధ్రా కిసాన్మోర్చా జోనల్ ఇంచార్జు పాకలపాటిరవివర్మ తెలియచేసారు. గురువారం నక్కపల్లి మండలంలో దళితవాడల్లో ప్రధానమంత్రి గృహసంపర్కుకు సంభందించిన కరపత్రాలను బిజెపిఉపాధ్యక్షుడు పినానాజీ, మండలఅధ్యక్షుడు కోసూరిశ్రీను, కన్వీనర్లు శ్రీరంగంరమేష్, పిక్కికామేశ్వరరావు, ఈగలతాతయ్యలు నేతృత్వంలో ఇంటింటికీ పంచిపెట్టారు. ప్రతిఇంటికీ స్టిక్కర్లు అంటించారు. అలాగే ప్రధానమంత్రి మోడీకు మద్దతు తెలుపుతూ 9090902024నెంబరుకు అందరిచేత మిస్‌డ్‌కాల్ చేయించారు. ఈసందర్భంగా బిజెపిశ్రేణులు రవిరాజు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ దేశం అభివృద్ధిచెందేవిషయంలో ఎక్కడా తగ్గలేదని ఇకమీదట కూడా తగ్గేదే లేదన్నారు. ప్రతిపక్షాలు ఆరోపణలు మోడీకి మరింత ఇమేజ్‌ను పెంచాయన్నారు. అవినీతిరహితపాలన కళ్ళకు కట్టినట్లుగా ఉన్న అభివృద్ధి అలాగే దక్షతతో కూడిన పరిపాలనే మోడీప్రభుత్వాన్ని రెండుసార్లు గెలిపించాయన్న సంగతి అందరికీ తెలిసిందేనని అన్నారు. మోడీసర్కారు ప్రవేశపెట్టిన పధకాలను అర్హులంతా సద్వినియోగం చేసుకుంటున్నట్లు తెలిపారు. అస్తవ్యస్థంగా ఉన్న దేశపరిపాలనా విధానాన్ని సరైన గాడిలో పెట్టిన పరిపాలనాదక్షుడు మోడీగా రవిరాజు ఈసందర్భంగా తెలియచేసారు.

## 'మట్టి నమూనాలు' సేకరిస్తున్న వ్యవసాయశాఖ

కొయ్యూరు, జూన్22, ప్రభాతవార్త



మండల వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మట్టినమూనాలు సేకరిస్తున్నారు. ఈమేరకు గురువారం మండలంలోని శరభన్నపాలెం ఆర్‌బికె పరిధిలో మండలవ్యవసాయాధికారిణి ఉమాదేవి ఆధ్వర్యంలో మట్టినమూనాలు తీసారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారిణి ఉమాదేవి మాట్లాడుతూ-మండలంలోని ప్రతీ ఆర్‌బికె గ్రామస్థాయిలో మట్టినమూనాలు తీయాలని, పల్లం అయితే 2ఎకరాలకు, మెట్ట అయితే 5ఎకరాలకు నమూనాలు జిపిఎస్ కోఆర్డినేటర్‌తో కలిసి తీయాలని సిబ్బందికి సూచించారు. అలాగే రైతువారీగా వారి మట్టినమూనా వివరాలను రిజిస్టర్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఎఇఓ, పలువురు రైతులు పాల్గొన్నారు.

## వ్యవసాయరంగాన్ని ప్రోత్సహించడమే ప్రభుత్వ ధ్యేయం

### గంజాయిసాగుకు దూరంకండి-పనిముట్ల పంపిణీలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

కొయ్యూరు, జూన్ 22, ప్రభాతవార్త



వ్యవసాయరంగాన్ని ప్రోత్సహించడమే ధ్యేయంగా ప్రభుత్వాలు అనేక పధకాలకు, నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నాయని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి అన్నారు. ప్రధానమంత్రి కఋషి సించాయియోజనా పధకంలోభాగంగా వ్యవసాయ ఉత్పాదక పెంపుదల నిధులతో వ్యవసాయ సంభంధిత పనిముట్లను 90శాతం సబ్సిడీపై గురువారం రైతులకు పంపిణీచేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ-నీరువృధాగా పోకుండా వినియోగించుకోవాలన్నారు. 90శాతం సబ్సిడీపై వ్యవసాయ సంభంధిత పనిముట్లు అందించడం శుభపరిణామమన్నారు. అలాగే రైతులు గంజాయిసాగు జోలికి వెళ్లరాదన్నారు. అంతకుముందు ఐటిడిఎపిఓ అభిషేక్ మాట్లాడుతూ-ఈ కార్యక్రమంలో రూ.11కోట్లతో కొయ్యూరు మండలంలోనే తొలుతప్రారంభించామన్నారు. రూ.1కోటి 60లక్షలతో రైతులకు సామాగ్రి పంపిణీ చేస్తున్నామన్నారు. భూగర్భజలాలను పెంపొందించడమే ఈ పధకలక్ష్యమన్నారు. ఏజన్సీలో ఒక్కసెంటులో కూడా గంజాయిసాగు ఉండరాదన్నారు. గంజాయిసాగును ఆపరేషన్ పరివర్తనలో భాగంగా కట్టడిచేసినట్లు వివరించారు. మండలంలోని వెయ్యి ఎకరాల్లో ప్రత్యమ్నాయ పంటలను ప్రోత్సహించినట్లు, తొలివిడతగా 600ఎకరాలకు ఇప్పటికే నర్సరీలద్వారా మొక్కలు పంపిణీ చేసామన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్‌షెడ్ ప్రాజెక్టుఅధికారి శంకర్, ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, వైస్‌ఎంపిపిలు అప్పనవెంకటరమణ, అంబటినూకాలమ్మ, చింతపల్లి ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ, బిసిడైరెక్టర్ గాడినాగమణి, పలువురు మండలస్థాయి అధికారులు, డౌనూరు ఎంపిటిసి బిడిజన అప్పారావు, చిట్టింపాడు సర్పంచ్ నేమానినూకాలమ్మ, పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు గైర్హాజర్‌తీరుపై తల్లిదండ్రుల నిరసన

### పాఠశాలభవనానికి తాళాలువేసిన గ్రామపెద్దలు



కొయ్యూరు, జూన్22, ప్రభాతవార్త

పాఠశాలల పునప్రారంభమైననాటి నుండి తమ గ్రామంలోని పాఠశాల ఉపాధ్యాయుడు సక్రమంగా విధులకు రావడంలేదంటూ విద్యార్థుల తల్లిదండ్రులు నిరశన వ్యక్తంచేసిన సంఘటనిది. మండలంలోని మంప పంచాయితీ, తుమ్మలబంద గ్రామంలోని ప్రాధమికపాఠశాల ఉపాధ్యాయుడు నేతల అప్పారావు పాఠశాలల పునప్రారంభమైనరోజునుండి సక్రమంగా విధులకు రావడంలేదని, ఒకవేళ ఒక్కోరోజు వచ్చినా మద్యంసేవించి ఉంటున్నారంటూ పాఠశాలవిద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఈమేరకు గురువారం సర్పంచ్ త్రినాధ్‌మూర్తిపడాల్‌తో కలిసి గ్రామపెద్దలు పాఠశాలభవనానికి తాళంవేసి నిరశన తెలిపారు. ఇటువంటి ఉపాధ్యాయుడువలన తమ పిల్లల భవిష్యత్ పాడైపోతుందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. దీనిపై విద్యాశాఖాధికారులు స్పందించి తగుచర్యలు చేపట్టాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ఏకలవ్య గురుకుల పాఠశాలలను పిఓ తనిఖీ

కొయ్యూరు, జూన్ 22, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా కొయ్యూరులో గల ఏకలవ్య, గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలను పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అభిషేక్ గురువారం ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. విద్యాప్రమాణాలను పరిశీలించారు. విద్యార్థులు హాజరు శాతాన్ని పెంచాలని సంబందిత ప్రిన్సిపాల్‌లకు సూచించారు. స్టోర్ రూమ్‌లో ఉన్న నిత్యావసర వస్తువులు, ఆహార దినుసులు నాణ్యతను పరిశీలించి తూకాలను వేయించారు. నాడు నేడు పనులను చూసి వేగ వంతంగా పూర్తి చేయించాలని సంబందిత సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ను ఆదేశించారు. ఏటిడబ్ల్యుఓ క్రాంతికుమార్, మండల విద్యాధికారి బోడంనాయుడు, ఎపిఆర్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ మోహన్, మైనర్ ఇరిగేషన్ జెఇరామకృష్ణ ఆయన వెంట ఉన్నారు.

## విశేషంగా స్వర్ణపుష్పార్చన

గోపాలపట్నం జూన్ 22 ప్రబాతవార్త

శ్రీవరహలక్ష్మినృసింహస్వామివారికి ఆదివారం స్వర్ణ పుష్పార్చన విశేషంగా జరిగింది. ఉదయం 7గంటలకు ఆలయ కల్యాణమండపంలో స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి , శ్రీదేవి, భూదేవిలను వేంజేపచేశారు. 108 స్వర్ణసెంపెంగ పుష్పాలతో అర్చకులు స్వామికి అష్టోత్తర శతనామావళి పూజ నిర్వహించారు. విశేషంగా హరతులు అందజేశారు. పూజలో పాల్గోన్న ఉభయదాతలకు స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలును అందజేశారు. ఆలయ అర్చకులు, తదితరలు ఈ పూజ నిర్వంహిచారు.

## బంగార్రాజు కుటుంబానికి జనసేన అండగా ఉంటుంది

### బాధితకుటుంబానికి ఆర్ధికసామందిస్తున్న జనసైనికులు



కొయ్యూరు, జూన్22, ప్రభాతవార్త

ఇటీవల కత్తిపూడిలో జరిగిన పవన్‌కళ్యాణ్‌సభకు వెళ్లి తిరిగొస్తూ రోడ్డుప్రమాదంలో మృతిచెందిన మండలంలోని బాలారం గ్రామానికి చెందిన చందక బంగార్రాజు పెద్దఖర్మ గురువారం గ్రామంలో నిర్వహించారు. దీనికి జనసేన అరకుపార్లమెంటు ఇన్‌చార్జి వంపూరుగంగులయ్య హాజరై బంగార్రాజు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కొయ్యూరు, చింతపల్లి, పాడేరు, జి.మాడుగుల మండలాల జనసేననాయకులతో కలిసి బాధితకుటుంబానికి కొంత ఆర్ధికసాయమందించారు. తాము ఒక జనసైనికుడ్ని కోల్పోయినందుకు ఎంతోబాధగా ఉందని విచారం వ్యక్తంచేసారు. బంగార్రాజు కుటుంబానికి జనసేన అండగా ఉంటుందని, ఎప్పుడు ఎటువంటి సమస్య వచ్చినా తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో లీగల్ అడ్వయిజర్ కిల్లోరాజన్, రామకృష్ణ, తాంగులరమేష్, మజ్జిసంతోష్, కొయ్యూరుమండలనేతలు సాగినబుజ్జిబాబు, గూడెంలక్ష్మణ్, జుర్రాసూర్యప్రకాష్, గోకిరిశ్రీనుబాబు, కాకరకుమార్, పొట్టిక రాంప్రసాద్, బుజ్జిబాబు, సిహెచ్‌సిద్దూ, వాసంసాయిబాబు, పమట్టిర్రారాజేష్, నత్తూరుశ్రీనుబాబు, రామకృష్ణ తదితరులు పాల్గొని దివంగత బంగార్రాజుకు ఘనంగా నివాళులర్పించారు.

## కొమరాపురంలో విత్తనాలు పంపిణీ కార్యక్రమం

రాజవొమ్మంగి, జూన్ 22, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం వాతంగి పంచాయతీ కొమరాపురం రైతు బరోసా కేంద్రం వద్ద గురువారం సర్పంచ్ భీమిరెడ్డి సుబ్బలక్ష్మి అద్యక్షతన గిరిజన రైతులకు 90శాతం సబ్సిడీపై వరి విత్తనాల పంపిణీ కార్యక్రమం జరిగింది. రైతులకు విత్తనాలను వైస్ యంపిపి జుర్రా రాజేశ్వరి, ఉపసర్పంచ్ రాళ్ళగడ్డ అర్జున్ పంపిణీ చేసారు. రైతులు సకాలంలో వరి నారుమళ్ళు వేసుకుని వ్యవసాయ సాగు చేపట్టి ఆర్ధికంగా అభివృద్ధి సాదించాలని వైస్‌యంపిపి రాజేశ్వరి, సర్పంచ్ సుబ్బలక్ష్మి అన్నారు. ఈకార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు జుర్రా జాన్‌బాబు సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్ సతీష్, రైతులు పాల్గొన్నారు.

## పురిటినొప్పులు అబద్ధం..డోలీమోత ఓ బూటకం

### గర్భిణీమృతికి పెద్దలే కారణం-మృతురాలు కొర్రారోజా బంధువులు ఆరోపణ

కొయ్యూరు, జూన్ 22, ప్రభాతవార్త



పురిటినొప్పులతో బాధపడుతున్న ఈ గర్భిణీస్త్రీని రోడ్డుసదుపాయంలేక డోలీమోతతోనే ప్రసవానికై ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మృతిచెందిందని ప్రచారం చేయడం అంతా అబద్ధమని, డోలీమోత అనేదే ఒక బూటకమని, గర్భిణీ కొర్రారోజా మృతికి ఆమె భర్తకుటుంబీకులు, పెద్దలు కారణమని మృతురాలు బంధువులు తీవ్రమైన ఆరోపణలు చేసారు. మండలంలోని మూలపేటపంచాయితీ, కుమ్మర్ల గ్రామానికి చెందిన గర్భిణీస్త్రీ కొర్రారోజా పురిటినొప్పులతో బాధపడుతుండగా, బంధువులు ఆసుపత్రికి తీసుకెళ్లడానికి సరైన రోడ్డుసదుపాయంలేక డోలీపై మోసుకెళ్తుండగా మార్గమద్యలో గర్భిణీ రోజా మృతిచెందిందని ప్రచారం జరిగిన విషయం విధితమే. అయితే దీనిపై మృతురాలు కొర్రారోజా బంధువులైన చింతపల్లి మండలం, లంబసింగి పంచాయితీ, జలగలగెడ్డకు చెందిన మృతురాలు చిన్నాన్న కొర్రాబాబూరావు అలియాస్ సంసోన్, అన్నయ్య కొర్రా శోభన్, ఇతరబంధువులు మర్రి కామేశ్వర్రావు, గెమ్మెలిసుబ్బారావు లు విలేకరులతో మాట్లాడుతూ ఇలా ఆరోపించారు. కొర్రారోజా మర్రిపాలెం డిగ్రీకళాశాలలో విద్యాభ్యాసం చేస్తున్న సమయంలోనే మైనర్‌గా ఉండగానే, కుమ్మర్ల గ్రామానికిచెందిన పాంగిచంటి ప్రేమించి తనవెంట తీసుకువెళ్లిపోయాడని, దీనిపై తాము అప్పట్లో అభ్యంతరం వ్యక్తంచేసినప్పటికీ జెడ్పీటిసి వారానూకరాజు, డౌనూరు ఎంపిటిసి బిడిజనఅప్పారావు, పంచాయితీపెద్ద రావుల సింహాచలం తదితరులు కలుగజేసుకుని రోజాకు పాంగిచంటికిచ్చి వివాహం జరిపించారన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు తమను కుమ్మర్ల గ్రామానికి పిలవలేదని, రోజా మృతిచెందిందన్న వార్తకూడా తాము సోషల్‌మీడియా ద్వారా తెలుసుకున్నామని, తమకు ఎటువంటి సమాచారం ఇవ్వలేదన్నారు. గర్భిణీరోజా మృతిపై తమకు అనుమానాలున్నాయన్నారు. రోజా శరీరంపై గాయాలున్నాయని, రోజా మృతిచెందాకమాత్రమే జెడ్పీటిసి, ఎంపిటిసిల సలహాతోనే డోలీమోతల డ్రామా ఆడినట్టు తాము భావిస్తున్నామన్నారు. దీనిపై తాము పోలీసులకు కూడా ఫిర్యాదుచేసామని, తమకు న్యాయం కావాలని వారు కోరుతున్నారు. దీనితో ఈ విషయం ప్రస్తుతం మండలంలో చర్చనీయాంశంగా మారింది.

## కాళ్లపాలెం ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ పటాన్ శెట్టి

కశింకోట,జూన్ 22 ప్రభాతవార్త



మండలంలోని తాళ్లపాలెం మేజర్ పంచాయతీలోని గల ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం అనకాపల్లి జిల్లా కలెక్టర్ పటాన్ శెట్టి ఆకస్మిక తనకి నిర్వహించారు.ఆరోగ్య కేంద్రంలో రికార్డులను మందులను పరిశీలించారు.ప్రజలకు ఏ విధంగా ఆరోగ్య కేంద్రం నుండి సేవలందిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.దీని వెంట అనకాపల్లి జిల్లా మెడికల్ అధికారి తహసిల్దార్ జి.సత్యనారాయణ ఎంపీడీవో రవికుమార్ మండల ఇన్చార్జ్ విస్తరణ అధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం జగన్‌కు ఓటమి భయం పట్టుకుంది

### రాష్ట్ర టిడిపి మాజీమంత్రి పోలిట్‌బ్యూరో సభ్యులు కళా వెంకట్రావు

### తమపార్టీ అధికారంలోనికి వస్తే వైసిపి అక్రమ కట్టడాలు కూలగొడతాం



### : మాజీమంత్రి అయ్యన్నపాత్రుడు

పాయకరావుపేట, జూన్ 22 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి టిడిపి చేతిలో గ్యారెంటీగా ఓడిపోతామన్న భయంపట్టుకుందని రాష్ట్రపోలిట్ బ్యూరోసభ్యులు కళావెంకట్రావు ఆరోపించారు. భవిష్యత్‌కి గ్యారెంటీ బస్సుయాత్రను పాయకరావుపేట నుంచి ప్రారంభించేందుకు వచ్చిన ఆయన టిడిపి ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల చంద్రబాబునాయుడుకు యువనాయకుడు లోకేష్‌కు వస్తున్న ప్రజాదరణ చూసి జగన్ గుండెల్లో దడపట్టుకుందని అన్నారు. పాయకరావుపేటలో వచ్చిన జనాన్ని చూసి తాడేపల్లిలో జగన్ గుండెకొట్టుకుంటుందని అన్నారు. యువనాయకుడు లోకేష్ పాదయాత్రలో ఎమ్మెల్యేలు చేస్తున్న తప్పులు ఒక్కొక్కటిగా చెప్పి వైసిపి ఎమ్మెల్యేలను ఉతికిపారేస్తున్నారని విమర్శించారు. టిడిపి బస్సుయాత్రతో వైసిపి బంగాళాఖాతంలో కలిసిపోవడం ఖాయం అన్నారు. ఎన్నికల్లో సన్నబియ్యం ఇస్థానని చెప్పి ముసలివాళ్ళని మోసం చేసి ఓట్లు వేసుకున్న జగన్మోహన్‌రెడ్డికి ఈసారి అవ్వలు జగన్ చేసిన మోసాన్ని గుర్తించి తిట్టుకుంటున్నారన్నారు. జనాన్ని జగన్ జలగలాపట్టి పీడిస్తున్నాడని ఆజలగను విడిపించుకోవడం కాస్త కష్టమే అయినా ప్రజలు ఆజలగని విడిపించుకోవడానికి సిద్దంగా ఉన్నారన్నారు. ఖాకీటోపీల్లో మార్పు వచ్చిందని గతనాలుగేళ్ళు తమ ఇష్టం వచ్చినట్లు వ్యవహరించిన ఖాకీలు ఈరోజు న్యాయం, అన్యాయాలు గుర్తించి కాస్తనిదానంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత కొత్తపరిశ్రమలు రాకపోగా ఉన్న పరిశ్రమలు ఊడిపోయాయని యువతకు ఉద్యోగ అవకాశాలు లేకుండా పోయాయని విమర్శించారు. చంద్రబాబునాయుడు గౌరవంగా అసెంబ్లీకి పంపించేదిశగా తెలుగుదేశం పార్టీ అడుగులు వేయాలని పిలుపుఇచ్చారు. మాజీమంత్రి అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ పోలీసులకు చెందాల్సిన డబ్బుకూడా కొట్టేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అంటూ విమర్శించారు. కొంతమంది పోలీసులు మారినా ఇంకొంతమంది పోలీసుల ప్రవర్తనలో మార్పురాలేదని పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వారి సంగతి తేలుస్థామని హెచ్చరించారు. వైసిపి పాయకుడు కక్షసాధింపులకు పాల్పడి తెలుగుదేశం పార్టీ ఇళ్ళను కొట్టించారని తమపార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత శని, ఆది వారాల్లో అదేవిధంగా వైసిపినాయకుల అక్రమ కట్టడాలు కొట్టివేయడం ఖాయమని సవాల్ విసిరారు. మాజీ స్పీకర్ ప్రతిభాభారతి మాట్లాడుతూ దళితులకు గౌరవం ఇచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీఅని ఆపార్టీ అధికారం ఉన్నప్పుడు తాను మంత్రిగా స్పీకర్‌గా పనిచేసానని అన్నారు. తెలుగుదేశంపార్టీ ప్రస్తుతం మినీమ్యానిఫెస్టో విడుదల చేసిందని వీటితోపాటు అనేక సంక్షేమపధకాలతో కూడిన మరోమ్యానిఫెస్టోను చంద్రబాబునాయుడు త్వరలో విడుదల చేస్తారని అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్నాక్యాంటీన్ ఎత్తివేసి పేదలకు అన్యాయం చేసిందని అన్నారు. మాజీ మంత్రి బండారుసత్యనారాయణమూర్తి మాట్లాడుతూ పాయకరావుపేటటిడిపి కంచుకోటఅని ఎన్నికలు ఎప్పుడు జరిగినా ఈనియోజకవర్గంలో టిడిపిదే హవా అని అన్నారు. 2009, 2019లో ఇక్కడ టిడిపి ఓడిపోవడానికి అప్పుడు చిరంజీవి 2019లో ఆయన తమ్ముడు పవన్, కళ్యాణ్ కారణమని లేకపోతే టిడిపి విజయానికి ఎవరు ఆపలేరన్నారు. టిడిపి రాష్ట్రమహిళాఅధ్యక్షురాలు వంగలపూడిఅనిత మాట్లాడుతూ నియోజకవర్గంలో 15కోట్లరుపాయలతో తనపరిపాలనా కాలంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోనికి వచ్చిన తర్వాత తాముచేసిన అభివృద్ధి కార్యక్రమాలకు రంగులు వేయడంతోనే సరిపోయిందని ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. మెయిన్‌రోడ్ విస్తరణకు 6కోట్లు నిదులు మంజూరు చేసినట్లు తెలిపారు. రోడ్డుపనులు కూడా మొదలుపెడితే కొంతమంది స్వార్ధపరులు ఆపని నిలిపివేసారని విమర్శించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆగిపోయిన మెయిన్‌రోడ్ పనులు తిరిగి మొదలుపెట్టడంలో విఫలం అయిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపిశ్రేణులు పల్లా శ్రీనువాసరావు, పప్పలచలపతిరావు, బుద్దానాగజగదీష్. గుమ్మడిసంధ్యారాణి, పీలా గోవిందసత్యనారాయణ, కెఎస్ఎన్‌రాజు, గవిరెడ్డిరామానాయుడు, ప్రగడనాగేశ్వరరావు, తాతయ్యబాబు, పివిజికుమార్, ఆడారిమంజు, లచ్చుబాబు, తుని యనమల కృష్ణుడు, పేటమండల, పట్టణపార్టీఅధ్యక్షులు పెదిరెడ్డిచిట్టిబాబు, పెదిరెడ్డిశ్రీను, కంకిపాటివెంకటేశ్వరరావు, పల్లావిలియంకేరి, చింతకాయల రాంబాబు, సూరాసుబ్రహ్మణ్యం, కురందాసుశివ, గారా కృష్ణప్రసాద్, గొడపర్తిసూర్యభాస్కరచౌదరి, వంకారమణ, రమాకుమారి, జూరెడ్డిప్రసాద్, వేములపూడి అప్పారావు, బత్తినఅచ్చిరాజు. ఆది, పద్మా, గుల్లానాగరాజు, చిరుకూరిపేర్రాజు, బోడపాటిశ్రీను, యేడిదసురేష్, రోకళ్లతాతారావు, దువ్విశ్రీను, గంపలచినరాజు, రావాడగోవిందరెడ్డి, మంజులూరి దుర్గాప్రసాద్, కొప్పిశెట్టి వెంకటేష్, కొప్పిశెట్టికొండబాబు, కురందాసునూకరాజు, గింజాలలక్ష్మణరావు, ఆకేటిశాంతి, వినోద్‌రాజు, అబద్దం, జానకిశ్రీను, లాలంకాశీనాయుడు పాల్గొన్నారు.





## కాపుల ద్రోహి ముద్రగడ పద్మనాభం



గాజువాక, జూన్ 22, ప్రభాతవార్త

జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ వారాహి యాత్రలో తన ప్రసంగంలో కొందరు కాపు నాయకులు చేస్తున్న స్వార్ద రాజకీయాలపై విశ్లేషించి మాట్లాడడం సరి అయినదని దీనిపై కాపు నాయకుడు ముద్రగడ పద్మనాభం వక్రీకరించి మాట్లాడటం సరైన పద్దతి కాదని కాపుల ద్రోహి ముద్రగడ పద్మనాభం అని విశాఖ జిల్లా కాపునాడు జాయింట్ కార్యదర్శి, పశ్చిమ నియోజకవర్గ కాపునాడు కన్వీనర్ పెదిరెడ్ల నానాజీ విమర్శించారు. పవన్ కళ్యాణ్ రాజకీయాల్లోకి వచ్చింది రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించాలనే ఉద్దేశ్యంతో వచ్చారని మీలా ఏ ప్రభుత్వం ఉంటే ఆ ప్రభుత్వానికి మద్దతు పలికి ప్యాకేజీలు తీసుకునే నాయకులు కాదన్నారు. ఆయన సినిమా చేస్తే కోట్ల రుపాయలు వస్తాయని మీలాంటి నీచ రాజకీయాలు చేసే అవసరం పవన్‌కు లేదని అన్నారు.

## అంగరంగ వైభవంగా తుంగ్లాం ముగ్గురమ్మవార్ల పండగ




గాజువాక, జూన్ 22, ప్రభాతవార్త

జీవీఎంసీ 69వ వార్డు తుంగ్లాం గ్రామ దేవతలైన శ్రీశ్రీశ్రీ దుర్గాలమ్మ, కుంచాలమ్మ, ముత్యాలమ్మ అమ్మవార్ల పండగను గురువారం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని రామాలయం నుండి గ్రామస్థులంతా ఊరేగింపుగా వెళ్లి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం అమ్మవార్ల సన్నిధిలో గ్రామస్థులకు, ఆలయాలకు విరాళాలు ఇచ్చిన దాతలకు సుమారు 5వేల మందికి భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి దంపతులు, గ్రామ కమిటీ పెద్దలు పాల్గొన్నారు.

## కొత్త పైలెట్ ప్రాజెక్టు ప్రారంభం

గాజువాక, జూన్ 22, ప్రభాతవార్త



పశ్చిమనియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ 61వ వార్డును ప్రగతి పధంలో నడిపిస్తున్న తరుణంలో మల్కాపురం మార్కెట్ వీధిలో అక్కడి ప్రజలు సింటెక్స్ ట్యాంక్ పాడైనదని దానిని మరమ్మత్తులు చేయమని ఆనంద్‌కుమార్‌ని కోరగా వెంటనే స్పందించి జీవీఎంసీ అధికారులతో మాట్లాడి కొత్త పైలెట్ ప్రాజెక్టు నిర్మాణానికి నాంది పలికారు. గురువారం కొత్త పైలెట్ వాటర్ ప్రాసెక్టుని 61వ వార్డు కార్పొరేటర్ శ్రీమతి కొణతాల సుధ ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు బి.నాగభూషణం, దాడి సత్యనారాయణ, కొల్లి నూకరెడ్డి, గ్రామ పెద్దలు, మార్కెట్ వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## భారతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఐఎస్ఐ మార్క్ సర్టిఫికేషన్

ఆరిలోవ, జూన్ 22, ప్రభాతవార్త

రంజంగాన్ లోని ఫ్రీజర్ తయారీ యూనిట్ - పుణే ప్రతిష్టాత్మమైన ఐఎస్ఐ సర్టిఫికేషన్ పొందడం ద్వారా మరో హాయిర్ ముఖ్యమైన మైలురాయిని సాధించిందని ఈ సర్టిఫికేషన్ ను బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) జారీ చేస్తుందని మీడియా ప్రతినిధి తెలపారు. హాయర్ సంస్థ అందించే ఉత్పత్తులు భద్రత, మన్నిక పనితీరు యొక్క అత్యున్నత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయని సంస్థ ధృవీకరిస్తుందన్నారు. ఈ సందర్భంగా హాయర్ ఇండియా అధ్యక్షులు ఎన్.ఎస్. సతీష్ మాట్లాడుతూ పుణేలో ఉన్న రంజంగాన్‌లో ఉన్న తయారీ యూనిట్‌కు ఐఎస్ఐ సర్టిఫికేషన్ రావడం మాకు గర్వకారణమని వినియోగదారుల అవసరాలు అంచనాలకు అనుగుణంగా ఉండే ఉపకరణాలు, ధృవీకరణ భద్రత, మన్నిక పనితీరు పట్ల హాయర్ యొక్క అంకితభావాన్ని బలపరుస్తుందన్నారు. సమర్ధవంతమైన పర్యావరణ అనుకూలమైన, వినూత్నమైన ఉత్పత్తులను పరిచయం చేయడం ద్వారా హాయర్ తమ వినియోగదారుల జీవితాలను సులభతరం చేయడం కొనసాగిస్తోందన్నారు.

## ప్రఖ్యాత యోగాచార్యులు మేడపాటి వెంకటరెడ్డిని సన్మానించిన కాయల





విశాఖపట్నం, జూన్ 22, ప్రభాతవార్త



ప్రఖ్యాత యోగా చార్యులుగా ఇండియన్ యోగా అసోసియేషన్ చే గుర్తింపు పొందిన ఉభయ తెలుగు రాష్ట్రములలో ఏకైక యోగా నిపుణులు యోగాచార్య అర్_మూరు గ్రామ వ్యాస్తవ్యులు మేడపాటి వెంకటరెడ్డిని ఆంధ్రప్రదేశ్ మార్కెట్ బోర్డ్ చైర్మన్ కాయల వెంకటరెడ్డి ఘనంగా సన్మానించారు. వెంకటరెడ్డి కి స్వాగతం పలికిన అర్తమూరు విజయభాస్కర్ రెడ్డి మండపేట నియోజకవర్గం యువజన విభాగ అధ్యక్షులు చిర్ల జయరామ్‌రెడ్డి.

## కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రత్యేక కేటగిరి సర్టిఫికెట్ల వెరిఫికేషన్ [illegible]

విశాఖపట్నం, జూన్ 22, ప్రభాతవార్త

డిగ్రీ మొదటి సంవత్సరములో ప్రవేశాల కొరకు ఓఎపిడిసి లో రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రత్యేక కేటగిరికి చెందిన విద్యార్థులు తమ ఒరిజినల్ ధ్రువపత్రాలను పరిశీలన కొరకు మద్దిలపాలెం లో గల డాక్టర్ వి.ఎస్. కృష్ణ డిగ్రీ కళాశాలలో సంబంధిత అధికారులకు చూపించి ధ్రువపత్రాలను పరిశీలింపజేసుకోవాల్సిందిగా కోరుతున్నారు. ప్రత్యేక కేటగిరీ అనగా ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్, స్పోర్ట్స్, సిఏపి, పిహెచ్‌సి యాక్స్ట్రా కరిక్యులర్ యాక్టివిటీ ఒరిజినల్ సర్టిఫికెట్లతో వెరిఫికేషన్ చేసుకోవడానికి గడువు తేదీ ఈనెల 23వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు వెరిఫికేషన్ చేసుకోవాలని కాలేజీ యాజమాన్యం తెలియజేసింది. కావున స్పెషల్ కేటగిరీకి చెందిన విద్యార్థులందరూ తమ ఒరిజినల్ ధ్రువపత్రాలను వెరిఫికేషన్ చేసుకోవాల్సిందిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ.విజయబాబు ఒక ప్రకటనలో కోరారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాఖపట్నం, జూన్ 22, ప్రభాతవార్త

విద్యుత్ సరఫరా లో అంతరాయాలు తగ్గించే నిమిత్తం శుక్రవారం నాడు ఆశీలమెట్ట సెక్షన్ ఆఫీస్ పరిధిలో 11కేవీ గురుద్వారా 11కేవీ ఆర్ కె నగర్ మరియు 11కేవీటీటిడి కాలనీ ఫీడర్ల విద్యుత్ మరమ్మత్తులు మరియు చెట్టు కొమ్మలు ట్రిమ్మింగ్ చేయు నిమిత్తం ఈ క్రింద పేర్కొన్న ప్రాంతాలలో ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 2గంటలకు వరకు విద్యుత్ అంతరాయం ఉంటుంది గురుద్వారా ఏరియా రాఘవేంద్ర నగర్, సీతమ్మ ధార నార్_ఎక్స్టెన్షన్ వెలమ భవన్ ఏరియా టీటీడీ కాలనీ ఎన్‌బిఎమ్ లా కాలేజ్ ఏరియాలు విద్యుత్ అంతరాయం వుంటుందని ఈ.ఈ./జోన్-1, విశాఖపట్నం వారు ఒక ప్రకటనలో తెలిపారు.

## రౌడీ షీటర్ దారుణ హత్య పోలీసుల అదుపులో నిందితులు

### నిందితుల్లో ఒకరు రౌడీషీటర్



అనకాపల్లి, జూన్ 22, ప్రభాతవార్త

రియల్ ఎస్టేట్ వ్యవహారాల్లో ఏర్పడిన మనస్పర్థలు కారణంగా రౌడీ షీటర్‌ను ముగ్గురు వ్యక్తులు అతి దారుణంగా హత్య చేశారు. అనకాపల్లి మండలం ఊడేరు గ్రామంలో నిర్మాణ్య ప్రాంతంలో రౌడీ షీటర్ రాజన కన్నబాబు (35) అనే వ్యక్తిని వెనుక నుంచి తలపై బలమైన ఆయుధంతో కొట్టి చంపారు. కన్నబాబును పై విశాఖపట్నం పలు పోలీస్ స్టేషన్‌ల్లో భూదందాలు కిడ్నాప్ల మర్డర్ కేసుల్లో నిందితుడు. విశాఖ పోలీసులు రెండేళ్లక్రితం కన్నబాబు పై నగర బహిష్కరణ వేటు వేశారు. దీంతో ఇతడు అనకాపల్లి గాంధీ నగరంలో తన తల్లితో పాటు నివాసం ఉంటున్నాడు కన్నబాబు స్వస్థలం ఎలమంచిలి మండలం పురుషోత్తపురం గ్రామం మొదట బ్రతుకుతెరువు కోసం విశాఖపట్నం జిల్లా పెందుర్తిలో నివాసం ఉండేవాడు, విశాఖపట్నంలోని సుమారు 12కేసులలో ముద్దాయిగా ఉన్నాడు ఇతడి పై పెందుర్తి పోలీస్ స్టేషన్లో రౌడి షీట్ తెరిచి అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ కు బదిలీ చేశారు.



ఇతడి ప్రవర్తనపై అనకాపల్లి పోలీసులు దృష్టిపెట్టడమే కాకుండా అతనికి ఇప్పటికప్పుడు కౌన్సిలింగ్ కూడా ఇస్తున్నారు. బుధవారం సాయంత్రం అతడిని ఇంటి వద్ద నుంచి స్కూటీపై అజ జత వ్యక్తి ఒకరు తీసకువెళ్లినట్లు ఆమె తల్లి చెబుతుంది తెల్లవారు ఊడేరు శివారులలో బహిర్భూమికి వెళ్తున్న వ్యక్తి చూసి పోలీసులు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. కన్నబాబు సంఘటన స్థలంలో బోర్ల పడి ఉన్నాడు అతని తల వెనుక భాగంలో బలమైన ఆయుధంతో కొట్టి చంపినట్లుగా పోలీసులు నిర్ధారించారు. మరిన్ని వివరాలు సేకరించేందుకు క్లూస్ టీమ్ తో పాటు డాగ్ స్క్వాడ్ కూడా చేరుకొని గాలింపు చేపట్టింది. సంఘటనా స్థలంలో వాసన చూసిన కుక్క అక్కడ నుంచి కొంత దూరం బయటకు వచ్చి అనకాపల్లి చోడవరం రోడ్డులో ఆగిపోయింది. హత్య చేసిన నిందితులు వేరే వాహనం ఎక్కిపరారై ఉంటారని పోలీసులు నిర్ధారణకు వచ్చారు. పోలీసులు హత్యకు సంబంధించి గాలింపు చర్యలు చేపట్టడంతో కన్నబాబు తోనే సహితంగా ఉన్న ముగ్గురు వ్యక్తులు రియల్ ఎస్టేట్ వ్యవహారాల్లో భాగంగా హత్య చేసి పరారయ్యారు. పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం కావడంతో నిందితులు ముగ్గురు పోలీసుల ఎదుట లొంగిపోయారు నిందితుల్లో ఒక వ్యక్తిపై అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేసన్లో రౌడీషీట్ కూడా ఉన్నది గతంలో మామిడిపాలెం బ్రాందీ షాప్ వద్ద జరిగిన హత్యకు సంబంధించి పూర్తి సమాచారం పోలీసులువెల్లడించాల్సి ఉంది. కేసును అనకాపల్లి రూరల్ సీఐ రవికుమార్ దర్యాప్తు చేస్తున్నారు.

## వరాహ అవతారంలో జగన్నాథస్వామి

అగనంపూడి, జూన్ 22, ప్రభాతవార్త



జగన్నాథ స్వామి రథోత్సవంలో భాగంగా వరహా అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ జేరిపోతుల సోమనాయుడు, గురుమోహన్, గోవిందు, మోటు వెంకటరమణ, మాజీ చైర్మన్ గొల్లవి వెంకట్రావు, హాస్పిటల్ డైరెక్టర్దానబాల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ షిర్డీసాయి మందిరంలో జరుగు గురుపౌర్ణిమ కరపత్రం విడుదల

అగనంపూడి, జూన్ 22, ప్రభాతవార్త



ఆషాడా శుద్ధ పౌర్ణమి (వ్యాస పౌర్ణమి) గురు పౌర్ణమి సందర్భంగా జూలై 3వ తేదీన సోమవారం అగనంపూడి శ్రీ షిర్డీసాయి బాబా ధ్యాన మందిరంలో గురు పూర్ణిమ మహాసత్యవ కార్యక్రములు నిర్వహించారు. ఈసందర్భంగా అధ్యక్షుడు కొయ్య వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు సేవకులతో కరపత్రం విడుదల చేసి అందరికి విధి విధాలను బోధించారు కార్యక్రమాన్ని బాబా వారి ఆశీస్సులతో కార్యక్రమాన్ని ఎటువంటి ఆటంకాలు లేకుండా వచ్చిన భక్తులందరికీ పూజలు అన్నప్రసాద వితరణ అందేలా చెయ్యాలని చెప్పారు. ఈక్యాక్రమంలో కొయ్యి వెంకటరమణారెడ్డి, ధర్మాల వ్యాస శర్మ, పిఎల్ఎన్ రాజు, పి సత్యనారాయణ, పి గోవిందరావు, పి పవన్‌కుమార్ మహిళా కమిటీ సభ్యులు డి సత్యలక్ష్మి ఆర్ సత్య శ్రీదేవి, ఎం పద్మావతి, పంకజ, కుమారి బి పద్మజారాణి, టి పద్మ, పాల్గొన్నారు.

## కేజీహెచ్ దరి వీధి విక్రమదారుల వలన వాహనాలకు అంతరాయం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

### నగర ఈస్ట్ ట్రాఫిక్ ఏడిసిపి



విశాఖపట్నం జూన్ 22, ప్రభాతవార్త

పోలీసు శాఖ వారు ట్రాఫిక్ సిఐ, ఎస్ఐ మొదలగువారు కేజీహెచ్ దరి విధీ విక్రయదారులతో చర్చలు జరిపారు. ఈసందర్భంగా భారతీయ జనతా పార్టీ వైద్య విభాగ కన్వీనర్ రూపాకుల రవికుమార్ విశాఖ ఏడిసిపి ట్రాఫిక్ వారితో మాట్లాడి తోపుడు బండ్లు డస్ట్ బిన్స్ పరదాలు రోడ్డు మీద పెట్టి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా వీధివిక్రయదారులకు ట్రాఫిక్ పై అవగాహన కలి ్పంచి కౌన్సిలింగ్ చేస్తామని ఈ తోపుడు బండ్లు ఫుట్ పాత్ మీద వెనుక భాగంలోకి జరిపి పాదచారులకు సౌకర్యం కల్పిస్తామని తెలియజేశారు. ఈసందర్భంగా రూపాకుల రవికుమార్ ట్రాఫిక్ ఏడిసిపికి మరియు ట్రాఫిక్ పోలీసు వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

## యువతకు క్రీడా సామాగ్రి పంపిణీ

విశాఖపట్నం, జూన్ 22, ప్రభాతవార్త



యువత దేశ సంపద దేశ విదేశాలలో క్రీడల పోటీలలో దేశానికి కీర్తి ప్రతిష్టలు తేవాలి యువ సమన్వయ అధికారి నెహ్రూ యువ కేంద్ర విశాఖపట్నం, గురువారం కురపల్లి గ్రామం పద్మనాభ మండలం లో నెహ్రు యువ కేంద్ర శ్రీ గాయిత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్ ప్రకృతి చికిత్సల యువ మహారాణిపేట సంయుక్త నిర్వహణలో జరిగిన క్రీడా సామాగ్రి పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన జి మహేశ్వరరావు ప్రసంగిస్తూ దేశ సంపద యువత అని యువత విద్య, క్రీడలు సాంకేతిక రంగాలలో కృషిచేసి దేశానికి కీర్తి తేవాలని అన్నారు. పందెములలో పతకాలను సాధించి ప్రభుదాసు, దేశ విదేశాలలో వంద మీటర్లు, 50మీటర్లు హడిల్స్ నందు లాంగ్ జంప్ హై జంప్ బంగారు పతకాలను సాధించిన ఎస్ శ్రీలక్ష్మి, ప్యారిస్ నగరంలో జరిగిన క్రీడలలో పాల్గొని బంగారు, రజిత పథకములు సాధించిన యామిని తదితరులకు ఘనంగా శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈనేపథ్యంలో రాజీవ్ గాంధీ అవార్డు గ్రహీత రూపాకుల రవికుమార్ రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘ ఉత్తరాంధ్ర ఉపాధ్యక్షులు ఉప్పాడ అప్పారావు, వ్యాపారవేత్త రెడ్డిపల్లి శ్రీనివాసరావు, కురపల్లి గ్రామ పెద్దలు పాలూరి కృష్ణారావు, నీలంశెట్టి చిన్నయ్య, శుభం బాలరామ్, ట్రస్ట్ అధినేత ప్రసాద్‌పట్నాయక్, పి వవన్, వెంకటేశ్, శంకర, బంగారు రాజు, బర్ల కనక పల్లా భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అపురూపమైనది వివాహ బంధం

జగదాంబ, జూన్ 22, ప్రభాతవార్త

అపురూపమైనది వివాహ బంధం అని పలువురు వక్తలు పేర్కొన్నారు. గురువారం విశాఖ పౌరగ్రంధాలయంలో కళాప్రపూర్ణ గణపతిరాజు అచ్యుతరామరాజు స్మారక సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో స్వర్గీయకళాప్రపూర్ణ గణపతిరాజు అచ్యుతరామరాజు కుమారుడు గణపతిరాజు అచ్యతరామరాజు, రామలక్ష్మినరసయమ్మల కుమార్తె పెన్మత్స లలితా వాశిష్ట,డాక్టర్ కృష్ణమూర్తిరాజు, చిలకమ్మ కుమారుడు పెన్మత్స జగన్నాధరాజు స్వర్ణోత్సవ వివాహ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 'అపురూప స్నేహమాల' సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మానగ్రహీతలు మాట్లాడుతూ తమ ఆహ్వానాన్ని అందుకుని విచ్చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. ఈ స్వర్ణోత్సవాలు తమ వివాహ బంధానికి దేవుని సహాయం,కృప, తల్లిదండ్రుల దీవెనలు, బంధువులు, సన్నిహితులు విచ్చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అంతేకాకుండా తమకు ఉన్నంతలో ఇతరులకు ఆర్థిక సహాయం చేయడం, సేవాకార్యక్రమాలు నిర్వహించడం చేసి ఆత్మసంతృప్తిని పొందామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త, మాజీ బివికె కళాశాల లెక్చరర్ డా.సూర్యారావు, పరవస్తు చిన్నయసూరి మనువడు పిపి.సూరి, చింతాప్రభాకర్, శేఖరమంత్రి ప్రభాకర్, మేడా మస్తాన్‌రెడ్డి,కందాల కనకమహాలక్ష్మి, స్నేహితులు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రపంచానికి భారతదేశం అందించిన ఒక గొప్ప వరం యోగా

జగదాంబ, జూన్ 22,ప్రభాతవార్త



యోగా అనేది కొన్ని వేల సంవత్సరాల నాటిభారతీయ ఆధ్యాత్మికసాధన, ప్రపంచానికి భారతదేశం అందించిన ఒక గొప్ప వరం ఈ యోగా అని కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిని డాక్టర్ కరుణాకర్‌పాడి,డైరెక్టర్ అండ్ కన్సల్టెంట్ కార్డియోథోరాసిక్‌సర్జన్ మెడికవర్ హాస్పిటల్స్ పేర్కొన్నారు. యోగా అనేది మనస్సును, శరీరాన్ని ఏకంచేసి రెండింటి మధ్య సమన్వయం తీసుకురాగల ఒక అద్వితీయమైన అభ్యాసం అన్నారు. ఆరోగ్యకరమైన జీవనానికి సంబంధించిన కళ ఈ యోగా. డాక్టర్ శ్రీనివాస్ నిశ్చల, ఛీఫ్‌కన్సల్టెంట్ ఇంటరేవీషనల్ గాస్ట్రో ఎంటరాలజిస్ట్ మాట్లాడుతూ యోగాను జువరీ జీవితంలో భాగం చేసుకోవడంవల్ల దీరఘకాలంలో అనేక ప్రయోజనాలు లభిస్తాయన్నారు. ధుమేహం, ఊబకాయాన్ని రికట్టడంలో యోగా అధ్భుతంగా పనికొస్తుందన్నారు. రోజూ యోగా చేస్తే మన పంచేంద్రియాలు, శరీరంలోని అన్నీ వ్యవస్థలు చక్కగా పనిచేస్తాయన్నారు. డాక్టర్ మోహన్‌మహారాజ్, డైరెక్టర్ ఆఫ్ క్రిటికల్ కేర్ మాట్లాడుతు ప్రపంచంలో ఎక్కువ మంది మధుమేహంతో బాధపడుతున్నారని, ఇది ఆహారాన్ని శక్తిగా మార్చే ప్రక్రియను ప్రభావితం చేసే దీర్ఘకాలికఅనారోగ్యంగా వివరించారు. మధుమేహం ఉన్నప్పుడు రక్తంలో పెద్దమొత్తంలో గ్లూకోజ్ విడుదలవుతుంది. ఇది శరీరానికి పెద్ద సమస్యగా ఉంటుందన్నారు. ఈ పరిస్థితిని నియంత్రించడంలో కూడా యోగాసహాయపడుతుంది. ఈ కార్యక్రమంలో సెంటర్‌హెడ్ డాక్టర్ శ్రీధర్,డాక్టర్ అనంతరావు, డాక్టర్ సోదన్,బలంతా పాల్గొన్నారు. అనంతరం మెడికవర్ ఈడెన్ గార్డెన్‌లో యోగ దినోత్సవ మరో కార్యక్రమంలో డాక్టర్లు అశ్విన్‌కుమార్ పాండా, లక్ష్మికొండమ్మ, ఝాన్సీ, సుమారు 55 మందితో యోగా ఇన్‌స్ట్రక్టర్ సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు.

## జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షలో అన్ అకాడమీ విద్యార్థులు ప్రభంజనం

ఆరిలోవ, జూన్ 22, ప్రభాతవార్త

జేఈఈ అడ్వాన్స్‌డ్ 2023 పరీక్షలో అన్ అకాడమీ అద్భుతమైన విజయాలను సొంతం చేసుకున్నట్లు మీడియా ప్రతినిధి తెలిపారు. కేవలం ఏడాది క్రితమే అన్ అకాడమీ సెంటర్సల్ మొదలయ్యాయని అత్యంత తక్కువ వ్యవధిలోనే అద్భుతమైన విజయాలను సొంతం చేసుకున్నట్లు తెలిపారు. ఇంజనీరింగ్ చేయాలని కలలుకన్న విద్యార్థులకు అత్యున్నత స్థాయి నిపుణులతో విద్యను బోధిస్తూ సరైన మార్గదర్శకత్వం అందస్తూ తన అంకితభావాన్ని ఎప్పటికప్పుడు ప్రతిబింబిస్తూనే ఉందన్నారు. టాప్ 100లో 11 ఆల్ ఇండియా ర్యాంక్లు సాధించింది. తద్వారా అన్ అకాడమీ తన విద్యార్థులకు అత్యంత కష్టంగా ఉండే ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షకు సిద్ధం చేయడంలో తన నైపుణ్యాన్ని ప్రదర్శించిందన్నారు. జేఈఈ అడ్వాన్స్ డ్ 2023 పరీక్షలో 5 అన్ అకాడమీ విద్యార్థులు జోనల్ టాపర్లుగా మెరిశారన్నారు. అన్ అకాడమీ విద్యార్థి దేశాంక్ ప్రతాప్ ఐఐటీ ఢిల్లీ జోన్లో అత్యుత్తమ ఆల్ ఇండియా ర్యాంక్ అయినటువంటి 22, జోనల్ ర్యాంక్ 5ని సాధించాడు. అన్ అకాడమీ నాయకత్వంలో 3000 మందికి పైగా విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్‌డ్ 2023కు అర్హత సాధించారన్నారు. వినూత్న బోధనా పద్ధతులు, నిపుణులైన అధ్యాపకులు వ్యక్తిగతీకరించిన అభ్యాస విధానాలు విద్యార్థులకు మరింత శక్తినిస్తాయని తద్వారా విద్యార్థులు నిజమైన సామర్థ్యాన్ని అన్లాక్ చేయడానికి పోటీ పరీక్షలలో రాణించడానికి ఇవి ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు.

## 12వ వార్డులో సామాజిక భవనానికి శంకుస్థాపన



ఆరిలోవ, జూన్ 22, ప్రభాతవార్త

స్థానిక 12వ వార్డు ఆరిలోవలో వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణిరామన్ ఆధ్వర్యంలో గురువారం సామాజిక భవనానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల హాజరయ్యారు. అనంతరం ఆమెచేతుల మీదుగా పూజ కార్యక్రమాలతో శంకుస్థాపన నిర్వహించారు. 38 లక్షల ఎంపీ నిధులతో సామాజిక భవనం నిర్మాణం చేయునున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవదళ్ ప్రధాన కార్యదర్శి సత్తిమందారెడ్డి, ముద్దాడ పాపారావు, బొట్ట కనకరాజు తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## భవిష్యత్‌కు గ్యారంటీ చైతన్యయాత్రకు విశేష స్పందన

జగదాంబ, జూన్ 22, ప్రభాతవార్త



'భవిష్యత్‌కు గ్యారంటీ చైతన్య యాత్ర' పాయకరావుపేట నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే ,పొలిట్‌బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు బండారు సత్యనారాయణ, చింతకాయల అయ్యన్నపాత్రుడు రాష్ట్రతెలుగు మహిళా ప్రతినిధి ఈతలపాక సుజాత, మహిళాప్రతినిధులు పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి భవిష్యత్‌కు గ్యారంటీ చైతన్య యాత్రలో అధిక సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే వెలగపూడి జన్మదిన వేడుకలు

ఆరిలోవ, జూన్ 22, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు జన్మదిన వేడుకలు స్థానిక 12 వార్డు లో ఘనంగా నిర్వహించారు. 12వ వార్డు తోటగరువులో వార్డు ఇంచార్జు ఒమ్మి అప్పలరాజు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి జన్మదినం కేక్‌కు కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఆరిలోవ ప్రాంతం అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేస్తున్నారని, వార్డులో ఎవరికీ ఏ సమస్య వచ్చిన ముందుండే నాయకుడు వెలగపూడి రామకృష్ణబాబు అని తెలిపారు. వరుసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలచి ప్రజల్లో తిరిగులేని నాయకుడిగా నిలిచారని పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు, వార్డు అధ్యక్షులు గాడి సత్యం, ఒమ్మి పొలరావు, పోతిన భరత్, నమ్మిగణేష్, నమ్మి గణేష్ తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరి జీవితంలో యోగా ఒక భాగం కావాలి

జగదాంబ, జూన్ 22,ప్రభాతవార్త

యోగా ప్రతి ఒక్కరి నిత్యజీవితంలో భాగం కావాలని సహజయోగ ట్రస్టుఎపి మహిళ శక్తికోఆర్డినేటర్ పద్మావతి పేర్కొన్నారు. బుధవారంఉదయం సహజయోగ ట్రస్టు ఆధ్వర్యంలో డాబాగార్డెన్స్ జివిఎంసి స్కూల్, చిన్నవాల్తేరు జివిఎంసి స్కూళ్ళలో నిర్వహించిన 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులతోకలసి పాల్గొని యోగాసాధన చేసారు. ఈ సందర్భంగా సహజయోగా ట్రస్టుసభ్యులుపద్మావతి, కెప్టెన్‌రావు,ప్రసాద్‌లు మాట్లాడుతూ యోగా వలన మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. సహజయోగా యొక్క శక్తి, సామర్థ్యాల గురించిఅవగాహన కల్పించడానికి యోగాకు ఎంతో ప్రాధాన్య ఉదంన్నారు. ప్రస్తుత జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు,ఒత్తిడి, నిరాశలతో భాధపడుతు తమ జీవితాన్ని నసాగిస్తున్నారరాన్నరు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలోవిద్యార్థులతోపాటు సింహాద్రి తస్యనారాయణ, రవేష్, యువశక్తినిర మల్‌కుమార్, కుసుమ తదితరులు పాల్గొన్నారు.

## అవయవదానంతో.. ఐదుగురికి ప్రాణదానం



### తాను మృతిచెందుతూ మరో ఐదుగురికి అవయవదానం చేసిన ఆరిలోవ యువకుడు
### మూడు వారాలు వ్యవధిలో విమ్స్‌లో -రెండో బ్రెయిన్‌డెడ్ వ్యక్తి నుంచి అవయవాలు సేకరణ
### స్వచ్ఛందంగా రావడం అభినందనీయం.. డైరెక్టర్ రాంబాబు -ఘన వీడ్కోలు పలికిన ఆరిలోవ వాసులు

ఆరిలోవ, జూన్ 22, ప్రభాతవార్త



తాను మరణిస్తూ మరో ఐదుగురికి ప్రాణదానం ప్రసాదించాడు.. ఆరిలోవకు చెందిన వెంకట సంతోష్ కుమార్. వివరాల్లోకి వెళ్తే ఆరిలోవకు చెందిన వెంకట సంతోష్ కుమార్ (32) ఓ భవనం రెండవ అంతస్తులో ఏసీ రిపేరు చేస్తుండగా ప్రమాదవసత్తు కిందపడ్డాడు. తలకి బలమైన గాయం తగలడంతో దగ్గరలో ఉన్న ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. బ్రెయిన్‌లో విపరీతమైన రక్తస్రావం జరగటం కారణంగా ఆసుపత్రి వైద్యులు బ్రెయిన్ డెడ్‌గా నిర్ధాంచారు. ఈ విషయం తెలుసుకున్న సంతోష్‌కుమార్ బంధువులు విమ్స్ ఆసుపత్రికి అవయవదానం చేయాలని నిర్ణయించారు. విమ్స్ డైరెక్టర్ కె. రాంబాబును సంప్రదించి ఆయన ఆధ్వర్యంలో వైద్య బృందం నిష్ణాతులైన శస్త్ర చికిత్స నిపుణులు ఆలస్యం చేయకుండా వెంటనే మృతుడు కుమార్ నుండి రెండు మూత్రపిండాలు, లివర్, రెండు కళ్ళను సేకరించారు. వాటిని జీవన్‌దాన్ ప్రోటోకాల్ ప్రకారం ఐదుగురు వ్యక్తులకు కేటాయించారు.

**సంతోష్ కుమార్‌కు ఘన వీడ్కోలు..**

తాను మరణించి మరో ఐదుగురు జీవితాల్లో కొత్త వెలుగులు నింపిన సంతోష్‌కుమార్‌కు విమ్స్ డైరెక్టర్ రాంబాబు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. తన చివరిసారి అంతిమయాత్రలో స్నేహితులు, బంధువులు అశ్రునివాళి అర్పించారు. స్వచ్ఛంగా రావడం అభినందనీయం.. ప్రమాదవశాత్తు బ్రెయిన్‌డెడ్ అయిన సంతోష్‌కుమార్ అవయవాలను దానం చేయాలని స్వచ ్ఛందంగా వారి కుటుంబ సభ్యులు ముందుకు రావడం అభినందనీయమని డైరెక్టర్ రాంబాబు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2800 మంది వివిధ అవయవాల కోసం ఎదురుచూస్తున్నారని, సంతోష్ కుమార్ కుటుంబం లాగానే మిగిలిన వారు కూడా అవయవదానం పై అవగాహన పెంచుకొని బ్రెయిన్ డెడ్ అయిన వారి అవయవాలను దానం చేసి మరొకకు జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని తెలిపారు.

## బాలికపై లైంగిక దాడికి పాల్పడిన పున్నయ్యస్వామిని ఆశ్రమ బహిష్కరణ చేయాలి

### కొత్త వెంకోజీపాలెం గ్రామ సేవా సంఘం నాయకులు

జగదాంబ, జూన్ 22, ప్రభాతవార్త

బాలికపై లైంగిక దాడికి పాల్పడి రిమాండ్‌కు వెళ్ళిన పున్నయ్యస్వామిని ఆశ్రమం నుంచి తక్షణమే బహిష్కరించాలని కొత్త వెంకోజీపాలెం గ్రామ సేవా సంఘం నాయకులు డిమాండ్ చేసారు. ఈ మేరకు వారు సంఘం కార్యాలయంలో గురువారం మీడియాతో మాటాల్డఆరు. 80 ఏళ్ళ చరిత్ర కల్గిన జ్ఞానానంద ఆశ్రమం ప్రతిష్ట దెబ్బతినేలా వ్యవహరించడం దురదృష్టకరం అన్నారు. ఇతను 2012లోకూడా ఇలాంటి కేసులో నిందితుడు గా ఉన్నాడని గుర్తుచేసారు. గతంలో ఇక్కడ భగవద్ గీతాపారాయణంలో తమ గ్రామం ప్రజలు పాల్గొనేవారన్నారు. ఇద్దరుదాతలు ఆరు ఎకరాల భూమిదానంగా ఇచ్చిన ఈ స్థలంలో ఆశ్రమం, మూడు దేవాలయాలు నిర్మించామని అన్నారు. కానీ, దాతలసాయంతో పిల్లల ఆశ్రమం, గోశాల నిర్వహిస్తున్న స్వామీ తమ గ్రామస్తులతో గొడవలు పడి కేసులు స్తూ వేధిస్తున్నాదని ఆందోళన వ్యక్తం చేసారు. దాతలు ల్లో ఒకరైన పీలా అప్పారావు కుమారులు భూములు వెనక్కి ఇవ్వాలని త్తిడిచేసారని గుర్తుచేసారు. నేపథ్యంలో స్వామి వీరికి అమ్మేసిన స్థలంలో చెక్కల దుకాణాలుకు అద్దెలకు ఇచ్చారన్నారు. తాము వినియోగించే స్మశానంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయనీయడం లేదని మండిపడ్డారు. ఆశ్రమం పేరుతో అకృత్యాలకు పాల్పడుతున్న స్వామిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. గ్రామస్తులుండగా ఎటువంటి ఆక్రమణలు జరగవని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో గ్రామ సేవా సంఘం అధ్యక్షుడు మద్దాల వీరవెంకటఅప్పారావు, మాజీ అధ్యక్షులు కాళ్ళ బాబురావు, ఆళ్ళ శంకర్, కాళ్ళవరహాలు, దాడి పరదేశిరావు, సంఘం నాయకులు మాట్లాడారు.


यूनियन बैंक यూనియన్ బ్యాంక్
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఎ.యు. క్యాంపస్ బ్రాంచ్ (10561)
దత్ ఐల్యాండ్ ఎదురుగా, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం-530003. ఫోన్: 0891-2546748

స్వాధీనత ప్రకటన
[రూల్ 8(1)] (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.యు. క్యాంపస్ బ్రాంచ్, విశాఖపట్నం** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, అందలి రూలు 3 తో కలిపి చదవవలసిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ 17.03.2023వ తేదీన జారీచేసిన డిమాండ్ నోటీసు మీకు అందిన తేది నుండి 60 రోజుల లోపు నోటీసులో పేర్కొనబడిన సదరు బకాయి **రూ. 56,40,897.17 (అక్షరాల యాభై ఆరు లక్షల నలభై వేల ఎనిమిది వందల తొంభై ఏడు రూపాయలు మరియు పదిహేడు పైసలు)** మరియు తేది.01.03.2023 నుండి వడ్డీ కలిపి మొత్తమును తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీత(లు) /హామీదారు(లు): M/s. శ్రీ బాలాజీ కన్‌స్ట్రక్షన్స్, డి.నెం. 18-115/2/7, వరసిద్ధి వినాయక టెంపుల్ దగ్గర, కృష్ణానగర్ కాలనీ, మధురవాడ, విశాఖపట్నం-530048 వారిని కోరుతూ డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత మరియు హామీదారులు బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **21-06-2023 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు/హామీదారులను ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించి ఎట్టి లావాదేవీలు జరిపిన అవి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎయు క్యాంపస్ బ్రాంచ్, విశాఖపట్నం వారికి చెల్లించవలసిన బకాయి రూ. 48,22,647.17 (అక్షరాల నలభై ఎనిమిది లక్షల ఇరవై రెండు వేల ఆరు వందల నలభై ఏడు రూపాయలు మరియు పదిహేడు పైసలు)** (తేది 23/05/2023న చెల్లింపు తరువాత) + తేది. 24.05.2023 నుండి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు మాకు సంభవించిన వ్యయాలు అన్నింటినీ చెల్లించి సెక్యూర్డ్ ఆస్తులను మీరు విడిపించుకోవలసినదిగా కోరడమైనది.

**స్థిరాస్తి వివరములు:**
విశాఖపట్నం జిల్లా, ఆనందపురం మండలం, వెల్లంకి పంచాయితీ మరియు గ్రామం, ఎస్. నెం. 171/5P, శ్రీ దీవి జగ్గారావు, తండ్రి: తాతా పేరున గల మొత్తం 579 చ.గ.లు లేదా 484.044 చ॥మీ॥ల స్థలంలో గ్రౌండ్ మరియు 1వ అంతస్తు కలిగి ప్రతి అంతస్తు విస్తీర్ణం 4000 చ॥అ॥ల కలిగిన ఆర్‌సిసి బిల్డింగ్ (రిజిష్టర్డు సేల్ డీడ్ నెం: 648/2002 తేది. 28/02/2002). **హద్దులు:** తూర్పు: పుండాబట్ల సాధురావు మిగతా భూమి, దక్షిణం: బవన అప్పలనరసమ్మ భూమి, పడమర: ఆచారి గారి భూమి, ఉత్తరం: ఎన్‌హెచ్.రోడ్డు-5 రోడ్డు. **కొలతలు:** తూర్పు వైపు: 122 అ॥ లేదా 37.05 మీ॥, దక్షిణం వైపు: 48 అ॥ లేదా 14.64 మీ॥, పడమర వైపు: 95 అ॥ లేదా 28.82 మీ॥, ఉత్తరం వైపు: 48 అ॥ లేదా 14.64 మీ॥.

తేది: 21.06.2023
ప్రదేశం: విశాఖపట్నం
సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



यूनियन बैंक యూనియన్ బ్యాంక్
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఎ.యు. క్యాంపస్ బ్రాంచ్ (10561)
దత్ ఐల్యాండ్ ఎదురుగా, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం-530003. ఫోన్: 0891-2546748

స్వాధీనత ప్రకటన
[రూల్ 8(1)] (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.యు. క్యాంపస్ బ్రాంచ్, విశాఖపట్నం** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, అందలి రూలు 3 తో కలిపి చదవవలసిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ 03.04.2023వ తేదీన జారీచేసిన డిమాండ్ నోటీసు మీకు అందిన తేది నుండి 60 రోజుల లోపు నోటీసులో పేర్కొనబడిన సదరు బకాయి **రూ. 57,39,494.50 (అక్షరాల యాభై ఏడు లక్షల ముప్పై తొమ్మిది వేల నాలుగు వందల తొంభై నాలుగు రూపాయలు మరియు యాభై పైసలు)** + తేది 01.04.2023 నుండి వడ్డీ కలిపి మొత్తమును తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీత(లు)/హామీదారు(లు): **శ్రీ జంజాల వెంకటేశ్వర్లు మరియు శ్రీమతి జంజాల లక్ష్మి,** డి.నెం. 26-19-5/6, ఫ్లాట్ నెం.FF-4, సాయి ఆదిత్య ఎన్‌క్లేవ్, ఇ సేవ దగ్గర, చినగంట్యాడ, విశాఖపట్నం-530026 వారిని కోరుతూ డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత మరియు హామీదారులు బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **21-06-2023 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు/హామీదారులను ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించి ఎట్టి లావాదేవీలు జరిపిన అవి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎయు క్యాంపస్ బ్రాంచ్, విశాఖపట్నం వారికి చెల్లించవలసిన బకాయి రూ. 57,39,494.50 (అక్షరాల యాభై ఏడు లక్షల ముప్పై తొమ్మిది వేల నాలుగు వందల తొంభై నాలుగు రూపాయలు మరియు యాభై పైసలు)** + తేది. 01.04.2023 నుండి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు మాకు సంభవించిన వ్యయాలు అన్నింటినీ చెల్లించి సెక్యూర్డ్ ఆస్తులను మీరు విడిపించుకోవలసినదిగా కోరడమైనది.

**స్థిరాస్తి వివరములు:**
జివిఎమ్‌సి, మధురవాడ రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, మారికవలస, పరదేశిపాలెం, మధురవాడ జోన్, మున్సిపల్ అసెస్‌మెంట్ నెం. 100008/ 90797, ఎలక్ట్రిసిటీ ఎస్‌సి నెం. 116515M017000485, ఎస్. నెం. 166/1, 166/2 భాగం & 167/1 భాగం, డి.నెం.6-26/2, మొత్తం 7500 చ.గలలో 125 చ.గలు లేదా 104.55 చ॥మీ॥ల విస్తీర్ణంలో "రామదుర్గా రెసిడెన్సీ" వెస్ట్ ఫేసింగ్ బ్లాక్, ప్లింత్ ఏరియా 1486 చ॥అ॥ (గ్రౌండ్ + 1వ అంతస్తు బాల్కనీలు కలుపుకొని) రో హౌస్ బిల్డింగ్ నెం.2 (రిజిష్టర్డు సేల్ డీడ్ నం: 2583/2014 తేది. 13/05/2014). **హద్దులు:** తూర్పు: శ్రీమతి సిహెచ్. శ్యామల మిగతా భూమి, పడమర: 30 అ॥ వెడల్పు రోడ్డు ఉత్తరం: కె. రామ శ్రీనివాస్ రో హౌస్ బిల్డింగ్ నెం.1, దక్షిణం: సి.హెచ్. శ్యామల రో హౌస్ బిల్డింగ్ నెం. 3. **కొలతలు:** తూర్పు నుండి పడమర : 45 అ॥ లేదా 13.716 మీ॥, ఉత్తరం నుండి దక్షిణం: 25 అ॥ లేదా 7.620 మీ॥.

తేది: 21.06.2023
ప్రదేశం: విశాఖపట్నం
సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## పాఠశాల భవనాన్ని పూర్తిచేయండి : వైస్ ఎంపీపీ కిల్లో రామన్న విజ్ఞప్తి



అరకులోయ, జూన్ 22, ప్రభాతవార్త

అరకలోయ మండలంలోని బస్కి పంచాయితీ పరిధిలోకి వచ్చే బొండగుడ గ్రామంలో అర్ధాంతరంగా నిలిచిపోయిన పాఠశాల భవనాన్ని తక్షణమే పూర్తి చేసి విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలని మండల వైస్ ఎంపిపి కిల్లో రామన్న విజ్ఞప్తి చేశారు. గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ బొండగూడ గ్రామంలో గతంలో సర్వ శిక్ష అభియాన్ నిధులతో నిర్మించిన పాఠశాల భవనం అర్ధాంతరంగా నిలిచిపోవడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. పాఠశాల భవనం పూర్తి కాకపోవడంతో ప్రస్తుతం విద్యార్థులు ఓ పాకలో విద్యనభ్యసిస్తున్నట్లు తెలిపారు. సుమారు 20 మంది విద్యార్థులు ఈ పాఠశాలలో చదువుతున్నారని, వర్షం వచ్చినా ఎండ కాసిన పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలియజేశారు. 2011లో పాఠశాల భవనము నిర్మించిన కాంట్రాక్టర్ అధికారులతో కుమ్మక్కై భవనాన్ని పూర్తిస్థాయిలో నిర్మించకుండా అర్ధాంతరంగా నిలిపివేసినట్లు ఆయన ఆరోపించారు. దీంతో నాటి నుండి నేటి వరకు పాఠశాల భవనం పూర్తి కాకుండా అలంకారప్రాయంగా మిగిలిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఉన్నతాధికారులు దృష్టిసారించి పాఠశాల భవనం పూర్తయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## సింగల్ మేజర్ మైనర్ సబ్జెక్టులపై అవగాహన



అరకులోయ, జూన్ 22, ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అరకువేలిలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.భరత్‌కుమార్ నాయక్ ఆధ్వర్యంలో సింగిల్ మేజర్ మైనర్ సబ్జెక్టులపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. నూతన విద్యావిధానంలో భాగంగా డిగ్రీ విద్యలో ప్రవేశ పెట్టిన నూతన విద్యా విధానం గురించి తెలియజేస్తూ సింగిల్ మేజర్ సబ్జెక్టులను ఏ విధంగా ఎంపిక చేసుకోవాలో అవగాహన కల్పిస్తూ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా తెలిపారు. ఐక్యూఎసి కో-ఆర్డినేటర్ డా.పి.కొండబాబు మాట్లాడుతూ సింగిల్ మేజర్ సబ్జెక్టుకు ఎంపిక విధానం ద్వారా విద్యార్థి తనకు వచ్చిన సబ్జెక్టులను ఎంపిక చేసుకుని ఆ సబ్జెక్టుపై పరిపూర్ణ జ్ఞానాన్ని సంపాదించవచ్చని అన్నారు. కార్యక్రమంలో అకడమిక్ కో-ఆర్డినేటర్ పి.నాగబాబు, వైస్ ప్రిన్సిపాల్ కె.పద్మలత, అధ్యాపకులు డా.కె.పుష్పరాజు, జి.సుజాత, పి.సుందరిరాణి, వై. విజయలక్ష్మి, ఎయుఆర్ ప్రసాదరావు, ఎన్.నాగేశ్వర రావు, బి.గురయ్య, ఎం.అనితకుమారి, ఎస్.రాజు, కె.గోపాలరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీని గాలికి వదిలేసిన ఎమ్మెల్యే గణేష్

### జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర



నర్సీపట్నం, జూన్22, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీని ఎమ్మెల్యే గణేష్ గాలికి వదిలేసారని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజనా పేర సూర్యచంద్ర ఆరోపించారు. గురువారం మున్సిపాలిటీలోని రెండవ వార్డులో వార్డు ఇంచార్జ్ మొండెం శివ ఆధ్వర్యంలో జనం కోసం జనసేన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జన సైనికులతో కలిసి సూర్యచంద్ర ఇంటింటికి వెళ్లి సమస్యలను తెలుసుకోవడంతో పాటు జనసేన సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. జనంతరం వార్డులో పద్యటించి వార్డు ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ నర్సీపట్నం మున్సిపాలిటీలో ఏ వార్డు చూసినా అధ్వానంగా చెత్తా చెదారంతో దర్శనమిస్తుందన్నారు. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని ఆరోపించారు. చెత్త ట్రాక్టర్‌కు డీజిల్ లేక చెత్త ఎత్తే పరిస్థితి లేదన్నారు. ఎమ్మెల్యే గణేష్ ఎంతో ఆర్భాటంతో రూ.166 కోట్లతో ప్రారంభించిన ఇంటింటికి మంచినీటి పథకం పనులు మధ్యలోనే నిలిచిపోయాయన్నారు. కాంట్రాక్టర్లకు బిల్లులు కాక ఎక్కడికి అక్కడ విడిచిపెట్టి వెళ్లి పోయారన్నారు. నిర్మాణం పూర్తయి నాలుగేళ్లు కావస్తున్న టిట్కో గృహాలను లబ్దిదారులకు అందించకపోవడం విచారకరమన్నారు. రెండో వార్డు కౌన్సిలర్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, తనుకు అనుకూలమైన వారి ఇళ్ల వద్ద డ్రైనేజీ పనులు చేయిస్తూ తనకు వ్యతిరేకంగా ఉన్న వారి ఇంటి వద్ద ఎటువంటి పనులు చేయించడం లేదని వార్డు ప్రజలు చెబుతున్నారని తెలిపారు. ప్రశ్నించిన వారిపై కౌన్సిలర్ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీలను సమస్యలను పరిష్కరించి మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, నాతవరం మండలం నాయకులు వేగిశెట్టి శ్రీనివాసరావు, చిరంజీవి శ్రీసు, లంక పాత్రుడు, మాకవరపాలెం నాయకులు కర్రీ సంతోష్, వాసం వెంకటేష్, బోయిన చిరంజీవి, పోలుపర్తి సూరిబాబు, జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కామ్రేడ్ వై.మాకిరెడ్డి సంస్మరణ సభ




నర్సీపట్నం, జూన్22, ప్రభాతవార్త

నర్సీపట్నం మండలం గబ్బాడ గ్రామంలో కామ్రేడ్ వై. మాకిరెడ్డి సంస్మరణ సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మాకిరెడ్డి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సిద్ధాంతములకు కట్టుబడి ఎన్నో భూపోరాటాలు, బడుగు బలహీన వర్గాల కోసం శ్రమించి ఉద్యమాలలో పాల్గని కొంతకాలం పార్టీకి దూరంగా ఉండి కమ్యూనిస్టులు ఎర్రజెండా భావజాలంతో కొన ఊపిరి వరకు పనిచేస్తూ భారత రాజ్యాంగం చట్టాలను తెలుసుకొని చదివితే అందరికీ న్యాయం చేయగలుతామనే సంకల్పంతో సమాచార హక్కు ప్రచార ఐక్యవేదిక రాష్ట్ర నాయకత్వం పనిచేస్తూ ఉమ్మడి విశాఖజిల్లా మారుమూల గ్రామాల్లో అనేకమైన ప్రజాసమస్యలపైన భూసమస్యలపైన సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించేవారన్నారు. ఆయన ఎటువంటి హంగు ఆర్భాటాలు లేకుండా సాధారణ మనిషిగా చివరి క్షణం ప్రజల ఉద్యమాలతో మమేకమై జీవించారని సిపిఐ సీనియర్ నాయకులు రావుజగ్గారావు, సమాచార హక్కు చట్టం ప్రచార ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు సిపిఐ, సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు తదితరులు కొనియాడారు. ఈ సంస్మరణ సభలో పాల్గొన్న వక్తలు అందరూ కుటుంబ సభ్యులకు, బంధువులకు శ్రేయోభిలాషులకు ప్రగాఢమైన సంతాపం తెలియజేశారు.

## ఉరి వేసుకొని యువకుడు మృతి

నర్సీపట్నం, జూన్22, ప్రభాతవార్త

నర్సీపట్నంలోని తురకబడి వెనుక గల ఖాళీ స్థలంలో గురువారం ఉదయం యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. కొత్తవీధికి చెందిన గూడపు మల్లేశ్వరరావు (30) అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు తస్థానికులు తెలిపారు. కలాసి పని చేసే మల్లేశ్వరరావుకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపడుతున్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలి


### నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



నర్సీపట్నం, జూన్ 22, ప్రభాతవార్త

జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమంపై నర్సీపట్నం నియోజకవర్గ స్థాయిలో మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటికే జగనన్నకు చెబుదాం అనేది(1902) పౌరుల ఫిర్యాదులను పరిష్కరించే కార్యక్రమంగా ప్రారంభించడం జరిగిందన్నారు. ఇప్పుడు జగనన్న సురక్ష ఒక అడుగు ముందుకు వేస్తూ, ప్రభుత్వం ముందుగానే ప్రతి ఇంటికి చేరుకోవడం, ప్రతి గ్రామ, వార్డు సచివాలయంలో ఒక శిబిరాన్ని నిర్వహించడం, పూర్తి మిషన్ మోడ్ లో సమస్యలను పరిష్కరించనున్నారు. 100 శాతం కూడా ప్రతి ఒక్కరికి పథకాలు అందజేయాలనే ఉద్దేశంతో ఈ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. దీని ద్వారా 100 శాతం అర్హులకు ప్రభుత్వ పథకాలు చేర్చడం, అవసరమైన ధృవీకరణ పత్రాలను పరిష్కరించడం, పౌరుల సమస్యలను పరిష్కరించడం ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాలంటీర్, గృహ సారథులు, సచివాలయాల కన్వీనర్లు ఆధ్వర్యంలో వారి వారి క్లస్టర్ పరిధిలో గల ప్రతి ఇంటిని సందర్శించి ప్రభుత్వ పథకాలు, మరియు పత్రాలకు సంబంధించిన సమస్యలు తెలుసుకొని, పరిష్కారానికి కావలసిన పత్రాలను వెనువెంటనే సేకరించడం జరుగుతుందన్నారు. సేకరించిన తర్వాత 7వ రోజు సచివాలయాల పరిధిలో సురక్ష క్యాంపు నిర్వహించడం జరుగుతుందని, ఈ క్యాంపులో మండల స్థాయి అధికారులు ప్రతి సచివాలయంలో ఒక్కొక్క రోజు ఉంటుందని, అక్కడికక్కడే పథకాలు లేదా ధృవీకరణ పత్రాల సమస్యలను పరిష్కరించి ఎటువంటి సేవ రుసుము లేకుండా అదే రోజున పత్రాలను అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల మండల స్థాయి అధికారులు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## జెడ్.కొత్తపట్నం గడపలో ధర్మశ్రీ.. అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు



చోడవరం, జూన్ 22, ప్రభాతవార్త

ప్రభుత్వం నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ గురువారం చోడవరం నియోజకవర్గ పరిధిలో గల రావికమతం మండలం జెడ్ కొత్తపట్నం గ్రామంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోకి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో గడపగడపకు తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రజలకు వివరిస్తూ భవిష్యత్తులో మరల వాటిని పొందాలన్నా మరిన్ని సంక్షేమాలను అందుకోవాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలని కోరారు. ఇంకా అర్హులైన వారు ఎవరైనా ఉంటే వారికి కూడా సంక్షేమ ఫలాలు అందిస్తామని చెప్పారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధులుగా ఉంటూ ప్రజల చెంతకు సంక్షేమ ఫలాలు తీసుకెళ్తున్న వాలంటీర్లను ఆయన అభినందించారు. అలాగే గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పనకు తగిన నిధులు మంజూరు చేస్తున్నట్టు ఎమ్మెల్యే చెప్పారు. ఎంపీపీ పైలరాజు, మండల సచివాలయ కన్వీనర్ కే.జగ్గారావు ప్రజా ప్రతినిధులు, అధికారులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అయ్యన్న చేయలేని పని తాను చేసి చూపించా



గొలుగొండ, జూన్ 22, ప్రభాతవార్త

40సం.గా ఎటువంటి అభివృద్ధికి నోచుకోని ఆరిలోవ అటవీ ప్రాంతంలోని రోడ్డును తమ ప్రభుత్వ ఆధీనంలో పునఃనిర్మించడం జరుగుతుందని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. గురువారం ఆరిలోవ అటవీ ప్రాంత రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కొబ్బరికాకొట్టి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలో నిర్మించిన ఈ రహదారిని విస్తరించడంలో స్థానిక తెలుగుదేశం నాయకులు, మాజీమంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు విఫలమయ్యారన్నారు. నాలుగు సార్లు మంత్రిగా, ఎంపిగా కొనసాగినప్పటికీ అత్యంత అవసరమైన ఆరిలోవ రోడ్డును విస్తరించడంలో అయ్యన్న పూర్తిగా విఫలం చెందారన్నారు. గొలుగొండ మండలంలో ఎంతో ప్రాధాన్యత సంతరించుకొని ప్రతీ రోజు వేల సంఖ్య లో జనం రాక పోకలు సాగించే ఈ రోడ్డు విస్తరణ పనులకు అనుమతులకోసం రెండేళ్లుగా ముమ్మర ప్రయత్నాలు సాగించడం జరిగిందన్నారు. ఎట్టకే లకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి చొరవతో ఈ రోడ్డు నిర్మాణానికి అటవీశాఖ నుంచి అనుమతులు తీసుకురాగలిగామన్నారు. దమ్ముంటే ఈ రోడ్డు నిర్మాణం చేపట్టాలంటూ అనేక సార్లు దేశం నాయకులు సవాల్ చేశారని, దమ్మున్న నాయకుడిగా ఈ రోడ్డును నిర్మాణం చేపడుతున్నానని ఎమ్మెల్యే అన్నారు. ఆరిలోవ అటవీ ప్రాంతంలో పనులు జరుగుతున్న ప్రదేశంలో ఎమ్మెల్యే స్వయంగా మిఠాయిలు పంచారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, నాయకులు సంబరాలు జరిపారు. పనులు ప్రారంభం కావడంతో నాయకులంతా పండుగ వాతావరణాన్ని సృష్టించారు. ఏఎంసి చైర్మన్ చిటికెల భాస్కర్ నాయుడు, ఎంపిపి గజ్జలపు మణికుమారి, జెడ్పీటీసీ ఎస్‌వి.గిరిబాబు, మండల పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, యూత్ అధ్యక్షులు రామకృష్ణ నాయుడు, పిఎసిఎస్ అధ్యక్షులు కిలపర్తి పెద్దిరాజు, సచివాలయ సంఘం కన్వీనర్ల శాంతారామ్, ఆర్‌అండ్‌బి డిఇ నాగమోహన్, జెఇ ప్రసాద్, నర్సీపట్నం ఆర్టీవో జయరాం, డిఎఫ్ఒ రాజారావుతోపాటు పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

## చింతపల్లి మండల కేంద్రంలో ఆధార్ కేంద్రం సీజ్



చింతపల్లి జూన్ 22 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఆధార్ కేంద్రంలో వినియోగదారుల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణతో ఆధార్ కేంద్రంను సీజ్ చేశామని ఎంపిడిఓ ఆశా జ్యోతి అన్నారు. గురువారం అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు పాడేరు డివిజనల్ పంచాయతీ శాఖ అధికారి పిఎస్ కుమార్, తహశీల్దార్ సిహెచ్ లచ్చా పాత్రుడుతో కలిసి ఆమె ఆధార్ కేంద్రం సీజ్ చేశారు. ఆధార్ కార్డు అప్డేట్, పేర్లు తప్పులు, వాటిని మార్పులు, చేర్పులు, కొత్తగా ఆధార్ కార్డు చేసుకునే వారినుంచి రూ.50లు మాత్రమే వసూలు చేయాల్సి ఉండగా, ఒక్కొక్క ఆధార్ లబ్ధిదారుల నుంచి రూ.100 నుండి రూ.200లు వరకు వసూలు చేసినట్టు, ఆధార్ కార్డులో తప్పులను సవరించుకునేందుకు వచ్చిన వారిని 2,3 రోజులపాటు ఆధార్ కేంద్రం కార్యాలయం చుట్టూ తిప్పించుకోవడం, లేక ప్రశ్నించిన వ్యక్తిపై దురుసుగా ప్రవర్తించడంతో పాటు ఎవరికి చెప్పుకుంటావో, ఏం చేసుకుంటావో అని ఆధార్ కేంద్రం నిర్వాహకుడు దుర్భాషలా డుతున్నాడంటూ కొంతమంది జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌కు ఫిర్యాదు చేసినట్టు విశ్వసనీయ సమాచారంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆధార్ కేంద్రం సీజ్ చేసినట్టు తెలిసింది.

## పోలవరం నిర్వాసితుల పోరు కేక పాదయాత్రకు విశేష స్పందన

### -నిర్వాసిత గ్రామాల్లో నాయకులకు అపూర్వ స్వాగతం



కూనవరం, జూన్22, ప్రభాతవార్త

పోలవరం నిర్వాసితుల పోరు కేక పేరుతో సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా పాదయాత్ర మూడవ రోజుకి చేరింది. విలీన మండలమైన నెల్లిపాక నుండి ప్రారంభమైన పాదయాత్ర బుధ, గురువారాల్లో కూనవరం మండలంలో కొనసాగింది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు నాయకత్వంలో రాష్ట్ర పార్టీ నాయకులు, జిల్లా మండల స్థాయి నాయకులు, వివిధ ప్రజా సంఘాల నిర్వాసితులు పెద్ద ఎత్తున ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. పాదయాత్రలో గ్రామ గ్రామాన వీరికి ఘన స్వాగతం లభించింది. నిర్వాసిత గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పూలమాలలు వేసి వీరికి స్వాగతం పలికారు. వివిధ రాజకీయ పక్షాల నాయకులు పాదయాత్రలో పాల్గొన్న నాయకులకు తమ సంఘీభావం వ్యక్తం చేశారు. కొండ్రాజుపేట గ్రామంలో మాజీ పార్లమెంట్ సభ్యుడు సోడి రామయ్య, మాజీ జెడ్పిటిసి కన్యకా పరమేశ్వరి, టిడిపి నాయకులు పోడియం అప్పారావు స్వాగతం పలికి తమ సంఘజీభావం వ్యక్తం చేశారు. అలాగే సిపిఐ నాయకులు ఎండి ప్రసాద్, గుజ్జా మోహన్ రావు, పార్టీ శ్రేణులు, నిర్వాసితులు పాదయాత్రలో పాల్గొన్న నాయకులకు తమ సంఘీభావం వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు పూర్తి న్యాయం చేయాలని, పునరావాసం, పూర్తి పరిహారం చెల్లించిన తర్వాతే ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని పలు డిమాండ్లతో పాదయాత్ర కొనసాగింది. నిర్వాసిత గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాదయాత్రలోపాల్గొన్న నాయకులకు స్వాగతం పలుకుతున్నారు.

## కూర్మావతారంలో దర్శనమిచ్చిన జగన్నాథుడు



చోడవరం,జూన్ 22, ప్రభాతవార్త

చోడవరంలో ప్రారంభమైన శ్రీ జగన్నాథ స్వామి వారి రథోత్సవంలో భాగంగా మూడో రోజైన గురువారం స్వామివారు కూర్మావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనేకమంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కేశవ స్వామి వారి దేవస్థానంలో ఉపాలయంగా జగన్నాథ స్వామి కొలువై ఉన్నారు.

## వరాహావతారంలో దర్శనమిచ్చిన జగన్నాథుడు

మాడుగుల, జూన్ 22, ప్రభాతవార్త

మాడుగులలో జరుగుతున్న జగన్నాథ స్వామివారి ఉత్సవాల్లో భాగంగా మూడో రోజున గురువారం స్వామివారు వరాహ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనేకమంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. దేవాదాయశాఖ ఆధ్వర్యంలో ఈనెల 29 వరకు ఈ ఉత్సవ నిర్వహిస్తారు.

## ప్రజలకు అండగా జగనన్న సంక్షేమ పథకాలు

### పోతనపుడికి 9కోట్ల లబ్ధి : ఉప ముఖ్యమంత్రి బూడి



మాడుగుల, జూన్ 22, ప్రభాతవార్త

గతంలో ఏ ప్రభుత్వం ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, వైసిపి ప్రభుత్వం ప్రజలకు అండగా నిలిచిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రజలంతా ముఖ్యమంత్రికే అండగా నిలిచి సంఘీభావం తెలపాలని ఆయన కోరారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం మాడుగుల మండలం పోతనపూడి సచివాలయం పరిధిలోగల కొండయ్యపాలెం పెంటయ్యపాలెం పోతనపూడి గ్రామాల్లో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆ విధంగానే ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ పోతనపూడి సచివాలయం పరిధిలో ఇంతవరకు ప్రభుత్వం 20 పథకాల ద్వారా 9 కోట్ల 35 లక్షల 52 వేల రూపాయలు విలువగల లబ్ధిని చేకూర్చిందని చెప్పారు. రానున్న రోజుల్లో మరిన్ని పథకాలు మరికొన్ని కోట్ల రూపాయలు లబ్ధి చేకూరాలంటే మరలా జగనన్న ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలో తిరిగి పారిశుద్ధ్యాన్ని రహదారులను కాలువలను పరిశీలించిన ఆయన పరిధిలో రహదారులు కాలువలు నిర్మాణానికి 20 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. అలాగే పోతనపూడిలో నాడు నేడు పథకంలో 33 లక్షల రూపాయలతో చేపట్టిన పాఠశాల ఆధునీకరణ భవనాన్ని మంత్రి ముత్యాల నాయుడు ప్రారంభించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అలాగే కొండయ్య పాలెంలో శ్రీ మోదకొండమ్మ ఆలయ ప్రాంగణంలో సామాజిక భవనం నిర్మాణానికి టీటీడీ నుంచి పది లక్షల రూపాయలు, తన నిధుల నుంచి రూ.5 లక్షలు మంజూరు చేస్తున్నట్టు మంత్రి ప్రకటించారు. ముకుందపురం ఆర్ అండ్ బి రోడ్డు నుంచి బంగారు మెట్ట వరకు కోటి లక్షల రూపాయలతో రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. పెంటయ్య పాలెం గ్రామంలో యాదవ సంఘం వారు నిర్మించుకుంటున్న శ్రీకృష్ణుడి ఆలయ నిర్మాణానికి 1,50,000 మంజూరు చేస్తున్నట్టు మంత్రి తెలిపారు. గడప గడప సందర్శనలో భాగంగా పోతనపూడి గ్రామంలో మైచర్ల మహాలక్ష్మి అనే మహిళ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండగా ఆమెను పరామర్శించిన మంత్రి రూ.2వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. అలాగే పెంటయ్యపాలెంలో సామాజిక భవనం నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికే ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని ఇంకా గ్రామాల్లో ఎక్కడైనా సంక్షేమ కార్యక్రమాలకు అర్హులైన లబ్ధిదారులు ఉంటే వారి వివరాలు కూడా అందజేయాలని అలాంటి వారికి కూడా సంక్షేమ పథకాలు వర్తింప చేస్తామని చెప్పారు. అలాగే జూలై ఒకటో తేదీ నుంచి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించి తలపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేయాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వీ.రామధర్మజ, వైస్ ఎంపీపీ కొత్తపల్లి శ్రీనివాసు, మండల పార్టీ అధ్యక్షుడు టివి రాజారాం, జడ్పిటిసి కే రమణమ్మ, స్థానిక సహకార సంఘ అధ్యక్షుడు కే చల్లమనాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ శాణపతి కొండలరావు, మాడుగుల ఎం.కోడూరు సర్పంచులు ఎడ్ల కళావతి గొల్లవిల్లి సంజీవరావు, ఎం.కోడు సహకార సంఘం అధ్యక్షుడు జి రాజేష్, మాజీ అధ్యక్షుడు పి.అప్పలనాయుడు, వీరవల్లి సర్పంచ్ ఈశ్వరరావు,మాజీ సర్పంచ్ ఎస్.నారాయణరావు, కోరుకొండ సత్తిబాబు, డి మహేష్, స్కూల్ కమిటీ చైర్మన్ బంటు సత్తిబాబు, మండల సచివాలయ కన్వీనర్ బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, దేవరపల్లి మండల పార్టీ అధ్యక్షుడు బూరే బాబురావు, మండల వైసిపి మహిళా అధ్యక్షురాలు జొన్న నాగమణి, తాహసిల్దార్ పి వి రత్నం, ఎండిఓ పిఎస్బిఎల్ మీనా కుమారి అల్లూరు మండల స్థాయి అధికారులు, పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే, ఎంపీల రుణం తీర్చుకోలేం -ఆనందంలో ముస్లిం గ్రామాలు..... ఎమ్మెల్యేను సత్కరించిన ముస్లిం, పెద్దలు





నక్కపల్లి, జూన్ 22, ప్రభాతవార్త

ముస్లింలకు సంబంధించి స్మశాన వాటికి సరైన రహదారి లేక ఇబ్బందులు పడుతున్న ఆ ముస్లిం గ్రామ ప్రజలకు రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు కావడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు మండలంలోని పెదదొడ్డిగల్లు గ్రామంలో ముస్లిం పెద్దలు, గ్రామస్తులు స్మశాన వాటికి రోడ్డు లేక పూర్వం నుంచి పడుతున్న ఇబ్బందులను, ఎవరు చనిపోయిన వర్షం పడితే రాత్రి టైము తీసుకెళ్లడం చాలా ఇబ్బందిగా ఉంటుందని సర్పంచ్ గొర్ల విజయలక్ష్మి, భర్త గొర్ల నాగ అప్పలరాజులు కలసి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం శాసనసభ్యులు గొల్ల బాబురావు దృష్టికి తీసుకువెళ్లిన విషయం తెలిసిందే! ఈ మేరకు స్పందించిన శాసనసభ్యులు వద్ద కబురుస్తాన్ రోడ్డు, ప్రతి ఇంటికి వాటర్ ఇస్తే చాలు అనే కోరిక ఎండి సుభాని ఆధ్వర్యంలో వార్డు మెంబర్లు, పెద్దలు గ్రామస్తులు తీసుకువెళగా స్పందించిన ఆయన తనవంతు కృషి చేస్తారని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబూరావు ఆయన పెద్ద మనసు చేసుకొని గ్రామానికి ఉన్న సమస్య తొలగించే నేపథ్యంలో ఎంపీతో మాట్లాడి ఆమె నిధులతో నిధులతో స్మశానానికి రోడ్డు నిర్మాణ విషయమై 24 లక్షలు మంజూరు చేయించడంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ నిధులు మంజూరని విషయం తెలియడంతో శాసన సభ్యులు గొల్ల బాబురావును నక్కపల్లి మండల సీనియర్ నాయకులు సీరం నరసింహమూర్తి ఆధ్వర్యంలో మీ రుణం తీర్చుకోలేము అంటూ ఎన్నో ఏళ్లగా ఉన్న సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని ఆనందంతో కొరుప్రోలు క్యాంప్ కార్యాలయం వద్ద ఘనంగా సత్కరించారు. మా గ్రామ ప్రజలు ఎమ్మెల్యే ,ఎంపీలకు రుణపడి ఉంటామని సర్పంచ్ విజయలక్ష్మి, అప్పలరాజు ,ముస్లిం పెద్దలు స్థానిక విలేకరులు బుధవారం తెలిపారు. ఇదిలా ఉండగా సీనియర్ వైకాపా నాయకులు సీరం నరసింహమూర్తిని ముస్లిం పెద్దలు ,సర్పంచ్ ఆధ్వర్యంలో ఈ నిధులు మంజూరు విషయంలో కృషి చేయడం పట్ల కృషి చేసినందుకు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సింహాచల దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, అబ్దుల్ మద్బుల్, రెహమాన్, ఎండి సుభాని, ఎండి జక్రియ, సర్కార్, జి.పార్క్ ఖాన్, ఖాదర్ ఉప సర్పంచ్ ఇజ్జని, ఫరూక్ తదితరులు ఉన్నారు.

## క్విజ్ పోటీలో ప్రతిభ కనపర్చిన విద్యార్థులు



ఎస్.రాయవరం, జూన్ 21, ప్రభాతవార్త

మండల కేంద్రమైన ఎస్.రాయవరం బాలుర ఉన్నతి పాఠశాలలో జరిగిన ఆల్ ఇండియా ఫైనాన్సియల్ లిట్రసీ క్విజ్ పోటీల్లో కొరుప్రోలు జిల్లా పరిషత్ హైస్కూల్‌కి చెందిన పదవతరగతి విద్యార్థిని కె.యశశ్విని, ఎనిమిదవ తరగతి విద్యార్థి పి.గోవర్ధన్ ప్రథమ బహుమతులు గెలిచారని స్కూల్ ప్రధానోపాధ్యాయులు పురుషోత్తమరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్విజ్ పోటీలకు 8,9,10వ తరగతి విద్యార్థిని విద్యార్థులు సుమారు 13 పాఠశాలల నుండి హాజరు అయ్యారని, 30నిమిషాల వ్యవధిలో 20మార్కుల ప్రశ్నపత్రానికి అత్యధిక మార్కులు వచ్చిన వారిని విజేతలుగా ప్రకటిస్తారని, ఈ పోటీలలో గెలిచిన విద్యార్థులకు ప్రథమ బహుమతిగా రూ.5వేలు ప్రశంసాపత్రం అందజేస్తారని, ఈ పోటీలలో గెలిచిన విద్యార్థులు జిల్లా స్థాయి జరిగే పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు. పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సోషల్ ఉపాధ్యాయురాలు వరలక్ష్మి, లక్ష్మీ దేవిలు ఇతర పాఠశాల సిబ్బంది అభినందించారు.

## విద్యార్థుల ప్రతిభ...



నక్కపల్లి, జూన్ 22, ప్రభాతవార్త

నక్కపల్లి స్టేట్ బ్యాంక్ నిర్వహించిన ఆర్థిక అక్షరా స్యత క్విజ్ పోటీల్లో నక్కపల్లి విద్యార్థిని విద్యార్థులు వారి ప్రతిభను చాటారు. ఈ మేరకు బ్రాంచ్ మేనే జర్ చేతుల మీదుగా నక్కపల్లి బాలికోన్నత పాఠశాల విద్యార్థులు స్వాతి, బి.నిత్యలకు మొదటి స్థానం దక్కింది. వీరు జిల్లా స్థాయిలో జరిగే క్విజ్ పోటీల్లో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో నక్కపల్లి ప్రధానోపాధ్యాయురాలు లలితతోపాటు ఉపాధ్యాయులు వెంకటరమణ, ఫల్గుణ రావు, గుణవతిలు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమాన్ని జయప్రదం చేయండి : తహశీల్దార్ అంబేద్కర్



నక్కపల్లి, జూన్ 22, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నిర్వహించే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తహశీల్దార్ అంబేద్కర్ విఆర్వోలుకు పిలుపుని చ్చారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ప్రధానంగా సురక్ష కార్యక్రమంలో రెవెన్యూ కార్యాలయం నుంచి పొందే సేవలు విషయంలో ఎవరికైనా ఆ సేవ అందకపోతే వాటిపై క్షుణ్ణంగా పరిశీలించి, సురక్ష కార్యక్రమం ద్వారా అందేటట్లు చూడాల్సిన బాధ్యత అటువంటి వారిని గుర్తించాల్సిన ఆవశ్యకత అందరి పైన ఉందని చెప్పారు. ఇందులో ప్రధానంగా కౌలు రైతులకు సర్టిఫికెట్ల విషయంలో వీఆర్వోలు గుర్తించి అందజేయాలని సూచించారు. అనకాపల్లి జిల్లాలో నక్కపల్లి మండలంలో అర్హత కలిగిన ఏ ఒక్కరికి ఏ పథకం అందలేదని మాట రాకూడదని, ఆ విధంగా వీఆర్వోలు కృషి చేయాలని కోరారు. ఉప తహశీల్దార్‌లు నీరజ, అశోక్, ఆర్ఐ శివ, వీఆర్వోలు సంఘ నాయకులు రమేష్, రాజబాబు, కామరాజు, శ్రీనివాసరావు, అనిల్ తదితరులున్నారు.

## బైక్ ర్యాలీలో అపశృతి



నక్కపల్లి, జూన్ 22, ప్రభాతవార్త

టీడీపీ శ్రేణులు భవిష్యతు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గురువారం మధ్యాహ్నం పాయకరావుపేట నుంచి నక్కపల్లి మండలం ఉద్దండపురం వరకూ చేపట్టిన బైక్ ర్యాలీలో అపశృతి చోటు చేసుకుంది. దేవవరం టీడీపీ గ్రామశాఖ అధ్యక్షుడు బత్తుల రమణబాబు బైక్పై ర్యాలీగా వస్తుండగా ఉద్దండపురం వద్ద మరోబైక్ ఢీకొట్టడంతో రమణబాబు కాలు విరిగిపోయింది. వెంటనే స్థానిక టీడీపీ నాయకులు తుని ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. కాలు విరిగిపోవడంతో ఆపరేషన్ పడుతుందని టీడీపీ నాయకులు చెప్పారు. రమణబాబును మాజీ ఎమ్మెల్యే అనిత, టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు వెంకటేశ్, మాజీ ఎంపీపీ దేవర సత్య నారాయణ, కొరిమి సూర్యగణేశ్ తదితరులు పరామర్శించారు.

## ఎవరిని మభ్య పెట్టడానికి ఈ సెల్ఫీలు.. అభివృద్ధి కనిపించదా.... టిడిపి నాయకులకు వీసం ప్రశ్న!



నక్కపల్లి, జూన్ 22, ప్రభాతవార్త

ఎవరిని మభ్య పెట్టడానికి ఈ సెల్ఫీలు అంటూ... చేసిన అభివృద్ధి మీకు కనిపించదా.. అని పనులు నిలిచిపోయాయని, పట్టించుకోలేదని చెప్పి సెల్ఫీలు దిగిన టిడిపి రాష్ట్ర నాయకులకు చేసిన అభివృద్ధి కనిపించడం అంటూ పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ప్రభుత్వ డైరెక్టర్ వీసం రామకృష్ణ ప్రశ్నించారు. బస్సుయాత్ర పేరుతో గురువారం మండలంలోని ఉద్దండ పురం పైలెట్ ప్రాజెక్టు, ఉప్మాక వెంకటేశ్వర స్వామి ఆలయం వద్దకు చేరుకొని సెల్ఫీలు దిగి అభివృద్ధి లేదని మాట్లాడటం సరైనది కాదని టిడిపి నాయకులకు సూచించారు. ఉద్ధన్నపురం పైలట్ ప్రాజెక్టుకు నామకరణ చేసింది ఆనాడు దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి దానికి నిధులు తెచ్చిపెట్టింది ప్రస్తుతం శాసనసభ్యులు గొల్ల బాబు రావు అని అన్నారు. తర్వాత కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్నప్పుడు నిధులకు ఆటంకం కలిగినప్పటికీ మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత 88 కోట్లు కేటాయించారని ఇది తెలియకుండా సెల్ఫీలు దగ్గర అంటూ ఎద్దేవా చేశారు. ఇటీవల పర్యటనకు వచ్చిన టిటిడి చైర్మన్ ఉప్మాక దేవస్థానం అభివృద్ధి పనులకు బంధురు సరస్సు అందంగా తీర్చిదిద్దడానికి 75 లక్షల రూపాయలు కేటాయించారని, పనులు కూడా ప్రారంభమయ్యాయని రామకృష్ణ అన్నారు. టిడిపి అధికారంలో సాధ్యం కానీ డిగ్రీ కళాశాల, సాధ్యం కానీ 50 పడకల ఆసుపత్రి కనిపించలేదా! మీ సెల్ఫీలు కి అంటూ రామకృష్ణ ఎదురు సెల్ఫీ దిగి చూడండి అంటూ అభివృద్ధిని చూపించారు. ఎమ్మెల్యే గొల్ల బాబురావు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో మండలంలోని పలు పల్లె గ్రామాలకు రహదారి నిర్మాణం చేపట్టారని, ఇది తెలియదా అంటూ రామకృష్ణ అని దేనికి ఈ బస్సు యాత్ర ప్రజలను తప్పు త్రోవ పట్టించినా మిమ్మల్ని నమ్మరని అన్నారు. ఆయనతోపాటు మండల పార్టీ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, సీనియర్ పార్టీ నాయకులు అయినంపూడి మన రాజు, ఎంపీపీ రత్నం, జడ్పిటిసి గోశల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, పార్టీ నాయకులు మన బాల తాతారావు, అల్లాడ కొండబాబు, గొడుగుల బంగార్రాజు, ఎల్లేటి సత్యనారాయణ, కొప్పిశెట్టి హరిబాబు, పొడగట్ల వెంకటేశ్వరరావు, తల్లా భార్గవ, కర్రీ బాబ్జి, కొల్లాటి తాతాజీ తదితరులు ఉన్నారు.

## ఘనంగా లక్ష్మీ గణపతి హెూమం

చోడవరం, జూన్ 22, ప్రభాతవార్త

చోడవరంలో గల స్వయంభూ శ్రీ విగ్నేశ్వర స్వామి ఆలయంలో ఆషాడ శుద్ద చవితి పురస్కరించుకొని గురువారం సామూహిక శ్రీ లక్ష్మీగణపతి హెూమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించిన తర్వాత ఆలయ మండపంలో నిర్వహించిన లక్ష్మీ గణపతి హెూమాన్ని అనేకమంది భక్తులు తిలకించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. దేవాదాయశాఖ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు కొడమంచిలి చలపతి బృందం, హెూమాది కార్యక్రమాలు చేపట్టారు.

## ఇంటర్ విద్యార్థులకు నేడు జాబ్ మేళా

మాడుగుల,జూన్22 ప్రభాతవార్త

మాడుగుల గ్రామంలో 2022-23వ సంవత్సరంలో ఇంటర్ పాసైన విద్యార్థులకు 23న ఉదయం విశాఖపట్నంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్టు ఎంపీపీ రామధర్మజా గురువారం సాయంత్రం తెలిపారు. గవర్నమెంట్ ఎంప్లాయిమెంట్ ఆఫీస్ వద్ద ఎంఎస్ఎన్ కంపెనీ వారిచే ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ ఇంటర్వ్యూలు నిర్వహించబడుతున్నాయన్నారు. ఆసక్తిగల విద్యార్థులు వారి వద్ద ఉన్న కావాల్సిన సర్టిఫికెట్లతో ఉదయం ఎనిమిది గంటలకు హాజరు కావాలన్నారు.

# 175కి 175 సీట్లు గెలవడమే మన టార్గెట్

7వ పేజీ తరువాయి

ద్వారా ప్రజలకు సంపూర్ణంగా మంచి జరిగేలా చూడాలన్నారు. సోషల్ మీడియా కూడా మనకు చాలా ముఖ్యమని సీఎం జగన్ చెప్పారు. ప్రభుత్వం చేస్తున్న మంచిని సోషల్‌మీడియా కూడా మనకు చాలా ముఖ్యమని సీఎం జగన్ చెప్పారు. ప్రభుత్వం చేస్తున్న మంచిని సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. అబద్దాలు విషయ ప్రచారాలు పూర్తిస్థాయిలో తిప్పి కొట్టాలని నెగిటివ్ మీడియా ద్వారా మారీచులా ల మనపై యుద్ధం చేస్తున్నారని ఎల్లో మీడియా చేసే దుష్ప్రచార్యాన్ని సోషల్ మీడియా ద్వారా తిప్పి కొట్టాలని సూచించారు.

**రాష్ట్రంలోని 87శాతం ఇళ్లకి మన ప్రభుత్వంలో మంచి చేశాం: సీఎం జగన్**

రాష్ట్రంలో గ్రామీణ స్థాయిలో 92వ శాతం ఇళ్లకి మంచి జరిగిందని పట్టణ స్థాయిలో 82శాతం ఇళ్లకు మంచి జరిగిందని ఇలా చూస్తే రాష్ట్ర వ్యాప్తంగా 87శాతం ఇళ్లకి మన ప్రభుత్వంలో మంచి జరిగిందని సీఎం జగన్ తెలిపారు. ప్రతి నియోజకవర్గం ఎమ్మెల్యేలు ప్రతి ఇంటికి తిరిగి దీనిపై ప్రజలని చైతన్యపరచాలని సీఎం సూచించారు. లేదంటే నెగిటివ్ వార్తలతో కొన్ని మీడియా గ్రూపులు దుష్ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు.

# గిరి ప్రదక్షణ పరిశీలించిన జిల్లా యంత్రాంగం

7వ పేజీ తరువాయి

రోడ్లు, విద్యుత్తు ద్వీపాలు, తాగునీరు మొబైల్ మరుగుదోడ్లు, వైద్యశిబిరాలు, పారిశుద్ధ్యం ట్రాఫిక్ నియంత్రణ జోడుగుళ్లపాలెంలో మహళలు స్నానం చేసేందుకు ఏర్పాట్లుతో పాటు బట్టలు మార్చుకునేందుకు టెంట్‌లు ఏర్పాటు చేసే ప్రదేశాలు మొదలైనవి పరిశీలించారు. ఈ సందర్భంగా అన్ని శాఖలు సమన్వయంతో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుంగా గిరి ప్రదక్షణ విజయవంతం చేయాలని కలెక్టర్ అధికారలకు సూచించారు. ఈ పర్యటనలో శ్రీవరహాలక్ష్మి నృసింహస్వామి వారి దేవస్థానం ఈవో భ్రమరాంబ, జివియంసి అదనపు కమిషనర్ డాక్టర్ వి. సన్యాసిరావు,ప్రధాని ఇంజనీరు రవికృష్ణరాజు, పట్టణ ప్రణాళిక అధికారి సునీత, జివియంసి అధికారలు, భీమిలి ఆర్డిఓ పోలీస్ యంత్రాంగం, రెవిన్యూ అధికారలు దేవస్థానం అధికారలు తదితరలు పాల్గొన్నారు.

# స్వర్ణ చరిత్రను లిఖిస్తున్న లలితా జ్యువెల్లరి

7వ పేజీ తరువాయి

కొనుగోలుదారులతో నేరుగా కనెక్ట్ అవ్వాలని అనుకుంటున్నా. అందుకే నా ప్రకటనలన్నీ కస్టమర్లకు మరింత అవగాహన కల్పించే విధంగానే ఉంటుంది. సాధారణంగా నగల విక్రయరంగంలో పారదర్శకత,ఫెయిర్‌నెస్ ఉండదు. కానీ వాటిని మార్చాలని భావిస్తున్నా అని చెబుతున్నారు ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎం.కిరణ్‌కుమార్.

**ఛైర్మన్ మార్గనిర్దేశంతో...**

నేను చాలా పేద కుటుంబంలో జన్మించా.. అంతేకాకుండా సాధారణ వ్యక్తికి సరైన ధరలో నగలు కొనడమనేది ఓ పెద్ద ఛాలెంజ్ అనే విషయం నాకు బాగా తెలుసు. నగల రంగంలో ఉచితాలు, బహుమతులు, డిస్కౌంట్లు పేరుతో కస్టమర్లను కన్‌ఫ్యూజ్ చేస్తుంటారు. ప్రజలు కష్టపడి సంపాదించిన డబ్బు విలువ నాకు బాగా తెలుసు. అందుకే కస్టమర్లకు నేను అవగాహన కల్పిస్తుంటాను. మళ్ళీ చెప్పాలనిపిస్తోంది.. ఇన్ని చాలెంజ్‌లు ఎదుర్కొని వచ్చిన నేను పెరిగిన నెల్లూరులో 50వ షోరూం ప్రారంభిస్తుండడం చెప్పలేనంత ఆనందంగా ఉంది అని డాక్టర్ కిరణ్‌కుమార్ పేర్కొన్నారు.

# పేటలో టీడీపీ బస్సుయాత్ర సక్సెస్ -సెల్ఫీ ఫొటోలు

## తరలివచ్చిన టీడీపీ అగ్రనాయకత్వం

నక్కపల్లి, జూన్ 22, ప్రభాతవార్త

భవిష్యత్తుకు గ్యారంటీ – టీడీపీ మేనిఫెస్టోపై విస్తృ ప్రచారంలో భాగంగా ఉత్తరా ంధ్ర జిల్లాల్లో చేపట్టిన టీడీపీ అగ్రనాయకత్వం బస్సు యాత్ర పాయకరావుపేట నియోజకవర్గంలో విజయవంతంగా సాగింది. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పాయకరావుపేట నియోజకవర్గం నుంచి ఈ బస్సు యాత్ర ప్రారంభించారు. ఈ బస్సు యాత్రకు నాయకత్వం వహిస్తున్న రాష్ట్ర మాజీ మంత్రులు పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ స్పీకర్ కావలి ప్రతిభా భారతి కళా వెంకట్రావు, సిహెచ్ అయ్యన్నపాత్రుడు, పప్పల చలపతిరావు, సంధ్యారాణి, గవిరెడ్డి రామానాయుడు, బండారు సత్యనారాయణ మూర్తి, పల్లా సింహాచలం, కొండ్ర మురళీ మోహన్, కాళ్ల లలిత కుమారి, బుద్ధ నాగజగదీష్, కోరాడ రాజబాబులతో పాటు వచ్చిన పార్టీ నాయకులను పోలిట్ బ్యూరో సభ్యురాలు మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఘనంగా స్వాగతం పలికారు. పాయకరావుపేట నుంచి వందలాది వాహనాలతో ర్యాలీగా, అనిత ప్రత్యేక ఆకర్షణగా బైక్‌పై మండలంలోని ఉద్ధండపురం గ్రామానికి చేరుకొనగా మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, జిల్లా నాయకులు కురందాసు నూకరాజు, గింజాల లక్ష్మణరావు, వైయిబోయిన వెంకటరమణ, గోసల చినతాతారావు, లాలం కాశీనాయుడు, వి.వినోద్‌రాజు, గుర్రం రామకృష్ణ, అమలకంటి అబద్ధం, నల్లల వెంకట్రాజు, కొప్పిశెట్టి కొండబాబు, అల్లు నర్సింహమూర్తి, అయినంపూడి అప్పలరాజు, పొడగట్ల దివాణం, వెలగా శ్రీను, మేరుగు నాగేశ్వరరావు, కోన అప్పలరాజు, గోసల శ్రీకాంత్,విలియంకేరీ, కొప్పిశెట్టి బుజ్జి, పిక్కి శ్రీనులతోపాటు పలువురు స్వాగతం పలికారు.అనంతరం నాయకత్వమంటూ టీడీపీ అధికారంలో ఉండగా కట్టిన ఉద్ధండపురం వాటర్ డ్యామ్‌ను పరిశీలించారు. ఇంత దారుణమా అంటూ ఇంత పెద్ద ప్రాజెక్టును ఇలా వదిలేశారు. అంటూ ప్రాజెక్టు వద్ద సెల్ఫీ దిగారు. అక్కడ నుంచి ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ ఉపమాక వెంకటేశ్వర స్వామి సన్నిధికి చేరుకుని మా ప్రభుత్వంలోనే అభివృద్ధి తప్ప నాలుగేళ్ళుగా ఏ అభివృద్ధికి నోచుకోలేదంటూ అనిత నాయకత్వంలో సెల్ఫీ దిగారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు ఉద్ధండపురం మాజీ సర్పంచ్ పొడగట్ల రమణ, మరో రమణ, తుమ్మల సత్యనారాయణ, పల్లా రాంబాబు, నానేపల్లి రాఘువులు, చింతకాయ రాంబాబు, బోడపాటి శ్రీను, పిక్కి కోదండరావు, కొప్పిశెట్టి వీరబాబు, మీగడ సత్యనారాయణమూర్తి, కర్రి వెంకటేష్, అడ్డూరి లోవరాజు, అల్లాడ రాము, సన్యాసిరావు, తాతారావు, వెలగా సుధాకర్ కోసూరి శ్రీను, అల్లు చంటి, దేవర సత్యనారాయణలతో పాటు పలువురు ఉన్నారు.

## తెలంగాణా వినియోగదారులకు ఆనందాన్ని ఇస్తున్న ఆమేజాన్ ప్రైమ్ ప్రయోజనాలు

విశాఖపట్నం, జూన్ 22, ప్రభాతవార్త

షాపింగ్ వినోదం వరకు సాటిలేని ప్రయోజనాల కలయికలతో కస్టమర్స్‌కు వీలుకల్పిస్తున్న అమేజాన్ ప్రైమ్ ఎల్లప్పుడూ మరింత విలువను చేర్చడానికి కృషి చేసింది మెట్రో నగరాలు నుంచి తెలంగాణాలోని పలు చిన్న పట్టణాలు వరకు ప్రైమ్ భారతదేశంలోని 99.5శాలం పిన్‌కోడ్ స లో చిన్న వా ్యపారాలు సెల్లర్స్‌కు సాధికారత కలిగిస్తూనే దేశ వ్యాప్తంగా ఉన్న తన సభ్యులకు సాటిలేని షాపింగ్ వినోదం ఆదాలు కలయికను కేటాయించడంలో ముందు స్థానంలో ఉంది. ఒక రోజు డెలివరీని అపరిమితమైన 5శాతం క్యాష్ బ్యాక్ ను సభ్యులకు వీలు కల్పించింది. అదనంగా సభ్యులు ప్రైమ్ రీడింగ్ ప్రైమ్ గేమింగ్ ఇంకా ఎన్నో ప్రయోజనాలను ఆనందించడానికి తమ సభ్యత్వం నుంచి అత్యధిక ఆనందాన్ని పొందవచ్చు ప్రైమ్ ఆమోజాన్ ఇండియా డైరెక్ట్ర్ అభినవ్ అగర్వాల్ ఇలా అన్నారు.అమోజాన్ ప్రైమ్ ఈరోజు మిశ్రమం చేసి 40లక్షలకు పైగా ఉత ్పత్తులు పై తమ సహ బ్రాండెడ్ ఐసీఐసీఐ క్రెడిట్ కార్డ్‌ని వినియోగించేటప్పుడు అపరిచితమైన ఉచిత వేగవంతం. తమ షాపింగ్ వినోదం అవసరాలను తీర్చడానికి సాటిలేని ప్రయోజనాలు కలయికతో కస్టమర్స్‌కు వీలు కల్పించడం కొనుగోలు పై మరింత ఆదా చేయడం సహాయపడుతుంది. సౌకర్యవంతమైన వేగవంతమైన డెలివరీ వినోదం ఆదాలు యొక్క మా కీలకమైన అంశాలుపై రూపొందడాన్ని కొనసాగిస్తాము విలువైనదిగా విలోణ మైనదిగా ప్రత్యేకమైన అనుభవంగా చేస్తాము.

# జ్ఞానాపురంలో విద్యుత్ మంట

## పవర్‌కట్‌తో విలవిల ... కంచరపాలెం డివిజన్ అధికారుల తీరుపై విమర్శలు

## నాణ్యతలేని విద్యుత్ వైర్లు... పర్యవేక్షణ లేని డివిజన్

జ్ఞానాపురం, జూన్ 22, ప్రభాతవార్త

జ్ఞానాపురంలో విద్యుత్ కష్టాలకు అంతులేకుండా పోయింది. గత పది రోజులుగా రోజు రాత్రి 10 గంటల నుంచి అర్ధరాత్రి దాటిన వరకు విద్యుత్ నిలిచిపోతుంది. రాత్రి వేళల్లో కూడా ఉష్ణోగ్రతలు 35 డిగ్రీలు దాటి ఉండటంతో పాటు గాలి లేకపోవడంతో జనాలు ఉడికిపోతున్నారు. జీవియంసి 41వ వార్డు పరిదిలో ఉన్న జ్ఞానాపురంలో వేలాది కుటుంబాలు నివసిస్తున్నాయి. కంచరపాలెం డివిజన్ విద్యుత్‌శాఖ నిర్లక్ష్యదోరిణిపై జనాలు మండిపడుతున్నారు. వాతావరణంలో మార్పులు సంభవించడం, రుతుపవనాలు ప్రవేశించడం ఏటా జరుగుతున్న పరిణామాలే. ఇవన్నీ విద్యుత్‌శాఖ డిఇ, ఏఇలకు తెలియనివి కావు. ఈ ఏడాది వేసవి ఉన్న నెల రోజులు కూడా ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటి ఉన్నాయి. దీంతో పగలు, రాత్రి ఉష్ణోగ్రతల ప్రభావంతో జనాలు విలవిలలాడారు. దీనికి తోడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడటం కూడా మరింత జనాలకు మంట ఏర్పడింది. ఇటీవల బాబుకాలనీలో విద్యుత్ వైరు తెగిపడింది, గాలికి చెట్ల కొమ్మలు విరిగి విద్యుత్ సరఫరా లేకుండా పోయింది. ఇలా అనేక సమస్యలు చెబుతునే విద్యుత్‌ను గంటల పాటు నిలిపివేస్తున్నారు. సాంకేతికంగా ఏర్పడే సమస్యలపై దృష్టి సారించాల్సిన బాధ్యత విద్యుత్‌శాఖ అసిస్టెంట్ ఇంజనీర్‌పై ఉంటుంది. దీనిని పర్యవేక్షించాల్సిన బాధ్యత డివిజనల్ ఇంజనీర్‌పై ఉంది. ముందస్తు జాగ్రత్తలు తీసుకోడానికే వీరికి లక్షల్లో వేతనాలను ప్రభుత్వం సమకూర్చుతుంది. అదికారులు చేసిన తప్పిదనానికి ప్రజలు నేరుగా వైసిపి ప్రభుత్వాన్ని నిందించాల్సి వస్తుంది. అదికారులు విద్యుత్ వైరుల స్థితిగతులు ఎందుకు పరిశీలన చేయడం లేదు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా ప్రమాదాలు సంభవించిన తర్వాత మాత్రమే ఆగమేఘాల మీద పరుగులు తీసే పరిస్థితి రావడాన్ని ఎవరి తప్పుగా బావించాలి. జ్ఞానాపురంలో , హై ఓల్టేజి సమస్యలు వెంటాడుతున్నాయి. ఇప్పటికే పలు కారణాలతో అనేక టివిలు, ఫ్రిజ్‌లు, విద్యుత్ పరికరాలు మూలకు చేరినట్టు ప్రజలు చెబుతున్నారు. ఒక రోజు విద్యుత్ బిల్లులు కట్టకపోతే వెంటనే సరఫరా నిలిపేస్తున్న విద్యుత్‌శాఖ ప్రజలకు మెరుగైన సేవలు అందించకపోతే ప్రజలెందుకు ఊరుకోవాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కోట్లలో బిల్లులు వసూలు చేస్తూనే, లక్షల్లో వేతనాలు పొందుతూ కూడా ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా చేయలేక చేతులెత్తేస్తే ప్రజలు ఎవరికి చెప్పుకోవాలని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు కోకోల్లాలుగా రావడంతో ఆఘమేఘాల మీద పరుగులు తీయడం హడావుడిగా చెట్లు కొట్టడం, పీడర్లు మార్చడం, వైర్లు మార్చడం ఇలా అనేక పనులు తాజాగా చేయడం వెనుక అదికారులు, సిబ్బంది అలసత్వం కనిపిస్తుందని స్థానికులు మండిపడుతున్నారు.. గత పది రోజులుగా విద్యుత్ సరఫరాల్లో జరుగుతున్న ఇబ్బందులపై నేరుగా విద్యుత్‌శాఖ సూపరింటెండెంట్‌తో మొరపెట్టుకుంటే ఆయన డిఇతో మాట్లాడమని ఉచిత సలహా ఇవ్వడం కూడా స్థానికుల మండిపాటుకు మరో కారణమైంది. ప్రజల ఇబ్బందులపై తక్షణం స్పందించి సమస్యలను అదికమించేందుకు అవసరమైన చర్యలు తీసుకోకుండా డిఇతో చర్చించమంటే లక్షలాది రూపాయల వేతనాలు పొందుతూ ఏసి రూంల్లో ఉండటానికా వీరికి వేతనాలు ప్రభుత్వం ఇస్తుందని స్థానికులు, పెద్దలు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం ఉదాసీనంగా ఉండటాన్ని అదికారులు అలుసుగా చేసుకుని ఇలా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారా... లేదా ప్రభుత్వాన్ని బదనాం చేయడానికి సూపరంటెండెంట్ స్థాయి నుంచి కింది స్థాయి వరకు ఇలా వ్యవహరిస్తున్నారా అనే అనుమానాలు కూడా ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

# రాష్ట్ర ప్రజలను నిలువునా ముంచేశారు

## 18 లక్షల కోట్లు అప్పుచేసి ఏం చేశారు.... ప్రభుత్వాన్ని ప్రశ్నించిన టిడిపి అధినాయకులు కళా, అయ్యన్న

నక్కపల్లి, జూన్ 22, ప్రభాతవార్త

అప్పులు చేసి రాష్ట్ర ప్రజలను నిలువునా ముంచేసారని, ఇటువంటి ప్రభుత్వాన్ని ఎక్కడా చూడలేదని టిడిపి మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ రాష్ట్ర అధ్యక్షులు కిమిడి కళా వెంకట్రావు అన్నారు. టిడిపి బస్సు యాత్రలో భాగంగా మండలంలోని ఉద్దండ పురం గ్రామానికి ఆనుకుని ఉన్న త్రాగునీటి పైలెట్ ప్రాజెక్టును పార్టీ నాయకత్వంతో కలిసి గురువారం పరిశీలించారు. ముందుగా రాష్ట్ర పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత నిలిచిపోయిన ఈ పైలెట్ ప్రాజెక్టు వివరాలను, మంజూరైన నిధులను, రాష్ట్ర నాయకత్వానికి వివరించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎక్కడ చూసినా ప్రజలు గగ్గోలు పెడుతున్నారని ధరలు పెరుగుదల రైతులు గిట్టుబాటు ధర లేక రహదారుల సక్రమంగా లేక త్రాగడానికి మంచి ఇవ్వలేక ఇలా పూర్తిస్థాయిలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైఫల్యం చెందారని అన్నారు. సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను 18 లక్షల కోట్ల రూపాయలు అప్పుచేసి నిలువునా ముంచేసారని అన్నారు. ఇటువంటి అప్పుల అప్పారావు లాంటి ముఖ్యమంత్రిని ఎక్కడా చూడలేదని గత ప్రభుత్వ పథకాలను కొనసాగించలేని అస్మార్థత ప్రభుత్వాన్ని చూడలేదని అన్నారు. ఉదాహరణకు 120 గ్రామాలకు త్రాగునీరు అందించే ఈ పైలెట్ ప్రాజెక్టును పూర్తి చేయడానికి రూ.30 కోట్లు అవసరమైన ఏమాత్రం కూడా దృష్టి పెట్టకుండా ఇంత అద్భుత పథకాన్ని మరిచిపోవడం దారుణమని అన్నారు. ఒక పరిశ్రమలు లేవు ఉద్యోగ అవకాశాలు లేవు వీటిపై దృష్టి లేకుండా ఎంతసేపు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని, ఈ ముఖ్యమంత్రి చేసిన పనికి 30సం.లు అభివృద్ధి వెనక్కి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2024 సంవత్సరంలో ఈ రాష్ట్ర ప్రజలు సంతోషంగా అభివృద్ధిని చూడాలంటే ముఖ్యమంత్రిగా నారా చంద్ర బాబు నాయుడును ఎన్నుకోవాలని ఆలోచనలో ఉన్నారని, తప్పనిసరిగా చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి అవుతారని, ఆ నమ్మకం మా రాష్ట్ర ప్రజల మా నాయకత్వాన్ని కల్పిస్తున్నారని ఆ నమ్మకం ఉం దని అన్నారు. అనంతరం మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేని విధం గా జగన్ రెడ్డి హయాంలో రాష్ట్రంలో ఆటవిక రాజ్యం ఏర్పడిందని ఎద్దేవ చేశారు. జైలులో 16నెలలు గడిపి, సీఎం అయిన జగన్ బెయిల్ ఎందుకు రద్దు చేయలేదని, ప్రపంచంలోనే బెయిల్పై వచ్చి నాలుగేళ ముఖ్యమంత్రిగా ఎవరూ కొనసాగిన చరిత్ర లేదని మన రాష్ట్రానికి ఈ పరిస్థితి దాపురించిం దని అన్నారు. రాష్ట్రంలో ఈ ప్రభుత్వ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. రాష్ట్రం లో అవినీతి జరుగుతుందని ఇటీవల చెప్పిన కేంద్ర హెూమ్ మంత్రి అమిత్ షాకు నాలుగేళ్ల పాటు ఏం జరిగిందో తెలియదా? ఇప్పుడు మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. జగన్ బెయిల్ రద్దు కాకపోవడం వెనుక ఎవరు అండగా నిలిచారో అందరికీ తెలిసిందేనన్నారు. రాష్ట్రంలో అవగాహన లేనివారు వారు మంత్రులుగా వున్నారని, ఏ మంత్రికి ఏ ప్రాజెక్టో తెలియదన్నారు. ఈ జిల్లా మంత్రిగా ఉన్న పంచాయ తీరాజ్ మంత్రికి ఈ నిలిచిపోయిన వాటర్ పైలెట్ ప్రాజెక్ట్ ఆయనకు తెలియదా అంటూ అసలైన అవగాహన ఉందా.. ఆయన పరిధిలోకి వస్తుందని తెలుసా అని.. పంచాయితీరాజ్ మంత్రిని అయ్యన్న ప్రశ్నించారు. తాను పంచాయతీరాజ్ మంత్రిగా ఉన్నప్పుడు ఈ పైలెట్ ప్రాజెక్టుకు రూపకల్పన చేశామని గుర్తు చేశారు. టూరిజం మంత్రి రోజుకు డాన్స్ తప్ప ఏమీ రాదన్నారు. గతంలో తమ హయాంలో నిర్మించిన రోడ్డును వాటర్ పైప్ లైన్ పేరుతో తవ్విస్తున్నారని ఆ తవ్వేసిన రోడ్డైన పూడుస్తారు అంటూ అయ్యన్న ప్రశ్నించారు. విశాఖలో సొంత ఎంపీ కుటుంబాన్ని కిడ్నాప్ చేస్తే కాపాడుకోలేని దౌర్భాగ్య పరి స్థితి రాష్ట్రంలో వుందన్నారు. తాను 50 ఏళ్లుగా రాజకీయాల్లో వున్నానని, అవినీతి కేసులో ఇరుక్కుని నాలుగేళ్లపాటు బెయిల్‌పై వున్న వ్యక్తిని ఎప్పుడూ చూడలేదన్నారు. ఆయన వెంట మాజీ మంత్రులు బం డారు సత్యనారాయణమూర్తి, కొండ్రు మురళీమోహన్, కావలి ప్రతిభ భారతి, మాజీ ఎంపీ పప్పల చల పతిరావు,, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగ జగదీశ్వరరావు. ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, మాజీ ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, గవిరెడ్డి రామానాయుడు, కోళ్ల లలిత కుమారి, సంధ్యారాణిలతోపాటు పార్టీ నాయ కులు యనమల కృష్ణుడు, కోరాడ రాజబాబు కొప్పిశెట్టి వెంకటేష్, లాలంకాసినాయుడు తదితరులున్నారు.

# మరో ఐదుగురు అరెస్ట్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖలో సినిమా టిక్ తరహాలో ఎంపీ ఎంవీవీ కుటుంబీకుల కిడ్నాప్ ఘటన జరగడం రాష్ట్రంలో సంచలనం సృష్టించింది. విశాఖ నగర పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి రెండు గంటల వ్యవధిలోనే కిడ్నాపర్లలో ప్రధాన నిందితులు రౌడీ షీటర్లు హేమంత్ కుమార్, రాజేష్‌లతో పాటుగా న్యాయవాది రాజేష్‌ను అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో చుక్కు ముడులు విడిపోయి నా అనేక సందేహాలు మాత్రం నివృత్తి కాకపోయినా విశాఖ పోలీసులు మాత్రం ఈ కిడ్నాప్ కేసును ఛాలెంజ్‌గా తీసుకొని మిగిలిన నిందితుల వేటలో నిమగ్నమయ్యారు. ఈ నేపథ్యంలో కిడ్నాప్ కేసులో మరో ఐదుగురిని పిఎంపాలెం పోలీసులు అరెస్ట్ చేసారు. ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కుమారుడు శరత్, భార్య జ్యోతి, స్నేహితుడి జీవీలను కిడ్నాప్ చేసిన వారిలో హేమంత్, రాజేష్ లతో పాటుగా ఎర్రోళ్ల సాయి కూడా ఉన్నట్టు తెలిసిందే. కానీ పోలీసుల ఛేజింగ్ నుండి ఎర్రోళ్ల సాయి అలియాస్ పెద్ద సాయి తప్పించుకున్నాడు. పోలీస్ బృందాలు జల్లెడ పట్టి గాలింపు చరయ్లు చేపట్టిన అనంతరం ప్రధాన నిందితుల్లో మూడో వ్యక్తి ఇళ్ల దొంగ ఎర్రోళ్ల సాయితో పాటుగా కిడ్నాపర్లకు సహకరించిన ఆనంద్,చిన్న సాయి, గోవర్ధన్, బాలాజీలను అరెస్ట్ చేసినట్టు క్రైమ్ డీసీపీ నాగన్న ప్రభాత వార్తకు తెలిపారు. కిడ్నాపర్ల చెరలో ఉన్న బాధితుల నుంచి నలుగురు నగదును చలామణి చేసినట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ కేసులో ఇంకా పలువురిని పీఎంపాలెం పోలీసులు విచారిస్తున్నట్టు తెలుస్తుంది.

# కీచక స్వామీజీ కేసులో ట్విస్ట్‌లు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

స్వామిజీ ముసుగులో కొందరు చేయకూడని దుర్మార్గాలు, పడు పనులు చేస్తున్నారు. సమాజాన్ని ఉద్ధరిస్తున్నట్టు కొందరు స్వామీజీలు ఇచ్చే బిల్డప్‌లు అన్నీ ఇన్నీ కావు.. పగలు యోగి–రాత్రి భోగి! పైకి కాషాయ వేషం–లోపల కామకేళి..! స్వామీజీల ముసుగులో కొందరు చేస్తోన్న పాడు పనులివి.. దొరకనంత వరకు దొరల్లా కాషాయి ముసుగులో అందరిని మభ్యపెడుతూనే ఉంటారు... దొరికిన తర్వాత గానీ తెలియదు స్వామీజీల అసలు యవ్వారం.. విశాఖలో వెలుగు చూసిన కీచక స్వామిజీ పూర్ణానంద ఇదే కోవలోకి వస్తాడు.. విశాఖలోని రామానంద, జ్ఞానానంద ఆశ్రమ నిర్వాహకులు పూర్ణానంద సరస్వతి స్వామీజీ అనాథ పిల్లలను ఆదరిస్తునట్టు ప్రపంచానికి బిల్డప్‌లు ఇస్తూ బాలికలను అత్యంత క్రూరంగా హింసించినట్టు బహిర్గతం అయ్యింది. ఆశ్రమంలో సేవలు చేసేందుకు వచ్చిన అనాథ బాలికను స్వామీజీ లైంగికంగా వేధించాడు. రెండేళ్లపాటు అత్యాచారం చేశాడు. అంతటితో ఆగకుండా ఏడాదిగా తన గదిలోనే కాళ్లకు సంకెళ్లు వేసి బంధించి మరీ లైంగిక దాడి చేశాడు. చివరకు ఎలాగలాగో తప్పించుకున్న ఆ బాలిక విజయవాడ చేరుకొని చైల్డ్ వెల్ఫేర్ కమిటీని ఆశ్రయించడంతో వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే. లైంగిక దాడికి పాల్పడ్డారంటూ బాధిత బాలిక విజయవాడ పోలీసులకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో విశాఖ దిశా పోలీసులు దర్యాప్తు కొనసాగించి స్వామిజీ పూర్ణానందను అరెస్ట్ చేయగా కీచక స్వామీజీకి న్యాయస్థానం 14 రోజుల పటు రిమాండ్ విధించింది. ఇదిలా ఉండగా విశాఖ స్వామీజీ పూర్ణానంద కేసు మలుపులు మీద మలుపులు తిరుగుతోంది. అనూ హ్యంగా హిందూ పరిషత్ నేతలు సీన్లోకి వచ్చి కొత్త ట్విస్ట్ వెలుగులోకి తీసుకొచ్చారు. పూర్ణానందపై లైంగిక ఆరోపణల వెనుక కుట్ర ఉందని ఏపీ సాధు పరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి ఆరో పించారు. రామానంద జ్ఞానానంద ఆశ్రమ భూముల్ని కొట్టేసేందుకు కొందరు పన్నిన వ్యూహం అన్నారు. గతంలో కూడా మఠం భూముల్ని కొట్టేసే ప్రయత్నం చేశారని, అందులో భాగంగానే పూర్ణానందపై లైంగిక ఆరోపణలు చేసి ఉండొచ్చనే అనుమానం వ్యక్తం చేశారు. ఎలాంటి కుట్రా లేకపోతే తమను ఆశ్రమంలోకి పోలీసులు ఎందుకు అనుమతించడం లేదని శ్రీనివాసానంద సరస్వతి ప్రశ్నించారు.

**భూముల్ని కొట్టేయడానికే తప్పుడు కేసులు**

ఆశ్రమ భూముల్ని కొట్టేయడానికి తప్పుడు కేసులని ఏపీ సాధు పరిషత్ ఆరోపిస్తున్నారు. రామానంద జ్ఞానానంద ఆశ్రమం భూముల విలువ రూ.వెయ్యి కోట్లు ఉంటుందని ఏపీ సాధు పరిషత్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆ భూముల్ని కొట్టేయడానికీ ఈ తప్పుడు కేసులను పెడుతున్నట్టు ఆరోపించారు. ఇదిలా ఉండగా స్వామీజీ లైంగిక వేధింపులపై పోలీసులు ప్రాథమిక ఆధారాలు సేకరించారు. పూర్ణానంద కేసులో నిజంగానే కుట్ర ఉందా?. ఆశ్రమ భూముల్ని కొట్టేసే ప్రయత్నం జరుగుతోందా?. ఎవరి ఆరోపణల్లో నిజముంది? అని తేల్చాల్సింది మాత్రం పోలీసులే! చివరకు ఈ కేసులో ఇంకెన్ని ట్విస్ట్‌లు ఉంటాయో చూద్దాం..

# తప్పుడు ప్రచారాలు తిప్పికొట్టాలి

## పార్టీ న్యాయ విభాగం క్రియాశీలకంగా వ్యవహరించాలి : ఎంపీ విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, జూన్ 22, ప్రభాతవార్త

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంపై కొన్ని మీడియా సంస్థలు,పత్రికలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టేందుకు పార్టీ న్యాయ విభాగం క్రియాశీలకంగా వ్యవహరించాలని రాష్ట్ర పార్టీ కోఆర్డినేటర్, అనుబంధ విభాగాల ఇంచార్జ్ వి.విజయసాయిరెడ్డి కోరారు.. తాడేపల్లిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం పార్టీ పంచాయతీరాజ్, న్యాయ విభాగాల అధ్యక్షులు, జోనల్ ఇంచార్జిలు, జిల్లా అధ్యక్షులు, రీజనల్, పార్లమెంటరీ పోలింగ్ బూత్ ఇంచార్జిలతో వేరు వేరుగా విజయసాయిరెడ్డి సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ కొన్ని పత్రికలు మీడియా సంస్థలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేస్తూ అబద్ధాలను నిజాలుగా ప్రచారం చేస్తున్నాయి. ప్రజల దృష్టిలో పార్టీని బలహీనపరిచే ప్రయత్నం జరుగుతుంది. న్యాయ పరంగా దీన్ని సమర్థవంతంగా తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. గతంలో మాదిరిగానే ఎన్నికల సమయంలో పార్టీ అభ్యర్థుల నామినేషన్ దాఖలు చేసే పత్రాలు నుంచి ప్రతి విషయంలోనూ న్యాయవిభాగం సహాయ సహకారాలు అందించాలని కోరారు. వైఎస్సార్ లా నేస్తం పేరిట జూనియర్ న్యాయవాదులకు ప్రభుత్వం నెలకు రూ.5వేలు స్టైపండ్ ఇస్తుందని, అలాగే ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. వివిధ విభాగాలకు సంబందించి కమిటీల నియామకం త్వరగా పూర్తి చెయ్యాలని ఆయన కోరారు. పార్టీ న్యాయ విభాగ అధ్యక్షుడు మనోహర్ రెడ్డి నేతృత్వంలో న్యాయవిభాగ సమావేశం జరిగింది.

## షుగర్ ఫ్యాక్టరీ ఆస్తులను లెక్కించడానికి వచ్చిన వారిని అడ్డుకున్న టీడీపీ, రైతు సంఘాల నాయకులు

అనకాపల్లి, జూన్ 22, ప్రభాతవార్త

అనకాపల్లి మండలం తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీ ఆస్తులను లెక్కించడానికి వచ్చిన వారిని మాజీ సర్పంచ్ కర్రి బాబీ రైతు సంఘాల నాయకులు బాలకృష్ణ అడ్డుకున్నారు. మంత్రి గుడివాడ అమర్నాధ్ అండతోనే షుగర్ ఫ్యాక్టరీ అమ్మకానికి కుట్ర అని అన్నారు. మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ షుగర్ ఫ్యాక్టరీ కోసం 35 కోట్ల రూపాయలను తీసుకువస్తే మంత్రి ఏకంగా షుగర్ ఫ్యాక్టరీ జోలికి వస్తే తరిమికొడతామని హెచ్చరించారు. షుగర్ ఫ్యాక్టరీ ఆస్తులను మంత్రి గుడివాడ దోచుకుంటున్నారని ఆరోపించారు. లిక్విడేషన్‌కి కూడా ఉత్తర్వులు మంజూరు చేయడం దారుణం అని అన్నారు. 2019లో నాలుగు రోడ్ల జంక్షన్‌తో తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీని ఆధునికరిస్తామని జగన్‌రెడ్డి హామీ ఇచ్చారని కానీ ఇప్పుడు ఏకంగా షుగర్ ఫ్యాక్టరీనే అమ్మేస్తున్నారు అని అన్నారు.

# ప్రజా సేవలో మహిళా పోలీసుల పాత్ర కీలకం

(విశాఖ క్రైమ్- ప్రభాతవార్త)

ప్రజాసేవలో మహిళా పోలీసులు (వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శులు) కీలకపాత్ర పోషించాలని విశాఖ నగర్ పోలీస్ కమిషనర్ డా.సి.ఎం.త్రివిక్రమ వర్మ అన్నారు. గురువారం వుడా చిల్డ్రన్ ఏరినాలో సుమారు 500 మంది మహిళా పోలీసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ త్రివిక్రమ వర్మ మాట్లాడుతూ వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శులందరూ పోలీసుశాఖలో భాగమ న్నారు. విశాఖ నగర అభివృద్ధికి మహిళా పోలీసుల తోడ్పాటు ఎంతో అవసరమన్నారు. ఎవరి వార్డులపై వారికి పూర్తి అవగాహన కలిగి ఉండాలని, మహిళలు, పిల్లలపై ఎటువంటి దాడులు, మోసాలు జరగకుండా చూసుకోవలసిన బాధ్యత మీపై ఉందన్నారు. మహిళా పోలీసులకు సంబంధిత పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్, సిబ్బంది అండగా ఉంటారని తెలిపారు. పోలీస్ వాట్సాప్ గ్రూప్స్‌లో యాక్టీవ్‌గా ఉంటూ ముఖ్య సమాచారాలను పంచుకోవాలని, అవసరం మేరకు ఉన్నతాధికారులతో కూడా నేరుగా తమ సమస్యను పంచుకోవచ్చన్నారు. అనంతరం మహిళా పోలీసులకు నగర పోలీసు ఉన్నతాధికారులు పలు సూచనలు జారీ చేశారు. సైబర్ ఫ్రాడ్స్, దిశా యాప్, యాంటీ డ్రగ్స్ వంటి వాటిపై అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. వారి పరిధిలో ఎటువంటి కుటుంబ కలహాల కారణముగా ఎటువంటి ఆత్మ హత్యలు,హత్యలు జరగకుండా సదరు కుటుంబాలకు అవసరమైన కౌన్సిలింగ్ ఇవ్వాలని తెలిపారు. మీ వార్డులలో గల పాఠశాలలు, కాలేజీలలో విద్యార్థిని, విద్యార్థులను గమనిస్తూ వారు ఎటు వంటి చెడు వ్యసనాల జోలికి పోకుండా అవగాహన కలిగిస్తూ ఉండాలన్నారు. బాలికలు, స్త్రీలకు ఉమెన్ సేఫ్టీ పై అవగాహన కలిగించాలని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి, ప్రశంసా పత్రం,క్యాష్ రివార్డు అందజేసి ప్రోత్సహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో డీసీపీలు విద్యాసాగర్ నాయుడు, ఆనందరెడ్డి, నాగన్న, ఎడిసిపిలు, ఏసీపీలు, సిఐలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# జగన్ అధికారంలోకొచ్చాక లక్షల్లో ఉద్యోగాలు : ఎంపీ వి.విజయసాయిరెడ్డి

**ఏఎన్‌యూలో మెగా జాబ్‌మేళాను ప్రారంభించిన ఎంపీ వి.విజయసాయిరెడ్డి -ఈ రోజు, రేపు జాబ్‌మేళాలో 100 కంపెనీలు హాజరు -10వేల మందికి పైగా యువతకు ఉద్యోగవకాశాలు -వచ్చే ఏడెనిమిది నెలల్లో మరో 9 చోట్ల జాబ్‌మేళాలు -తద్వారా 50వేల నుంచి 60వేల వరకు ఉద్యోగవకాశాలు -రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను పూర్తిగా తుడిచేయాలన్నదే జగన్ తపన : ఎంపీ వి.విజయసాయి రెడ్డి వెల్లడి**

విశాఖపట్నం, జూన్ 22, ప్రభాతవార్త

ఆచార్య నాగార్జున యూనివర్శిటీలోమెగా జాబ్‌మేళాను ప్రారంభించిన అనంతరం వైఎస్ఆర్‌సీపీ అనుబంధ విభాగాల ఇన్‌చార్జి, పార్లమెంటరీ పార్టీ నేత వి.విజయసాయిరెడ్డి ప్రసంగిస్తూ వైఎస్ఆర్‌సీపీ నాందిపలికిన జాబ్‌మేళా ఇదని మేం గత సంవత్సరంలో ఇక్కడకు వచ్చి వైఎస్ఆర్‌సీపీ తరఫున జాబ్ మేళా నిర్వహించాము. మనం నాంది పలికిన ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తూ యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్ నిర్ణయం తీసుకుని అమలు చేయడమనేది చాలా సంతోషకరమని ఈ విషయంలో యూనివర్శిటీ అధికారులతో పాటు వీసీ పట్టుదలను నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు.

**యువతకు కమ్యూనికేషన్స్ స్కిల్స్ ప్రధానం...**

ఈ మెగా జాబ్ మేళాకు హాజరైన ఆశావహులకు నేనొకటి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇంటర్వ్యూల్లో ప్రశ్నలకు ఎటువంటి బెరుకు లేకుండా ధైర్యంగా సమాధానాలివ్వాల్సి ఉంటుంది. అలాగే ఇంటర్వ్యూ చేసే వారిని మెప్పించేందుకు అవసరమైన కమ్యూనికేషన్స్ స్కిల్స్ పట్ల విద్యార్థులు శ్రద్ధతీసుకోవాల్సి ఉంటుంది. లాంగ్వేజెస్‌లో కమ్యూనికేషన్స్ స్కిల్స్‌ను ఎంతగా ఇంప్రూవ్ చేసుకుంటారో.. మీ భవిష్యత్ అంత బాగుంటుంది. మీరు అనుకున్నది ఎఫెక్టివ్‌గా చెప్పడం.. ఎదుటివారికి అర్థమయ్యేలా అభిప్రాయాన్ని వివరించడమనేది కమ్యూనికేషన్స్ స్కిల్స్‌లో ముఖ్యమైనదిగా మనం గుర్తించాలి.

**100 కంపెనీల హాజరుతో 10 వేల ఉద్యోగవకాశాలు**

ప్రస్తుతం ఈ యూనివర్శిటీలో రెండురోజులపాటు నిర్వహిస్తున్న జాబ్‌మేళాలో 100కి పైగా కంపెనీలు పాల్గొన్నందున సుమారు 10వేల మందికి పైగా యువతకు ఉద్యోగాలు వస్తాయని ఆశిస్తున్నాను. ఆటోమొబైల్ మాన్యుఫాక్చరింగ్, మొబైల్ మాన్యుఫాక్చరింగ్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రిక్ రిటైల్ ఇండస్ట్రీస్, బ్యాంకింగ్, టెలికాం, ఇన్సూరెన్స్, మెడికల్, ఫార్మారంగాల నుంచి ఈ 100 కంపెనీలు రావడం జరిగిందని ఈ జాబ్‌మేళా అనేది యూజీ, పీజీ, ఎంబీఏ, బీటెక్ విద్యార్థులకు సువర్ణఅవకాశంగా చెబుతున్నానన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వివిధ కంపెనీలు సుమారు రూ.8.5 లక్షల వార్షిక వేతనం వరకు అర్హులైన అభ్యర్థులను ఈరోజూరేపు జాబ్‌మేళాలో రిక్రూట్‌మెంట్ చేసుకుంటారని తెలియజేసేందుకు సంతోషిస్తున్నాను అన్నారు.

**మరో 9 చోట్ల మెగా జాబ్‌మేళాలు చేపడతాం....**

విద్యాభ్యాసం పూర్తయ్యాక యువతకు ఉద్యోగం అనేది ప్రధాన అవసరం. చదువు పూర్తికాగానే ఏ పనీ చేయకుండా ఖాళీగా ఉండకుండా.. ఉద్యోగం, వ్యాపార రంగంలోనైనా లేదంటే ఏదైనా స్వయం ఉపాది రంగంలోనైనా మనం రాణించాల్సి ఉంటుంది. అప్పుడే మన జీవితానికి ఒక అర్థం పరమార్థం ఉంటుంది. ప్రస్తుతం ఇక్కడ జరిగే ఇంటర్వ్యూల్లో ఎవరైనా ఎంపిక కాకపోయినంత మాత్రానా ఏమాత్రం బాధ పడాల్సిన అవసరంలేదు. ఎందుకంటే, గతేడాది వైఎస్ఆర్‌సీపీ తరఫున మనం నిర్వహించిన మెగా జాబ్‌మేళాను కొనసాగిస్తూ ఈ ఏడాది కూడా యూనివర్శిటీ వీసీ గారు కొనసాగిస్తున్నారు. అదేవిధంగా వైఎస్ఆర్‌సీపీ తరఫున నాలుగు ప్రదేశాల్లోనూ మెగా జాబ్‌మేళా నిర్వహించాం. ఈ సంవత్సరంలో మరొక కీలక నిర్ణయం తీసుకోవడం జరిగింది. విభజిత ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల పునర్విభజనకు ముందు 13 జిల్లాలుండేవి. ఆయా జిల్లాల్లో నాలుగుచోట్ల మనం మెగా జాబ్‌మేళా నిర్వహించాం. మిగతా 9 చోట్ల ఏపీ స్కిల్‌డెవలప్‌మెంట్ తరఫున మరియు సీడాక్ తరఫున మెగా జాబ్‌మేళాలను నిర్వహించాలనేది గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయంగా తెలియజేస్తున్నాను. ఈ జాబ్‌మేళాల్లో ఆయా జిల్లాల విద్యార్థులు గానీ.. ప్రస్తుతం ఇక్కడకొచ్చి అవకాశాలు రాని విద్యార్థులు కూడా పాల్గొనవచ్చు.

**జగన్ అధికారం చేపట్టాక లక్షల్లో ఉద్యోగాలు అందజేత...**

యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో ముఖ్యమంత్రి పట్టుదలను గుర్తుచేసుకుంటే.. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత 2.50 లక్షల వాలంటీర్‌ల నియామకం చేయడం జరిగింది. ఇంతకువ ఎుందు ఏ పని కావాలన్నా మారుమూల ప్రాంతాల నుంచి కూడా రాజధానికి రావాల్సిన పరిస్థితి ఉండేది. అయితే, జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సచివాలయ వ్యవస్థ అందుబాటులోకి రావడంతో ఎక్కడి సమస్యలు అక్కడ్నే పరిష్కారమయ్యే పరిస్థితికి వచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా 15 వేల గ్రామ సచివాలయాల్లో 1.75 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించి ప్రజలకు అవసరమైన అన్నిరకాల సేవల్ని అందిస్తున్న ప్రభుత్వమిది. ఇదికాకుండా గతంలో మనం వైఎస్ఆర్‌సీపీ తరఫున నిర్వహించిన 4 మెగా జాబ్‌మేళాల్లో సుమారు 40 వేలకు పైగా ఉద్యోగాల్ని యువతకు కల్పించడం జరిగింది. రాబోయే ఏడెని మిది నెలల కాలంలో మరో 9 చోట్ల మెగా జాబ్‌మేళాలను నిర్వహించి కనీసం 50 వేల నుంచి 60 వేల ఉద్యోగాలను యువతకు అందించే అవకాశం ఉందనే నమ్మకంతో నేను చెబుతున్నాను. ఈ అవకాశాల్ని జారవిడుచుకోకుండా సద్వినియోగం చేసుకోవాలని నేను విజ్ఞప్తి చేస్తున్నానన్నారు.

**ఇంక్యుబేషన్ సెంటర్లకు రూ.50 లక్షల ఎంపీ నిధులు...**

యూనివర్శిటీల్లో ఏర్పాటు చేసే ఇంక్యుబేసన్ సెంటర్లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్స్, రోబోటిక్స్, సైబర్ సెక్యూరిటీ వంటి రంగాల్లో చాలా ఉద్యోగ అవకాశాలుంటాయి. యూనివర్శిటీలో దాదాపు 300 ఎకరాల్లో ఈ ఇంక్యుబేషన్ సెంటర్ అభివృద్ధికి నేను ఎంపీ నిధుల నుంచి రూ.50లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటిస్తున్నాను.

**నిరుద్యోగ సమస్యను పూర్తిగా తుడిచేయాలనేది జగన్ తపన**


రాష్ట్రంలో ఎక్కడా నిరుద్యోగ సమస్య అనేది ఉండకూడదని.. చదువుకున్న ప్రతీ యువకుడికి ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉండాలనేది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తపన అని అలాంటి ధృఢనిశ్చయంతో పరిపాలన చేస్తున్న ముఖ్యమంత్రి ఆలోచనకు తగ్గట్టు మనవంతు భాగస్వామ్యంతో ఉద్యోగవకాశాల్ని సద్వినియోగం చేసుకుందాం. ఉద్యోగ, ఉపాధిరంగాల్లో మరింత మెరుగైన రాష్ట్రాన్ని తీర్చిదిద్దుకుందాం అని పిలుపునిస్తున్నాను.

# ఏజన్సీవాసుల చెవిలో పువ్వు..నిర్మాణంచూస్తే ఆగదు' నవ్వు'

## ఎక్కడ మలుపులు అక్కడ పదిలం.. మరి ఇంకేంటి ఫలితం

## ఇదీ ఎన్‌హెచ్-516ఇ ఏజన్సీ హైవేరోడ్డు నిర్మాణ తీరు

కొయ్యూరు, జూన్ 22, ప్రభాతవార్త



ఏజన్సీ వాసుల చెవిలో మరో పువ్వుగా అనిపిస్తుంది ప్రస్తుతం నిర్మాణం జరుగుతున్న ఎన్‌హెచ్516ఇ హైవేరోడ్డుతీరు. ఈ నిర్మాణాన్ని పరిశీలించిన వారికి, తాము ఊహించుకున్న హైవేరోడ్డుకి, వాస్తవంగా జరుగుతున్న నిర్మాణతీరుకి గల తేడా తెలిసి ఇక ఆగదు నవ్వు. రాష్ట్రంలోని ఏజన్సీప్రాంతాన్ని కలుపుతూ ప్రభుత్వం హైవేరోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు మొదలైననాటినుండి ఏజన్సీవాసులు ఈ ర్డోనిర్మాణంపై ఎన్నో కలలు కన్నారు. మండలంలో ఈ రోడ్డు కాట్రగెడ్డ, నడింపాలెం, పెదమాకారం, రామరాజుపాలెం, భీమవరం, వైఎస్‌పాకలుజంక్షన్, తోటలూరు, రావణాపల్లి, చింతాలమ్మఘాట్‌రోడ్డు, చింతలపూడి, నడింపాలెం, పిట్టచలం, కాకరపాడు మీదుగా నిర్మాణం జరుగుతూఉంది. ఇప్పటికే కొంతమంది నిర్వాసితరైతులు తమకు నష్టపరిహారం ఇవ్వాలంటూ సంభంధిత అధికారులకు అర్జీలుకూడా పెట్టుకోవడం, కొద్దిమందికి మంజూరుకావడం జరుగుతుంది. ఇదిలా ఉండగా ఈ హైవేరోడ్డు నిర్మాణం మాత్రం ముందుఅనుకున్నదానికి భిన్నంగా జరుగుతుందని ఏజన్సీవాసులు వాపోతున్నారు. నిర్మాణంలో క్వాలిటీ కనిపించడంలేదని, గతంలో ఉన్నరోడ్డును కొద్దిగా వెడల్పుచేసినట్టుగానే ఉందితప్పా, కొత్తగా హైవేగా కనిపించడంలేదన్న విమర్శలు వినబడుతున్నాయి. అక్కడక్కడ చిన్నచిన్న మార్పులుతప్పా ఎక్కడ మలుపులు అక్కడ అలాగే కనిపించడం ఈ హైవేరోడ్డు ప్రియులను నిరాశకు గురిచేస్తోంది. ముఖ్యంగా ఈ రోడ్డునిర్మాణంలో డివైడర్ ఉండదని తెలియడంతో వాహనచోదకులు, ప్రజలు కొంత ఆందోళనకు గురవుతున్నారు. హైవేరోడ్డు నిర్మాణం పూర్తయ్యాక వాహనాల రాకపోకలు అమాంతంగా పెరిగిపోతామని, అటువంటప్పుడు డివైడర్ లేకపోతే ప్రమాదాలు పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఆందోళన చెందుతున్నారు. కర్వ్(మలుపులు) తగ్గించాల్సినచోట కూడా తగ్గించకుండా గుత్తేదారులు రోడ్డునిర్మాణాన్ని గతరోడ్డుమాదిరిగా యధావిధిగా నిర్మించడం స్థానికులకు మింగుడుపడలేదు. ఈ మాత్రందానికి రోడ్డువెడల్పు చేస్తున్నామంటే సరిపోతుందని, హైరోడ్డు అని సంభోధించడం సరికాదని మరికొంతమంది వ్యంగ్యాస్త్రం విసురుతున్నారు. ఏదిఏమైనా సంభంధిత అధికారులు నిత్యం పర్యవేక్షించకపోతే రోడ్డునిర్మాణం మరింత నిబంధనలకు విరుద్ధంగానూ, నాణ్యతాలోపంగానూ ఉంటుందని పలువురు ఏజన్సీవాసులు అభిప్రాయపడుతున్నారు. ఈ హైవేరోడ్డు నిర్మాణతీరుపై ఉన్నతాధికారులు దృష్టిసారించాలని పలువురు ఏజన్సీ వాసులు కోరుతున్నారు.

# రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావుకు విఆర్వోల వినతులు

**విజయవాడ, జూన్ 22, ప్రభాతవార్త :** విఆర్వోలు తమ సమస్యలపై రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావును ఆయన చాంబర్లో కలసి విఆర్వోలకు ప్రమోషన్ల వన్‌టైమ్ సెటిల్మెంట్, ప్రమోషన్ల రేషియో విషయంపై వినతులను సమర్పించడం జరిగింది. సానుకూలంగా స్పందించిన రెవెన్యూ మంత్రి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. విఆర్వోల గ్రేడ్-2 ప్రొబేషన్‌కి సర్వే సప్లిమెంటరీ ఎగ్జామ్స్ వెంటనే నిర్వహించేలాగున అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరడం జరిగింది. తదుపరి చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ అండ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయి ప్రసాద్‌ను కలసి విఆర్వోలు ఎదుర్కొంటున్న సమస్యలు, బదిలీల్లో విఆర్వోలకు ఎదురవుతున్న ఇబ్బందులను గురించి తెలిపి రాబోవు కాలంలో ఇబ్బందులు ఎదురవ్వకుండా అన్ని జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోరడం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు, భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి మిరియాల లక్ష్మీనారాయణ, రాష్ట్ర నాయకులు గోపాలకృష్ణ పాల్గొన్నారు.

# సంక్షేమ సారధి వై.ఎస్‌జగన్

## - వైఎస్సార్సీ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమం
## - పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు** రాష్ట్రప్రజలకు సంక్షేమ ప్రభుత్వం అందివ్వాలని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రధాన ధ్యేయంగా పెట్టుకున్నారని, ఆ దిశగా అడుగులు వేస్తున్నారని రాష్ట్రపురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. గురువారం య ర్రగొండపాలెం మండంలోని గురిజేపల్లెగ్రామంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సురేష్‌కు గ్రామంలో ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన తాగునీటి బోరును ఆయన ప్రారంభించారు.



కరపత్రాలు అందజేస్తున్న మంత్రి సురేష్

కార్యక్రమానికి ముందుగా దివంగత నేత వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళ్ళులర్పించారు. సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రతిగడపకు వెళ్ళి 4సంవత్సరాలుగా వైఎస్‌ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి వ్యక్తిగతంగా తమ కుటుంబానికి చేకూరిన లబ్ధిగురించి ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తుండంతో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, ఆయన తనయుడు లోకేష్‌లతో పాటు జనసేనాని అని చెప్పుకుంటున్న బాబు దత్తపుత్రుడు పవన్‌కళ్యాణ్ రాష్ట్రంపై పడ్డారని జగనన్నపై అనవసరపు ఆరోపణలు చేసుకుంటూ తిరుగుతున్నారని, వీరికి తోడుగా కొన్ని పత్రికలు, మీడియా ప్రభుత్వంపై అబద్దపు రాతలు వ్రాసుకుంటూ ప్రచారం చేస్తున్నాయని ఆయన అన్నారు. రాష్ట్రం కొత్తగా ఏర్పడిన తరుణంలో 2014లో వచ్చిన ఎన్నికల్లో ఎన్నో వాగ్దానాలు చేసి ప్రజలను నమ్మించారని, అధికారంలోకి వచ్చిన తరువాత తెలుగుదేశం పార్టి నాయకులు తాము చేసిన వాగ్దానాలను విస్మరించి రాష్ట్రాన్ని దోచుకున్నారని ఆయన విమర్శించారు. అందుకే వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టిని భారీమెజార్టీతో గెలిపించారన్నారు. రాష్ట్రంలో సుదూర పాదయాత్ర చేసిన జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు చేసిన వాగ్దానాలు అయన అధికారంలోకి వచ్చిన 6నెలల్లోనే 90శాతం అమలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో యంపిపి దొంత కిరణ్‌గౌడ్, జడ్పిటీసీ చేదూరి విజయభాస్కర్,వ వార్కెట్‌యార్డ్ మాజి చైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, సయ్యద్ సాభిర్‌బాష, వైకాపా నాయకులు రామిరెడ్డి, భవనం వెంకటరెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట మెడికల్ దుకాణాల్లో డ్రగ్ విజిలెన్స్ మెరుపుదాడులు



**జగ్గయ్యపేట, జూన్ 22, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో మెడికల్ దుకాణాలపై డ్రగ్ విజిలెన్స్ అధికారులు మెరుపుదాడులు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా మెడికల్ దుకాణాల్లో ఔషధాల అమ్మకాలు జరుగుతున్నాయని ప్రభాకర్ అనే వ్యక్తి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయటంతో కలెక్టర్ ఆదేశాలతో జగ్గయ్యపేట, విజయవాడ, గుడివాడల నుండి డ్రగ్ విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్లు సాంబశివరావు, బాలు, సురేష్‌కుమార్ మూడు బృందాలుగా గురువారం తనిఖీలు నిర్వహించారు. మొత్తం ఎనిమిది దుకాణాల్లో అమ్మకాలు, ఔషధాలు పరిశీలించారు. ఫార్మసిస్ట్ లేకుండా మందుల అమ్మకాలు, సేల్ బిల్స్ పాటించటం లేదని గుర్తించామని, ముగ్గురు ఇన్‌స్పెక్టర్లు తమ తనిఖీలో నమోదు చేసిన అంశాలపై ఒక నివేదిక రూపొందించి జిల్లా కలెక్టర్‌కు అందజేయనున్నట్లు తెలిపారు.

# ధర్మరాజుల స్వామి తిరునాళ్ల ఏర్పాట్లు పరిశీలించిన ఆర్‌డిఓ - నేటి నుంచి ప్రధాన ఉత్సవాలు

**శ్రీకాళహస్తి,జూన్ 22 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఉత్సవాలు శుక్రవారం అంకురార్పణ,ధ్వజారోహణంతో ప్రారంభం కానున్నాయి. ఈ నేపధ్యంలో గురువారం శ్రీకాళహస్తి ఆర్‌డిఓ రామారావు ఏర్పాట్లును పరిశీలించారు. ఇక్కడి ఉత్సవాలు పూర్తిగా బయటి భక్తులతో ముడిపడి ఉంది. చివరి నాలుగు రోజులు ఉత్సవాలకు వేలాది మంది చుట్టుపక్కల గ్రామాల నుంచి తరలి వస్తారు. ఈ ఉత్సవాలను ఇక్కడ ధర్మరాజుల స్వామి తిరునాళ్ళుగా అభివర్ణిస్తారు. ఇక్కడి ఏర్పాట్లను ఆర్‌డిఓ స్వయంగా పరిశీలించారు. ధర్మరాజుల స్వామి ఆలయం వద్ద శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న ఉత్సవాలకు సంబంధించి చైర్మెన్ అంజూరు తారక శ్రీని వాసులు ఆర్‌డిఓకు వివ రించారు.



ధర్మరాజుల స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాట్లును పరిశీలిస్తున్న ఆర్‌డిఓ కెయస్‌రామారావు, వివరిస్తున్న చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు

అనాది కాలం నుంచి ఇక్కడ నెల రోజుల పాటు భారత పఠనం నిర్వహించి చివరి 12రోజులు బ్రహ్మోత్సవాలుగా నిర్వహిం చటం ఆనవాయితిగా వస్తుం దన్నారు. శ్రీకాళ హస్తీశ్వ రాలయానికి అను బంధంగా ఉన్న ఈ ఆలయంలో శుక్రవారం ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుడతారన్నారు. ప్రతి రోజూ ఉదయం,సాయంత్రం సుమారు 5కిలో మీటర్లు గ్రామోత్సవం నిర్వహించటం ఆనవాయితి అని వివరించారు. ఈ సందర్భంగా ప్రతి ఏడాది వేలాది మంది అగ్నిగుండ ప్రవేశం చేస్తారని వారికి గతంలో దేవస్థానం ప్రవేశ రుసుము రూ.25 టిక్కెట్లు ఖరారు చేసి కంకణ ధారణ గావించే వారని అయితే ఈ సారి తమ పాలకమండలి ఈ సంప్రదాయానికి స్వస్తి చెప్పి రుసుం రద్దు చేసినట్లు వివ రించారు.గ్రామోత్సవంలో సమయ పాలనతో భక్తులు తిలకించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు చైర్మెన్ శ్రీనివాసులు ఆర్‌డిఓ రామారావుకు వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అను బంధంగా నిర్వహిస్తున్న ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా జరిగే ఉత్సవాలు వాటి ప్రాధాన్యతను, నిర్వహించే ప్రదేశాలను ఆర్‌డిఓ రామారావు పరిశీలించారు. ఇక్కడ నిర్వహిస్తున్న ఏర్పాట్లును చైర్మెన్ వివరించారు. ఆలయం గర్భాలయం ఎదురుగా ధ్వజస్థంభం అక్కడ ధ్వజారోహణం తరువాత పాండవుల దర్శనం, ఆలయం ఈశాన్యమూల హోమగుండం, తరువాత అగ్నిగుండ వేదిక, పక్కనే పొంగళ్ళు నిర్వహించుకొనుటకు ఏర్పాట్లు, అలాగే దుర్యోధన దుశ్శాసన వధ, అగ్నిగుండ ప్రవేశం జరిపే ప్రదేశం క్యాలైన్లు, అర్జున తపస్సు మైదానం అక్కడ ఏర్పాట్లు ప్రణాళికలను ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆర్‌డిఓకు వివరించారు. వేలాది మంది హాజరయ్యే సమయంలో భక్తుల భద్రత గురించి ఆర్‌డిఓ వాకబు చేసారు.

# స్వర్ణ చరిత్ర లిఖిస్తున్న లలితా జ్యుయెలరి

## - నెల్లూరులో 50వ షోరూం మైలురాయిని తాకుతున్న కిరణ్ సామ్రాజ్యం
## - ఒకేరోజు నెల్లూరు, సూళ్లూరుపేట, గూడూరులో మూడు షోరూంలు ప్రారంభం

**విశాఖపట్నం, జూన్ 22, ప్రభాతవార్త** ఈ ప్రయాణం ఎంతో మహత్తరమైనది. 15 ఏళ్లలో పట్టుదలతో మొదలైన నా బంగారుబాట...ఎన్నెన్నో అనుభవాలను, పాఠాలను నేర్పుతూ ఈరోజు 50వ షోరూం అనే గొప్ప మైలురాయికి చేర్చింది. ఈ ప్రయాణంలో అడుగడుగునా నన్ను ప్రోత్సహిస్తూ ఈ స్థాయికి చేరి ్చన నా విలువైన కస్టమర్లకు మనసారా కృతజ్ఞతలు తెలియ చేసుకుంటున్నానని డాక్టర్ ఎం.కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. 39 సంవత్సరాలకు పైగా సేవలందిస్తూ దక్షిణ భారత దేశంలో అగ్రగామిగా గుర్తింపు తెచ్చుకున్న లలితా జ్యువెల్లరి ఇప్పుడు ఎంతో ప్రతిష్టాత్మకమైన 50వ షోరూంను నెల్లూరులో ప్రారంభిస్తుంది. ఒకేరోజు నెల్లూరు, సూళ్ళురుపేట, గూడూరులో ఒకేసారి మూడు షోరూంలను ఈనెల 24న ప్రారంభిస్తుండడం విశేషం.ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో పలు ప్రాంతాల్లో విశేష ఆదరణను పొందింది. అలాగే ఒకనెల ఇన్‌స్టాల్‌మెంట్‌లో 50 శాతం బోనస్ కలదు. లలితా జ్యువెల్లరి .అని ్న ప్రాంతాల వారికి తక్కువ తరుగు, తక్కువ ధరలో నగలు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో, విని యోగదారుల ఆశీస్సులతో ముందుకెళ్తోంది. వైజాగ్, విజయవాడ, తిరుపతి రాజమహేంద్రవరం భీమవరం, కాకినాడ, చిత్తూరు గుంటూరు, శ్రీకాకుళం, గోపాలపట్నం, గాజువాక, విజయనగరం, అనకాపల్లి, అనంతపురం, ఒంగోలు, నరసారావుపేట, నిజామాబద్, హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి, సోమాజిగూడ, దిల్‌షుఖ్‌నగర్ చందానగర్ షోరూంలకు ప్రజల నుంచి దక్కిన విశేష ఆదరణ మోఘమైనది. అందువల్లే ఇప్పుడు గూడురు, సూళ్ళురుపేటతోపాటు నేను పెరిగిన నెల్లూరులో 50వ షోరూంను ప్రారంభిస్తుండడం ఎంతో ఆనందంగా ఉంది. నెల్లూరుషోరూంన నా కుమార్తెలు భక్తికిరన్, భవ్యకిరణ్‌లచే ప్రారంభించుకుంటున్నాను. మీ ఆశీస్సులు ఎప్పటికీ నాపై ఇలాగే ఉండాలని కోరుకుంటూ ఆహ్వానం పలుకుతున్నా అని చెబుతున్నారు చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎం.కిరణ్‌కుమార్. లలితా జ్యువెల్లరి అందిస్తోంది సరికొత్త..ధన వందనం' వినియోగదారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, వారు కష్టపడి సంపాదించిన డబ్బు మరింత ఆదా అవ్వాలనే ఉద్దేశ్యంతో ఈ సరికొత్త నగల కొనుగోలు పథకాన్ని ప్రారంభించాం. ఇందులో విశేషం ఏంటంటే మీరు నెలనెలా కట్టే బంగారంను ఆదా చేసుకోవచ్చు. డబ్బును ఆదా చేసుకోవచ్చు. కస్టమర్లు వెయ్యి నుంచి వివిధ వాయిదాలలో ఈ పథకంలో చేరి లబ్ధిపొందవచ్చు. అధ్భుతమైన అవకాశంలలితా జ్యువెల్లరి కొత్తషోరూంలలో మార్కెట్‌కంటే తక్కువ తరుగులో బంగారు నగలను అందచేస్తాం. ఇలాంటి అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుని డబ్బును ఆదా చేయాలని కోరుతున్నాం. కస్టమర్ల కోసం...న్యాయమైన విక్రయాలు, విస్తృతమైన నగల కలెక్షన్లతోపాటు కస్టమర్లకు అవగాహన కల్పించి వారిలో సాధికారతను నింపాలని భావిస్తున్నాము. నాకు షో బిజినెస్‌పై ఆసక్తిలేదు...కాని కొనుగోలుదారులతో నేరుగా కనెక్ట్ అవ్వాలని అనుకుంటున్నా. అందుకే నా ప్రకటనలన్నీ కస్టమర్లకు మరింత అవగాహన కల్పించే విధంగానే ఉంటుంది. సాధారణంగా నగల విక్రయరంగంలో పారదర్శకత,ఫెయిర్‌నెస్ ఉండదు. కానీ వాటిని మార్చాలని భావిస్తున్నా అని చెబుతున్నారు చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎం.కిరణ్‌కుమార్. చైర్మన్ మార్గ నిర్దేశంతో నేను పేద కుటుంబంలో జన్మించా.. సాధారణ వ్యక్తికి సరైన ధరలో నగలు కొనడమనేది ఓ పెద్ద ఛాలెంజ్. నగల రంగంలో ఉచితాలు, బహుమతులు, డిస్కౌంట్లు పేరుతో కస్టమర్లను కన్‌ఫ్యూజ్ చేస్తుంటారు. ప్రజలు కష్టపడి సంపాదించిన డబ్బు విలువ నాకు బాగా తెలుసు. అందుకే కస్టమర్లకు నేను అవగాహన కల్పిస్తుంటాను. ఇన్ని చాలెంజ్‌లు ఎదుర్కొని వచ్చిన నేను పెరిగిన నెల్లూరులో 50వ షోరూం






గూడూరు



నెల్లూరు



సూళ్లూరుపేట

# ప్రముఖ తాత్వికులు గెంటేల వెంకటరమణకు మాతృ వియోగం

**జగ్గయ్యపేట, జూన్ 22, ప్రభాతవార్త :** డాక్టర్ అబ్దుల్‌కలాం అంతర్జాతీయ పురస్కార గ్రహీత, ప్రముఖ తాత్వికులు, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అసంఖ్యాక ఆధ్యాత్మికవాదులకు సుపరిచితులు గెంటేల వెంకటరమణ మాతృమూర్తి స్వరాజ్యలక్ష్మి (85) కన్నుమూశారు (శివైక్యం చెందారు). ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని బలుసుపాడు గ్రామంలో వెంకటరమణ స్వగృహంలో ఆమె కేవలం రెండు నిముషాల్లోనే అనాయాస మరణం పొందారు. స్వాత ంత్రోద్యమ కాలంలో బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా భరతజాతి దాశ్య విముక్తికోసం పోరాడుతున్న నేపథ్యంలో 1938లో స్వరాజ్యలక్ష్మి జన్మించారు. తలిదండ్రులు స్వాతంత్రోద్యమ పోరాటానికి ఊపిరులూదుతున్న సమయంలో జన్మించినందుకు ఉద్యమ గుర్తుగా స్వరాజ్యలక్ష్మి అని నామకరణ చేశారు. ప్రతి ఒక్కరికి సాయపడటం, ఎంత మంది ఏ వేళలో ఇంటికి వచ్చినా ఏమాత్రం విసుగు, విరామం లేకుండా వారి క్షుద్బాధను తీర్చుతూ అన్నపూర్ణ మాతగా ప్రజల నీరాజనాలను ఆమె అందుకున్నారు. టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్, శ్రీరాం సోదరులు సాయిప్రసాదు, ధనుంజయ, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, వైఎస్‌ఆర్‌సిపి యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాద్ స్వరాజ్యలక్ష్మి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను, మాజీ మంత్రి-విజయవాడ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్ స్థానికంగా లేకపోవటంతో వారు ఫోన్‌లో స్వరాజ్యలక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సంతాపం-సానుభూతి తెలిపారు.



# బాహ్యసౌందర్యానికి ఇచ్చిన ప్రాముఖ్యత అంతః కరణములకు ఇవ్వడం లేదు

## - వేదవిశ్వవిద్యాలయం సదస్సులో ఆచార్య రాణిసదాశివమూర్తి

**తిరుమల,జూన్ 22ప్రభాతవార్తప్రతినిధి:** మానవులు బాహ్యసౌందర్యానికి ఇచ్చిన ప్రాముఖ్యత అంత:కరణములకు ఇవ్వడంలేదని, మనస్సు,వాక్కు ,కాయములనేవి త్రికరణములని ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణీసదాశివమూర్తి తెలిపారు. త్రికరణాలను శాంతంగా ఉంచడం ద్వారా మనిషి ప్రశాంతమైన, ఆరోగ్య కరమైన జీవితాన్ని పొందు తాడని అన్నారు. మనస్సు కోసం యోగ విద్యను, ఆరోగ్యం కోసం ఆయుర్వేద విద్యను వాక్కుకొరకు వ్యాకరణ విద్యను చెప్పారన్నారు. ఆయుర్వేద విజ్ఞానమే మానవుని ఆరోగ్యానికి సోపానం అని పలువురు వక్తలు పేర్కొన్నారు. గురువారం తిరుపతిలోని ఎస్వీవేదవిశ్వవిద్యాలయంలో నెలరోజులపాటు ఆయుర్వేదంలో చెప్పిన "స్వస్థ వృత్తము"అంశంపై ఆరోగ్యసదస్సు జరిగింది. ఈ సదస్సులో తొలిరోజు ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణీసదాశివమూర్తి ,ఎస్వీఆయుర్వేద వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మురలీకృష్ణ, రిజిస్ట్రార్ డాక్టర్ ఏవి రాధేశ్యామ్, కోఆర్డినేటర్ డాక్టర్ చిరంజీవి, వేదవిభాగ డీన్ డాక్టర్ ఫణియాజులు, పిఆర్వ డాక్టర్ టి.బ్రహ్మాచార్యులు పాల్గొన్నారు. మానవుని శరీరంలోని ప్రతి అవయవము చాలా విలువైనదని, వాటిని కాపాడుకోవడానికి మానవుడి కర్తవ్యం ,ధర్మసాధనకు శరీరమే మొదటిసాధన,ఆయుర్వేదంలో ఏడురకాల శరీరముల స్థితి గురించి చెప్పారన్నారు. శాస్త్రబద్ధమైన జీవనవిధానాన్ని ఆచరించే వారు ఎటువంటిరుగ్మతలు ఉండదన్నారు.




# బూత్ కమిటీలను బలోపేతం చేయడానికి బిజెపి విస్తృత స్థాయిలో కమిటీలు ఏర్పాటు: కేంద్రమంత్రి చౌహాన్

**పత్తికొండ,జూన్ 22,ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా బూత్ కమిటీలను బలోపేతం చేయ డానికి బిజెపి పార్టీ విస్తృత స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తుందని బిజెపి కేంద్రమంతి చౌహాన్ జి అన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక సాయిబాబా దేవాలయం నందు బూత్ స్థాయి కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా కేంద్రమంత్రి చౌహాన్ జి హాజరై బూత్ లెవెల్ కమిటీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సాను భూతి పరులు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు,ప్రతి హిందూ మతంకు సంబంధించిన వర్గాలందరు కలిసి పార్టీని బలోపేతం చేసేందుకు నరేంద్ర మోడీ నాయకత్వం బల పరి చేందుకు ఈ కమిటీలను నిర్ణయించడం జరి గిందన్నారు. కార్యక్రమంలో జాతీయ నాయకుడు డాక్టర్ పార్థ సారథి, జిల్లా అధ్యక్షుల రామస్వామిలు పాల్గొన్నారు.

# సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రాకు ఘన సత్కారం

## - పాల్గొన్న గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్,సీఎం జగన్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శేషసాయి



జస్టిస్ ప్రశాంత్‌కుమార్‌ను సత్కరిస్తున్న సిఎం జగన్

**విజయవాడ.జూన్22, ప్రభాతవార్తప్రతినిధి:** భారత అత్యున్నత స్థాయి న్యాయస్థానం( సుప్రీం కోర్టు ) న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రాను ఏపీ ప్రభుత్వం ఘనంగా సత్కరించింది.ఇటీవలి వరకు ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించిన ప్రశాంత్‌కుమార్ పదోన్నతిపై సుప్రీం కోర్టుకు న్యాయమూర్తిగా వెళ్ళారు.ఇప్పటికే సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు.ఆయనను ఇటీవల ఢిల్లీ వెళ్ళిన సందర్భంలో ఏపీ ప్రభుత్వం తరపున ఘనంగా సత్కరించేందుకు సీఎం జగన్ ఆహ్వానించారు.ఈ క్రమంలో ప్రభుత్వం ఆయన స్థానికగా ఒక సమావేశ ప్రాంగణంలో ఘన సత్కారం,విందు ఏర్పాటు చేసింది.ఈ కార్యక్రమానికి సతీసమేతంగా హాజరైన జస్టిస్ ప్రశాంత్‌కుమార్‌కు సీఎం జగన్ ఘనం స్వాగతం పలికారు.అంతకు ముందు హైకోర్టు తాత్కలిక ప్రధాన న్యాయమూర్తి ఆకుల వెంకట శేషసాయిని ముఖ్యమంత్రి జగన్ సాదారంగా ఆహ్వానించారు.ఆ వెనువెంటనే వచ్చిన గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నశీర్‌ను సీఎం జగన్ సా ్వగతం పలికారు.తదుపరి గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నశీర్,సీఎం జగన్ జస్టిస్ ప్రశాంత కుమార్ సమావేశ ప్రాంగణంలోని వేదికపై తీసుకుని వచ్చారు.హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరిస్తున్న ఆకుల వెంకటశేషసాయిలు జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రాను సన్మానించారు.సీఎం జగన్ జస్టిస్ ప్రశాంత కుమార్‌ను దుశ్శాలువాతో,పుష్పగుచ్ఛంతో సత్కరించారు.ఆయన ఏపీ ప్రభుత్వం తరపున భారీ శ్రీవెంకటేశ్వరుని ప్రతిమను అందజేసారు.అనుసరణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి,డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి,మంత్రులు ధర్మాన ప్రసాదరావు,తానేటి వనిత,ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి,ఎంఎల్‌ఏలు మల్లాది విష్ణు,వెల్లంపల్లి శ్రీనివాసరావు,విజయవాడ నగర మేయర్ రాయన భాగలక్ష్మిలతో పాటు వరుసగా హైకోర్టు న్యాయమూర్తులు,ఉన్నతాధికారులు ఇతర ప్రముఖులు జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రాను సత్కరించారు.

# సిఎం జగన్‌కు ఓటమి భయం పట్టుకుంది

## టిడిపి మాజీమంత్రి పొలిట్‌బ్యూరో సభ్యుడు కళా వెంకట్రావు

**అయ్యన్నపాత్రుడు పాయకరావుపేట, జూన్ 22 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి టిడిపి చేతిలో గ్యారెంటీగా ఓడిపోతామన్న భయంపట్టుకుందని రాష్ట్రపోలిట్ బ్యూరోసభ్యులు కళావెంకట్రావు ఆరోపించారు. భవిష్యత్‌కి గ్యారెంటీ బస్సుయాత్రను పాయకరావుపేట నుంచి ప్రారంభించేందుకు వచ్చిన ఆయన టిడిపి ఏర్పాటుచేసేసిన సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల చంద్రబాబునాయుడుకు యువనాయకుడు లోకేష్‌కు వస్తున్న ప్రజాదరణ చూసి జగన్ గుండెల్లో దడపట్టుకుందని అన్నారు. పాయకరావుపేటలో వచ్చిన జనాన్ని చూసి తాడేపల్లిలో జగన్ గుండెకొట్టుకుంటుందని అన్నారు. యువనాయకుడు లోకేష్ పాదయాత్రలో ఎమ్మెల్యేలు చేస్తున్న తప్పులు ఒక్కొక్కటిగా చెప్పి వైసిపి ఎమ్మెల్యేలను ఉతికిపారేస్తున్నారని విమర్శించారు. టిడిపి బస్సుయాత్రతో వైసిపి బంగాళాఖాతంలో కలిసిపోవడం ఖాయం అన్నారు. ఎన్నికల్లో సన్నబియ్యం ఇస్తానని చెప్పి ముసలివాళ్ళని మోసం చేసి ఓట్లు వేసుకున్న జగన్మోహన్‌రెడ్డికి ఈసారి అవ్వలు జగన్ చేసిన మోసాన్ని గుర్తించి తిట్టుకుంటున్నారన్నారు.న్ని జగన్ జలగలాపట్టి పీడిస్తున్నాడని ఆజలగను విడిపించుకోవడం కాస్త కష్టమే అయినా ప్రజలు ఆజలగని విడిపించుకోవడానికి సిద్దంగా ఉన్నారన్నారు. ఖాకీటోపీల్లో మార్పు వచ్చిందని గతనాలుగేళ్ళు తమ ఇష్టం వచ్చినట్లు వ్యవహరించిన ఖాకీలు ఈరోజు న్యాయం, అన్యాయాలు గుర్తించి కాస్తనిదానంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత కొత్తపరిశ్రమలు రాకపోగా ఉన్న పరిశ్రమలు ఊడిపోయాయని యువతకు ఉద్యోగ అవకాశాలు లేకుండా పోయాయని విమర్శించారు. చంద్రబాబునాయుడు గౌరవంగా అసెంబ్లీకి పంపించేదిశగా తెలుగుదేశం పార్టీ అడుగులు వేయాలని పిలుపుఇచ్చారు. మాజీమంత్రి అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ పోలీసులకు చెందాల్సిన డబ్బుకూడా కొట్టేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అంటూ విమర్శించారు.

# 2024 ఎన్నికల్లో టిడిపిదే అధికారం: నారా లోకేష్

**వెంకటగిరి, జూన్ 22, ప్రభాతవార్త:** 2024 సంవత్సరంలో జరగబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలిపారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర గురువారం వెంకటగిరి పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు తమ వంతు గుణపాఠం చెబుతారని తెలిపారు. రాష్ట్రంలో అన్ని సంస్థలను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వం అవినీతి తప్ప అభివృద్ధి లేదన్నారు. చేనేత పరిశ్రమకు పూర్వ వైభవం తీసుకువస్తానని తెలిపారు. బాబాయ్ హత్య కేసులో నిందితులను కాపాడేందుకు కేంద్రం చెప్పిన విధంగా సీఎం వ్యవహరిస్తున్నట్లు ఆరోపించారు. కేంద్రం చేనేతపై జీఎస్టీ విధించడం దారుణమన్నారు. రాష్ట్రంలో రాజధాని లేకుండా చేశారని తెలిపారు. ప్రజలందరూ వైసీపీకి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. యువగళం పాదయాత్ర ప్రజా శ్రేయస్సు కోసమేనన్నారు. అడుగడుగునా పట్టణం, గ్రామాల్లో ఆయనకు హారతులు పట్టి పూలమాలలు వేసి స్వాగతం పలికారు.

# రూ 925 కోట్లతో పరిశ్రమలకు శుంకుస్థాపన

## ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహాన్‌రెడ్డి

**వెంకటాచలం(నెల్లూరు) జూన్ 22 ప్రభాతవార్త:** రాష్ట్ర పారిశ్రామిక అబివృద్ధిగా శరవేగంగా అభివృద్ధి చెందుతుందని స్థానిక యువతకు 75 శాతం ఉద్యోగాలు కచ్చితంగా ఇవ్వాలని చట్టం ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలంలోని సర్వేపల్లి గ్రామంలో రూ 925 కోట్లతో నిర్మిస్తున్న రెండు పరిశ్రమలు క్రిబ్కో బయో ఇథనాల్ ప్లాంట్, 610 కోట్లతో విశ్వ సముద్రబయో ఇథనాల్ ప్లాంటకు రూ 315 కోట్లుతో తాడేపల్లి తన క్యాంపు కార్యాలయం నుండి వర్చువల్‌గా సిఎం శుంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ హరినారాయణన్, ఎమ్మెల్సీలు బల్లి కళ్యాణ చక్రవర్తి, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లడుతూ ఈ రెండు ప్లాంట్లు నిర్మాణాలు వలన స్దానిక యువతకు 1050 మందికి ఉపాధి అవకాశాలు కల్గుతాయన్నారు. ఈ ప్రాంతం మరింతగా అభివృద్ది చెందేందుకు వీలుకలుగుతుందని తెలిపారు.ఈ ప్లాంటు నిర్మాణం కోసం జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ద తీసుకోవడం జరిగిందన్నారు.భూములు ఇచ్చిన రైతాంగానికి న్యాయం జరిగేలా నష్ట పరిహారం అందజేయటం జరిగిందన్నారు.జెన్ కో యానిట్ నిర్మాణాలకు భూములు ఇచ్చిన రైతు కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు.3వ యానిట్ సంబదించిన భూములు ఇచ్చిన 200 యువత ఉద్యోగాలు కల్పించామన్నారు.ఈప్రాంతములో పరిశ్రమలు మనది అనే భావనతో ప్రతి ఒక్కరు సమన్వయంతో పని చేసి కంపెనీ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## కాటుక కన్ను దాటుతోంటే..



◗ కడిగిన ముఖానికి మాయిశ్చరైజర్ రాసేప్పుడు కళ్ల కింది ప్రాంతాన్ని వదిలేయండి. తర్వాత ఒక టిష్యూతో కళ్ల చుట్టూ నూనెలు లేకుండా అద్దాలి. ఇయర్ బడ్ లేదా దూదితో కాటుక రాసే ప్రాంతాన్ని నెమ్మదిగా తుడిచి, అప్పుడు కాటుక రాస్తే సరి.

◗ స్మడ్జ్ ఫ్రీ రకాలు మార్కెట్‌లో బోలెడు. అవీ పని చేయడం లేదని వాపోయే అమ్మాయిలే ఎక్కువ. కనుక కింది భాగంలో కాంపాక్ట్ పౌడర్‌ని అద్దాక కాటుక రాసి చూడండి. ఫలితం ఉంటుంది.

◗ కాటుక అద్దే ముందు ప్రైమర్‌ను కళ్ల చుట్టూ రాయండి. కాటుక కరిగే సమస్య చాలావరకూ ఆగిపోతుంది.

◗ కాటుక ఎక్కువగా కనుమూలల్లోనే కరుగుతుంది. కాబట్టి, మూలల్లో పలుచగా.. మధ్యలో మందంగా ఉండేలా రాయండి. లుక్ బాగుంటుంది, కళ్ల నిండా అవుతుందన్న సమస్య

## మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా..



మంత్రగత్తెవంటూ.. అవమానించి అమానుషంగా దాడికి పాల్పడితే ప్రాణాలకు తెగించి మైళ్లదూరం పరుగెత్తారామె. అప్పుడామె పేరు చుట్నీ మహతో, రెండు దశాబ్దాల తర్వాత అదే ఊరి జనంతో చుట్నీ దేవిగా ప్రశంసలందుకుంటున్నారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడి పద్మశ్రీ పుస్కారాన్నీ అందుకున్నారు.

చుట్నీ పుట్టింది పేదకుటుంబంలో. ఝార్ఖండ్‌లోని భోలాది గ్రామానికి చెందిన ఈమెకి అక్కడ చాలామంది వల్లేనే బాల్య వివాహమైంది. రెండు పదుల్లోపే ముగ్గురు పిల్లలు పుట్టారు. ఆ గ్రామంలో మంత్రవిద్యలు, మూఢనమ్మకాలూ ఎక్కువ. బంధువులమ్మాయి అనారోగ్యానికి చుట్నీ మంత్రాలే కారణమంటూ ఆరోపించారంతా. భూతవైద్యుడు ధృవీకరిస్తే చుట్నీని నిలదీశారు. తనకే పాపం తెలీదన్నా. ఎవరూ నమ్మలేదు. రూ.500 అపరాధం చెల్లించమన్నారు గ్రామ పెద్దలు.

**ఒంటరిగా...** ఊరంతా అవమానిస్తుంటే చేయూతనివ్వాల్సిన భర్త, అత్తమామలు చుట్నీని దూరం పెట్టారు. మరుసటి రోజు కూడా ఆ అమ్మాయి ఆరోగ్యం కుదుట పడకపోవడంతో.. ఆ రాత్రి గ్రామస్తులు మూకుమ్మడిగా చుట్నీని ఇంట్లోంచి బయటకు లాగారు. 'నాపై దాడి చేశారు. తూలనాడారు. చంపడానికీ ప్రయత్నించారు. ఒంటరిని చేసి దాడి చేయడంతో ఒళ్లంతా గాయాలయ్యాయి. ఆ రాత్రిని జీవితంలో మరవలేను. అక్కడే ఉంటే చంపేస్తారని అర్థమైంది. అడుగేయడానికి శక్తి లేకపోయినా పిల్లలను బతికించుకోవడం కోసం పరుగు ప్రారంభించా. ముగ్గురు పిల్లలతో మైళ్ల దూరం ప్రయాణించా' అంటుందామె.

**నీడ కోసం.....** ఊరి నుంచి బయట కొచ్చిన చుట్నీ ప్రాణాలు అరచేతపెట్టుకొని నదిని దాటింది. మొదట బంధువులింటికి వెళ్లాను. వాళ్ల నీడనివ్వలేమన్నారు. అక్కడి నుంచి 35 కిలోమీటర్ల దూరంలోని పుట్టింకి వెళ్లాను. కానీ నావల్ల వారికి ప్రమాదం జరగకూడదనుకున్నా. అయితే చేతిలో పిల్లలతో ఎక్కడికెళ్లాలో తెలియక అక్కడే ఉండిపోయా. కొద్ది రోజులకే అమ్మ చనిపోయింది. దాంతో గ్రామశివారులో ఓ చెట్టు కింద చిన్న గుడిసె వేసుకుని పిల్లలతో ఉన్నా. కూలిపనులు చేసి పిల్లలను పోషించేదాన్ని. నెలలు గడిచాయి. నా సమస్యకు పరిష్కారం కోసం ఫ్రీ లీగల్ ఎయిడ్ కమిటీ' సభ్యులను కలిశా. అక్కడ మీడియా వల్ల బయటి ప్రపంచానికి నా గురించి తెలిసింది. నా జీవితాన్ని నేషనల్ జాగ్రఫిక్ ఛానెల్‌లో డాక్యుమెంటరీ చేశారు. సోషల్ అండ్ హ్యూమన్ అవేర్‌నెస్ ఎన్జీవో వాళ్లు వచ్చి నన్ను ప్రచారానికి తీసుకెళ్లడంతో బయటి ప్రపంచం తెలిసింది. మంత్రగత్తెల పేరుతో హత్యలకు గురవుతున్న, లేనిపోని ఆరోపణలతో ఊరి నుంచి వెలికి గురవుతున్న నాలాంటివారు చాలా మందే ఉన్నారని గుర్తించా. ఈ మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడాలనుకున్నా. సామాజిక మార్పు వచ్చినప్పుడే నాలాంటి వారు అందరిలా జీవించగలరని అర్థమైంది.



చట్టపరంగానూ పరిష్కరణకు ప్రయత్నించా. ఎన్జీవో సహకారంతో గ్రామాలన్నీ తిరిగి నాలాంటి వారిని గుర్తించి వారి వద్ద ఫిర్యాదులు తీసుకొనేదాన్ని. చట్టపరమైన రక్షణే కాకుండా వారికి స్వయం ఉపాధి శిక్షణ అందేలా కృషి చేశా. కౌన్సెలింగ్‌తో పాటు ఆశా పునరావాస కేంద్రాన్ని ప్రారంభించి నీడను కల్పించా. ఇప్పటివరకు 500 మందికి పైగా స్త్రీలకు రక్షణ కల్పించా. ఈ ప్రచారం ఇంకా కొనసాగుతూనే ఉంది అంటూ చెబుతున్న చుట్నీ మహతోను ఇప్పుడంతా చుట్నీ దేవి అని పిలుస్తున్నారు. తన సేవలకుగాను 2021లో పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్నారీమె. చుట్నీ. జీవితచరిత్రను బాలీవుడ్‌లో 'కాలా సచ్' (ది డార్క్ ట్రూత్) చిత్రంగా మలచారు. ❑

## వన్నె తెచ్చే వెదురు



పచ్చ దనాన్నీ, ప్రకృతినీ ఇష్టపడని వారుండరు. అందుకే నేమో! ఆధునికత తెచ్చిన సౌకర్యాలు ఎన్నున్నా పర్యావరణ హితమే తమ అభిమతం అంటున్నారు. ఈ తరం మగువలు. అలా ఒకప్పుడు వాడిన వెదురు తట్టలూ, బుట్టలకూ వంటింట్లో చోటిస్తున్నారు. తయారీదారులు కూడా వీరి మక్కువ చూసి ఎన్నెన్నో డిజైన్లలో వంట పాత్రల్నీ అందుబాటులోకి తెచ్చేశారు. వీటిల్లో కొన్ని మోమోలు వంటి స్టీమ్డ్ వంటకాలు తయారీకి ప్రత్యేకమైనవి అయితే, మరికొన్ని చపాతీలూ, రోటీలూ.. వంటి పదార్థాలను తాజాగా ఉంచడం కోసం చేసినవి ఇవి. మీకూ నచ్చాయా మరి. ❑

## కాలేజీలో అడుగుపెడుతుంటే..

పదోతరగతి దాటి పిల్లలు కాలేజీలో చేరే సమయం. వారు కొత్త ప్రపంచంలోకి అడుగుపెట్టే ముందు వారి సందేహాలు తీర్చి, భయాందోళనలను అమ్మా నాన్నలే దూరం చేయాలని చెబుతున్నారు నిపుణులు.

యుక్తవయసు పిల్లలకు కొత్త వాతావరణంలోకి వెళుతున్నప్పుడు అక్కడ ఎటువంటి వ్యక్తులుంటారో, చదువెలా కొనసాగుతుందోననే భయం ఉంటుంది. స్నేహితులు, తల్లిదండ్రులకు దూరంగా ఉండాలి. అప్పటివరకు అమ్మానాన్న చేయూత అలవాటై, ఇకపై తమకు తాము సొంతంగా అడుగులేయాలనే ఆలోచన వారిని ఒత్తిడికి గురిచేస్తుంది. ఓవైపు కాలేజీలో చేరుతున్నామనే ఉత్సాహం ఉన్నా, మరోవైపు భయాందోళనలు వారిని అయోమయానికి గురిచేస్తాయి. వీటి నుంచి పిల్లలను ముందుగా దూరం చేయగలగాలి. వారెళుతున్న కొత్తప్రాంతాన్ని అర్థంచేసుకోవడం నుంచి, అక్కడి వారిని అవగాహన చేసుకోవడమెలాగో పిల్లలకు చెప్పడానికి ప్రయత్నించాలి.

**చర్చించి..** స్కూల్ పిల్లలను అవసరమైతే భయపెట్టి చదువువైపు మళ్లించొచ్చు. కాలేజీ స్థాయిలో వారితో స్నేహపూర్వకంగా మాత్రమే మెలగాలంటున్నారు నిపుణులు. పెద్దవాళ్లం, మేము చెప్పిందే పిల్లలు వినాలనే తీరుతో ఉండటం సరైనది కాదంటున్నారు. అనునయంగా మాట్లాడి వారి ఆలోచనలు, లక్ష్యాలను తెలుసుకోవాలి. పిల్లలతో చర్చించి వారి మనసులో దాగున్న భయాందోళనలను బయటంకు తేగలగాలి. పిల్లల మనసును పంచుకొనే స్నేహితుల్లా మారాలి. అప్పుడే ఏ సమస్య వచ్చినా తల్లిదండ్రులు పరిష్కరిస్తారనే భరోసా పిల్లల్లో మొదలవుతుంది. ఏ సమస్యనైనా పరిష్కారం కోసం అమ్మా నాన్నతో పంచుకోవడానికి వెనుకాడరు. ఆ నమ్మకం వారిని ఒత్తిడికి లోనవ్వనివ్వదు.

**ఆర్థికపరంగా..** చిన్నప్పటి నుంచి పిల్లలకు డబ్బు విలువ తెలిసేలా పెంచాలి. అప్పుడే కాలేజీస్థాయిలో ఏయే అవసరాలకు ప్రాధాన్యత దేనికి ప్రాముఖ్యతనివ్వాలనే దానిపై అవగాహన ఉంటుంది. తమ చదువు వెనుక తల్లిదండ్రుల కష్టాన్ని తెలుసుకోగలుగుతారు. వారికి అడుగడుగునా పొంచి ఉండే సైబర్ రాక్షసుల గురించి అవగాహన కలిగించాలి. ఆ తర్వాత



భాషాభేదంతో తరగతిలో పాఠాలను అనుసరించలేక చదువులో వెనకబడతే కించపరచకూడదు. సమస్యను తెలుసుకొని పరిష్కరించడానికి ప్రయత్నించాలి. ప్రోత్సహించి ముందడుగు వేయించాలి. ఆ ధైర్యమే వారిలో ఆత్మ విశ్వాసాన్ని నింపి లక్ష్యాన్ని సాధించేలా చేస్తుంది. ❑

## ఇడ్లీ బజ్జీ

ఉదయం అల్పాహారంలో చాలామంది ఇడ్లీ తింటారు. సాయకాలంపూట స్నాక్స్‌లా బజ్జీల్లాంటివి ఇష్టపడుతుంటారు. అయితే ఈ రెండిటినీ కలిపి తింటే



ఎలా ఉంటుంది? ఇడ్లీ కూడా బజ్జీలు వేసుకోవచ్చు. ఒక్కోసారి ఇడ్లీ మిగిలిపోతుంటాయి. అలాంటి సమయంలో ఇలా ట్రై చేసి చూడండి.

**కావాల్సినవి :** ఇడ్లీలు-నాలుగు (నిలువుగా ముక్కలుగా కోసి పెట్టుకోవాలి), శనగపిండి-అయిదు చెంచాలు, బియ్యపిండి-రెండు చెంచాలు, ఉప్పు-తగినంత, కారం, జీలకర్ర పొడి, వాము-అరచెంచా చొప్పున, వంటసోడా చిటికెడు, నూనె-వేయించడానికి సరిపడా.

**తయారీ :** గిన్నెలో శనగపిండి, బియ్యపిండి, ఉప్పు, కారం, వాము, జీలకర్ర పొడి, వంటసోడా వేసి, తగినన్ని నీళ్లు పోసి బజ్జీ పిండిలా కలిపి పక్కన పెట్టుకోవాలి. స్టవ్ వెలిగించి కడాయి పెట్టి నూనె పోయాలి. ఇది వేడయ్యాక ఇడ్లీ ముక్కలను బజ్జీపిండిలో ముంచి కాగుతున్న నూనెలో వేసి బంగారు రంగు వచ్చేవరకు వేయించాలి. టేస్టీ ఇడ్లీ బజ్జీలు రెడీ. వీటిని టొమాటో సాస్‌తో తింటే చాలా బాగుంటాయి.

### చెలి చిట్కా



లోహంతో తయారైన టీ వడపోసే ఫిల్టర్ వాడుతున్నారా? ఒక్కోసారి దాని రంధ్రాలు పూడిపోతాయి. అలాంటప్పుడు దాని స్టావు మంట మీద కాసేపుంచి గట్టిగా విదిలిస్తే చాలు శుభ్రమైపోతుంది. ❑

## అభిప్రాయం నచ్చకపోతే !

భార్యాభర్తలు ఒక్కటే. అలాగని మాట, ఆలోచనలు ఒకేలా ఉండాలనేం లేదు. కానీ ఇద్దరి మధ్యా దూరం పెరగడానికి మాత్రం ఇవే చాలా సార్లు కారణమవుతాయి. కాబట్టి ..



◗ అవతలి వ్యక్తి చెప్పింది నచ్చకపోతే తిరస్కరించడంలో తప్పు లేదు. కానీ వాదులాడుకోవద్దు. అలాగని నచ్చకపోయినా నటిస్తూ వస్తే అదీ ఒత్తిడి పెంచి, అవతలి వ్యక్తిపై వ్యతిరేకతకు దారి తీయొచ్చు. కాబట్టి, మధ్యే మార్గాలను ఆలోచించండి.

◗ బంధం అనేది ఆట కాదు. కాబట్టి, వాదనల్లో గెలవడానికి ప్రయత్నించకండి. అవతలి వ్యక్తి ఏదో అన్నారని మీరూ నాలుగు మాటలు అనేస్తే అహం శాంతిస్తుంది. కానీ అది మనం ప్రేమించే వ్యక్తిని దూరం చేయొచ్చు. కాబట్టి, మీ దృష్టి ఎప్పుడూ సమస్యను సామరస్యంగా పరిష్కరించడంపైనే ఉండాలి.

◗ కోపం ఎంత చెడ్డది? మనసు, మెదడు రెంటిపైనా అధిపత్యం చెలాయిస్తుంది. మాట జారనివ్వగలదు. పర్యవసానం.. ఎదుటి వ్యక్తి మనసుకి గాయం. కోపం వచ్చిందనుకోండి. వెంటనే ప్రశ్నించక ముందు మిమ్మల్ని మీరు శాంత పరచుకోండి. కోపమంతా తగ్గిందన్నాకే ఈ విషయంపై మాట్లాడండి.

◗ ఏదైనా నచ్చకపోవడానికి కొన్నిసార్లు గతమూ కారణమవొచ్చు. ఒక విషయంపై అవతలి వ్యక్తి సంయమనం కోల్పోతున్నారంటే దాన్ని పదేపదే చర్చించకపోవడమే మేలు. తర్వాత నెమ్మదిగా విష యాన్ని తెలుసుకోండి. అవసరమైతే దాన్నుంచి వాళ్లని బయటపడేయగల మార్గాన్ని అన్వేషించండి. ❑

## శ్రీలక్ష్మి దేవి కటాక్షం

లక్ష్మీదేవి క్షీర సాగరంలో జనియించిన పుత్రిక కోరిన వరాలు ఇచ్చే కల్పవల్లి అష్ట ఐశ్వర్యములు ప్రసాదించే అపురూప సౌందర్యలహరి శ్రీ లక్ష్మీదేవి. లక్ష్మీదేవి కరుణా కటాక్షాలు ఉంటే చాలు. మనిషికి సకల సౌభాగ్యములు సిద్ధించగలవు. శ్రీ లక్ష్మీదేవిని భక్తి శ్రద్ధలతో కొలిచిన వారికి, అష్టఐశ్వర్యాలు సంప్రాప్తిస్తాయి. కోట్లానుకోట్ల భక్తులకు కొంగుబంగారం. శ్రీ లక్ష్మీదేవి, పరమ నిష్టతో ఆదరిస్తే శ్రీలక్ష్మి ప్రసన్నం కాగలదు. సుఖ సంతోషాలతో తులతూగే వారింట నిత్యం లక్ష్మీదేవి నివసిస్తుంది. తొలి సంధ్య, మలిసంధ్య నిదురపోకుండా, వుంటూ శాంతి స్వభావంతో మాట్లాడేవారింట శ్రీలక్ష్మీదేవి నివసిస్తుంది. ఉదయం లేవగానే సూర్యోదయం కాక మునుపే వాకిట్లో ముగ్గు వేసి గడపకు పసుపు, కుంకుమ పెట్టి పరిశుభ్రత పాటించాలి. నెమ్మదిగా మాట్లాడే వారి ఇంట, సత్య ధర్మ పాటించే వారి ఇంట, ధనమును గౌరవించే వారికీ శ్రీ లక్ష్మీదేవి కరుణిస్తుంది కనుక అష్ట లక్ష్మి ప్రత్యేక పూజలు చేసి భక్తి శ్రద్ధలతో కొలిస్తే లక్ష్మి దేవి కరుణాకటాక్షంబు లభించగలవు. గోమాతను పూజించే వారింట, బంగారంలోను, లక్ష్మీదేవి నివసిస్తుంది. శుక్రవారం, మంగళవారం లక్ష్మీదేవికి అత్యంత ప్రీతికరం దసరా పండుగ దేవి నవరాత్రి సమయాలతో దుర్గా, లక్ష్మి, సరస్వతి దేవతలను ముగ్గురినీ రోజూ ఆరాధిస్తారు.



ఈ పండుగలలో లక్ష్మీదేవి ఆరాధన ప్రధాన ఆచారం అష్టలక్ష్మి దేవి ప్రతిరూపంలో ధనలక్ష్మి, ధాన్యలక్ష్మి, విద్యాలక్ష్మి, ధైర్యలక్ష్మి, విజయలక్ష్మి, సంతానలక్ష్మిలు కలవు. కొత్తగా శుభకార్యములలో శ్రీలక్ష్మీదేవిని పూజిస్తారు. ఆరాధిస్తారు. అదేవిధంగా అక్షయ తృతీయ పండుగనాడు సైతం శ్రీ లక్ష్మీదేవిని భక్తి శ్రద్ధలతో కొలుస్తారు. సత్య వంతుల యందు, తామర పువ్వులు, ఏనుగు దీపములు మంగళకరమైన వస్తువుల యందు, తెల్లని వస్తువులు, సువర్ణ ఆభరణములు యందు ప్రతి నిత్యం సంతోషం వెల్లి విరిసే ఇంట లక్ష్మీదేవి నివసిస్తుంది.

ఆధ్యాత్మికం

**ఎల్. ప్రఫుల్ల చంద్ర**

## ఎక్సర్‌సైజ్ తర్వాత ఏం తినాలి?

**ఆరోగ్యం కోసం వ్యాయామం తప్పనిసరి. మరి ఎక్సర్‌సైజ్ చేశాక తినొచ్చా లేదా? ఎంత సేపు ఆగాలి? ఇలా చాలా అనుమానాలుంటాయి. కొంతమంది డైటింగ్ అనీ కసరత్తుల తర్వాత తినరు. అది సమస్యను ఇంకా పెద్దది చేయగలదు కాబట్టి.**

◆ శరీరానికి గ్లైకోజన్ ఇంధనం లాంటిది. వ్యాయామం సమయంలో ఇది ఖర్చైపోతుంది. దీన్ని వృద్ధి చేసుకోవాలన్నా ఎముకల్లోని ప్రొటీన్‌ను పెంపొందించుకోవాలన్నా దేహానికి తగినన్ని పోషకాలు కావాలి. అది కూడా వ్యాయామం ముగిసిన 45 నిమిషాల్లోపే. అలా తినేటప్పుడు, కార్బోహైడ్రేట్లు, ఫ్యాట్ ఉండేలా చూసుకోవాలి.



◆ ప్రొటీన్ అమైనో ఆసిడ్‌లను అందించి, శరీరం పుంజుకునేలా చేస్తుంది. ఇందుకు కనీసం 20-40 గ్రా. ప్రొటీన్ అవసరం ఇది గుడ్లు, పెరుగు, చీజ్, చికెన్, ప్రొటీన్ బార్, ట్యూనా చేపల్లో పుష్కలంగా ఉంటుంది.

◆ కార్బోహైడ్రేట్లు కోల్పోయిన గ్లైకోజన్‌ను తిరిగి పొందేలా చేస్తాయి. ప్రొటీన్లతో పోలిస్తే ఇది మూడు రెట్లు అధికంగా అవసం. కనీసం 60-120 గ్రా. కావాలి. ఇవి పాలు, చిలగడదుంప, క్వినోవా, ఓట్స్ బంగాళా దుంప గోధుమ బ్రెడ్ వంట వాటల్లో ఎక్కువ.

◆ వ్యాయామం చేసేదే కొవ్వు తగ్గించుకోవడానికైతే మళ్లీ దాన్నే తినమంటారేంటి అనుకోకండి. జీవక్రియలకు కొవ్వు చాలా అవసరం. తక్కువ మోతాదులో అయినా తప్పక తీసుకోవాలి. శరీరానికి శక్తి అందించడంలో దీనికి ప్రధాన పాత్ర. మంచి కొవ్వును ఇచ్చే అవకాడో, నట్స్, గుమ్మడి, పొద్దు తిరిగుడు విత్తనాలను తీసుకుంట సరిపోతుంది.

◆ వ్యాయామంలో ఎలక్ట్రోలైట్‌లు చెమట రూపంలో బయటకు వెళ్లిపోతాయి. కాబట్టి, నీటినీ ఎక్కువగా తాగాలి. పండ్ల రసాలు, గ్లూకోజ్ నీళ్లు వంటివీ

# 'భోళాశంకర్' నుంచి మరో గిఫ్ట్ !

మెగాస్టార్ చిరంజీవి, స్టైలిష్ ఫిల్మ్ మేకర్ మెహర్‌రమేష్ కాంబినేషన్‌లో వస్తున్న మొదటిసినిమా భోళాశంకర్.. ఇటీవల బోళా మ్యూజిక్ మానియా మొదలైంది..సినిమాలో మొదటిపాట విడుదల చేయగా అద్భుతమైన స్పందన వచ్చింది. సినిమా నుంచి విడుదలచేసిన పోస్టర్లు అభిమానుల్లో, ఆడియెన్స్‌లో సినిమాపై హైప్ పెంచాయి.. ఇపుడు భోళాశంకర్ నుంచి మరో గిఫ్ట్ రెడీ



అయ్యింది.. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రామబ్రహ్మం సుంకర అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. .ఈచిత్రం టీజర్ జూన్ 24న విడుదల కానుంది.. ఈసందర్భంగా విడుదల చేసిన చిరంజీవి కొత్త స్టిల్ సూపర్‌గా ఉంది.. బ్లాక్ జీన్స్, బ్లాక్ టీ షర్ట్ పై చెక్ షర్ట్ వేసిన మెగాస్టార్ వాకింగ్ స్టైల్, ఆ లుక్‌లో ఇంటెన్సిటీ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించాయి.. మహతిస్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు. లిరికల్ వీడియోలో కొన్ని స్టెప్స్ చూపించినా, అవి వైరల్ అయ్యాయి. టీజర్ రిలీజ్ కోసం మెగాఫ్యాన్స్, ఆడియెన్స్ వెయిట్ చేస్తున్నారు. అనిల్ సుంకర ఏకెఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో తమన్నా హీరోయిన్‌గా నటిస్తోంది.కీర్తిసురేష్ చిరంజీవికి సిస్టర్‌గా కన్పించబోతోంది.. సుశాంత్ లవర్ బాయ్ తరహా పాత్రలో నటిస్తున్నారు. ఈచిత్రం ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

# విజయ్ 'లియో' ఫస్ట్ లుక్, లిరికల్ వీడియో

దళపతి విజయ్, లోకేష్ కనగరాజ్ క్రేజీ ప్రాజెక్టు లియో కోసం దేశవ్యాప్తంగా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. ఈసినిమా టైటిల్ పోస్టర్ పవర్‌ఫుల్ వీడియోలోవిజయ్ రగ్గడ్‌గా కన్పించారు. గురువారం విజయ్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. పోస్టర్‌లో విజయ్ ఎవరినో స్లెడ్జ్‌హామర్‌తో కొడుతున్నట్టు వైల్డ్ అండ్ ఇంటెన్స్ అవతార్‌లో కన్పించారు.



దెబ్బ పడిన తర్వాత రక్తం, పళ్లు గాలిలో ఎగరటం చూడవచ్చు.. విజయ్ పక్కన హైనాను గమనించవచ్చు.. మొత్తం మీద పోస్టర్ లియో యాక్షన్‌లో ఎక్కువగా ఉంటుందని సూచిస్తోంది. విజయ్ బర్త్‌డే సందర్భంగా టీం ఫస్ట్‌సింగిల్ 'నా రెడీ' లిరికల్ వీడియోను కూడ విడుదల చేశారు. ఫుల్ బీట్స్‌తో ఉన్న ఈ పాట ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్‌గామారింది.. 7స్క్రీన్‌స్టూడియోస్‌పై ఎస్‌ఎస్ లలిత్ కుమార్‌నిర్మిస్తున్నారు. జగదీష్ పళనిసామి సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రంలో భారీతారాగణం కన్పించనుంది.. విజయ్ సరసన త్రిష కృష్ణన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. సంజయ్ దత్, ప్రియా ఆనంద్, అర్జున్ ఫరా , గౌతమ్ మీనన్, మిస్కిన్, మన్సూర్ ఆలీఖాన్,మాథ్యూ థామస్, శాండీ మాస్టర్ తదితరులు నటిస్తున్నారు. అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు. ఈ ఏడాది అక్టోబర్ 19న ఈచిత్రం విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు.

# శివ కార్తికేయన్ 'మహావీరుడు' సెకండ్ సింగిల్



హీరో శివకార్తికేయన్, 'మండేలా' ఫేం మనోన్ అశ్విన్ దర్శకత్వంలో చేస్తున్న ఇంటెన్స్ యాక్షన్ ఎంటర్‌టైనర్ మహావీరుడు. శాంతి టాకీస్ పతాకంపై అరుణ్ విశ్వ నిర్మిస్తున్నారు.. స్టార్‌డైరెక్టర్ శంకర్ కూతురు ఆదితి శంకర్ ఈసినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది.. భరత్ శంకర్ సంగీతం అందిస్తున్నారు. తాజాగా రెండో సింగిల్ 'బంగారుపేటలోన..'ను విడుదల చేశారు. బంగారుపేటలోన పాట బ్యూటిఫుల్ కంపోజిషన్ తో ఇన్‌స్టెంట్‌గా కనెక్ట్ అవుతుంది. భరత్ ఈ పాటకు హై బీట్‌లను అందించి ఆదితిశంకర్‌తో కలిసి ఎనర్జిటిక్‌గా ఆలపించారు. ఈ పాటలో శివకార్తికేయన్, ఆదితి బ్యూటి ఫుల్ కెమిస్ట్రీనిపంచుకున్నారు. ప్రముఖ నిర్మాణ, పంపిణీ సంస్థ ఏషియన్ సినిమాస్ ఈచిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో గ్రాండ్‌గా రిలీజ్ చేయనుంది.. జూలై 14న ఈచిత్రంప్రేక్షకుల ముందుకు రాబోతోంది..

# 'నటరత్నాలు' పాటలు విడుదల

సుదర్శన్, రంగస్థలం మహేష్, అర్జున్ తేజ్ కీలకపాత్రలుగా నర్రా శివనాగు దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'నటరత్నాలు'.. ఇనయా సుల్తాన హీరోయిన్... మర్డర్ మిస్టరీ క్రైం థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈచిత్రానిన ఎవరెస్ట్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై డాక్టర్ దివ్య నిర్మిస్తున్నారు.. ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌నుహైదరాబాద్‌లఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా తెదేపా మాజీఎమ్మెల్యే సీనియర్‌నేత యరపతినేని శ్రీనివాసరావు ఆడియో సిడిలను ఆవిష్కరించారు. దివ్యవాణి, డాక్టర్ పద్మ,



చికోటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. యరపతినేని మాట్లాడుతూ, గతంలో నేనుకొన్ని ఆడియో వేడుకలకు వచ్చానని, కర్నూలులో జరిగిన ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు చిత్రం వేడుక జరిగినపుడు లక్షమందికి పైగా హాజరయ్యారని, కానీ ఆసినిమాకు నాకు నచ్చలేదన్నారు. సమరసింహారెడ్డి, నరసింహనాయుడు,మిర్చి తరహా చిత్రాలంటే నాకు ఇష్టం అన్నారు. ఈచిత్రం బాగా నడుస్తుందని భావిస్తున్నానని అన్నారు. యూనిట్‌కు శుభాకాంక్షలు అంటూ తెలిపారు. నా బయోపిక్ ఎన్నికల ముందు కాదు తర్వాత రావాలని చెప్పానని, బాహుబలి బడ్జెట్ రేంజ్‌లో ఆసినిమా ఉంటుందన్నారు. కార్యక్రమంలోచికోటి ప్రవీణ్, డాక్టర్ పద్మ, సుప్రీంబాబు, రవికుమార్ చౌదరి, దర్శకుడు శివనాగు,నిర్మాత దివ్య, తదితరులు మాట్లాడారు.



# మేనేజర్‌తో విభేదాలు లేవు, ఇకపై విడిగా కెరీర్ సాగిస్తాం: రష్మిక మందన్న

స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న తన మేనేజర్‌తోఇక కలిసి పనిచేయటం లేదనే విషయంపై మీడియాలోపలు కథనాలు వస్తున్నాయి. మేనేజర్‌తో విభేదాల కారణంగానే రష్మిక ఆయనతో వర్క్ చేయటం లేదంటూ టాక్ విన్పిస్తోంది. ఈనేపథ్యంలో రూమర్స్‌పై రష్మిక స్పందించారు. తాము విడిగా పనిచేయాలని నిర్ణయించుకోవటం వెనుక ఎలాంటి గొడవలు లేవని తెలిపారామె.. ఆరోగ్యకర వాతావరణంలో కలిసి పనిచేశాం... పరస్పర ఒప్పందంతో విడిగా కెరీర్‌లో ముందుకు సాగాలని నిర్ణయించుకున్నామన్నారు. ప్రొఫెషనల్‌గా ఉండే వాళ్లం కాబట్టి కలిసి వర్క్‌చేశామన్నారు. ఇపుడు అంతే హుందాగా విడిగా పనిచేయాలని అనుకుంటున్నామని రష్మిక, ఆమె మేనేజర్ తాజాగా విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

**యంగ్ హీరో శివ కందుకూరి హీరోగా నటించిన తాజా చిత్రం 'మనుచరిత్ర'... ఇంటెన్స్ లవ్ స్టోరీగా రూపొందిన ఈచిత్రంలో మేఘా ఆకాష్ ప్రియా వడ్లమాని, ప్రగతి శ్రీవాత్సవ్ కథ నాయికలు. ప్రొద్దుటూరు టాకీస్ పతాకంపై ఎన్.శ్రీనివాస రెడ్డి నిర్మించారు.. భరత్ పెదగాని దర్శకుడిగా పరిచయంఅవుతున్నారు.. జూన్ 23న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈసందర్భంగా శివ కందుకూరి మీడియాతో మాట్లాడారు.**

## 'మనుచరిత్ర' కథలో భాగంగా ఫైట్స్, సీన్స్

**'మనుచరిత్ర' టైటిల్ వెనుక కథేంటి ? మీ క్యారెక్టర్ ఎలా ఉంటుంది?**

నేను టైటిల్ రోల్ ప్లే చేశా... నా పాత్ర పేరు మను.. అతడి ఏడెనిమిదేళ్ల జీవితాన్ని సినిమాలో చూపిస్తున్నాం..అందుకే మనుచరిత్ర అనే టైటిల్ యాప్ట్ అన్పించింది. ట్రైలర్‌లో చూపించినట్టు మను క్యారెక్టర్‌లో డిఫరెంట్ షేడ్స్ ఉంటాయి. ఒక కాలేజీ స్టూడెంట్ ఎందుకలా అయ్యాడనేది మేం చెబుతున్నాం.. అందులో బ్యూటిఫుల్ లవ్‌స్టోరీ చెప్పే ప్రయత్నం చేశాం.. మనం కొత్తగా ఏ



ప్రేమకథను చెప్పలేం,, నేపథ్యమే కథను కొత్తగా మారుస్తుంది. వరంగల్ గూండాయిజం నేపథ్యంలో దర్శకుడు కథ రాశారు.. అందరూ రిలేట్ చేసుకునేలా క్యారెక్టర్ ఉంటుంది. అలాగే చాలా షేడ్స్ ఉంటాయి.

**మీరు ఇప్పటి వరకు చేసినవి సాఫ్ట్ క్యారెక్టర్స్ ఇందులో రఫ్ క్యారెక్టర్ చేశారు, ప్రిపరేషన్ ఏమైనా?**

క్రెడిట్ అంతా దృకుడు భరత్‌గారికి ఇవ్వాలి.. నాకు ఫస్ట్‌టైమ్ స్టోరీ నెరేట్ చేసినపుడు మూడు గంటలు చెప్పారు.. ప్రతిదీ డిటైలింగ్‌గా నేరేట్ చేశారు.. షాట్ మేకింగ్, కెమెరా యాంగిల్స్ మంచి క్లియర్‌గా చెప్పారు.. దర్శకుడిగా ఆ క్లారిటీ ఉన్నపుడు యాక్టర్స్ వర్క్ ఈజీ అవుతుంది.. ఆయన అంత వర్క్‌చేసినా, ఏ రోజూ మీరు ఇలాగే చేయాలని చెప్పలేదు.. నాకు ఫ్రీడమ్ ఇచ్చారు. షూటింగ్‌స్టార్ట్ చేయటానికి 30 రోజుల ముందు మేనరిజమ్, యాస విషయాల్లో ఓ డెసిషన్ తీసుకున్నాం.. వర్క్‌షాప్ చేశాం.

**మీ ముందు సినిమాల్లో ఇంత మది హీరోయిన్లు లేరు.. ఈసినిమా బడ్జెట్ కూడ ఎక్కువ అయిందనుకుంటా?**

అవును. ఇంతకుముందు సినిమాల్లో ఇంత మంది లేరు. .క్యారెక్టర్ పరంగా మేం వెళ్లాం.. బడ్జెట్ అంటే శ్రీనివాసరెడ్డిగారు ఇంతలో సినిమా తీయమని ఎపుడూ చెప్పలేదు.. కథకు అవసరం అంటేఎపుడూ నో చెప్పలేదు.. దర్శకుడికి ఫ్రీ హ్యాండ్ ఇవ్వటంతో బాగా తీశారు.. ఎక్కడా ఓవర్‌ద టాప్ తీయలేదు..ఇంత మంది అమ్మాయిలు ఉన్నా గ్లామర్ యాడ్ చేయాలని ఎవరిని పెట్టలేదు.. డబుల్‌మీనింగ్ డైలాగులు లేవు.. ఫ్యామిలీతో కలిసి సినిమాచూడొచ్చు .. నేను అది బలంగా చెబుతా..

**ముగ్గురు హీరోయిన్లను తీసుకోవటానికి గల కారణం?**

సినిమాలో క్రైమ్ ఎలిమెంట్ కూడ ఉంది. ఆ బ్యాక్‌డ్రాప్ చెప్పటానికి ఒక లవ్‌స్టోరీ ఉపయోగపడింది.. ఒక అమ్మాయితో సినిమాచేస్తే ఆ ఇంట్రెస్ట్ వచ్చేది కాదేమో.. ఒక్క ప్రేమకథతో అంత ఇంటెన్స్ రాదేమో.

**సినిమా చూసి మీ నాన్నగారు ఏమన్నారు?**

కంఫర్ట్‌జోన్ నుంచి బయటకు వచ్చి పనిచేశానని అన్నారు. అది కాంప్లిమెంట్.. కొత్త హీరోకి ఇలాంటి ఛాన్స్ రావటం అరుదు

**ఈచిత్రాన్ని గత ఏడాదే రిలీజ్ చేయాలని అనుకున్నారట కదా?**


సెప్టెంబర్ 9న అనుకున్నాం.. విడుదలకు రెండు వారాల ముందు పది రోజుల ఫుటేజ్ మిస్ అయ్యిందని గుర్తించాం.. ఫుటేజ్ స్టోరేజ్ థర్డ్‌పార్టీ వాళ్లకు ఇచ్చాం.. అప్పటికీ నేను వేరే సినిమా షూటింగ్ చేస్తున్నా... అందువల్ల లేట్ అయ్యింది... ఫారిన్ పంపిస్తే కొంత రికవర్ చేశారు.. తర్వాత మళ్లీ షూట్ చేశాం. మధ్యలో భూతద్ధం భాస్కర్ నారాయణ చేశా.. అదికూడ విడుదలకు రెడీ అయ్యింది. ఈసినిమాను శ్రీ విజయ ఫిల్మ్స్ నవీన్‌గారు, టేకోవర్ చేశారు.ఆయన జూన్29న రిలీజ్ చేయాలనుకున్నారు.. ఇపుడు ఇద్దరు నిర్మాతలనుకూర్చొబెట్టి మాట్లాడా... అందరం కలిసి ముందు ఈసినిమా రిలీజ్ చేయాలనుకున్నాం.

**మీ తదుపరి ప్రాజెక్టులు?**

భూతద్ధం భాస్కర్..రెడీగా ఉంది.. మార్చి 31న విడుదల చేయనున్నాం.. సీజీ వర్క్ వల్ల డిలే అయ్యింది. త్వరలో ఆ సినిమా వస్తుంది.

# 'సుందరం మాస్టర్' ఫస్ట్ లుక్

హర్ష చెముడు, దివ్య శ్రీపాద తారాగణంగా ఆర్‌టిటీమ్ వర్క్స్, గోల్ డెన్ మీడియా బ్యానర్లపై కల్యాణ్ సంతోష్ దర్శకత్వంలో రవితేజ, సుధీర్ కుమార్ కుర్రు నిర్మాతలుగా రూపొందుతున్న చిత్రం సుందరం మాస్టార్.. సుందరం అనే టీచర్ చుట్టూ నడిచే కథ ఇది. తను గవర్నమెంట్



టీచర్,.సోషల్ స్టడీస్ బోధిస్తుంటాడు.. అయితే మిర్యాల మెట్ట అనే మార్మూల పల్లెలోఇంగ్లీషు టీచర్‌గా వెళ్లాల్సిన పరిస్థితి వస్తుంది.. అందులో అన్నీ వయసులవారు, ఇంగ్లీషు నేర్చుకోవటానికి విద్యార్థులుగా వస్తారు. మరి సుందరం మాస్టార్ వారికెలా ఇంగ్లీషును బోధించారు. అనేవిషయం తెలియాలంటే సినిమా రిలీజ్ వరకు వెయిట్ చేయాల్సిందే మరి.. సుధీర్‌కుమార్ కుర్రుతో కలిసి మాస్ మహారాజా రవితేజ ఈచిత్రాన్నినిర్మించటం విశేషం.. గురువారం ఈసినిమా ఫస్ట్‌లుక్‌ను రవితేజ విడుదల చేశారు. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు.. త్వరలో మరిన్ని అప్‌డేట్స్‌నుమేకర్స్ తెలియజేయనున్నారు.

# 'అశ్విన్స్'తో ఆడియెన్స్‌కు డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్: బివిఎస్ఎన్ ప్రసాద్

శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై డిఫరెంట్ సినిమాలన ప్రేక్షకులకు అందిస్తూ తనదైన గుర్తింపు సంపాదించుకున్న సీనియర్ ప్రొడ్యూసర్ బివిఎస్ఎన్ ప్రసాద్.. ఈ ఏడాది విరూపాక్ష వంటి మిస్టికల్ థ్రిలర్‌తో బ్లాక్‌బస్టర్‌అందుకున్నారు. ఇపుడు జూన్ 23న మరో హారర్ థ్రిల్లర్ అశ్విన్స్ అనే చిత్రాన్ని అందిస్తున్నారు.. వెర్సటైల్ యాక్టర్ వసంత్ రవి హీరోగా నటిస్తున్నారు. సైకలాజికల్ హారర్ థ్రిల్లర్ అశ్విన్స్ కు తరుణ్ తేజ దర్శకత్వం వహించారు. విమలారామన్ కీలకపాత్రలో నటించారు. ఈసందర్భంగా మీడియాతో మేకర్స్ మాట్లాడారు. నిర్మాత ప్రసాద్ మాట్లాడుతూ, హారర్ జోనర్‌లో



తరుణ్ తేజ్‌తో కలిసి మా అబ్బాయి బాపినీడు అశ్విన్స్ సినిమాను చేశారన్నారు.. విమలారామన్‌తో మా బ్యారన్‌కు మంచి అనుబంధం ఉందన్నారు. వసంత్‌రవి చాలా బాగా చేశాడని అన్నారు. విజువల్స్ వండర్‌ఫుల్‌గా ఉన్నాయని,జూన్23న రిలీజ్ అవుతుందన్నారు. ఆడియెన్స్‌కు డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుందన్నారు. దర్శకుడు తరుణ్ తేజ్ మాట్లాడుతూ, ప్రసాద్‌గారికి ముందుగా ధన్యవాదాలు అనానరు. ఈసినిమా కాన్సెప్ట్‌తో ముందుగా ఓ షార్ట్‌ఫిల్మ్‌ను లాక్‌డౌన్‌టైంలో చేశానని తెలిపారు. దాన్ని చూసిన బాపినీడుగారు ఫోన్‌చేసిఅదే కాన్సెప్ట్‌ను సినిమాగా చేద్దామని అడిగారని అన్నారు. వీరిద్దరి సహకారంతో అశ్విన్స్ సినిమాను అనుకున్నట్టుగా అనుకున్న సమయంలో పూర్తిచేశానని తెలిపారు. ప్రేక్షకులకు డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్‌ను ఇస్తుందన్నారు. కార్యక్రమంలో నటి విమలారామన్,వసంత్‌రవి తదితరులు మాట్లాడారు.

# నిఖిల్ 'స్పై' పవర్ ప్యాక్డ్ ట్రైలర్

పాన్‌ఇండియా హీరో నిఖిల్ సిద్ధార్థ్, ఐశ్వర్యమీనన్ జంటగా నటించిన పాన్‌ఇండియా సినిమా 'స్పై'..ఈచిత్రం ట్రైలర్‌ను గురువారం యూనిట్ విడుదల చేసింది.. యూట్యూబ్‌లో ట్రెండింగ్ అవుతోంది.. స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాస్ చంద్రబోస్ మరణం వెనుక ఉన్న మిస్టరీ నేపథ్యంలో ఈసినిమా రాబోతోంది..ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ఆసక్తిని రేకెత్తిస్తోంది.. ఇప్పటికే విడుదలైన ప్రచార కార్యక్రమాలకు అనూహ్య స్పందన వచ్చింది..సత్యం మాల్‌లోని ఏషియన్ అల్లు



అర్జున్ సినిమాస్‌లో జరిగిన కార్యక్రమంలో హీరో నిఖిల్ సిద్ధార్థ్‌మాట్లాడారు.. ఉదయం రిలీజ్ అవ్వాల్సిన ట్రైలర్ సాయంత్రం విడుదలైనందుకు క్షమించాలని అన్నారు.. 20 రోజుల నుంచి మా టీంనిద్రలేకుండా పనిచేస్తోందని అన్నారు.. అనుకున్న కథను అనుకున్నట్టుగా చాలాబాగా తీశామన్నారు. సినిమా బాగుంటుందనే నమ్మకంతో బయ్యర్లంతా హ్యాపీగా ముందుకొచ్చారన్నారు.. కార్యక్రమంలో ఐశ్వర్యమీనన్, నటి సానియా, సిఇఒ చరణ్‌తేజ్, సంగీత దర్శకుడు శ్రీచరణ్ పాకాల,నటుడు అభినవ్ గోమటం తదితరులు మాట్లాడారు.

# 'మా'తో చేతులు కలిపిన బాలీవుడ్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్

మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా) ఇపడు సరికొత్త మైలురాయిని చేరుకుంది. అన్ని చిత్ర పరిశ్రమలను ఏకం చేసే మిషన్‌ను అధ్యక్షుడు విష్ణు మంచు ప్రారంభించారు.. అందులో భాగంగా మా అధ్యక్షుడు విష్ణు మంచు , కోశాధికారి శివబాలాజీ కలిసి జూన్ 17న ముంబై



వెళ్లి బాలీవుడ్ ఆర్టిస్ట్ అసోసియేషన్‌ను కలిసి రెండు అసోసియేషన్‌లు కలిసికట్టుగా ఉండాలి అనే ప్రతిపాదనను ఉంచారు.. దానికి హిందీ పరిశ్రమ అంగీకారం తెలిపింది.. మా, 'సినిటా' (హిందీ చలనచిత్ర మరియు టివి అసోసియేషన్) ఒక ఒప్పందపై సంకాలు చేశాయి.. ఈ ఒప్పందం తెలుగు చిత్ర పరిశ్రమలోని కళాకారులు, బాలీవుడ్ సోదరుల మధ్య సోదరభావానికి నాంది పలకనుందని అంఉటన్నారు.

# యూత్‌ఫుల్ ఫన్ ఓరియెంటెడ్‌గా 'మా ఆవారా జిందగీ'

ఆవారా కుర్రోళ్లు ప్రేక్షకులను ఎలా ఎంటర్‌టైన్ చేశారనే కథాంశంతో తెరకెక్కినచిత్రమే ' మా ఆవారా జిందగీ'.. బిగ్‌బాస్‌శ్రీహాన్, ముక్కు అజయ్, డీ చెర్రీ, జస్వంత్, షియాజీ షిండే నటీనటులుగా దేపా శ్రీకాంత్‌రెడ్డి దర్శకత్వంలో విభా ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై నిర్మాత నంద్యాల మధుసూధన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్న 100శాతం ఫన్ 0శాతం లాజిక్ మూవీ . ఈచిత్రానికి కంభంపాటి విజయ్‌మార్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ప్రతీక్‌నాగ్ సంగీతం అందిస్తున్నారు. అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకుని ఈనెల 23న గ్రాండ్‌గా విడుదల కానుంది.. ఈసందర్భంగా యూనిట్ మీడియాతో మాట్లాడింది. చిత్ర దర్శకుడు దేపా శ్రీకాంత్‌రెడ్డి



మాట్లాడుతూ, హైదరాబాద్‌లో నలుగురు ఆవారా కుర్రాళ్లు పనులు ఎలా ఉండబోతున్నాయి. ఆ పనులకు కామెడీ ఎలా లింక్ చేశారు. అనేఫన్ ఒరియెంటెడ్ యూత్‌ఫుల్ కథాంశంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న చిత్రమన్నారు. నేటితరం ఆడియెన్స్ మెచ్చే కథ ఎంచుకుని దానికి కావాల్సినంత ఫన్ యాడ్ చేశామన్నారు. సినిమా చూస్తున్న ప్రతిఒక్కరికీ ఎకడ్కా బోర్ కొట్టకుండా ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్టు తెలిపారు. జూన్ 23న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు వస్తుందన్నారు. అందరూ ఆశీర్వదించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో బిగ్ బాస్ ఫేమ్ శ్రీహన్, నటుడు అజయ్, నటుడు చెర్రీ, మహేందర్‌నాథ్ తదితరులు మాట్లాడారు.

## పాన్‌షాప్‌లో గంజాయి మూటలు

ఇచ్ఛాపురం, జూన్ 22 ప్రభాతవార్త

పురుషోత్తపురం పాత చెక్‌పోస్టు వద్ద పాన్‌షాపులో గంజాయిమూటలు పట్టుబడ్డాయి. జాతీయ రహదారి పక్కనే ఈ తతంగం గత కొన్నేళ్లుగా గుట్టుచప్పుడు కాకుండా సాగుతుంది. గంజాయి విక్రయిస్తుంది ఇద్దరు మహిళలు కావడం విశేషం. జిల్లా ఎస్‌పి జిఆర్.రాధిక సోంపేటలో విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. స్పెషల్ ఎన్‌ఫోర్స్ మెంట్ బ్యూరో సిబ్బందికి అందిన విశ్వసనీయ సమాచారం మేరకు చెక్‌పోస్టు వద్ద రెండు పాన్‌షాప్‌లలో తనిఖీలు నిర్వహించినట్లు చెప్పారు. 13 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని వారు నివాసం ఉండే ఇళ్లల్లో తనిఖీ చేయగా మరో 87 కిలోల గంజాయి పట్టుబడినట్లు చెప్పారు. ఇందులో ఒక కిలో ఓపిఎం (నల్లమందు) కూడా గుర్తించినట్లు చెప్పారు. 101 కిలోల గంజాయి కిలో ఓపిఎంను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఎస్ఇబి సిఐ, ఎస్సై మరియు డిప్యూటీ తహశీల్దార్, విఆర్వో సమక్షంలో సోదాలు నిర్వహించినట్లు చెప్పారు. మొదట టీషాపులో విమల్ పాన్‌మసాలా బ్యాగ్‌ను గుర్తించినట్లు చెప్పారు. ఇద్దరు మహిళలు బంధువులు కాగా ఒరిస్సాలో ఉమ్మా సంతలో కొనుగోలు చేసి లారీ డ్రైవర్లుకు, క్లీనర్లకు అమ్ముతున్నట్లు చెప్పారు. పట్టుబడిన వారిలో పురుషోత్తపురంనకు చెందిన పటియా ధనలక్ష్మి మరియు కొనతాల సోదమ్మలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## జగన్మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యం : తిలక్

నందిగాం, జూన్ 22 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని రాష్ట్ర కళింగ కార్పోరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. గురువారం నందిగాం పంచాయతీ పెంటూరు గ్రామంలో పైప్‌కల్వర్ట్ నిర్మాణానికి ఎంపీపీ నడుపూరు శ్రీరామ్మూర్తితో కలిసి తిలక్ శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా తిలక్ మాట్లాడుతూ అన్ని రంగాలతో పాటు సాగునీరు, రైతు సంక్షేమంపై ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని రాజకీయాలకతీతంగా అన్ని వర్గాల పేదల సంక్షేమానికి పాటు పడుతున్న ముఖ్యమంత్రికి ప్రతి ఒక్కరు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శివప్రసాద్, పిఎసిఎస్ అధ్యక్షులు కురమాన బాలకృష్ణారావు, స్థానిక సర్పంచ్ జాడ్యాడ జయరాం, ఎంపీటీసీ సభ్యులు అండోడి విష్ణు, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు చిన్ని జోగారావుయాదవ్, వైస్ ఎంపీపీ ప్రతినిధి కూర్మారావు, సరళ బైరాగి సర్పంచ్‌లు, మడపాల సంజీవరావు, పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



## ట్రైసైకిల్ పంపిణీ

నందిగాం, జూన్ 22 ప్రభాతవార్త

నందిగాం మండలం హర్షబాడ గ్రామానికి చెందిన జొన్న హిమగిరి అనే దివ్యాంగ విద్యార్థికి ట్రైసైకిల్‌ను ఎంపీపీ నడుపూరు శ్రీరామ్మూర్తి గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శివప్రసాద్, ఎంఈఓ నరసింహులు, పేరాడ ఆనందరావు, పినకాన రాణి పాల్గొన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ నడుపూరు శ్రీరామ్మూర్తి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శివప్రసాద్, ఎపిఓ నాగరాజు, సర్పంచ్ ఎర్రన్న, హౌసింగ్ ఎఈ కణితి కృష్ణమూర్తి, పేరాడ ఆనందరావు, ప్రగడ ఖగేశ్వరరావు, పిన్నింటి శ్రీధర్ పాల్గొన్నారు.

## విజేత స్కూల్ నుంచి నలుగురు విద్యార్థులు నవోదయకు ఎంపిక

మందస, జూన్ 22 ప్రభాతవార్త



మండలంలో ప్రసిద్ధి చెందిన హరిపురం గ్రామంలో గల విజేత ఐఐటి ఫౌండేషన్ స్కూల్ నుంచి నలుగురు విద్యార్థులు జవహర్ నవోదయ విద్యాలయ వెన్నెలవలసకు ఎంపికయ్యారని కరస్పాండెంట్ సార మాధవరావు తెలిపారు. ఇదే పాఠశాల నుంచి ఇప్పటి వరకు సుమారు 25 మంది విద్యార్థులు జవహర్ నవోదయ విద్యాలయానికి ఎంపికయ్యారని మాధవరావు తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరంలో ఉస్వంత్, ఆర్యమన్, మనీషా, సుధీక్ష విద్యార్థులే ఎంపికయ్యారు. ఈ విద్యార్థులు ఉద్దాన ప్రాంతాలైన మొగిలిపాడు, కిల్లోయి, కేశుపురం, బారువ గ్రామానికి చెందిన విద్యార్థులని మాధవరావు తెలిపారు. నవోదయకి ఎంపికైన విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి మర్రిపాటి లక్ష్మణరావు శుభాకాంక్షలు తెలియజేశారు. మాధవరావుకి విద్యార్థులు, తల్లిదండ్రులు, ఢిల్లీరావు, రాజేశ్వరి, హరిపురం పెద్దలు, యువకులు అభినందనలు తెలిపారు.

## సత్తా చాటిన కొత్తపల్లి విద్యార్థులు

మందస, జూన్ 22 ప్రభాతవార్త



మండలంలో మండల స్థాయిలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన మండలస్థాయి ఆర్థిక అవగాహన పరీక్షలో కొత్తపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు జీవన్‌సింగ్ ఠాకూర్ (10వ తరగతి), పైల కీర్తన (9వ తరగతి)ల బృందం ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా కొత్తపల్లి ఉన్నత పాఠశాలలో స్థానిక సర్పంచ్ సేనాపతి దివ్యామురళి ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేసి వారిని స్పూర్తిగా తీసుకుని మిగిలిన విద్యార్థులు కూడా రాణించాలని తెలిపారు. అదే విధంగా పాఠశాల స్థాయిలో జగనన్న ఆణిముత్యాలకు ఎంపికైన విద్యార్థులకు కూడా ప్రశంసాపత్రాలు, మెడల్స్ మరియు నగదును అందజేశారు. స్థానిక ఉన్నత పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు సవర గణేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు సేనాపతి, ఈశ్వరరావు, పిఎంసి చైర్‌పర్సన్ తెప్ప జ్యోతి, ఉపాధ్యాయులు గవ్వ భీమారావు, పి.లక్ష్మణరావు, ఎస్.కిరణ్‌కుమార్, ఎస్ అబ్రహం, పి.రాంబాబు, బి.రమేష్, ఎం.చిత్రసేను తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ ప్రవేశ పరీక్షలో ఆదర్శ కోచింగ్ సెంటర్ విద్యార్థులు ప్రభంజనం

టెక్కలి, జూన్ 22 ప్రభాతవార్త



ఇటీవల విడుదలైన జవహర్ నవోదయ విద్యాలయ 2023 ప్రవేశపరీక్షలో ఆదర్శ కోచింగ్ సెంటర్ విద్యార్థులు ప్రభంజనం సృషించారు. ఈ ప్రవేశ పరీక్షలో ముద్దాడ శృతిశ్రీ, కూను సాయి సంజన, పొందర తేజేశ్వరరావు ఏప్రిల్ 2023లో జరిగిన నవోదయ ప్రవేశ పరీక్షలో ఈ ముగ్గురు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం పట్ల ఆదర్శ కోచింగ్ సెంటర్ మేనేజ్‌మెంట్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులకు హర్షధ్వానాలు తెల్పడం విశేషం.

## నవోదయ విద్యార్థికి నగదు ప్రోత్సాహకం

కంచిలి, జూన్ 22 ప్రభాతవార్త



కంచిలి ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థికి నగదు ప్రోత్సాహకం అందజేశారు. గురువారం సాయంత్రం ప్రాథమిక పాఠశాలలో చదువుతూ 2023వ సంవత్సరంనకు గాను జవహర్ నవోదయకు ఎంపికైన జాక శైలజకు అదే పాఠశాలలో చదువుతున్న విశ్రాంత ప్రధానోపాధ్యాయులు సాహుకారి సోమేశ్వరరావు, ఎంపీపీ పైల దేవదాసురెడ్డి చేతుల మీదుగా 5వేలరూపాయల నగదును ప్రోత్సాహకంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాహుకారి సోమేశ్వరరావు (రామారావు) పదవీ విరమణ చేసిన తర్వాత ప్రతిఏటా నవోదయకు ఎంపికైన విద్యార్థికి 5వేల రూపాయల నగదు ప్రోత్సాహకం ఇవ్వడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. ఇలా ఉపాధ్యాయులు ప్రోత్సాహకాలు అందజేస్తే విద్యార్థులు చదువులో బాగా రాణిస్తారని అన్నారు. నవోదయలో శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయుడు నల్లాన రవికి దుశ్శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సప్పటి శివరాంప్రసాద్, జెడ్పీటిసి ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు, సర్పంచ్ లండ లక్ష్మి, పిఎసిఎస్ అధ్యక్షులు గుమ్మడి రాందాసు, ఆర్‌బికె అధ్యక్షులు లద్దుకేశ్వరపాత్రో, పేరెంట్ కమిటీ చైర్మన్ వంకల దుర్యోధన, జగదీష్ పట్నాయక్, పి.కృష్ణమూర్తి, చిట్టిబాబు, కామరాజు, తదితరులు పాల్గొన్నారు.

## బోరుభద్రలో అక్రమ లేఅవుట్లు... చోద్యం చూస్తున్న అధికారులు

సంతబొమ్మాళి, జూన్ 22 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలంలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ లేఅవుట్‌లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. పంచాయతీ రెవెన్యూ అధికారుల కళ్ల ముందే ఈ దందా జరుగుతున్నా తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. రాజాగా బోరుభద్ర గ్రామంలో ఎటువంటి అనుమతులు లేకుండా ఒక లేఅవుట్ పుట్టుకొచ్చింది. ఈ లేఅవుట్ కనీస స్థాయిలో పంచాయతీ అనుమతులు కూడా తీసుకోకుండా ప్లాట్లు విక్రయాలు జరుగుతున్నాయంటే రియల్‌టర్ల దందా ఏ మేరకు జరుగుతుందో అర్థమవుతుంది.బోరుభద్ర గ్రామంలో ఇటీవల వేసి లేఅవుట్ సర్వేనెంబర్ 126-2,3,4లో ఎకరా 56 సెంట్లు ఎటువంటి అనుమతులు లేకుండా లే అవుట్లు వేసి విక్రయిస్తున్నారు. గ్రామ పంచాయతీ నుంచి అనుమతులు తీసుకోకుండా నాలా పన్ను రూపంలో ప్రభుత్వానికి రావల్సిన ఆదాయానికి గండి కొడుతున్నా రెవెన్యూ సుడా అధికారులు అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నా సంబంధిత అధికారులు చర్యలు తీసుకునేందుకు వెనుకంజ వేస్తున్నారు. అనుమతి సంగతి పక్కన పెడితే కనీసం రియల్టర్లను ప్రశ్నించే సాహసం కూడా చేయడం లేదు. దీంతో రియల్టర్లు లేఅవుట్‌లు వేసిన వెంటనే ఆకర్షణీయమైన బ్రోచర్లు ముద్రించి, అన్ని అనుమతులు కలిగిన లేవంటూ ఇళ్ల స్థలాలను అమ్ముకుంటున్నారు. వాస్తవంగా వీఎం ఆర్‌డె అప్రూవ్ అని ఉన్న లేఅవుట్‌లలో మాత్రమే ఇళ్ల స్థలాలను కొనుగోలు చేయాలని అధికారులు తరచూ చెబుతుంటారు. లేఅవుట్ వేయాలంటే వ్యవసాయ భూమిని ఇళ్ల స్థలాలు, పరిశ్రమల ఏర్పాటు, కంపెనీల నిర్మాణం తదితర అవసరాల కోసం వినియోగించాలంటే తొలుత భూమార్పిడి చేయించుకోవల్సి ఉంది. అంటే భూమి విలువ ఆధారంగా నిర్ణీత మొత్తంలో నాలా పన్ను చెల్లించాలి. అనంతరం సంబంధిత అధికారులతో పాటు విఎంఆర్‌డిఎ ధరఖాస్తు చేసుకోవాలి. ఆమోదం లభించిన తర్వాతనే తదుపరి పనులు చేపట్టవచ్చు. అనుమతి పొందిన లేఅవుట్ విస్తీర్ణంలో 10శాతం స్థలాన్ని సామాజిక అవసరాలకు వదిలేయాలి. రహదారులకు 30 నుంచి 40 అడుగులు వెడల్పు ఉండాలి కానీ బోరుభద్రలో సర్వే నెంబరు 126-2,3,4లలో ఈ నిబంధనలు ఏవీ కనిపించడం లేదు. రిజిస్ట్రేషన్ ధృవపత్రం విలువ ప్రకారం 14 శాతం స్టాంప్ డ్యూటీ చలానా తీసి పంచాయతీలకు అందజేయాలి. ఇక్కడ అలాంటిది ఏమీ చేయకుండా లక్షల రూపాయల పంచాయతీ ఆదాయానికి గండి కొట్టారు. ఈ లేఅవుట్‌పై సంబంధిత శృఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శి, విఆర్వోలను సుడా అధికారులను వివరణ కోరగా ఎటువంటి అనుమతులు లేవని తెలిపారు. ఇప్పటికైనా ఇటువంటి అక్రమ లేఅవుట్‌పై చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



## విద్యాబోధన మరింత మెరుగుపడాలి

నరసన్నపేట, జూన్ 22 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల పనితీరు మెరుగుపడే విధంగా ఎంతో కృషి చేస్తుందని ఆ దిశగానే విద్యాబోధన కూడా మరింత మెరుగుపడాలని నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారులు ఉప్పాడ శాంతారావు, పేడాడ దాలినాయుడు అన్నారు. గురువారం నరసన్నపేట మండల కేంద్రంలోని దేశవానిపేట వద్ద ఉన్న ఎంపీయుపి పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో మాట్లాడుతూ మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. అనంతరం మధ్యాహ్నం భోజనాన్ని రుచి చూశారు. మధ్యాహ్నం భోజనం మరింత నాణ్యత ఉండాలని దీనిపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలని సూచించారు.

## కొత్తూరు జెసిజె కోర్టు ఆవరణలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

కొత్తూరు, జూన్ 22 ప్రభాతవార్త



కొత్తూరు జూనియర్ సివిల్ జడ్జి మణి ఆదేశాల మేరకు కొత్తూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను కోర్టు సిబ్బంది ఘనంగా జరిపారు. ఈ మేరకు ప్రస్తుత కాలంలో యాంత్రిక జీవనాన్ని గడుపుతున్న మనిషికి యోగా యొక్క ప్రాధాన్యతలతో పాటు యోగాసనాలు ఎంత అవసరమో పలువురు వక్తలు తెలియజేశారు. అలాగే రోజూ కాసేపు యోగా చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉండటంతో పాటు మానసిక ప్రశాంతత, ఉల్లాసాన్ని పొందవచ్చన్నారు. అనంతరం పలు యోగాసనాలు చేస్తూ యోగా దినోత్సవాన్ని జరుపుకున్నారు. కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు, బార్ అసోసియేషన్ సభ్యులు, సిబ్బంది, ఎంఎల్‌సిలు, ఎపిపి, కొత్తూరు బత్తిలి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## గణనీయమైన అమ్మకాల వృద్ధిని సాధించిన మ్యాటర్ ఎరా

సరుబుజ్జిలి, జూన్ 22 ప్రభాతవార్త

భారతదేశపు మొట్టమొదటి ఎలక్ట్రిక్ గేర్డ్ మోటార్‌బైక్, మ్యాటర్‌ఎరా, మార్కెట్‌లోకి విడుదలైన ఒక నెలలోపే దేశ వ్యాప్తంగా 40వేలు మందికి చేరువైంది. మ్యాటర్ ఎరా, నిజంగా ఎలక్ట్రిక్ మోటార్ బైక్‌ల యుగం ఎట్టకేలకు వచ్చిందని రుజువు చేసిందని మ్యాటర్ వ్యవస్థాపకులు మోహన్‌లాల్ భాయ్ చెప్పారు. ప్రీ బుకింగ్‌లు కంపెనీ వెబ్‌సైట్‌లో ఫ్లిప్‌కార్ట్, ఒటో క్యాపిటల్‌తో సహ భాగస్వామి పర్యావరణ వ్యవస్థ ద్వారా అందుబాటులో ఉన్నాయన్నారు. మ్యాటర్ ఎరా కేవలం సాధారణ మోటర్ బైక్ మాత్రమే కాదు. ఇది రైడింగ్ యొక్క భవిష్యత్తు పరంగా గణనీయమైన మార్పును సూచిస్తుందన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అందుబాటులో ఉందని చెప్పారు.

## ఆర్‌బిఐ గైడ్‌లైన్స్‌తో అక్షరాస్యతపై క్విజ్ పోటీలు

ఆమదాలవలస, జూన్ 22 ప్రభాతవార్త



ఆర్‌బిఐ గైడ్‌లైన్స్ ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో మండలానికి చెందిన పలువురు విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. బుధవారం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ఈ పోటీల్లో పాల్గొనేందుకు వివిధ పాఠశాలల విద్యార్థులు హాజరయ్యారు. మొదటి బహుమతిని జిల్లా పరిషత్ స్కూల్ తొగరాంకు చెందిన జి.దుర్గాప్రసాద్ గెలుచుకున్నాడు. 5వేల రూపాయల నగదుతో పాటు ప్రశంసాపత్రాన్ని విద్యార్థికి అందజేశారు. ద్వితీయ బహుమతిని జిల్లా పరిషత్ హైస్కూల్ కొర్లకోటకు చెందిన డి.విమల గెలుచుకుంది. ఈమెకు నాలుగువేల రూపాయలు నగదుతో పాటు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. తృతీయ బహుమతిని పట్టణంలోని మున్సిపల్ హైస్కూల్ లక్ష్మీనగర్ విద్యార్థి గురుగుబెల్లి జ్యోతిక గెలుచుకున్నారు. ఈమెకు 3వేల రూపాయల నగదుతో పాటు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. అలాగే ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు చరణ్‌తేజ, టి.కీర్తన, డి.భవానిలకు ప్రశంసాపత్రాలను అందజేశారు. యూనియన్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు కె.వెంకటరమణ,కె.అప్పలనాయుడు, సిహెచ్.శ్రీనివాసరావు, బి.పాపినాయుడు, సిఆర్‌పి బొడ్డేపల్లి నర్సింగరావు, సిఎఫ్ఎల్ కోఆర్డినేటర్స్ చిగురుపల్లి వెంకటేష్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యావంతునిగా గుర్తింపు తెచ్చుకున్న రవికుమార్

ఆముదాలవలస, జూన్ 22 ప్రభాతవార్త



ప్రతిష్టాత్మక ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో డాక్టరేట్‌ను పొంది ఎన్నో ప్రతిష్టాత్మక యూనివర్శిటీల్లో ఎన్ఐటి, డబల్ ఐటి, ఐఐఎంల వంటి విద్యాసంస్థల్లో ఎన్నో సెమినార్లు ఇచ్చి దాదాపు 30 అంతర్జాతీయ జర్నల్స్‌లో తన పరిశోధనలు ప్రచురితమై తాను చేపట్టిన అధ్యాపక వృత్తిలో గుర్తింపు తెచ్చుకున్నారు. సామాజిక సేవా దృక్పదంతో ప్రస్తుతం తాను ఎంచుకున్న రాజకీయ రంగంలో కూడా ప్రజలకు మరింత విస్తృత సేవలందించే ఆలోచనతో ప్రతిష్టాత్మక ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉంచి న్యాయశాస్త్రంలో డిగ్రీని సాధించడం జరిగింది. తాను సాధించిన ఎల్ఎల్‌బి డిగ్రీ పట్టాను జూన్ 21వ తేదీన ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పిజివిడి ప్రసాద్‌రెడ్డి చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది.

## సచివాలయాల పరిధిలో ఉచితంగా 11 సేవలు : ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

ఆముదాలవలస, జూన్ 22 ప్రభాతవార్త




1902 పేరిట జగనన్నకు చెబుదాం కార్యక్రమం సత్ఫలితాలను ఇచ్చిందని ఏపీశాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. టోల్‌ఫ్రీ నెంబరు ద్వారా కాల్ చేసిన పలువురు ప్రజానీకం తమ సమస్యలపై సీఎంకు నివేదించారన్నారు. ఎక్కువ భాగం ఫిర్యాదుల్లో ప్రభుత్వ సేవలు మరింత విరివిగా అందివ్వాలని కోరడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తం నెలరోజుల పాటు నిర్వహించేందుకు నిర్ణయించిందన్నారు. ఆముదాలవల నియోజకవర్గంలో ఈ నెల 23వ తేదీ నుంచి వచ్చే నెల 23వ తేదీ వరకు రాష్ట్ర మంతా ప్రతి గ్రామంలో నెల రోజుల పాటు నిర్వహించనున్నట్లు స్పీకర్ తమ్మినేని వెల్లడించారు. గురువారం పట్టణంలో గల శారద కళ్యాణ మండపంలో ఆముదాలవలస, సరుబుజ్జిలి, బూర్జ మండలాలు,ఆముదాలవలస మున్సిపాలిటీకి సంబంధించిన అధికారులతో, పార్టీ కేడర్‌తో స్పీకర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని ఏపీ సర్కార్ నిర్ణయించిందన్నారు. ఈ శిబిరాల్లో 11 సర్టిఫికేట్లు ఉచితంగా అందించనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని చిరంజీవినాగ్, మండల పార్టీ అధ్యక్షుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్పీటీసీ బెండి గోవిందరావు, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, నాయకులు బొడ్డేపల్లి నారాయణరావు, బొడ్డేపల్లి రమేష్‌కుమార్, బొడ్డేపల్లి నిరంజన్‌బాబు, దుంపల శ్యామలరావు, బుడుమూరు సూర్యారావు, ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు, అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, గృహసారధులు తదితరులు పాల్గొన్నారు.

## 72 గంటల్లోగా వక్ఫ్‌బోర్డ్ ఆక్రమణలను తొలగించాలి

ఇచ్ఛాపురం, జూన్ 22 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధి హాస్పిటల్ రోడ్డులో గల వక్ఫ్‌బోర్డు ఆక్రమణలను 72 గంటల్లోగా తొలగించాలని రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ స్పెషల్ టాస్క్‌ఫోర్స్ ఆఫీసర్ ముసాబిన్ ఇబ్రహీం హెచ్చరించారు. హాస్పిటల్ రోడ్డులో గల వక్ఫ్‌బోర్డు స్థలంలో వివాదాస్పదంగా మారిన కంటైనర్‌ను తొలగించారు. అనంతరం అక్కడ షాపులు ఆక్రమించుకుని వ్యాపారాలు చేస్తున్న 24 మంది దుఖాణదారులతో తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో సమావేశం ఏర్పాటు చేశారు. మూడు రోజుల్లోగా షాపులు ఖాళీ చేయాలని హెచ్చరించారు. షాపుదారులు రెండు నెలలు గడువు అడిగినప్పటికి ససేమిరా అన్నారు. గత 30 సంవత్సరాలుగా షాపులు ఆక్రమించుకుని వ్యాపారాలు చేశారని ఇంతకాలం అనుభవించారని ఇప్పటికైనా ఖాళీ చేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తే ఇక్కడ వ్యాపారాలు చేసే వారికి అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ తహశీల్దార్ గురు ప్రసాద్, కమిషనర్ ఎన్.రమేష్, ఆడిటర్ షాదిక్, పీర్లకొండ ధర్మకర్త ఎం.హెచ్.రఫాని, సిఐ ఆర్.ఈశ్వరప్రసాద్, టౌన్ ఎస్సై గోవిందరావు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు

ఇచ్ఛాపురం, జూన్ 22 ప్రభాతవార్త

రత్తకన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో కంప్యూటర్‌ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. ఉషా పథకం ద్వారా 60లక్షల రూపాయల నిధులతో 50 కంప్యూటర్లును ఏర్పాటు చేశారు. వర్చువల్ ల్యాబ్ మరియు స్మార్ట్‌క్లాస్ రూం ఉండడంతో ఈ కంప్యూటర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ రొబిన్‌కుమార్‌పాడి చెప్పారు.

## నాపై వచ్చిన ఆరోపణలపై విచారణ చేపట్టండి

ఇచ్ఛాపురం, జూన్ 22 ప్రభాతవార్త

తాను ఉద్యోగాల పేరుతో డబ్బులు తీసుకుని నిరుద్యోగులను మోసగించినట్లు వచ్చిన ఆరోపణలపై విచారణ చేయాలని సీడ్ ఏపీ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి లేఖ రాసినట్లు చెప్పారు. తనపై ఆరోపణలుచేస్తూ ముఖ్యమంత్రి కార్యాలయానికి బాధితులు లేఖ రాసిన నేపథ్యంలో ఆ లేఖపై స్వీయ విచారణ చేయాలని కోరినట్లు చెప్పారు.

## అనాథలకు ఊతకర్రలు పంపిణీ

కంచిలి, జూన్ 22 ప్రభాతవార్త

మండపల్లి గ్రామం వద్ద సీతయ్య ఫౌండేషన్ వృద్ధాశ్రమంలో అనాథలైన వృద్ధులకు దాత ఊతకర్రలు పంపిణీ చేశారు. గురువారం ఉదయం కంచిలికి చెందిన వ్యాపారవేత్త గణేష్‌కుమార్ అగర్వాలా సీతయ్య ఫౌండేషన్‌లో ఆశ్రయం పొందుతున్నటువంటి పది మంది వయోవృద్ధులకు అల్యూమినియం చేతి కర్రలను ఉచితంగా అందజేశారు. ఆయన మాట్లాడుతూ అనాథలకు సీతయ్య ఫౌండేషన్ గుల్ల రమేష్ బ్రదర్స్ చేస్తున్న సేవా కార్యక్రమాలు చాలా గొప్పదని అన్నారు. ప్రతి ఒక్కరు తమ జీవితంలో తమ వంతు కొద్ది మంది పేదవారికి సహాయం చేస్తే భగవంతుని దయ కలుగుతుందని అన్నారు.

శ్రీకాకుళం వార్త
25 Glorious years





## పరామర్శ

పాతపట్నం, జూన్ 22 ప్రభాతవార్త

పాతపట్నం మండలం బాలాజీనగర్‌కు చెందిన మాజీ ట్యాక్సీయూనియన్ ప్రెసిడెంట్ అవనాపు భాస్కరరావు (భాషా) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న విద్యావేత్త, పాటపట్నం నియోజకవర్గ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయనతో పాటు మద్దు ఈశ్వరరావు, కనకాల శంకరరావు, కనకాల వాసు,సరళి సర్పంచ్ పడాల షన్ముఖరావు, లింగాల వెంకటకృష్ణ, తదితర సిరిపురం మిత్రబృందం సభ్యులు ఉన్నారు.

## ఆదర్శపాఠశాలలో మిగులు సీట్లు భర్తీకి ధరఖాస్తులు ఆహ్వానం

పాతపట్నం, జూన్ 22 ప్రభాతవార్త

ఏపీ సెకండరీ ఎడ్యుకేషన్ సొసైటీ మోడల్ స్కూల్ 2023-2024 విద్యాసంవత్సరానికి పాతపట్నం మండలంలోని మోడల్ స్కూల్‌లో 7, 8, 9 తరగతుల్లో మిగులు సీట్లు భర్తీకి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కె.వి.రత్నకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 26లోపు పాఠశాలలో సంప్రదించి ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ధరఖాస్తులు సమర్పించిన తర్వాత పరీక్ష తేదీ ప్రకటించి ఫలితాలు ఆధారంగా మిగులు సీట్లు భర్తీ చేయబడునని తెలిపారు. పరీక్ష విధానం, బోధన ఈ పాఠశాలలో పూర్తిగా ఆంగ్ల మాద్యమంలో ఉంటుందని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

## పకడ్బందీగా పది, ఇంటర్ సార్వత్రిక పరీక్షలు

### జూన్ 26నుంచి జూలై4 వరకు పరీక్షల నిర్వహణ : జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

శ్రీకాకుళం, జూన్ 22 ప్రభాతవార్త

జిల్లాలో జూన్ 26 నుంచి జూలై 4వ తేదీ వరకు జరగనున్న 10వ తరగతి, ఇంటర్మీడియెట్ సార్వత్రిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ జిల్లాలో 634 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకు హాజరు కానున్నారని, ఇందుకోసం మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అలాగే ఇంటర్ పరీక్షలకు 996 మంది విద్యార్థులు హాజరు కానుండగా 4 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని అన్నారు. వేసవి దృష్ట్యా అన్ని పరీక్షా కేంద్రాలలో త్రాగునీరు, విద్యుత్ తదితర ఏర్పాట్లతో పాటు మరుగుదొడ్లు, ఫర్నీచర్, తదితర మౌలిక సదుపాయాలు చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో ప్రాథమిక చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేసి ఆశా, ఎఎన్ఎంలను నియమించడంతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అవసరమైన మందులు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. పరీక్షల సమయంలో విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలకు ప్రశ్నాపత్రాలను పంపిణీ వద్ద, అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్షా కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో ఎక్కడ కూడా జిరాక్స్ కేంద్రాలు తెరవకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## కొత్తూరు ఎపిసిఎన్ఎఫ్ సిబ్బంది డివిజనల్ సమావేశం

కొత్తూరు, జూన్ 22 ప్రభాతవార్త



మండల కేంద్రమైన కొత్తూరు స్థానిక రామాలయం వద్ద కొత్తూరు డివిజన్‌స్థాయి సమీక్ష సమావేశం మాస్టర్ శిక్షకులు సూర్యనారాయణ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మే నెలలో సాధించిన ప్రగతిపై సమీక్ష చేయడమైంది. యూనిట్లు వారీగా ఎంత మంది రైతులతో పిఎండిఎస్ చేయించారు. ఎంత మంది రైతులకు సీడ్ బాల్స్ చేసి విత్తనాలు వేయించారు. వారి వారి కాంపాక్ట్ బ్లాక్‌లో ఎంతమంది రైతులతో పిఎండి ఎస్ వేయించారు మరియు ఈ నెలలో సామూహిక ఇన్పుట్స్ ఎంత మందితో చేయించారు అనే అంశంపై సమీక్షించుకోవడమైంది. అలానే భీజామృతం వల్ల లాభాలు తయారీ విధానంపై డెమో రూపంలో తయారు చేసి చూపించినట్లు అయ్యింది. అలానే రాబోయే నెలలో చేయవల్సిన కార్యాచరణ ప్రణాళికపై సమీక్షించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాస్టర్ శిక్షకులు సూర్యనారాయణ, సంజీవరావు, ఎంసిఆర్‌పి జనార్ధన, రాములమ్మమెంటర్ రమణమ్మ, ఎల్2 రామారావు ఈశ్వరి, పాల్గొన్నారు.

## ఐఎఎస్ సాధించిన కళ్యాణిని ఘన సన్మానం

కోటబొమ్మాళి, జూన్ 22 ప్రభాతవార్త



ఇటీవల విడుదలైన యుపిఎస్ఇ ఫలితాల్లో 285 ర్యాంకు సాధించి ఐఎఎస్‌కు ఎంపికైన జిల్లాలోని గార మండలం ఒప్పంగి గ్రామానికి చెందిన చల్ల కళ్యాణి టెక్కలి శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడును తన క్యాంపు కార్యాలయం నిమ్మాడలో గురువారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. జిల్లాకు ఇంత పేరు తెచ్చిన కళ్యాణిని అచ్చెన్నాయుడు అభినందించి దుశ్శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిబ్బంది పనితీరు మెరుగుపడాలి


కోటబొమ్మాళి, జూన్ 22 ప్రభాతవార్త



సచివాలయాల్లో పని చేస్తున్న సిబ్బంది పనితీరు మెరుగుపడాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బిలాఠకర్ అన్నారు. గురువారం సాయంకాలం మండలంలోని వాండ్రాడ, జర్జంగి2 సచివాలయాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. లబ్ధిదారుల జాబితాలను పలు రికార్డులను ఆయన పరిశీలించారు. ప్రజలకు అందిస్తున్న సేవల్లో ఎలాంటి అలసత్వం ఊహించకూడదని సిబ్బందికి హెచ్చరించారు. జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభం నాటికి ఏపని కూడా అసంపూర్తిగా ఉండకూడదని ఆదేశాలు జారీ చేశారు. ఈ పరిశీలనలో ఈయన వెంట ఎంపీడీఓ కె.ఫణీంద్రకుమార్, తహశీల్దార్ జి.ఈశ్వరమ్మ, ఇంజనీరింగ్ అధికారి ఎపిఎం రాము, తదితరులు ఉన్నారు.

## 20లక్షల మందికి ఉపాధి కల్పిస్తాం

కోటబొమ్మాళి, జూన్ 22 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక ఐదేళ్లలో 20లక్షల మందికి ఉపాధి కల్పిస్తామని టెక్కలి నియోజకవర్గం శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. గురువారం సాయంకాలం మేజర్‌పంచాయతీ కోటబొమ్మాళి పరిధిలోని మంచాలపేట గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ భృతి కింది మూడు వేల రూపాయలు అందిస్తామని ఏటా జాబ్ కేలండర్ ద్వారా ఉద్యోగాలు భర్తీ చేస్తామని, సంవత్సరంలో మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా అందిస్తామని రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర అందిస్తామని, బీసీల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకు వస్తామని ఆయన అన్నారు. అంతకు ముందు ఆయన గ్రామంలోకి రాగానే గ్రామస్తులంతా స్వాగతం పలికి బ్రహ్మరథం పట్టారు. మహిళలు సైతం ఉత్సాహంతో నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఈయనతో పాటు తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్, సీనియర్ నాయకులు కల్లి నాగయ్యరెడ్డి, లక్ష్మణరెడ్డి, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్, మాజీ ఎంపీపీలు వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, తర్రరామకృష్ణ, టిఎన్‌టియుసి టెక్కలి నియోజకవర్గం అధ్యక్షుడు జి.నర్సింగరావు, రాంకుమార్, విశ్రాంత ఉపాధ్యాయులు మంచాల గవరయ్య, విశ్రాంతి ఎక్సైజ్ సిఐ సూర్యనారాయణ తదితరులు ఉన్నారు.

## శుభాకాంక్షలు తెలుపుతున్న యుటిఎఫ్

జలుమూరు, జూన్ 22 ప్రభాతవార్త

నూతన ఎంఈఓ ప్రసాదరావు ప్రస్తుత ఎంఇఓ బమ్మిడి మాధవరావుకు మండల యుటిఎఫ్ శాఖ తరపున హార్ధిక శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉపాధ్యాయ సమస్యలపై నివేదించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు ఎన్.హర్షవర్ధన్, ప్రధానకార్యదర్శి ఎన్.పురుషోత్తం, జి.రాము, కె.రాజారావు,ఎం.రమణ, సంతోష్‌కుమార్, సింహాచలం, రాజు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వాణిజ్యం

## అర్బన్ ఎన్విరో లిస్టింగ్ అదుర్స్



**ముంబై, జూన్ 22:** స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్ట్ అయిన అర్బన్ ఎన్విరో వేస్ట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ స్టాక్ షేర్లు పొందిన ఇన్వెస్టర్లకు తొలి రోజే మంచి రాబడులను అందించింది. ఎన్ఎస్ఇ ఎమర్జ్‌లో కంపెనీ షేర్లు లిస్టయ్యాయి. కంపెనీ షేర్లు 41శాతం ప్రీమియం ధరకు జరిగాయి. కంపెనీ ఒక్కో షేరును రూ.100కు ఇష్యూ చేయగా, స్టాక్ రూ.141 ధరకు మార్కెట్లోకి అడుగుపెట్టింది. దీంతో ఇన్వెస్టర్లకు తొలిరోజే భారీ లాభాలు వచ్చాయి. అర్బన్ ఎన్విరో ఐపిఒకు ఇన్వెస్టర్ల నుంచి మంచి స్పందన వచ్చింది. ఐపిఒకు 255.49 రెట్లు అద్భుతమైన స్పందనతో ఓవర్ సబ్‌స్క్రైబ్ అయ్యింది. కంపెనీ 11.42 లక్షల షేర్లను ఐపిఒ ద్వారా ఆఫర్ చేయగా, ఇన్వెస్టర్ల నుంచి మొత్తం 27.72 కోట్ల షేర్ల షేర్ల కోసం బిడ్లు వచ్చాయి. జూన్ 12 నుంచి 14 వరకు ఇన్వెస్టర్ల కోసం ఈ ఐపిఒ తెరవబడింది. ఐపిఒలో వాటాదారు వికాస్ శర్మ 2.22 లక్షల ఈక్విటీ షేర్ల ఆఫర్ ఫర్ సేల్ రూపంలో విక్రయించగా, మిలిగిన 9.2 లక్షల ఈక్విటీ షేర్లు తాజాగా జారీ కింద మార్కెట్లోకి విడుదల చేయబడ్డాయి. ఈ కంపెనీ వ్యర్థాల సేకరణ, రవాణా, సెగ్రిగేషన్ అండ్ డిస్పోజ్ వంటి సేవలతో సహా దేశ వ్యాప్తంగా వ్యర్థ పదార్థాల నిర్వహణ పరిష్కారాలను, మున్సిపల్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ సువలను అందిస్తోంది.

## 'టెకేడ్'గా మార్చడమే భారత్ లక్ష్యం: మోడీ

**వాషింగ్టన్, జూన్ 22:** ఈ దశాబ్దాన్ని టెక్ దశాబ్దంగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అమెరికా పర్యటనలో ఉన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. ఈ క్రమంలో యువ పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడం కోసం చేపడుతున్న చర్యలను వివరించారు. మూడు రోజుల పర్యటన నిమిత్తం అగ్రరాజ్యానికి వెళ్లిన మోడీ న్యూయార్క్ నుంచి వాషింగ్టన్ చేరుకున్నారు. ఆ దేశ ప్రథమ పౌరురాలు జిల్ బైడెన్‌తో కలిసి అలెగ్జాండ్రియాలోని 'నేషనల్ సైన్స్ ఫౌండేషన్'



ను సందర్శించి ప్రసంగించారు. యువ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడం కోసం 'స్టార్టప్ ఇండియా మిషన్' అనే కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు మోడీ తెలిపారు. తద్వారా ఈ దశబ్దాన్ని 'టెక్ డికేడ్'-టెకేడ్'గా మారుస్తామని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో భారత్-అమెరికా మధ్య సహకారం కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు. ఓ వైపు అమెరికాలో ప్రతిష్టాత్మక విద్యాసంస్థలు, అత్యాధునిక సాంకేతికతలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. మరోవైపు భారత్‌లో నైపుణ్యాలు కలిగిన యువజనాభా ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో అమెరికా-భారత్ భాగస్వామ్యం సుస్థిర, సమ్మిళిత ప్రపంచవృద్ధికి దోహదం చేస్తుందని తాను విశ్వసిస్తున్నట్లు వివరించారు. భారత్-అమెరికా మధ్య టీచర్స్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాం ప్రారంభంపై సంకేతాలిచ్చారు. వివిధ అంశాలపై హ్యాకథాన్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. స్కిల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా దాదాపు ఐదు కోట్ల మందికి కృత్రిమ మేధ, బ్లాక్‌చైన్, డ్రోన్ వంటి అత్యాధునిక సాంకేతికతల్లో శిక్షణనిచ్చినట్లు మోడీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్ బైడెన్ మాట్లాడుతూ, మోడీ రాకతో ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన, అతిపెద్ద ప్రజాస్వామ్యాలు ఒక చోటకు చేరాయని అన్నారు. ఇరుదేశాల మధ్య సంబంధాలు కేవలం ప్రభుత్వాల స్థాయికి మాత్రమే పరిమితం కాలేదన్నారు.

## కియా కార్నివాల్ విక్రయాలు ఇక లేనట్లే!

**న్యూఢిల్లీ, జూన్ 22:** కియా ఇండియా తమ ప్రధాన ఎంపివి కార్నివాల్‌ను వెబ్‌సైట్ నుంచి తొలగించింది. దీంతో కియా కార్నివాల్ విక్రయాలు భారత్‌లో ఇక నిలిచిపోయినట్లే. కంపెనీ మాత్రం దీనిపై ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.



అయితే ఇప్పటికే డీలర్లు వీటి బుకింగ్‌లు తీసుకోవడం ఆపేశారు. 2020లో కియా కార్నివాల్ భారత్‌లో విడుదలైంది. అప్పటి నుంచి దీంట్లో కంపెనీ ఎలాంటి అప్‌గ్రేడ్లను తీసుకురాలేదు. ఇటీవల అమల్లోకి వచ్చిన బిఎస్6 రెండో దశ ఉద్గార ప్రమాణాలకు అనుగుణంగా లేకపోవడమే కార్నివాల్ ఉపసంహారరణకు కారణమని తెలుస్తోంది. మరోవైపు కియా ఇప్పటికే గ్లోబల్ మార్కెట్లో ఎంపివి సెగ్మెంట్‌లో కొత్తతరం కెఎ4ను విక్రయిస్తోంది. కార్నివాల్‌ను అప్‌గ్రేడ్ చేయడానికి బదులు కెఎ4ను భారత్‌కు తీసుకురానున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో త్వరలో కియా భారత్‌లో నాలుగో తరం ఫేస్‌లిఫ్ట్ వెర్షన్‌ఎంపివిని విడుదల చేయనుందని వాహన పరిశ్రమవర్గాలు అంచనా వేస్తున్నాయి.

## భారత్ వృద్ధి రేటు పెంపు

**న్యూఢిల్లీ, జూన్ 22:** ప్రసిద్ధ రేటింగ్ సంస్థ ఫిచ్ భారత్ ఆర్థిక వృద్ధి అంచనాల్లో మార్పులు చేసింది. గతంలో వెల్లడించిన అంచనాల కంటే ఈ ఆర్థిక సంవత్సరం వృద్ధి అధికంగా ఉంటుందని పేర్కొంది. ఫిచ్ రేటింగ్స్ 2023-24 ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత్ ఆర్థిక వృద్ధి అంచనాను గతంలో అంచనా వేసిన 6 శాతం నుంచి 6,3శాతానికి పెంచింది. ఇది ప్రాథమికంగా మొదటి త్రైమాసికంలో బలమైన అవుట్‌టర్న్, సమీప కాల మొమెంటం కారణంగా ఉందని తెలిపింది. మూలధన వ్యయాన్ని పెంచడం, కమోడిటీ ధరలు మితంగా పెరగడం, పటిష్టమైన



క్రెడిట్ వృద్ధి పెట్టుబడులను మద్దతునిస్తుందని అంచనా వేస్తున్నట్లు ఫిచ్ పేర్కొంది. గ్లోబల్ ట్రేడ్ మందగించడం వల్ల భారత్ కొంతమేకు ప్రభావితమవుతుందని ఫిచ్ వెల్లడించింది. ఇదే క్రమంలో రిజర్వ్ బ్యాంకుల గత యేడాది నుంచి వడ్డీ రేట్లను దాదాపు 250 బేసిస్ పాయింట్ల మేర పెంచిన వేళ దాని పూర్తి ప్రభావం ఇంకా కనిపించాల్సి ఉందని రేటింగ్ ఏజెన్సీ అభిప్రాయపడింది. ఇది పరోక్షంగా ఆర్థిక వ్యవస్థ వృద్ధిని తగ్గించే ప్రమాదం ఉందని తెలుస్తోంది. ప్రస్తుతం ఇండియాలో క్రమంగా తగ్గుతున్న ద్రవ్యోల్బణం వినియోగదారులకు కాలక్రమేణా ఉపశమనం అందించాలని తెలిపింది. ప్రజలు ప్రస్తుతం భవిష్యత్తు ఆదాయాల పెరుగుదల, ఉద్యోగ అవకాశాలపై ఆశాజనకంగా ఉన్నట్లు వెల్లడించింది. అయితే మరోపక్క రుతుపవనాల అంచనా, ఎల్‌నినో యొక్క సంభావ్య ప్రభావం యేడాది రెండవ అర్థభాగంలో ప్రమాదాన్ని కలిగిస్తుందని ఫిచ్ తెలిపింది. ప్రపంచ వాణిజ్య మందగమనం, ద్రవ్యోల్బణం వంటి సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి, నష్టాలను తగ్గించుకోవడానికి ప్రభుత్వ విధానాలు సహాయపడుతున్నాయని ఫిచ్ రేటింగ్స్ వెల్లడించింది. రాబోయే నెలల్లో వృద్ధి వేగాన్ని కొనసాగించేందుకు భారత్ మంచి స్థానంలో ఉందని పేర్కొంది.

## వేదాంత భారీ పెట్టుబడులు

**న్యూఢిల్లీ, జూన్ 22:** ప్రైవేట్ రంగ డైవర్సిఫైడ్ దిగ్గజం వేదాంతా లిమిటెడ్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 1.7 బిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.14 వేల కోట్లు పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించింది. వివిధ బిజినెస్‌ల సామర్థ్య విస్తరణకు నిధులు వినియోగించనున్నట్లు గతేడాది 2022-23కి విడుదల చేసిన వార్షిక నివేదికలో కంపెనీ చైర్మన్ అనిల్ అగర్వాల్ పేర్కొన్నారు. వృద్ధి లక్ష్యం గా గతేడాది ఆస్తులు, ఉత్పత్తిపై 1.2 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వెచ్చిం చినట్లు తెలియచేశారు. ఈ దారిలో ప్రస్తుత యేడాదిలోనూ వృద్ధికి వీలుగా 1.7 బిలియన్ డాలర్లను వినియోగించనున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే అల్యూమినియం, జింక్ ఉత్పత్తి సామర్థ్యాల విస్తరణను చేపట్టినట్లు ప్రస్తావించారు. ప్రస్తుతం దేశీయ ఉత్పత్తిలో నాలుగో వంతు ఆక్రమి స్తున్న చమురు, గ్యాస్ కార్యకలాపాల వాటాను 50శాతానికి చేర్చాల ని ప్రణాళికలు వేసినట్లు అనిల్ తెలియచేశారు. ఈ బాటలో నిల్వ లు, వనరుల పోర్ట్‌ఫోలియోను వివిధీకరిస్తున్నట్లు వార్షిక నివేదిక లో పేర్కొన్నారు. గతేడాది క్లిష్టమైన, అనిశ్చిత స్థూల ఆర్థిక వాతావరణంలో కంపెనీ కార్యకలాపాలు కొనసాగినట్లు తెలియ చేశారు. భౌగోళిక, రాజకీయ వివాదాలు, వీటిలో తలెత్తిన ఇంధన సంక్షోభం, కేంద్ర బ్యాంకులు అవలంబించిన కఠిన పరపతి విధానాలు సవాళ్లు విసిరినట్లు వివరించారు. అయినప్పటికీ, కంపెనీ అత్యుత్తమ పనితీరును ప్రదర్శించినట్లు ప్రస్తావించారు. ఆదాయం రూ.1,45,404 కోట్లకు చేరగా, రూ.35,241 కోట్ల నిర్వహణ లాభం ఆర్జించినట్లు పేర్కొన్నారు.



## నేను లేకున్నా జీ, సోనీ విలీనం : గోయెంకా

**బెంగళూరు, జూన్ 22:** జీ ఎంటర్‌టైన్‌మెంట్, సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్ ఇండియా విలీన ప్రక్రియ పూర్తవుతుందని జీ సిఇఒ పునీత్ గోయెంకా తెలిపారు. తాను సిఇఒగా ఉన్నా, లేకపోయినా, విలీనం మాత్రం ఆగదని ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. జీ, సోనీ ఇండియా విలీనంపై ప్రభావం పడేలా ఉన్న ప్రస్తుత పరిణామాలను నిశితంగా గమనిస్తున్నామని సోనీ పిక్చర్స్ ఎంటర్‌టైన్‌మెంట్ (ఎస్‌పిఇ) వెల్లడించింది. దీంతో విలీనంపై అనిశ్చితి నెలకొంది. నమోదిత కంపెనీల్లో కీలక పదవులు నిర్వహించకుండా ఎస్సెల్ గ్రూప్ చైర్మన్ సుభాష్ చంద్రా, జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎండీ, సిఇఒ పునీత్ గోయెంకాపై సెబి నిషేధం విధించిన నేపథ్యంలోనే సోనీ స్పందించింది. వీరివురు జీ నిధులను పక్కదారి పట్టించారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ తరుణంలో పునీత్ గోయెంకా తాజా వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. విలీనం తర్వాత ఏర్పడే సంస్థకు గోయెంకానేసిఇఒగా ఉంటారని ఒప్పందంలో పేర్కొన్నారు. తాజాగా గోయెంకా స్పందిస్తూ కొత్త సంస్థకు తాను సిఇఒగా ఉన్నా, లేకున్నా విలీనం మాత్రం ముందుకెళ్తుందని తెలిపారు.



## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 22:** అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాలతో దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిసాయి. ఉదయమే ప్రతికూలంగా ప్రారంభమైన మార్కెట్లు ఆసాంతం తీవ్ర ఒడుదుడుకుల మధ్య చలించాయి. చివరి గంటన్నరలో అమ్మకాలు జోరందుకోవడంతో పూర్తిగా నష్టాల్లోకి జారుకున్నాయి. చివరికి సెన్సెక్స్ 284.26 పాయింట్లు క్షీణించి 63,238.89 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 85.60 పాయింట్లు క్షీణించి 18,771.25 పాయింట్ల వద్ద నిలిచింది. ఎల్‌అండ్‌టి, టాటాస్టీల్, హెచ్‌డిఎఫ్‌సి, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, టైటాన్, ఐటిసి, ఐసిఐసిఐ బ్యాంకు, టెక్ మహీంద్రా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్ ఫైనాన్స్, ఏసియన్ పెయింట్స్, టాటా మోటార్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, ఇన్ఫోసిస్, నెస్లే ఇండియా, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, రిలయన్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. దాదాపు 14




శాతానికి సమానమైన 'సన్సెరా ఇంజినీరింగ్ ఈక్విటీ షేర్లు ఇంట్రాడేలో చేతులు మారాయి. దీంతో కంపెనీ షేరు 3.03 శాతం పెరిగి రూ.867.50 వద్ద నిలిచింది.

## జిమ్ ఆఫ్రోటి10కి సంజయ్‌దత్ టీమ్!



**ముంబయి:** క్రికెట్‌లో ఇపుడు ఫ్రాంచైజీ క్రికెట్ హవా సాగుతోంది. తక్కువ సమయంలోనే భారీ వినోదం అందుతుండటంతో అభిమానులు ఈలీగ్‌లను ఆదరిస్తున్నారు. అందుకు తగ్గట్టుగానే ప్రపంచ వ్యాప్తంగా చాలా దేశాల్లో టి20, టి10, టి20 లీగ్‌లుపుట్టుకొస్తున్నాయి. మరికొన్ని రోజుల్లో జింబాబ్వే కూడా ఓ టి20 లీగ్ నిర్వహణఖు ఏర్పాట్లుచేస్తోంది. జింబాబ్వే క్రికెట్‌బోర్డు జిమ్ ఆఫ్రో టి10అనే పేరుతో ఈ లీగ్‌నిర్వహించనున్నది. జులై 20నుంచి ప్రనారంభం అవుతున్న ఈ టి10 లీగ్ అదేనెల 29న జరిగే ఫైనల్‌మ్యాచ్‌తోముగుస్తుంది. ఈ లీగ్‌లో ఐదు జట్లు హరారే హరికేన్స్, దర్బన్ క్వాలండర్స్, కేప్‌టౌన్ సాంప్ ఆర్మీ, బులవాయో బ్రేవ్స్, జోబర్గ్ లయన్స్ పోటీపడుతున్నాయి. ఇకపోతే బాలివుడ్ హీరో సంజయ్‌దత్ కొత్త జర్నీ ప్రారంబించాడు. ఈ లీగ్‌లో పాల్గొంటున్న హరారే హరికేన్స్ ఫ్రాంచైజీని సంజయ్‌దత్‌కొనుగోలుచేసాడు. ఏరీస్‌గ్రూప్‌ఆఫ్ కంపెనీస్ ఛైర్మన్ సోహన్‌రాయ్‌తో కలిసి హరారే హరికేన్స్‌ను సొంతంచేసుకున్నాడు. భారత్‌లోక్రికెట్ ఒక మతం లాంటిది. క్రికెట్ ఆడే అతిపెద్ద దేశాల్లో భారత్ ఒకటి. ఆటను ప్రపంచంలోని న్రపతిమూలకు తీసుకెళ్లడం లక్ష్యంగా భావిస్తున్నట్లు సంజయ్‌దత్ చెప్పాడు. జింబాబ్వేకు కూడా క్రికెట్‌లో గొప్ప చరిత్ర ఉందని, క్రికెట్‌తో అనుబంధం ఏర్పరుచుకుని అభిమానులకు వినోదం అందించడంలో భాగస్వామిని అవుతున్నందుకు సంతోషంగ ఆఉందని, జిఆఫ్రో టి10లో హరారే హరికేన్స్ రాణిస్తుందని ఆశిస్తున్నట్లు దత్ చెప్పాడు.

## డైమండ్‌లీగ్ పోటీలకు నీరజ్‌చోప్రా



**లౌసన్నే(స్విట్జర్లాండ్):** స్విట్జర్లాండ్‌లోని లౌసన్నే నగరం వేదికగా ఈనెల 30నుంచి జరగనున్న డైమండ్ లీగ్‌పోటీల్లో పాల్గొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు భారత జావెలిన్‌త్రో స్టార్ నీరజ్ చోప్రా ప్రకటించారు. కండరాలు పట్టేయడంతో నీరజ్ నెలరోజుల నుంచి విశ్రాంతితీసుకుంటున్నాడు. డైమండ్‌లీగ్‌లో నీరజ్‌చోప్రా పేరునుకూడా జతచేసినట్లు నిర్వాహకులు ప్రకటించారు. నీరజ్ కాకుండా జెస్విన్ ఆల్డ్రిన్, శ్రీశంకర్‌లు లాంగ్‌జంప్‌లో పోటీపడనున్నారు. జావెలిన్‌త్రో విభాగంలో నీరజ్ చోప్రా పాల్గొంటాడు. ఆతడికి చెక్‌రిపబ్లిక్ చాకుబ్, జర్మనీ అథ్లెట్ జులియన్ వెబెర్‌నుంచి గట్టిపోటీ ఉంటుందని డైమండ్‌లీగ్‌నిర్వాహకులు చెపుతున్నారు. గత మేలో జరిగిన దోహా డైమండ్‌లీగ్‌లోనీరజ్‌చోప్రా 88.67 మీటర్లమేర విసిరి విజేతగా నిలిచాడు. ఈసారి 90 మీటర్ల మార్క్‌ను దాటాలని లక్ష్యంనిర్దేశించుకోవడంతోపాటు ఆతని ఫ్యాన్స్‌కూడా కోరుకుంటున్నారు.

## భార్య మ్యాచ్‌కోసం భర్త ఉత్కంఠ




**నాట్టింగ్ హామ్:** ఆస్ట్రేలియా స్టార్‌పేసర్ మిచెల్‌స్టార్క్ తన భార్య అలెస్సా హీలీ ఆడుతునన మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించేందుకు స్టేడియం బయట సాధారణ వ్యక్తిగా క్యూలో నిలుచున్నాడు. ఇందుకు సంబంధించిన ఫోటో నెట్‌లో వైరల్ అయింది. ట్రెంట్‌బ్రిడ్జ్ వేదికగా ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ మహిళాజట్లమధ్య శుక్రవారంనుంచి యాషెస్ సిరీస్ ఏకైక టెస్ట్‌మ్యాచ్ ప్రారంభం అయింది. స్టార్క్ భార్య అలైస్సా హీలీ ఆసీస్ టెస్ట్‌కెప్టెన్‌గా వస్తోంది. హీలీ కెరీర్‌లో చిరకాలం గుర్తుండిపోయే ఈమ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించేందుకు స్టార్క్ ట్రెంట్‌బ్రిడ్జి స్టేడియం బయట టికెట్‌కోసం క్యూలో ఉన్నాడు. దీనికి సంబంధించిన ఫోటో ఇపుడు వైరల్ అవుతోంది. మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేస్తున్న ఆసీస్ లంచ్ విరామసమయానికి రెండు వికెట్లనష్టానికి 100 పరుగులుచేసింది. బెత్‌మూనీ 33, ఫోబ్ లీట్చ్‌ఫీల్డ్ 23 ఔట్‌కాగా ఎలైస్ ఫెర్రీ36 పరుగులతో నాటౌట్‌గా ఉంది. తహీలా మెక్‌గ్రాట్ 11 పరుగులతో క్రీజులో ఉంది. ఇంగ్లండ్ బౌలర్లలో కేట్‌క్రాస్, లారెన్ ఫైలర్‌కు తలో వికెట్ దక్కింది.

## సఫ్‌టోర్నీలో పాక్‌పై మ్యాచ్ గెలిచిన భారత్




**బెంగళూరు:** సఫ్ చాంపియన్‌షిప్ 2023లో భాగంగా పాకిస్థాన్‌తో జరిగిన ఫుట్‌బాల్ ఛాంపియన్ షిప్ మ్యాచ్‌లో భారత జట్టు 4-0తేడాతో ఘనవిజయం సాధించింది. కెప్టెన్ సునీల్ ఛెత్రీ మూడు గోల్స్‌చేయగా అందులో రెండు పెనాల్టీ స్పాట్‌నుంచి వచ్చినవే కావడం విశేసం. పాకిస్థాన్ కీపర్ సఃట్ హనీబ్‌చేసిన తప్పిదాన్ని సద్వినియోగం చేసుకున్న ఛెత్రీ మొదటిగోల్‌సాధించాడు. ఛెత్రీ హ్యాట్రిక్‌గోల్స్ కొట్టిన తర్వాత ఉదాంత సింగ్ భారత్ తరపున నాలుగో గోల్‌చేసాడు. మ్యాచ్ ఆద్యంతం భారత ఆటగాళ్లు ఆధిపత్యం చెలాయించారు.

ఈమ్యాచ్ సందర్భంగా భారత్ పాక్ ఆటగాళ్లమధ్య ఘర్షణ కూడా జరిగింది. పాక్ ఆటగాడు అబ్దుల్లా ఇక్బాల్ తీరుపట్ల అభ్యంతరం వ్యక్తంచేస్తూ భారత హెడ్‌కోచ్ స్టిమాక్ బంతిని తన్నారు. దీనితో ఇరుజట్ల ఆటగాళ్ల చుట్టుమూగి ఒకరినొకరు తోసుకున్నారు. దీనితో మ్యాచ్ నిర్వాహకులు జోక్యంచేసుకుని పరిస్థితిని చక్కదిద్దారు. భారత హెడ్‌కోచ్ స్టిమాక్‌కు రెడ్‌కార్డ్‌చూపించిన అఫీషియల్స్ పాకిస్థాన్ కోచ్‌ఖ షహజాద్ అన్వర్‌కు ఎల్లోకార్డ్‌చూపించారు. సఫ్ చాంపియన్‌షిప్‌కోసం బయలుదేరిన అనేక మంది పాక్ ఆటగాళ్లకు వీసాలు సకాలంలో అందలేదు. దీనితో మ్యాచ్‌ప్రారంభించేందుకు కొద్ది గంటలముందు మాత్రమే వారు బెంగళూరు వచ్చారు. 2018 సెప్టెంబరు తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య జరిగిన తొలి ఫుట్‌బాల్‌మ్యాచ్ ఇదే కావడం గమనార్హం. ఐదేళ్లక్రితం సఫ్ టోర్నమెంట్ సెమీఫైనల్‌లో భారత పాకిస్థాన్‌ను 3:1తేడాతో ఓడించింది. ప్రస్తుత టోర్నీలో భారత్ ఈనెల 24న నేపాల్, 27న కువైట్‌తో తలపడుతుంది.

పాక్‌జట్టు24న కువైట్, 27న నేపాల్‌తో ఆడనుంది. దక్షిణాసియా ఫుట్‌బాల్ ఫెడరేషన్‌ను సంక్షిప్తంగా సఫ్ అని పిలుస్తారు. ఈపోటీలు నిర్వహించడం 14వ సారి. జులై నాలుగువరకూ బెంగళూరులోని కంఠీరవ స్టేడియంలో ఈ టోర్నీని నిర్వహిస్తారు. 2021లో చివరిసారిగా ఈ టోర్నీని నిర్వహించగా ఫైనల్‌లోనేపాల్‌ను ఓడించిన భారత్ విజేతగా నిలిచింది. ఈ సారి సఫ్ ఛాంపియన్‌షిప్ ఆతిథ్యం ఇచ్చేందుకు శ్రీలంక ఆసక్తిచూపించింది. కానీ ఈ ఏడాది జనవరిలోనే ఫిఫా శ్రీలంకను సస్పెండ్‌చేసింది దీనితో సఫ్‌టోర్నీ భారత్‌లో నిర్వహించారు. ఈ టోర్నీలో భారత్‌నేపాల్‌లతో పాటు కువైట్, లెబనాన్‌లు కూడా ఆడుతున్నాయి.

## క్వార్టర్స్‌కు దూసుకెళ్లిన ప్రణయ్



**తైపేయి:** భారత స్టార్ షట్లర్ హెచ్‌ఎస్‌ప్రణయ్ దూకుడుతో ఉన్నాడు .తైపీ ఓపెన్ 2023 టోర్నీలో క్వార్టర్‌ఫైనల్స్‌కు చేరాడు. ప్రీక్వార్టర్స్‌లో ఇండోనేసియా ఆటగాడు టామి సుగిర్తోపై 21-9,21-17 తేడాతో విజయం సాధించాడు. కేవలం 36 నిమిషాల్లోనేప్రత్యర్థిన ఇఓడించి మరీ క్వార్టర్ ఫైనల్స్‌కు ప్రణయ్ చేరాడు. భారత్‌ఖుంచి ఒకే ఒక్క ఆటగాడు మాత్రమే తైపీ టోర్నీలో పోరాడుతున్నాడు. తన తదుపరిమ్యాచ్‌లో ఐదో ర్యాంకర్ అగస్ నకాలాంగ్‌తోప్రణయ్ తలపడతాడు. అయితే భారత మిక్సెడ్ డబుల్జ్‌ఓడీ సిక్కిరెడ్డి, రోహన్‌కపూర్ పోరు ముగిసింది. తైపీకి చెందిన చియూహ్సియాంగ్ లిన్‌షియో చేతిలో 13-21, 18-21 తేడాతోభారత్ జోడీ ఓటమి పాలయింది. మహిళా ప్లేయర్‌తన్యాకామత్‌కూడా 11-21, 6-21 తేడాతో తైజుయింగ్‌చేతిలో పరాజయం పాలయింది.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.